శ్రీమత్పరదేవతాయై నమః.

2c 2/5

గుంటూరిసీమ, ఉత్తరరంగము.

ఇది

శ్రీతిరుపతి వేంకటేశ్వరులచే,

రచింపఁబడి,

బ్రహ్మశ్రీ మల్లంపల్లి భైరవమూర్తి గారిచే

స్వకీయమగు

భైరవముద్రాక్షరశాలయందు.


ముద్రింపించి ప్రచురింపఁబడియె.

మొదటికూర్పు, కాపీలు 1000.

వెల రు 1—0—0.

1914.

బందరు.



తిరుపతి వేంకటేశ్వరులు,

శతావధానులు.

ఉపోద్ఘాతము.

చదువరులారా?

విపుల మగుపూర్వరంగపీఠికయు, వేమవరాగ్రహారశతావధానపీఠికయుఁ జదివియున్నమీకుఁ బ్రకృతవివాదమునకు సంబంధించినసోదరులయుఁ దదభిమానులయుఁ గుకల్పనలు చాలవఱకు బోధించి యుండును. 113 వపుటలోని శ్రీసోదరుల తప్పడు రిజస్ట్రరుత్తరముకూడఁ బైవిషయమును బలపఱుచునట్టిదయే, అదియటులుండె, ఈక్రింది యుత్తరమును దిలకింపుఁడు.

నెకరికల్లుపోష్టు, నర్సారావుపేట తాలూకా 6-12-13, కుంకులగుంట.

...నేను ఏతగుపాటియో కావ్యపరిచితిగలవాడను సుకవిపాదపద్మ విధేయుపరమాణువును...నన్నునేమహాలాభము నభిలషించియో యేయోర్పులేనియోగ్యులో తమరాశిలోఁ జేర్చికొనుటకు అక్టోబరునెలలోఁ బ్రచురించిన సువర్ణలేఖలో తమ్మును దమయవధాననిందను గూర్చి వ్రాసినయువాచ్యోపన్యాసములో నన్నుదస్కతుదాగునిగా జేర్చి "పోర్జరీ"యనియేని వెరవక ప్రకటించియున్నారు ఆసాహసచాకచక్యములు వారికేతగును నిజమునకు నేనింతవరకు తమపుస్తకములలోని ఫోటోలనుజూచిన భాగ్యవంతుడనేకాని తమసాక్షాద్దర్శనము చేసినధన్యుడను కాను ఇట్టిస్థితిలో అవధాన మెపుడుచూచితినో యేయసత్యవాదియుపన్యాసమెపుడు వ్రాసితినో పరమాత్మునకెఱుకయగు, ఈజాల్మప్రజ్ఞలు తాము యెరింగియేయున్నను కాలౌచిత్యమునుబట్టి తమకునేనిట్లనపరాధినని విశదపరచికొనుటయుక్తమని వ్రాసికొంటిని, తమయనుగ్రహపూర్వకప్రజాబు వచ్చువరకు నిరీక్షించుచుందును.

క॥ టక్కరులల్లెడి టక్కులు, టక్కున గ్రహియించునాకడంకయుఁదమకే
చిక్కెను వెంకటకవివర?, యిక్కలికాలంబునం దనేకవిధాలన్.

చిత్తగింపుడు. వ తెం, నృసింహయ్య,

ఇట్టితప్పుడు సృష్టిసేయఁగలమహానుభావులు చేతులోఁగలసోదరులకు నె
వరు దీటు గాఁగలరని, పైయుత్తరమువలన వారిపక్షమున నుండువారితత్త్వము
నుంతదెలిసియుండును గానఁ దాదృశుల*ప్రల్లదములను నిత్యమును బ్రకటించుచు

(*హితకారిణి చేయు నధికప్రసంగముదిఙ్మాత్రము.)

'మీలో వెంకటకవియాని, తిరుపతికవియాని, 'వెఱ్ఱివెంకటాయ'' నిజము గా శ్రీతిరుపతి వెంకటేశ్వరుల ప్రజ్ఞావిశేషమున కుపమింపఁదగినది యొక్క పేడి పండే, గంగిరెద్దులయాటలోఁ గోనంకిదాసుఁడు అను వేషధారి అమ్మల్లారానాది పెండ్లి, అయ్యల్లారానాది పెండ్లి, అన్నల్లారానాది పెండ్లి, అని కేకలువేయునట్లుగా మేము శతావధానులమని ప్రకటించుకొనుట మిగులఁ బరిహాసపాత్రముగా నున్నది, ''వారిపూర్వక్రియలఁదెలుపు గుంటూరిసీమపూర్వరంగము... ఉత్తరక్రియలనెఱుఁగించు గుంటూరిసీమ, ఉత్తరరంగము, 'వీరీదండాలపుబని నేలచేయువలెను, చిపుకుల అప్పయశాస్త్రులఁటని... మనోరంజనిమీద మామిడికేడు, .. తురకసానరికి ఉం తమజ్జిగన్నట్లు, అప్పయ్యశాస్త్రులు రక తెలుగుకు ,,వెఱ్ఱవ్వయ్యా, ... తిరుపతి వేంకటేశ్వర్లమేళంలో యితడో హాంగుదారుడు,- ఛీవాట్లు తినదు ''వేశ్యవిధమున... వీరునింద్యులగుట చాలశోచనీయముగానున్నది, నియోగిశిఖామణులని యు...యు... యుఁ దెబొగడుచుంటిరి... గంగిరెద్దులవాండ్రు...పైన...,యిచ్చిన ఎట్టివిధముఁ దైనను వానిని మహారాజు...అని పొగడుచుందురు, అట్టిమతమునే తమగవలంబించుట చాలశోచనీయము,, 'ప్రాతలంజలువీరమాతలైరి, ''తిరుపతి వేంకటేశ్వరులు... వేశ్యమాత కప్పయో చెల్లెలోనైన బ్రజ్ఞచేసిగసించుచు... యనుమానులైన వారిని బెద్దఁబొగడుచుఁ'గంజాయిపోతురా, సారాయిపోసురా. బాపనూండ్లుదగ్గ ఉద్దోడుతాగలేద,, అనుపాటలుపాడుచున్నారు ''ఛీ, ఛీ, యని నిరసింప శోచ్యస్థితిలోనున్న యభినవసరస్వతిని,, ఆయన (పిఠాపురి సుబ్బయ్యగారు) తి॥ వెం॥ ల, నెక్కించి యనృతమహిషమ్ములంబూనిచి పాపపుబండిదోలుచున్న మహానుభావుఁడు, అయ్యాగంగరాజుగారు ఓగంగరాజుగారూ, ఓహోగంగరాజుగారూ??? మురిగిన కాలునుమూసిపెట్టుకొని'మీగుండూరుసీమ,,సలాములుచేయుచున్నాను క॥ మస్తాను నామకుండ...మహామనుసుతుఁడణ'',''గానిస్వయంపాకివానిసర్వసంన్యశతకము,''

☞ ఇట్టితప్పుడుకూఁతలు కుప్పతెప్పలు, ఈస్వయంపాకివాఁ,,డెవరో

యుక్తాయుక్తజ్ఞానము నవలకు నెట్టి పాటుపడుచున్న 'హితకారిణీ' మనోరంజనుల,యందలి పర్వతప్రాయము లగుదబ్బఱల నిందుదాహరించి ఖండించుటకు మీరేసమ్మతింపరు, లోకులహృదయమునం దవి యేతీరున నెక్కి యున్నవో సుంత తెల్పుటవలన నాపత్త్రికాద్వయమునకుం గొండొక వివేక మబ్బవచ్చునని యెంచి దిఙ్మాత్ర మందులకు సాధకములగునంశములు గొన్ని యుదాహరించెదము.

12th August 13.

(1)...... మఱియు హితకారిణి,మనోరంజని,యీరెండుపత్త్రికలు మీకపయశస్సును గలిగించుటకై కంకణముఁగట్టికొన్నట్లు దోచుచున్నది. జూలైనెలలో వెలుపడిన మనోరంజనిలో పత్త్రికాధిపతిగారు తమ గుంటూరిసీమ గ్రంథమునంతను, విమర్శింతుమని వ్రాసియున్నారు. చూచుకొనెదముగాక "యతో ధర్మస్తతో జయః" చూడఁజూడఁగొందఱు

యెఱుఁగుదురా! స్వయంపాకుల లక్ష్మీనారాయణశాస్త్రికివచ్చినపాట్లివి.

(మనోరంజనిచేయునధికప్రసంగముదిఙ్మాత్రము.)

ఓయెందుగండికవులారా' జైలులనరయుఁడయ్య, భరణంబునకు దావసైపుఁడయ్య, ఒడలెరుంగనిసివ మిప్పుడుండఁదగునె, "చీచీ! యనిప్రజ్ఞాతిశయు లేవగింపఁగ నేతావున సభయటన్ననిఁక నేగకుఁడీ, 'వారు (తిరుపతి వెంకటకవులు) వ్యర్థముగామాపైమిడుకుదురు, నీయిజారులో నాపైజారన్నట్లు వారిపుస్తకములో వీరిపద్యమెట్లో,, "వారి (తిరుపతివేంకటేశ్వరుల) యీతలవంపుచైదముల,, "అమ్మదగ్గఱఁగ్రిందఁ దొంగున్ననేమి అయ్యదగ్గఱనేలఁ దొంగున్ననేమి,, "లేని మగతనము నాశించియెగదీ తమలోనొకరు మీసముంచికొనిరి,, "హా! హా, పంచా చూచి హావరాజువనుకొన్నాను, పేర్రాజువఁటోయ్- యీ(రాజా, "చీ! వహ్వా! యెంతబిడ్డ ఈబిడ్డెనువీరు (తి॥ వెం॥కవులు) మాయింటిపొరుగుబుచ్చమ్మకడ నేర్చుకొని యుండవలెను మాచిన్ననాఁడు మాపొరుగున నొకసద్బ్రాహ్మణుఁడు నివసించెడివాఁడు' ఆయనభార్య బుచ్చెమ్మ కొంచెంపైయాటకత్తె...,, "పండితరాయలు తిట్టెంగాని తమవలెబూతులు తిట్టితన్నులు తిని......"

☞ ఇట్టివెన్నోకలవు, పాకముముదురుచున్నది, ఇందుమొదటివేవో

మీాయమూల్యమగుకాలమును వ్యర్థపుచ్చఁజేయుటకై పూనినట్లున్నది.
ఇంతకునిదికలికాలమహిమ....,, ఎ, యస్, రామకృష్ణులు,
5489 Regimental Bazaar
Secunderabad Deccan

అమరావతి 10- 2- 14.

"హితకారిణి,, యనుపలూరులో ప్రచురింపబడుచుండు వారపత్రికలో యిప్పటిక్ని వారములనుంచి అనగా ది 14 - 12-13 తారీఖుపత్రికలో యున్నూ, ది 1-2.14 తారీఖుపత్రికలో యునన్నూ "పాతగోడకుపూంత చక్కన, అను హెడ్డింగుపెట్టి వ్రాయుచుండుఅవాచ్యపువ్రాతలను తమరుపత్రికాముఖముననుచూచియేయుందురు. యిట్టియప్రస్తుత ప్రసంగము ను జరువుచుండుఘనుండెవడో "నశేష,, మనివ్రాయుచుండుటచే దెలియకుండానున్నది. యింతమాత్రపుకారుకూతలు వ్రాసినంతనే...యిట్టి తప్పుడువ్రాతలు వ్రాయుచుండు మహానుభావుడెవడో తమకు తెలిసినయడల తెలుపవేడెద. జానపాటి వెంకటప్పయ్యశాస్త్రులు

యేలూరు, 6-8-13

...మనోరంజని దుడుకుగ వదరుచున్నది. చూచితిరా?.
వై, కృష్ణమూర్తి.

జానపాడు 7- 9- 13.

...,,హితకారిణి మీారుచూచుటలేదా, వాగుడెక్కు-వయినదే.
జా॥ పట్టాభిరామశాస్త్రి.

కొన్ని తప్పెదక్కినవి పత్రికాప్రవర్తకుని స్వహస్తలిఖితములు నుండి ఇతఁడుగూడ నొకనత్య నివేదకుఁడే, ఇతఁడును వినుగ్యనకర్తయే, ఇతఁడునమానిసియే??? ఔరా? కాలమహిమ, శాంతంపాపమ్

లోకులయభిప్రాయముల నటుంచి తోడిపత్రిక లగు సుదర్శిని మొదలయినవి వీరలపోకడల నెట్లు నిరసించుచున్నవో చూపుటకూడఁ బ్రస్తుతము కాకపోదు.

(1914 సంII జనేవరి 1వ తేది సుదర్శినీ పత్రికనుండి)

విజ్ఞప్తి.

ఆర్యులారా! దేశము చేసుకొన్న పాపము చొప్పున నిపుడు దెచ్చుటఁ జూచినను ఘనోదండి, కవులు మిక్కుటముయి గురుకులవాస పాఠపఠనాది వృథా శ్రమను లక్ష్యము లేకుండనే సులక్షణసార నామక గ్రంథమాత్ర శరణ్యులయి తగుదుమని ముందునకు వచ్చుచున్నారు. తమ రాదుకొనుమాటలనే గణములను ప్రస్తరించుకొని యందిమిడ్చి పద్యముగా పొదుపువెట్టిన వాఁడెల్ల కవియగుచున్నాఁడు. ఇందంతగాఁ దప్పులేదు కాని తానాస్థితిలోనే యుండి తనతోడిబాలిశులతోడనే సల్లాపములాడికొనక విశేషించి పెద్దకుండలకెసల్లు పెట్టఁజూచుచు భాషావ్యవసాయమున గడిదేరిన నెట్టిపండితకవులనేనియుఁ బూచికపుల్లలవలెఁ దీసివేయుచు నోడలెఱుంగని సివము లాడుచున్నారు! ఇందుకుఁ గారణ మిప్పుడీ తెగ యెక్కువగుటయునా తెగ తక్కువగుటయే! వినీతవాణి కిప్పుడు కాలదోషముపట్టినది. ఈపత్రికలో నప్పుడప్పుడు తిరుపతి వెంకటేశ్వరకవులంగూర్చి చర్చింపఁబడుచు వచ్చినది. తత్సందర్భమునఁ గొప్పరపుగవులను గూర్చి కూడ నొండు రెండు సారులు వ్రాయఁబడినది. ఈపత్రిక యుద్దేశము పాండిత్యము నభిలంపించుటయే కాని వేరుకాదు. ఈ తిరుపతివెంకటకవు లెట్టివారో కనులనైనఁ జూడలేదు. కొప్పరపువారి సంతకమును పే చూడలేదు. పరిచయ మున్నప్పుడుగదా స్నేహవిరోధము లేర్పడుట, అదిలేనప్పు డవియు నుండవుగదా? ఇట్టి విషయములో డిశెంబరు 14వ తేదీ హితకారిణిలో "సుదర్శినీ పత్రికాధిపతి సోదరకవులను దిట్టినట్లుగా" అను నీమొదలయిన వాక్యములు కొన్ని సశేషవ్యాసములో నెవ్వరో వ్రాసిరి, ఇదేటి యన్యాయ

ము? సోదరకవులను దిట్టిన దెప్పుడు? తారతమ్యచర్చ చేయుటయొల్లఁ దిట్టుటయేనా? ఈసోదరకవులెవ్వరు? వీరి నెందుకుఁ దిట్టవలెను, ఎందుకు గౌరవించ వలెను?, గౌరవా గౌరవము లెప్పుడుపుట్టును! తదనుభవము మీఁదఁ బుట్టును. ఆయనుభవ మెట్టిది? తద్గ్రంథపఠనరూప మయినది. తిరుపతి వేంకటకవులమీఁద గౌరవభావమేలగుదురవలెను? వారిగ్రంథములను బఠించుటవలన, ఆగ్రంథములలోఁ గవిత్వవస్తు వుండుటవలన. కవిత్వవస్తువన నేమో? ప్రత్యేక మొకగ్రంథము వ్రాసినఁగాని యిక్కడ స్ఫుటపఱుపఁజాలము. అట్లే కొప్పరపువారుఁగూడ పదిగ్రంథములు రచించి మన కనుగ్రహించనిండు. అప్పుడు గౌరవాగౌరవములు స్థిరపడుతము. రెండు బంగారు కణికలు వన్నె గట్టవలసి వచ్చినప్పుడు నికషోపలము (గీటురాయి) పై నొక్క రేఖయే కానవచ్చుచుండెను. రెండవది స్వరూపశూన్య మయి యుండెను. అప్పట్లఁ జేయవలసిన దెద్ది? గీటురాతిపై రెండవకణికఁగూడ నొకింతగీసి చూపరాదా? అప్పు డేతగవులు నుండవుగా! అదియేలొకో రహస్యముగ దాఁచిపెట్టియూరకఁ "నాకణిక పదియార్వన్నెవచ్చును, తక్కినవన్నియు దీనికిదిగదుడుపు" అని బూకరించనేల? వారికవిత్వము విన్నవారికిఁ జాలదా? యని చెప్పవత్తురేమో? "వారువిన్నారు వీరువిన్నా" రని యీ మూజివానీ సాక్ష్యములెందుకు? నాల్గుగ్రంథములీవలఁ బాఱవేయరాదా? అవియేపోరాడునుగా. కావున నోప్రాజ్ఞులారా!, సుదర్శినీపత్రికాధిపతి తిరుపతివెంకట కవులను ఆకాశమున కెత్తుచున్నాఁడనియుఁ గొప్పరపువారినిదిట్టుచున్నాఁడనియు;, నిత్యాదులువ్రాసి స్వచ్ఛత్రపములఁగళంకపఱచవలదు. దైవసాక్షిగా నిందెవ్వరును నాకు హితులుగాని అహితులుగాని కారు. ఇదిగాకనే నొక్కఁడను ఆకాశమున కెత్తినంతమాత్రమున నిస్తేజస్కులు ప్రకాశనంతు లగుదురా? లేకతృణీకరించినంతమాత్రమునఁ బ్రకాశవం

తులు నిస్తేజస్కులగుదురా? ప్రాజ్ఞలోకమున నేదియో స్థిరడి యుండనే
యుండినది. ఇంతకును లోకమంతయుఁ బక్షపాత మయమై యున్నది
తారతమ్యజ్ఞానము పోయినది. సత్పాండిత్యమునకుఁ గాలదోషము పట్టి
నది. నేతి బీఱకాయలలోని నేతితో సంతర్పణములు చేయుచున్నారు
అయిన నోయధునాతనకవినామకులారా! దైవపదార్థము తన విలా
సమును దెలిసికొనఁ దగిన ప్రాజ్ఞులను మచ్చునకైన నచ్చటచ్చటఁ డాఁచి
యుంచకపోలేదు. వాణియొకరిసొమ్ము గాదు. ముఖేముఖే సరస్వతీ, కా
ని, విభక్తిప్రత్యయజ్ఞానమయినను లేక రామశబ్దమైనను దెలియక
యొండురెండు తెలుఁగు పొత్తములు చూచి యందందలి ముక్కల నే
రితెచ్చి యతుకఁ బెట్టుచునుండువారు, వ్రాయుటకుఁ బత్రిక లందుఁ బా
టుగా నున్నవిగదా? యని ఉభయభాషా నిరాఘాట పాండిత్యమును
సంపాదించి యీ వ్యవసాయములోఁ దలలు చితుకఁ గొట్టుకొని వ్రణకి
ణాంక దేహులయి యున్న విద్యాకర్షకులను గుడ్డిగవ్వలక్రిందఁ దీసి
వేయుచున్నపుడు మానవసామాన్యవ్యక్తికి నూఱట గలుగదు. కా
వున నవధారుఁడు. ఎంత చచ్చు కవిత్వముఁ జెప్పఁ బూనినను అకారా
కారసకారాంత భేదములు, ధర్మధర్మి భేదములు, మున్నగు సామాన్య
విషయము లయిను దెలియ వలసి యుండెను. అందుకుఁ బంచకావ్య
జ్ఞాన మయిన నుండవలెను. అంతమాత్రపు శ్రమకైనను ఓర్వలేక తీ
రి కూరుచుండి యూరక తేరగా విద్యాప్రాముఖ్యత సంపాదింప వలె
ననెడు దురాశచే వికటవాదములు చేయుచు బొల్లి కవిత్వములు చె
ప్పుచు వాణీప్రసన్నుల గడ్డి పఱకలవలెఁ దీసివేయు చుండు రేని అట్టి
వారి ముక్కులు పిండి తద్రుధిరబిందువులచే భూదేవికిఁ దర్పణము చే
యుటకై సజ్జీకృతాంగుళిపుటులు కొందఱు అప్రమత్తులయి యున్నార
ని యిప్పటి యమిధునకృత్యప్రసవలాభాభిలాషు లెఱింగి యుంద్రుగా

క. లజ్జ యనునది నిఘంటువులలోనైన దర్శన మిచ్చునుగాక. "మహారాజ సుతావాపి న సూతే— వినా" మహారాజసుతశ్చాఽపి స కవిః పాండితీంవినా.

(1914 సం॥ ఫిబ్రవరి అభినవసరస్వతినుండి.)

నీతి బోధ.

మనోరంజనీపత్రికాసంపాదకుఁడగు ...... రావుగారు తమ మృషావచనంబులు గుంటూరుసీమ, ఆర్యమతబోధిని. సుదర్శని, పత్రికలలోసవిశేషముగఁ జర్చింపఁబడుటాది, కసిపోకమసిఁబూసికొనినట్టుల సరసమగుమార్గమున విమర్శింపఁజాలకకడకు వాగ్వ్యయముఁజేయుచున్నారు......పత్రికలో మూఁడుపాళ్లు తిట్లుతప్పమఱియేమికానవచ్చుటలేదు......వీరికిసద్బుద్ధి గలుగువా రనేకులు గలరు గాని వారు కులాభిమాను లని యపలాపింతురేమో యని మతాంతరుల(వైష్ణవుల)మగు మేమే వీరి కీవిధమున నీతిగఱపుచున్నారము.......

క॥ మునుబ్రహ్మద్వేషఁబునఁ। జనినాఁడవుకొన్నినాళ్లు సత్యంబును గ
న్గొనఁజాలక నేఁడకటా। ఘనుఁ దిర్పతివెంకటేశు గర్హించెదవే॥

ఉ॥ పత్రికచేతనుండెనని వ్రాయఁగఁబోకు మసత్యముల్ సదా
పత్రపవీడి ధీవరులఁ బైకొనఁబోకుము చేటిమూఁడుగాఁ
గృత్రిమముల్ లిఖింపకుము కింకవిమత్త గజేంద్రసింహులలో
కత్రియభాసమానవర గర్జితముల్ విని మిన్నకుండుమా॥

చ॥ తెలిసియు నిద్రఁబోవకుము దేవుఁడొకండుఁగలాఁడటం చెదన్
దలఁపుము పుణ్యపాపముల ధ్యానముఁజేయుము కూలికిన్ విసం
బెలమినిఁ గ్రోలఁబోకుము కవీశ్వరవైరముదాల్పఁ బోకు మీ
తెలివిడిఁగూర్చునమ్ముఁ బడఁదిట్టకుమయ్య! గుణంబెఱుంగుమా॥

శేషాద్రిరమణకవులు.

గున ంశమున్నది ఇందు నక్షత్రికుఁ డింకను నెంతో *సోదె వెళ్ళఁబెట్టెను అది యటులుండె, ఏమైనను "హితకారిణి" ప్రచురించు నితర వ్యాసములకన్న భాషావిషయమగు నికృష్టతలో నిది చాల మెఱుగు, ఎట్టిబూతుఁగూఁత లేని యిది ప్రచురించెడి ననురహస్యము నీ 'నక్షత్రకుఁ' డెఱుఁగఁడని తలఁచెదము, లేనిచో నితఁ డింతమృదువుగా వ్రాయఁడు, మఱియు నీవిచారగ్రస్తునివిచారమును బ్రచురించిన నాఁటిహితకారిణి"యే వేఱొకట నీక్రింది యక్కరములను బ్రచురించినది.

ఈ నెల. 18 వ తేది రాత్రి 8నర గంటలకు శ్రీరాజామంత్రిప్రగడ భుజంగరావు బహదూరివారి జ్యేష్ఠపుత్రికకు... పాణిగ్రహణ మహోత్సవము జరిగెను......సోదరకవులకు మణిఖచిత స్వర్ణపతకములు చెఱియొకటి శ్రీరాజా గారొసంగిరి. . . బిరుదమునిచ్చిరి,

'నక్షత్రికుని' తుట్టతుదివిచార మీ'సోదరుల' బిరుదప్రదానాదులకుఁ దగులకుండుఁగాక, అదియటులుండె, నీహితకారిణి, ననుసరించి మేము నవరింప వల

గుంటూరు గుబగుబలు. సానిపాట, కవులు

* ఈ నెల 16 తేది రాత్రి 9-30 గంటలకు బెంగుళూరు నాగరత్నం పాటకచేరి జరిగి యుండెను......ముందు కవులకు గంకణాలు తగిలించి తరువాత రాత్రి సానిపాట అని అనుకున్నారట. కాని యేకారణమువల్లనో ముందు పాట జరిగినది. 20 తేదీని కవులకు కంకణముల బహుమానము జరిగినది. రాత్రి సానిపాటకు కవులు హాజరైరి......అదిగాక యొక చక్కని సిద్ధాంతమును వెలిబుచ్చిరి. సానులు వివాహమే చేసుకొనినచో జనులకిట్టి యానందమెట్లు కలుగుననియు అందున సానులు వివాహము జేసుకొనక యిట్లుండవలెననియు దీవించి మరీ కూర్చొనిరి. ఆహా! ఎంతనీతి కోవిదులు......ఇంతకు "మాలాటి వారు లేరు" అనేగర్వంయున్నంత వరకు సత్యము (తి॥ వెం॥ల) కనులకు గోచరము కాదు...,,

☞ నక్షత్రికుని ప్రలాపము దిఙ్మాత్రము చూపఁబడినది, ఈ ప్రలాపమునకు నాఁటి గానప్రశంసా పద్యములకును గల సంబంధమును వివేచకులు నిర్ణయించుకొందురుగాక యని నాఁడు మానొడివిన పద్యము లీక్రింద నుదాహరించుచున్నారము.

సిన దొకటి కలదు- పూర్వరంగపీఠిక 2 వపుట 3 వ పంక్తిలో —

'తిరుపతివెంకటేశకవిధీరులఁ దెల్పెద మిమ్ముఁ దెల్పెదన్,

అని సవరించుచున్నారము, ఇంతకన్న, హితకారిణీమనోరంజనులలో గణింపదగినయంశమించుకయుఁ గానరాదు, పూర్వరంగము 54 వపుట 25 పంక్తిలో

వేమూరి నృసింహశాస్త్రి. శతావధాని,

అని సవరింపదగుఁ, అంకులకుఁగల బీజ మీక్రిందియుత్తరము తెల్పును.

"శ్లో॥ కేచిచ్ఛ్రీపతివెంకటేశ్వరకవీ ... గురుతా హేతూకపీసంశ్రయే॥

శ్లో॥ తెనాలిపుర్యాం శివరామశాస్త్రి, ప్రదర్శితే సాధు శతావధానే।

అరీరచం పద్యమిదం సభాయాం, ప్రశస్తిపద్యే ష్వతిహృష్టచిత్తః॥

వేమూరి నృసింహశాస్త్రి, శతావధాని

'హితకారిణి'లో నంతమాత్రమేని గణింపఁదగినయంశము కలదు గాని 'మనోరంజని' లో లవమును గానఁబడ లేదు, దానిపోకడలు కేవలకుతంత్రములకుఁగాఁ బాటుపడుచున్నవి- ఆయంశ మీక్రిందిపంక్తులు తెలుపఁగలవు.

(15జూలై 1913 సం॥ మనోరంజనినుండి)

". . .చూడలేదా- గుంటూరు సీమ మొదటనే నియోగు లందఱు స్త్రీలనియు, వైదికులందఱుఁ బురుషు లనియు, దమ వెఱ్ఱిధోరణి నొంత బయటఁ బెట్టుకొనిరి. . .,"

ఇదితనవలెఁ దెల్వితకుఁ—వగా శాఖాభిమానమును వినియోగింపని సహృదయులగు నియోగిబ్రాహ్మణులకు 'పుల్లింగములు' పెట్టుతలఁపుతో వ్రాసినవ్రాఁత,

---

శా॥ గానంబున్ వినునేర్పు కాకనదు నాగస్త్రీలకున్ గానవి

ద్యానైపుణ్య మటంచుఁ జెప్పికొను వార్తల్ మాపఁగాఁ బుట్టె నే

దో నాగాంగన యంచు లోపలఁ దలంపు ల్గిన్నునీగానవి ౧

ద్యానందామృతవార్ధిలో మునుఁగు నార్య శ్రేణి నాగాంగనా.

తే॥ గీ॥ స్వరము రాగమ్ము పురుషుల సరణిఁ దోఁచు

మధురిమము పూపుఁబోఁడులమాద్రి నొప్పు

భవతు, వ్రాయఁగాక, నియోగివైదికులయైకమత్యమును బోధించుచు సాక్షాత్పర దేవతనుగా నియోగులను సంభావించిన యుపమానకల్పమునం దేదో దుర్ధ్వని నాపాదించుచున్న యీపత్రికగాని వేఱొకటిగాని యీవిషయమున కంతకన్నఁ జక్కని యుపమానమును సేకరించి చూపినచో మే మద్దానిని శిరసావహించి దిద్దుకొనుచున్నారము, 'ఆ' అంటే అపశబ్దము 'ఊ' అంటే, ఉపశబ్దము, నారాయణా, అంటే, బూతుమాటయనుగాఁ బ్రసంగించుజ్ఞానలవదుర్విదగ్ధునిశంకయగుటచే

చాటుగా నాగరత్నము పాటవిన్నఁ
బురుషుఁడో లేక కాంతయో యెఱుకపడదు. ౨

ఉ॥ పాడుదు రెందఱో యెటులు పాడిననుఁ "మగవాని గానమున్
జేడెల సంస్కృతంబును రుచింప,,వటంచు వచించె మున్ను నే
వాఁడల శూద్రకుం డన్యృతవాదిగ నేఁటికిఁదోఁచకున్నె? పూఁ
బోఁడులు నాగరత్నమును బోలెదువాం ద్రుదయింప కున్నచో. ౩

శా॥ పెండ్లాడన్ వలె వేశ్యలందరకటా! పెక్కండ్రు రీజాతికిన్
బెండ్లిండ్లే యగుచో సుధామధురిమ వ్రీడాకరంబౌనటుల్
చెండ్లంబోలు స్వరంబులన్ విసరుపాళిన్ రాగముల్ వాడుపూఁ
బోండ్లన్ జూచుట గల్గునే సభల నెప్డున్ నాగరత్నాంబలన్. ౪

చ॥ అచలశిరమ్ములున్ జలన మందఁ బాడంగడి" నాగరత్న" మన్
విచికిలగంధిగానపుఁ బ్రవీణత, కన్యనిమిత్తమై సదా
ప్రచలనమందు శీర్షములపాటులు వాకొననేల? సద్వచో
రచనకు నట్టి గానపుభరమ్మునకుఁ జగమెల్ల నూఁగెడిన్. ౫

ఉ॥ "రాగము లేదు నా" కను విరాగి మనమ్మునయందునైతమున్
రాగను పుట్టఁ జేయునదె రాగము రాగిమనమ్మునం దెటో
రాగముపుట్టఁ జేయునది రాగమె?,, యన్ వివరం బెఱింగి తా
నాగమణీగళంబు గలనాదము లీనె మనోహరమ్ముగన్. ౬

తిరుపతి వెంకటేశ్వరులు.

"ఛందానుసారోధమున, నుత్తరింపఁబడియె. తగిన సహృదయులెవరేని యుక్తముగుచో* సాంఖ్యమతానుసారమునఁగాని, ‡దేవీభాగవతరీతి చేఁగాని, $ఆలంకారికమత సందర్భమునఁగాని, యిట్టిడ వ్రాయవలసిన ప్రమాణములు చాలఁగలవని విజ్ఞులరయుదురుగాక- పనిలోఁ బని మనోరంజనీ, హితకారిణులించుక యుత్తర మీఁదగినదని తలఁపఁదగు నేటోక విషయమును గూర్చిబుకిొంచినవి. అదియాక్రింది సందర్భమువలనఁ దెలిసికొనఁదగు,

(పరిషత్పత్రికనుండి.)

పరిషత్పత్రికా పాఠకో త్తములారా!

2సంపుటము 2సంచిక చిట్టచివర నాపద్యములలో

(1) "అష్టభాషలకు" అను సీసములో గీతి తక్కఁ దక్కినది "సర్వశూన్యశతకము"నుండి యనువదింపఁబడినదని యెఱుఁగవలయు ...

దివాకర్ల, తిరుపతిశాస్త్రి.

(1913 వ సం॥ నవంబరు నెల 1వ తేదీ సుదర్శిని పత్రికనుండి.)

"మీ "రోజు మంచిదని- పట్టపగలే కన్నమా" అనుసూలదృష్టి వ్యాసమునుజూచితిని. అందు మీరు "నాయీసంశయమును నివారింతురుగాక" అని చదువరులను గోరుటయెగాక తట్టోకుద నన్నుద్దేశించి కొంత వ్రాసియున్నారు . . . "అష్టభాషలకు" అను పద్యము సర్వశూన్యశతకములోనున్నను అది తిరుపతి శాస్త్రిగారికవిత్వమేను. మున్నాటికి వారిదేను..." ఇట్లు, (Sd) కృత్తివెంటిగంగరాజు.

---

*(1)అజామేకాం లోహితశుక్ల కృష్ణాం బహ్వీం ప్రజాం జనయంతీగ్ం సరూపామ్॥

‡(2)శ్లో॥ బ్రహ్మదయస్సురగణా నతుకిం యువత్యః...శ్లో॥ త్వంనాఽపుమాన్ నచ పుమాన్......(దేవీ-౧- స్క-౦) శ్లో॥ నాఽహం స్త్రీనపు మాంశ్చాహం నషంఢం......(దేవీ-౩ స్క-౦,)

$(3) తద్భిన్నత్వేసతి తద్గత భూయోధర్మవత్త్వం సాదృశ్యమ్॥

భవతు, వ్రాయఁగాక, నియోగివైదికులయైకమత్యమును బోధించుచు సాక్షాత్పర దేవతనుగా నియోగులను సంభావించిన యుపమానకల్పమునం దేదో దుర్ధ్వని నా పాదించుచున్న యీపత్రికగాని వేఱొకటిగాని యీవిషయమున కంతకన్నఁ జక్కనియుపమానమును సేకరించి చూపినచో మే మద్దానిని శిరసావహించి దిద్దు కొనుచున్నారము, 'ఆ' అంటే అపశబ్దము 'ఊ' అంటే, ఉపశబ్దము, నారాయ ణా, అంటే,బూతుమాటయునుగాఁ బ్రసంగించుజ్ఞానలవదుర్విదగ్ధునిశంకయగుటచే

చాటుగా నాగరత్నము పాటవిన్నఁ
బురుషుఁడో లేక కాంతయో యెఱుకపడదు. ౨

ఉ॥ పాడుదు రెందఱో యెటులు పాడిననున్ "మగవాని గానమున్
జేడెల సంస్కృతంబును రుచింప,,వటంచు వచించె మున్ను నే
వాఁడల శూద్రకుం డనృతవాదిగ నేఁటికిఁదోఁచకున్నె? పూఁ
బోఁడులు నాగరత్నమును బోలెడువాం డ్రుదయింప కున్నచో. ౩

శా॥ పెండ్లాడన్ వలె వేశ్యలందరకటా! పెక్కేండ్రు రీజాతికిన్
బెండ్లిండ్లే యగుచో సుధామధురిమ వ్రీడాకరంబౌనటుల్
చెండ్లంబోలు స్వరంబులన్ విసరుహాళిన్ రాగముల్ వాడుపూఁ
బోండ్లన్ జూచుట గల్గునే సభల నెప్డున్ నాగరత్నాదులన్. ౪

చ॥ అచలశిరమ్ములున్ జలన మందఁ బొడంగెడి" నాగరత్న" మన్
విచికిలగంధి గానపుఁ బ్రవీణత, కన్యనిమిత్తమై సదా
ప్రచలనమందు శీర్షములపాటులు వాకొన నేల? సద్వచో
రచనకు నట్టి గానపుభరమ్మునకున్ జగమెల్ల నూఁగెడిన్. ౫

ఉ॥ "రాగములేదు నా" కను విరాగి మనమ్మునయందు సైతమున్
రాగము పుట్టఁ జేయునదె రాగము రాగిమనమ్మునం దెటో
రాగముపుట్టఁ జేయునది రాగమె?,, యన్ వివరం బెఱింగి తా
నాగమణీగళంబు గలనాదము లీనె మనోహరమ్ముగన్. ౬

తిరుపతి వెంకటేశ్వరులు.

‘ఛందానురోధమున, నుత్తరింపఁబడియె, తగిన సహృదయులెవరేనియుఁ గుఱుచో* సాంఖ్యమతానుసారమునఁగాని, ‡దేవీభాగవతరీతిచేఁగాని, $ఆలంకారికమతసందర్భమునఁ గాని, యిచ్చోట వ్రాయవలసిన ప్రమాణములు చాలఁ గలవని విజ్ఞులరయుదురుగాక- పనిలోఁ బని మనోరంజనీ, హితకారిణులించుక యుత్తర మీఁదగినదని తలఁపఁ దగునేటాక విషయమును గూర్చి బుకిర్రించినవి. అదియీక్రింది సందర్భములవలనఁ దెలిసికొనఁదగు,

(పరిషత్పత్రికనుండి.)

పరిషత్పత్రికాపాఠకోత్తములారా!

2సంపుటము 2సంచిక చిట్టచివర నాపద్యములలో

(1) “అష్టభామలకు” అను సీసములో గీతి తక్కఁ దక్కినది“సర్వశూన్యశతకము”నుండి యనువదింపఁబడినదని యెఱుంగవలయు ...

దివాకర్ల, తిరుపతిశాస్త్రి.

(1913 వ సం॥ నవంబరునెల 1వ తేదీ సుదర్శని పత్రికనుండి.)

“మీ “రోజు మంచిదని- పట్టపగలే కన్నమా” అనుసూలదృష్టి వ్యాసమునుజూచితిని. అందు మీరు “నాయీసంశయమును నివారింతురుగాక” అని చదువరులను గోరుటయెగాక తట్టాముద నన్నుద్దేశించి కొంత వ్రాసియున్నారు . . . “అష్టభామలకు” అను పద్యము సర్వశూన్యశతకములోనున్నను అది తిరుపతి శాస్త్రిగారికవిత్వమేను. మున్నాటికి వారిదేను...” ఇట్లు, (Sd) కృత్తివెంటిగంగరాజు.

---

*(1)అజామేకాం లోహితశుక్ల కృష్ణాం బహ్వీంప్రజాం జనయంతీగ్ంసరూపామ్॥

‡(2)శ్లో॥ బ్రహ్మాదయస్సురగణా నతుకిం యువత్యాః...శ్లో॥ త్వంనాఽపుమాన్ నచ పుమాన్......(దేవీ-౧- స్కం) శ్లో॥ నాఽహం స్త్రీనపు మాంశ్చాహం నక్లీబం......(దేవీ-3 స్కం,)

$(3) తద్భిన్నత్వేసతి తద్గత భూయోధర్మవత్త్వం సాదృశ్యమ్॥

ఇతరులదిగాని, తనదిగాని,యన్యత్రక్లృప్తమైన దానిని వేఱొకచో గ్రహించుట *యనువాద మనఁబడును ఇందులకు 'కాళిదాసు త్రికర్తృక'లోన గుమ హేకవుల ననేకులఁ బ్రమాణముగాఁ జెప్పనొప్పగు అదియటులుండె ఇతరాధీనము చేసినపద్యమును మరలనాత్మసాత్కరించుటమాత్రము తప్పగా,దా అని యందురేని,ఆదోషమునకు మే మిప్పటికిఁ జిరకాలముక్రిందటనే పరిహారమును వ్రాసియున్నారము చూడుఁడు

(1908 సం॥ లో నచ్చయిన నానారాజసందర్శనపీఠికనుండి.)

(పండితుండనెడి) యనునది. 2వ పేజీలో నస్మత్కృతి మయ్యు నితరకవి కృతమని విధిగామిమ్ముభ్రమింపఁజేయునదికలదు. దానింగూర్చి వ్రాసిన గ్రంథము విశేషించి పెరుఁగును గాన పద్యాది యస్మత్కృతిమే యనియును నితరకవికృతమైన గ్రంథములో మేమే పూర్వముదానిని సంస్కరించునప్పుడు కృతినాయకుఁడందులకు నిందులకు నొకఁడేయగుటచేఁ జేర్చితిమనియుఁ జదువరులూహించి యాపద్యమును మేముతిరిగియుఁ బుచ్చికొన్నందులకు దత్తద్రవ్యాపహారణదోషమునే మాయందాపాదించి గ్రంథచౌర్యదోషము నాపాదింపకుందుఁ బ్రార్థితులు.

ఈపంక్తు లిప్పటికి 6 వత్సరములక్రిందట వ్రాసినవి. గాని నేఁటివి కావు ఈసంప్రదాయముంబట్టియే మా'గురుదక్షిణ' 7 వ పుటలోని

సీ॥ మొదలంటనడుగంటిమూలమూలల''నుండు వేదశాస్త్రమ్ములు వెలికివచ్చు॥

అను సీసపద్యము శ్రీకృష్ణాపత్రికవారి కివిత్వము కాక మాకవిత్వము కావలసియుండును, అష్టభాషా''పద్యమువలెనే మొదలంట, పద్యమునందును నిటువలెఁ తిమార్పఁబడినది ఆయీయంశమునకు 28 అక్టోబరు 1910 సం॥ తేదీ కృష్ణాపత్రికఁ జూడఁదగు; ఇంతవఱకుఁ దెలిసికొనునంతటి తెల్వితేటలు భగవంతుఁడీయనియప్పుడాయాయీమానిసు లెట్లు ప్రసంగించినను దప్పలేదు గాని యిట్టివారల వ్రాఁతలకుఁ బ్రత్యుత్తర మిడుటమాత్రము మాది తప్పు కాక పోదు, అతప్పు సోదరులతోడ

---

* "సిద్ధస్య కథనమనువాదః"

వాదిప్రతివాదిభావముకన్న నెక్కుడుది కాదు, దాని కెవరు సమ్మతించుచు న్నారు, ఎవరీసడింపకయున్నారు? ఎవరు విచారించుట లేదు? చూడుఁడు.

ఉ॥ కొప్పరపుంగవీశ్వరులకుం గలపాండితి తెల్లమయ్యె మీ
రిప్పనిఁ బూని వారల జయించెద మంచు వచించు టెంతయున్
గొప్పయుఁ గాదు దీటయిన కోవిదుతోఁ గలహంబు సేసినన్
దప్పని చెప్ప రేరును ఘనం బగు నయ్యది వెంకటేశ్వరా॥

ఓ కొప్పరపు సోదరకవులారా!

మ॥ అరరే, దుర్మదపూరపూరితమహా హంకారహుంకారని
ర్భరతుండాహతిపీడ్యమానసుజనవ్రాతక్షమాజాతనీ
చరటత్కాకవిమత్తసామజశిరస్సం దనిర్భిద్రికే
సరులౌ తిర్పతివేంకటేశ్వరుల మీసాల్ పీఁక మీశక్యమే॥

మ॥ కలరే, గర్హితకాకవిత్వకలనాకౌశల్యమస్పాండితీ
చలదౌర్బల్యవిశీర్ణ బాలతృణనీచగ్రాసదుర్జీవనా
ప్తలఘుప్రాణకుమార్గగామికుకవి స్ఫాయత్తురంగాళికిం
బులులౌ తిర్పతివేంకటేశ్వరులతోఁ బోరాడువా రిద్ధరన్॥

మ॥ అవురా, నిస్తులసత్ప్రశస్తిఘనవస్త్రాలంకృతామోదని
త్యవిరాజత్కకుబంగనావితతధైర్యస్తోత్ర పాత్రప్రథా
సవిధస్థాననిరర్గళప్రకటభాస్వత్సత్సభాశోభిస
త్కవులౌ తిర్పతి వేంకటేశ్వరులతోఁ గాల్ ద్రవ్వువార్ మీరలే॥

మ॥ నిమిషానేకవిధప్రబంధరచనానిర్నిద్రవిద్వత్సమా
జమనీషాప్రియసద్రసప్రథితశశ్వచ్ఛుంభదత్యార్భటీ
ప్రముఖాలంకృత సత్కవిత్వవిలసత్పాండిత్య గాంభీర్యదు
ర్గములౌ తిర్పతివేంకటేశ్వరు లనంగా దోమలై తోఁచిరే॥

మ॥ సతత ప్రస్ఫురదాంధ్రసంస్కృత కలాసందర్భ విస్తీర్ణస
త్ప్రతిభాశక్తివిమోహితప్రతిభటవ్రాతప్రభావాఢ్యలం
కృతవిద్వత్కవి మూర్ధరత్న నుతసత్కీర్తిస్ఫురన్మాన్యస
న్మతులా తిర్పతి వేంకటేశ్వరులతో మారాడనోరాడునే॥

శా. చండీసత్కరుణారసాప్త కవితాసామ్రాజ్యధౌరేయతా
ఖండైశ్వర్యయశోభిమండితదిశాకాండ ప్రచండార్భటీ
పాండిత్యాశనిపాతసాధనరిపు వ్రాతాద్రినిర్భేదనో
ద్దండుల్ తిర్పతివేంకటేశ్వరులు వాదంబేటికవ్వారితోన్.

కరవది పిసుపాటి చిదంబరశాస్త్రి.
ఒంగోలు శతావధాని.

క. అనుపద్యంబులవేగన్, ఘనదీర్ఘలసత్సమాసకంబులతో నేఁ
బనిచితి వారలకడకున్. బనిఁబూని లిఖింపరైరిప్రత్యుత్తరమున్.

చ. కవియననెట్టిఁడో యతనికార్యమదేమొ యతండుదేనినిం
దవిలిపఠింపఁగా నగునొ తత్కృయేమొ వచోవిశుద్ధియెం
తవలెకు నుండఁగావలెనొ దాని నెఱుంగని యట్టివారలక్
గవులనిచెప్పుచోఁ గవులుకానిజనుల్ జగమందునుందురే.

క. తెలిపితిమీకీసంగతి, నలఘుయశోభాసురా! యిదంతయు నీలో
తలకుందెలిపెదరనియెం, చిలలిన్ గ్రహియింపుఁ డీవిశేషములిందున్

పిసుపాటి చిదంబరశాస్త్రి.

(జనవరి 1914 సం॥ అభినవసరస్వతినుండి.)

సుకవిరిపుకపోలచపేటము.

ఇంచుమించు నాలుగుసంవత్సరములనుండి శ్రీ తిరుపతి వేంక
టేశ్వరకవులమీఁదికిఁ గొందఱు పండితంమన్యు లొంటికాలిపైన తే

చుచున్నారు, అందగ్రితాంబూలపువారు గీరతకారయితలు, తక వాత వారు గుంటూరుసీమలోని కథానాయకులు, అటుపిమ్మటవారు పైవారల ననుకరించువారును,......శ్రీ కవివరులపై నిపుడు మన్యులు కాలుద్రువ్వుటను గుఱించి పూర్వ మెన్నఁడో తాతలకాలమునఁ జేసిన వీరిదిగ్విజయసమయమున నంతపాటివా రెవ్వరు లేమిచే నెటో కనులుమూసి గంతకట్టి యశమువడసిరనియు నిపు డెందఱో మహానుభావులు విలసిల్లుటచే వీరియాట లెంతమాత్రమును సాఁగిరాకున్నవనియుఁ గొంద ఱభిప్రాయపడుచున్నారు. కాని ప్రకృతపు మన మన్యులవలె శ్రీ కవివరుల దిగ్విజయసమయమునందలి పండితశౌండులు స్వశక్తి నెఱుంగక „యేన కేనాప్యుపాయేన ప్రసిద్ధఃపురుషోభవే" త్ను శ్లోకప్రమాణానుయాయిమండలిలో గణింపఁబడి బుధజనపరిహాసయోగ్యత నిచ్చగింపక గౌరవపరిరక్షణము గావించుకొనినసంగతి వారు (పై విధముగ నభిప్రాయపడువారు) గమనింపలేకపోవుట శోచనీయమని వ్రాయవలసివచ్చినందుకుఁ గష్టముతోఁచుచున్నది......శ్రీ కవివరులవలని పరాభవముసహితము గ్రంథస్థమై శ్రేయోదాయకమగుటంబట్టి మన్యుల కెట్లుచూచినను లోటుగలుగదు......ప్రస్తుతపు మనపృథామత్సర(గ్రస్తులచారిత) మెంతవ్రాసినను లేఖకులకు విసువు పుట్టవలసినదే కాని యెప్పటికినిఁ దుదముట్టునట్లు తోఁపదు. కనుకనిఁక నొకపద్దెమునుమాత్రము వ్రాసి మాలేఖిని కొంతవిశ్రాంతిగలిగింతుము.

సీ॥ భట్టువన్యులలోన దిట్టయౌ నన్నయభట్టారకున కాదిఁ బుట్టువొంది
చాళుక్యవంశసంజనితుఁడౌ రాజేంద్రుతోరంపుముంగిట దోఁగియాడి
అలకృష్ణదేవరాయలవారిసభలోనఁ డకదింధిమంచునృత్యం బొనర్చి
తంజాపురీశునాస్థానమంటపమందు మంతుకెక్కఁగఁజాల అంతునల్పి

గీ॥ ఇపుడుకింక విదంతిమృగేంద్రులైన, సరసతిరుపతివేంకటేశ్వరులయిటుఁ
బీఁటవెట్టుక కూర్చుండెఁబ్రభులహోవ, భావరసపేటినత్కవితానధాటి

సికింద్రాబాదు }
8-7-1913 }

ఇట్లు,
చివుకుల వేంకటాచలశాస్త్రి.

మాకుఁ తారతమ్యము నెఱుఁగని వారెవరు, మాకుఁ దెలియకున్నను నితరులకుఁ దెలిసియే యున్నది ఈ క్రిందివాక్యములు గూడఁ దిలకింపుఁడు.

(1) హితోపదేశము.

కొప్పరపుకవులు నియోగులైనందున్న శాఖాభిమానముచే గొందరుకల్పించిన కారణమువల్ల యీ రెండవకలహమును కలిగినదని ప్రతిమనుజునకును తెలిసినయంశమే... పండితకవులలో అద్వితీయులని ప్రఖ్యాతిగాంచి... బ్ర॥ తిరుపతి వెంకటకవులుసంపాదించినవిశాలమైనకీర్తియే యితరులకు కన్నెఱ్ఱజేసి యిట్టికలహములకు కారణభూతమైనది, నియోగిశాఖాభిమానులు న్యాయవివక్షతలేకనే సోదరకవులను పురికొల్పి అదివరకు వారికి బ్ర॥ తిరుపతివెంకటకవులయందున్న భక్తివిశ్వాసములను విడనాడజేసి దుఃఖభాజకములగు ఇట్టికలహములు కలుగజేసినందులకెంతయు చింతింపవలసియున్నది . . . లేనిపోనిద్వేషములను మనసునందుంచుకొని పండితతిరస్కారమునకు పురికొల్పుట మిగుల సాహసము. దేశానర్థదాయకము, పరిహాసాస్పదము . . . పండితులైనవారు వైదికులయిననేమి నియోగులయిననేమి మఱియొకశాఖవారయిననేమి. . .కావున ఓనియోగిసోదరులారా? మీశక్తియంతయు [illegible]వల దుఃఖాస్పదమయిన యీనిష్ప్రయోజకపు కలహములయందును వ్యర్థపుచ్చక దేశహితార్థము వినియోగించగలందులకు త్రికరణశుద్ధిగా మిమ్ములను వేడుకొనుచున్నాను కలహముల నుపసంహరింపుడను నిష్కళంకమైన మనములతో విచారింపుడు దోసములున్న క్షమింపుడు.

జగ్గయ్యపేట. ఇట్లు, హితముగోరు, ములుగు, సుబ్రహ్మణ్యం.

. . అట్లుగాక తారతమ్యవిచక్షణవిడనాడి . శాఖాభిమానము మొదలగు కొన్ని వైషమ్యములను మనసునందుంచుకొని తిట్లకు మొదలిడి తమకేమో గొప్పసంఘబలమున్నదని భావించి తగవునకు సిద్ధముగా నున్నట్టియు పాండిత్యమునందుతగుపాటి సామగ్రిలేనట్టియు శ్రీకొప్పరపుసోదరకవులతో జరుగుచున్న తిట్లతో కూడినచర్చవల్ల భాషకుకాని దేశమునకుగాని యెట్టిలాభమును లేదని నాతలంపు యీకొప్పరపువారు గురుకులవాసముచేసి పాండిత్యము గడించియుండలేదనుసంశయముందరకును విశదమె కాని వారియందభిమానముగలవారు మాత్రము వారియందెక్కువగణ్యతను తెచ్చిపెట్టుటకు తమశక్తికి మించినప్రయత్నము చేయుచున్నారు యింతమాత్రమునవారికి లేనిపాండిత్యమును గొనితెచ్చెదరా . . వారికున్న పాండిత్యమునకు తగుగౌరవము నిల్పిన నంతెచాలును , . బ్రహ్మశ్రీ తిరుపతివెంకటకవులతో అకారణముగా తమసితి తామెఱుంగక కలహమునకుదిగుటచూడకొండతో డీకొననెంచు గొర్రెపోతుచందము జ్ఞప్తికివచ్చుచున్నది సంఘబలముండిన నుండుగాక ఇదేమియన్యాయము యిందులకుకారణము శాఖాభిమానుల ప్రోత్సాహమే,వారుప్రోత్సహింతురుగాకవీరేలసమ్మతింపవలెను . . . వారిపేరు లఘువారెవ్వరు . . .

జగ్గయ్యపేట 4-7-13. శ్రీ॥ వీరభద్రయ్యవ్రాలు.

ప్రాజ్ఞు లెఱుఁగనిది లవమును నుండదు, వారికాయీయాచరిత్రగ్రంథములతోఁ బనియే లేదు, కాని కొన్ని కారణములవలన వారుగూడ నంతరంగవ్యతిరిక్తముగా నడువ వలసివచ్చును. అట్టివారు మరలఁ దమయంతరంగముల నన్యథా వెలిపుచ్చుటను గూర్చి పూర్వరంగమున దిఙ్మాత్రప్రదర్శనము చేయఁబడినది- ఇట మఱికొందఱనుగూర్చి ప్రసంగింపఁబడుచున్నది- ఈయుత్తరముం దిలకింపుఁడు.

...“ అయ్యా, ఇందుతో... సంగతులు కొన్ని...వ్రాసుకున్నాను,...నేను వ్రాసినసంగతి ప్రమాణస్ఫూర్తిగా నిజమైనదిగా

ని...లలో కొందరివలె అభూతకల్పన కల్పించివ్రాసినవి గావు,అవసర మగునేని యీప్రస్తావము జర్పిన శ్రీ శాస్త్రిగారివల్లనూ, వెంకటసుబ్బ య్యగారివల్లనూవొప్పించెదను... కొప్పరపుసోదరులచే పిసపాటియందు జర్పబడిన సభయొక్క విషయములుకొందరివల్ల నాకు తెలియబడి వాటి లోనిజమనినమ్ముటకు...వీలులేని...యీస్తుతులలోనినిజానిజములు తెలి యగోరియుండగా,కారణాంతరముచే నాటిసభకగ్రాసనాధిపతులున్నూ, అగ్రహారీకులున్నూ. ఆధునికాంధ్ర మహా కవులున్నూ, సుప్రసిద్ధు లును నగు బ్రహ్మశ్రీ అమరవాది రామశాస్త్రిగారి నివాస గ్రామము గు బాలేమర్రి నేనువెళ్లి శ్రీ రామశాస్త్రిగారిని గూర్చి, అయ్యా. . . గనుకశలవీయగోరితిని, అనికోరగా, నాసుధీవరులిటునుడివిరి, ...అవుట వల్లనున్నూ, ఆసభజరుగుటకు మూలకారకులున్నూ, అప్పటిచూ ఖండం...గున్నూనగు . . . పంతులుగారిప్రోత్సాహంవల్ల నేనాసభక గ్రాసనాధిపతిపదవి నొప్పితిని, . . . పండితులు అగ్రాసనాధిపతులు గానుండదగినకవులు సోదరులుగారని నేను స్పష్టముగ జెప్పెదను- నే ను వారిని గూర్చి చెప్పిన . . . పద్యములుగూడా శ్రీ . . . గారి...వ ల్లనని మెరగుడు, అని అనుచుండగా, అంతకుముందునుంచి అక్కడ కూర్చున్న వారిలోనివారున్నూ, అగ్రామాధికారులున్నూ, . . .న్యా యైకపక్షపాతులున్నూ, నగు బాలేమర్రి వెంకటసుబ్బయ్యగారిటునుడి విరి, "శాస్త్రిగారూ! నాటిసభ యందు సోదరులనుగూర్చి... పద్యములు చెపనిటకు మనస్సొగ్గకయూ, చెప్పకుండినచో బంధుమిత్రులమనసునొ ప్పింపజేసినవాడ నవుదునని యెంచి ఎట్టకేలకు . . . అనునర్థముగల ప ద్యములను జదివితిని . . . యీపద్యములు సోదరులు విని. . .తోను న్నూ వంశీకులతోనున్నూపోల్చిరేకానితమ్మునుగూర్చిపొగడలేదని . . యిదిగాకబ్రహ్మశ్రీ తిరుపతి వెంకటేశ్వరులకుసంబంధించు, అవాచ్యప్రసం

గములుసభలో ప్రారంభించుటయే కాక వారి నేమోసాధించెదననియొక డు, . . . అనాదినుంచి పెంచ్చుకు పనుగనున్నా తగ్గుకుదో మనుష్యు పోల్చుటకలదు గాని వీరిపట్ల దీనిని కూడా ప్రయోగపర్చుటకు తగ దని నేను చెప్పెదను" యీసంగతులు బాతేమర్త్రి గ్రామములో బాతేమర్తి లక్ష్మీనరసింహంగారియింట్లో చర్చించబడినవనియు యధార్థము లనియు నేను చెప్పుచున్నాను,

కలవకొలను రామయ్య, వరపురామకృష్ణయ్య, యీనాందారు,
పెదపరిమి, మకాం, కొండపటికెల్లు, నందిగామ పోష్టు. కృష్ణాజిల్లా,
ది 20, November 1913.

వీరివలెనే బ్ర॥ శ్రీ॥ వేదము వెంకటరాయశాస్త్రులవారుగూడ దమయంత రంగము నొకసంపన్న గృహస్థునకు నొసంగియున్నారు. ఆయంశమును దెలుపు నుత్తరము నేమిటను నుదాహరింప నసమర్థులము, లక్షోపలక్షలుగా జెప్పుచున్నారము, వారియంతరంగము వేఱు, ముమ్మాటికిని. వేఱు, వేఱు, వేఱు, దీనినిటులుంచి శ్రీ శాస్త్రులవారి మెప్పు నీక్రింద నుదాహరించుచున్నారము.

(1914 సం॥ జనవరి 1వ తేదీ కృష్ణాపత్రికనుండి)

. . . వేంకటరాయ శాస్త్రులవారు చెప్పుటలో . . . అన్నిపద్యములును మిగుల బాగుగానున్నవి లోపములేకనుపించలేదు (ఉభయ భాషలయందును) వీరికి కల సమర్థతను వెల్లడించుచున్నవి. . .

పైయక్షరములలో మిగుల సంశయింపవలసినది, మాచేఁ గుండలీకృతమగుభాగము, దానిఁగూర్చియే శ్రీ శాస్త్రులవారికి మున్నుదాహరించిన సంపన్న గృహస్థుత్తరము వ్రాసినది, ఇంతవఱకు నడచిన ప్రసక్తియెల్ల మేమెఱిఁగినదియే ఇట్టిప్రసక్తి కిడిన ప్రత్యుత్తరమే చూడరాని కష్టంబాటులతో వచ్చినది, అందలి సంగతులనే మే మనుమాన ప్రమాణమువలన గ్రహించినది, మాయనుమితిలోఁ బొరపాటున్నచో శ్రీ శాస్త్రులవారు తెలుపఁదగుదురు, వారు సర్వథా పెద్దలు, మాయనుమానమును బలపఱుపఁదగు మఱికొన్ని బీజములు దాహరింపఁ బడుచున్నవి.

యేలూరు 20-1-1914

"...మహారాజశ్రీ మంత్రిప్రగడ భుజంగరావు గారిలోపల వివా

హము నాల్గవరోజున మహారాజశ్రీ కొప్పరపు కవీశ్వరులను ...పార్వతీపరిణయము చెప్పుమనగా చెప్పినారుగాని యేమీ బాగాలేదు గంటకు 75 పద్యములచొప్పున చెప్పినారు, ఆశుకవి శిఖామణీ యని బిరుదుకూడాయిచ్చినారు తరువాత ... గారు వీరిని వెంటబెట్టికొని .. దగ్గరకువెళ్లి అడుగగా నిరసనభావము చూపుటవల్ల మోతేవారిని .. పడితేవారు ఒకసభచేయించినారు ఆరోజునకూడా బాగాలేదు, ... వీరికివున్నబిరుదులన్నీ స్వశాఖాభిమానులుయిచ్చినట్లు తోస్తుంది ...

గుండు వెంకటకృష్ణమూర్తి.

Ellere, 5—2—1914

తామువ్రాయుచున్న గుంటూరిసీమ రెండవభాగము తయారు అయిన వెంటనే V. P. ద్వారా నాకొకపుస్తకమును పంపించగోరుచున్నాడను కొప్పరపువారికిని మీకునుగల వివాదమందు విద్యావిషయము పరిశీలించుటకన్న శాఖాభిమానమధికముగా యుండుటచే వారు ఆవేషములతో సంచారముచేయుచున్నారు. యీమధ్యయిచ్చట మోతేవారి ఆఫీసులో కొప్పరపువారు చెప్పిన ప్రహ్లాదచరిత్రి ఆశుకవిత్వమువల్ల వారి పాండిత్య పటుత్వము న్యాయబుద్ధి కలిగినవారికి తెల్లమైనది ... సభా మధ్యమున కొండగుంటూరినాగభూషణకవిగారు ప్రశ్నించగా అది తప్పించుకొనుటకు యెన్నోతప్పుదారులను త్రొక్కియు తుదకు మాకు అంతే తెలుసునని వెల్లడిగా కవులు నుడివిరి ...కొందరు శాఖాభిమానులు ..., న్యాయవాదులమని పేరుధరించి .. న్యాయబుద్ధివిడిచి ...అడ్డమువచ్చిరి. ... చిత్తగించవలెను

T. Kamanjulu Naidu. Ellore

మఱియుం జేతపూడిప్రకాశము గారను నొకవిద్యావయోవృద్ధులా నాఁటిసభ కేఁగి వచ్చి ప్రసంగవశమునఁ జెప్పినయక్షరము లాయాయీయుత్తరములను బూర్తిగా బలపఱుచుచున్నవి, శ్రీరాజాభుజంగరావుగారును, శ్రీదాసుగోవింద

రావుగారును, శాఖాభిమానులై సోదరులను సుకవులంజేయఁ బ్రయత్నించుచుండుటు లనేకమాయీసభకు సంబంధించినవి కలవు, అందు సంపూర్ణావధాన మొకపరియేని యేజన్మమునఁ గూడఁ *జేయనివారికి 'అవధానపంచానన' శతావధాని, అనుబిరుదములను శ్రీవారు తమయాహ్వానపత్రములందు లిఖించుట యొకటి, సర్వసామాన్యముగా నేర్పడినయాశుఘోషాప్రయుక్త మగుసభను శ్రీగోవిందరావుగారు, పరీక్షార్థమై యేర్పడినదానిఁగాఁ బొల్చఁజూచుట వేఱొకటి, ఇదియిట్లుండుఁగాక. వీరిరువురును వహించినశాఖాభిమానము మాత్రము శ్లాఘ్యము కాకపోదు. ఏమనఁ? శాఖాభిమాన, కులాభిమాన, గోత్రాభిమానాదులు ప్రతిమనుజునకు నుండఁదగు సద్గుణములు, అదియట్లుండె, ప్రకృత వైవాహిక కవిమండల సభకు సంబంధించిన యీక్రింది పంక్తులం దిలకింపుఁడు.

(1914 వ సం॥ జనవరి నెల1వ తేదీ, సుదర్శినిపత్రికనుండి)

వైవాహికోదంతము.

...సుదర్శినీ పత్రికాధిపతియైన కస్తూరి శివశంకర కవి గారిని శ్రీరాజాగారు సభకు నాహ్వానముఁ జేసినతఱిని ఆయనచే శ్రీవారికి వ్రాయఁబడిన విజ్ఞాపన మీక్రింద నుదాహరించఁ బడుచున్నది...

చ॥ తిరుపతి వెంకటేశ కవిధీరులకున్ గొప్పరంపు సో।
దరులకుఁ గల్గుచుండెను గదా చిరకాలమునుండి పాండితీ।
తరతమతాపరీక్షకయి దండివివాదము దానిఁ దీర్పఁగా।
నొరు లెవ రింక నీవు వినకుండిన సత్కవిరాజచంద్రమా.

---

*శ్రీశివాభ్యర్థనమిది — ది. 26-6-13

కం॥ గుంటూరుసీమఁ జనవిభుఁ। గంటిన్ గొప్రంపువారు గర్వోద్ధతులై। గెంటిన వ్రాఁతల విద్య, తక్కింకులగు వెందు వారికర్మమె కాదే, తే॥ గీ॥ మారదేశంబున నదున్న కారణమునఁ। బత్రికలె మాకు దిక్కయి పలికెనందు। నవియు సత్యేతరము గూడ నభిలిఖింపఁ। దత్త్వమిదియని తెలియఁగాఁ దరమె మాకు, చ॥ ఆరయక పత్రికాధిపతులందఱు నజ్ఞులు పంపులేఖలన్, బిరబిరఁ గూర్చివ్రాయుదురు విజ్ఞశిఖామణులైన నేలొకో, పరువడి"దున్న యీనెననఁ బట్టుఁడు గట్టుఁడు గాట,, నం

చ॥ కడు రసవేత్త వీవు బహుకావ్యనిబంధనచాతురీధురీ
ణుఁడవు రమావిలాసుఁడవును న్మతి యింతకుఁ ద్యాగభోగరా
యఁడవును నయ్యుఁ దిర్పతిమహాకవియుగ్మము నేల పిల్వ వి
ప్పుడెకద యర్హమైన తఱి వొల్చెదు నిన్నిదినాల కెంతయున్.

వెండియుం బండితకవి మండలాఖండలు లగు తిర్పతి వెంకటేశ్వరులను విడిచి మీరలు గావించు పండితకవిసభ యెట్లుసార్థకమగు? మీరు కవులయ్యును భుజంగరాజులగుటచే మీకుఁ బక్షపాతము విరుద్ధ ధర్మమయ్యెడిని గదా! మీయట్టి చాలినవారు పూనకున్న నీ కార్యమెంత కాలమిట్లు విచారణీయమై యుండవలెను. ....ఇందెవరి కెవరు బెదరుచున్నారో తజ్ఞులకుఁ దెలియవలయును...

పైపంక్తు లనేక సందర్భములను వ్యక్తీకరించుచున్నవి. మేను శ్రీవారిగేహమున జరుగువివాహమున కాహ్వానింపఁ బడనివారము కాము, మాకుఁగా వేఱుగ

చుసం। బరపడువానిపోలిక నెగివాస్తనమున్ గనఁజాలరక్కటా...కం॥ని నన్ సోదరకవులాగి। మానగరమునందు నైనమాన్యతఁజాలం।గా నుడువుపురఁట యటన। ద్దానిన్ వ్రాసెదను గోరెదను బ్రకటింపన్ తే॥ గీ॥ ఇం దసత్యంపు వ్రాఁతసుంతేని లేదు। వారియందున లవమేని పగయులేదు। సత్యమును వెలిఁబేయు వాంఛన్ దవిలితి। సాక్షులున్నారు పెక్కండ్రు చతురమతులు, కం॥ ... ముస్తావ ల రామ ముఖ్యుండు...చేసెవేడ్క నస్తాహంబున్, క॥ అపుడు కొవగంపు పెద్దక వి,.. పద్యములన్...,జదువగఁ। ... లేదీతనికిన నిరి తజ్ఞులగు బుధుల్, శా॥ శబ్ద జ్ఞానము లేదు సుంతయయినన్ సాహిత్యమున్ లేదితం। డబ్బంబుల్ ప్రథ వాదు లన్ జదువునట్లాత్మీయపద్యావళిన్ ।శబ్దం బాకనమంటఁగాఁ జదువునిశ్శంకంబుగా వర్షమీ। నాబ్దధ్వానముఁ బోల్పవచ్చుఁ గవితావ్యాహారమిట్లొప్ప నే,క॥ అసిత మలోఁ దమరనుకొని। కనికొప్రవుటతని కనిరి ''కవిపాటకు నెం।దునుఁజాలవీవు చదువుము, తెనుఁగున్ సంస్కృతముఁ బిదపఁ దీర్పుముకవితన్ ... తే॥ గీ॥ మనుచరిత పద్యములుకొన్ని...గొప్పపుంగవిగు ప్పె...యంద ఱపుడిహిహీ యనిమందలింపఁ... సీ॥ ఒకరువ్య స్తాక్షరి- నెనఁగెద మన దాని యత్నంబుఁజేయ లేదనియెనుగవి, కాం

సభ నేర్పఱుపకున్నను శ్రీవారందఱితోపాటు నమ్మాహ్వానింపక పోలేదు, ఇంతకు మున్నుచాలదినములనుండి 'విఘ్నేశ్వరుని పెండ్లివలె, నాఁగియున్న వేమవరాగ్రహారశతావధాన ప్రయుక్త సన్మానమునకుఁగా గుంటూరు వెళ్లవలసివచ్చినది, ఆయీసందర్భమును మా'నక్షత్రకుని' విచారవాక్యములవలన నింతకు మున్నే స్ఫుటముగాఁ దెలిసికొని యుందురు, ఎట్లో దానిని ముగించుకొని శ్రీవారిసందర్శనమునకు రావలయు నన్న రావచ్చును గాని వచ్చినచో—

'అవధానిపంచానన' యన నేమి, శతావధాని, యన నేమి"

అని సోదరుల నడుగకున్నను శ్రీవారి నడుగ వలయు నని లోలోపలఁ గుతూహలము బోలెఁడు కలదు, ఈప్రశ్నము వైమనస్యమునకుఁ గారణ మగునే కాని తగిన సదుత్తరము రాఁదగినది కాదు, కావున నాప్రయత్నము సంక్షేపించుకొంటిమి, ఆయీవిషయము ప్రకృతమున కంతగా సంబంధించినది కాదు, ఈవివాదము శాఖాభిమాన ప్రయుక్తమైనదిగా నెంచఁదగదనుని యోగిశిఖామణు లనేకులు గలరు, ఈయంశమును ధ్రువపఱుపఁదగు ననుభూతాంశములెన్నో కలవు, అందొకటిమాత్ర మిట నుదాహరింపఁబడుచున్నది.

వ్యపాఠంబునొ-క్క-రడుగఁగా వానిఁజదువ లేదనీ చెప్పెనరసతముఁడు, ఒగిఁబురాణార్థంబు- నొకరు కోరఁగ నెప్డు చెప్పుట లేదని చెప్పెమేటి, ఒకరక్షరనిషేధ-మొనరింతుమన్న నెక్కు-డుభారమగునని యుడిగెధీరుఁ, తే॥ గీ॥ డిట్లుధారణ, పాండితి-నెఱుఁగక యె వ।ధానమనిపరుగురకుఁబ-ద్యములఁజెప్పె। నెల్లజనులిహిహీ? యని-పెల్లుగోలఁ। జేసి రిదె వారియవధాన-మో సుధీంద్ర... ఉ॥ అంతటఁ గొ్రపుంగని... వెంకనఁ దెగడ... నీరసన- నిప్పుడె... పాఱుఁడాయనెౕక॥ అనవుడుఁ గవిభయమెదఁగొని। చనియెన్... తే॥ గీ॥ ఆర్యా? వీరలుమాపురమందుఁజేసి, నట్టిపని యిదియే పొంది- నట్టి గౌరవంబిదియె వేరొకటిలేదు- వారలచటఁ, బ్రమదమున నాడునుడులు ద- బ్బఱలు వినుఁడు... ఉ॥ కావున సత్క-విత్వమును గానని యిట్టి కవుల్ వచించుమి, థ్యావచనమ్ములన్ గలఁత నందక యుందురుగాత మానవుల్ భావమునందుఁ బండితులఁ బల్మఱుమెత్తురుగాత సత్యపుం,ద్రోవఁ జరింత్రుగాతఁ బెఱత్రోవలఁ దోఁగక కొ్రపుంగవుల్.

ముదిగొండ నాగవీరేశ్వరుఁడు కళస్తుబజారు, శికిందాబాదు

చ॥ ఒకదినమందు గర్తపురి కొండొక దాపునఁ గట్టుచున్న పే
టకడఁ గనంగనయ్యె నొకటన్ సుగుణుండు నియోగియొక్కఁడం
తకు మును మున్నతండు విదితమ్ముగఁ జూచినవాఁడు గాఁడు, వి
నికి కతనఁ బూర్తిగా నెఱిఁగి కేవలసక్తుఁ డితండు మాయెడన్. ౧

ఉ॥ ఆమహితుండు మాయెదుటి కొద్దృతిపైఁ జనుదెంచి మ్రొక్కి "యో
స్వామి! భవద్యశంబు విని సారెకు దర్శన మాచరింప నెం
తే మదినూరుచుండ సుకృతోదయ మిద్దఱ గూడ మిమ్ముఁ దా
నీమెయి నీపురమ్మునకె యెట్టులో తెచ్చెఁ గృపాను షంగియై. ౨

ఉ॥ ఐనమ తేమి మిమ్ము మనసారఁ గనుంగొని మాటలాడు పు
ణ్యానకు దూరగుండను గదా? మఱి నేను నియోగినౌట న
య్యో! నయమింత లేక తమయోగ్యత, యన్యుల శక్తి, పూర్తిగా
లోన నెఱింగి యుండి చపలుల్ కలహం బిదివెట్టిరీసునన్. ౩

క॥ "కఱికుక్కఁ గంగిగోవుగ, విరచింపఁగ నెంచి" రంచు విని నెమ్మది నీ
చరితము హుళిక్కి పుక్కిటిపురాణ, మనియెంచుకొందుఁ బూర్వంబెపుడున్. ౪

చ॥ ఇపు డెటువంటి ప్రాజ్ఞతను లేని జగమ్మున నుండవచ్చు నం
చపరిమితమ్ముగాఁ గలిగె నాకునినమ్మిక, లేనిమాట తా
నెపుడును బుట్టదొక్కయెడ నెట్టులొ పుట్టిన నిల్వనేర దే
చపలుఁడొ యట్టివాఁ డొకఁ డెసంగుటనే జనియించె నానుడుల్. ౫

చ॥ అదియటులుండనింతు మనమందలి కోరికి దీర్చుకోఁగ మీ
పదయుగదర్శనంబునకు వత్తును వెంటనె కక్షలోనిదు
ష్ప్రాదుఁ డెవఁడేనిఁ జూచి మఱి యేమనునో యనిసంశయింతు, దు
ర్మదులకు నక్కటా! కలదె మంచియుఁ జెడయునడ్డ మాకయున్. ౬

చ॥ "అతఁడు నియోగిగానఁ దగఁ డాసనసత్కృతి" కంచు మీరువ
లిక్కితిరె వృథాగ నెందులకు లేపిరి కక్ష నియోగివైదిక ప్ర
తతికి, విద్దెయున్నయెడఁ బక్షము యుక్తము విద్దె లేనిచో
వితగద పక్షపాత మవివేకుల పద్ధతు లిట్టివేకదా.

చ॥ అని తన నెమ్మదిం గలుగునట్టి యథార్థము నెల్లఁ జెప్పి తోఁ
చినగతి నొచ్చుకోఁ దొడఁగె స్వీయులొనర్చెడి దానినైనన

జ్ఞనులు దురుద్యమంబును బ్రశంస యొనర్చరు గాని వారణం
బునకు యతింపఁ గొంకుదురు మూర్ఖులకుఁ జగమెల్లజంకుఁగా.

ఇట్టినిష్పక్షపాతులను గణింపక మాసోదరులు తప్పదుసృష్టులు లోనగుకార్యములచేఁ దమకుఁ దోడ్పడ నుంకించుసామాన్యులను మిగుల గౌరవించుచున్నారు,ఆసృష్టిస్వరూపమింతకుమున్ను 1వ పుటలోనుదాహరించినదియే,(వతెం నరసింహయ్యలేఖచూ) మఱియొకటి యిటఁ జూపుచున్నారము.

(ముక్కికిముక్కినకలు) 28-7-13.

... మీరు ప్రకటించిన గుంటూరుశీమ అను అబద్ధపు పుస్తకము పీఠికలో 41 పేజిలో మీపుస్తకమును ది 1-3-13-వ తేదిన నాకు వీపీగా పంపింపుడనికోరుచు నొకజాబువ్రాసినట్లు ప్రచురించి యున్నారు అట్టిజాబును మీకునేనెన్నడును వ్రాసియుండలేదు ఆయుత్తరమును మీరే యేయాధరమున బ్రచురించితిరో వెంటనే తెల్పవలయును.

పోతరాజు వరదయ్య, సంతమాగులూరు పోష్టు.

ఈయుత్తరముఁగూడ మొదట వ్రాసినవరదయ్యగారే వ్రాసియుందురని మామనస్సాక్షికి వచ్చుట లేదు, అందలిలిపికిని, ఇందలిలిపికిని,లేశమును బోలిక లేదు, అయినను నిందలితత్త్వమును దెల్పుటకు నిజమైనవరదయ్యగారు ప్రార్థింపఁబడుచున్నారు. ఆయీమాయవేషములెల్ల ముందు శ్రీసోదరులుప్రకటింపఁబోవు 'నారాయణాస్త్రము' లోనగునేతిబీఱకాయపాత్రములయందుఁ జూడఁగలము, తత్ప్రతిక్రియ యగు'నమస్కారమున' వానితత్త్వమును దెల్పఁగలము, కావున నిటఁ జర్చింపవలసినది లేదు, సోదరు లిప్పుడొనర్చుచున్నపరిశ్రమమెల్ల *నెల్లైని ప్రకృతచరిత్రబోధకము లగుమాగ్రంథములను మాయింపవలయు ననితప్ప

---

*గుంటూరు 17-2-14

...గడచిన సంవత్సరం ది 14-6-13 తేదీన వేమవరఅగ్రహారం సమీపగ్రామ కాపురస్తుడు...అనువారు మీపేరవ్రాసిన పుత్తరం వేమవరం శతావధానపీఠికలో నుదహరించి యున్నారు. ఆపుత్తరమునకు వ్యతిరేకముగా షుమారు నెల రోజులక్రిందట సోదరకవులు...గారు కొప్పరం వెళ్లగా వారికి విందుచేసి పద్యము

వేఱొకటిలేదఁట! ఇందులకు వీరు వారివారిపేర వ్రాయునుత్తరములు కడు శోచ్యస్థితిలో నుండుటయు, ఆ కారణమున వీరు వారివారిచే సందలింపఁబడుటయుఁ బ్రత్యక్షముగా నే మెఱుఁగుదుము, ప్రకృతము సోదరు లొనర్చుచున్న:—

'కష్టము కిష్టారాయనికే యెఱుక'

సర్వథా వారియుద్యమము ఫలించుఁగాక, ఇంతకుమున్ను తమపై ననాత్మను వంచించి యవాచ్యములను బ్రచురించిన ప్రల్లదులకు వీరు చూపనెంచిన కృతజ్ఞతాస్వరూపము నీక్రిందిసోదరులయుత్తరమువలనఁ దెలిసికొనవచ్చును.

శ్రీ-పోతరాజు లక్ష్మీనరసింహసత్కవికి,ప్రియమిత్రమా? మీ కాహ్వానపత్రికలు వచ్చియేయుండునుగదా . . . మీకు వినుకొండ, సోలస గ్రామములలో రెండుచోట్లనుసన్మానశూన్యమయ్యెను . . . మీకుప్రథమముగాశ్రీ- విద్వత్ప్రభువర్యునిచేసన్మానముచేయింపవలెననియు, . . . మీ పేరచ్చట వెల్లడిచేయవలెననియు, . . . దలంచితిమి, . . . కాన . . . 15వ తేదీ సాయంకాలమున కిచ్చటికి తప్పక వచ్చితీరుడు మీకుఁ జెప్పవలసిన సంగతులనేకములు గలవు, . . . అదివివాహము . . . కావున . . . ఘనంబౌ వస్త్రములు, ఉష్ణీష . . చెప్పనక్కఱలేదుగదా, . . . 1-2-తావుల కాగితములు, ఒక పేన్సిలు, ఉండవలయును, . . . ఇట్టిసమయములో మీరు వెళ్లఁడికి రానిచో నిఁకెనెప్పటికిని, ఏలూర్వారు, ముప్పాళ్లలో సాహుకార్లు ఎప్పుడును సభచేయింతురా, అని ప్రతీక్షించుచుండవలసినదే కాని వేఱు కాదు, . . . కాన రేపుసాయంకాలమునకు మిమ్మురమ్మని కోరుచున్నాఁడ, . . . ఆంతరంగిక మిత్రత్వకారణమున నిట్లు వ్రాసితిని, . . చి॥ నాన్నికంటి(గురునాధుని)యొద్ద వివాహాహ్వాన పద్యగత్నావళియును మహా

లచే భూషించి" యీవుత్తరంలోని సంగతులు నాకు తెలియవు, యెవరు వ్రాసినారు" మొదలైన సంగతులతో వారి స్వదస్తూరిని నొక వుత్తరం సోదరులు వ్రాయించుకున్నారట . . . మీకువుత్తరం మొదట వ్రాసి తిరిగి యీలాగు వారికి వ్రాసియిచ్చుట చిత్రముగావున్నది . . . . ,,

W. V. Subbayya.

పుస్తకమొకటికలదు, దానితో నత్యవసరము, కాన వానిని విచారించి. . . వీండ్రిచే బంపవలెను, . . .

12-12-13　　ఇట్లు భవన్మిత్రుండు,

కొ॥ వెంకటసుబ్బరాయశర్మ.

. . . బాలదాసత్వమునకు (విశ్వనాథునిం) బుత్తెంచుము,

ఇందుం గుండలీకరింపం బడిన గురునాథ విశ్వనాథులే గురువిశ్వనాథ కవులు, అనుప్రల్లదులు, ఇప్లైందఱనో పోవరులు కవుల నొనర్చుచున్నారు, దూరగులు మోసమున మునుంగుచున్నను ఒగ్గఱవారు నొచ్చుకొని *నిజమును వెలిపుచ్చుచున్నారు, ఆయీ 'గూడుపురాణీ' లోనికొందఱయోగ్యతలను జెల్పువ్రాసములనే యభినవసరస్వతి యుపేక్షించినట్లు వెనుక వ్రాసియుంటిమి, గ్రంథవిస్తర భీతిచే మేముగూడ వారివారి వాక్యములనెల్లనిందుదాహరింప లేకపోతిమి, విషయ స[illegible]యు వాఙ్మయజాలకున్నను శైలీప్రదర్శనార్థమై కొన్ని యక్కరములను మాత్రిమిట నుదాహరించెదము

---

*. . . తమకు హెచ్చరిక అనివ్రాసిన కవీశ్వరులు యేమి తెలియనివారు. వారిని గురించి క్రిందవారివిశేషంబులు వ్రాయుచున్నారము. గురుకవిగారియొక్క బుద్ధిబలము. ఈక్రిందిసంగతులవల్ల తెలియును. ఒకరు 'యేలూరిలో జమీందారు గారికొమార్తెవివాహవిషయంబులో కొప్పరపు కవీశ్వరులకు యేమి బహుమానము యిచ్చినారు. అని అడుగగా మెడల్సులు యిచ్చినారు ఒకొక్కటి 30 శవర్లు యుండునని చెప్పిరి. యెంతవెడల్పు, యెంతమందము, వుండునని ప్రశ్నింపగా అర్ధగజొవెడల్పు అర్ధగజొమందము వుండునని చెప్పినారు వారియొక్క బుద్ధిబలము దీనిలో తెలియును. విశ్వనాథము అనుకవికి 10 సంవత్సరములు వచ్చిన పిదప 'కృష్ణా' అనమునిసయెడల 'కుత్సా' అనెడివాడు యిప్పుడు యితనికి 15 సంవత్సరములు వయస్సు యుండును. ఈసంగతులను బట్టి వారియొక్క సంగతి మీరే గ్రహించుకర్తలు. హెచ్చరిక అనివ్రాసిన పద్యములు కొప్పరపుకవీశ్వరులు వ్రాసి వీరల పేరులు పెట్టినారు. విశ్వనాథను అనేఅతను పోతరాజు లక్ష్మీనృసింహ కవిగారి సహోదరుడు.........''　　(చేబ్రోలు,) 10-1-14.

సాలసగ్రామం, ఫిరంగిపురం పోస్టు, గుంటూరు డిస్ట్రిక్టు.

(1)...సీ॥ గుడ్డిపిల్లమరకడ నడ్డదిడ్డపుఁగూఁతలను గూయుటాయని యనెడివారు. . . . తే॥ గీ॥ తనదుబండారమును మంగతాయియొద్దఁ, జూపఁగా వలెనో యంచుఁ జోద్యమనుచుఁ, బలువిధమ్ములఁ బలికిరి పాప మతని. సరసులైనట్టియాసభాస్తారులెల్ల॥ తే॥ గీ॥ లౌకికజ్ఞానహీనులు లక్షణంపు, వాసనను గాంచె మెఱుఁగనివారలెల్ల, సుకవులకు శోభగూర్చెడుసుజనులగుట, వారు చిరజీవులై యుండ వలయుఁగాక॥

---

(2)...మ॥ పినవయ్యన్ గడుహేయపద్యతతి తద్వ్యాఖ్యాతకారుణ్యుచే। తను నాతండదివిన్నదాదిగను జింతన్ జేయఁ జొచ్చెన్ గవీశుని మర్యాదను జేయహెచ్చుగఁ; గవీశుం డద్ది గాంచంగ లే, కనుమానం బొకయింతలేక కడుధైర్యం బొప్ప నుండెం బుధిన్॥ . . . ఉ॥ పాపము . . . లకుఁ బాలుగనయ్యెను శర్మశాస్త్రియుం, చాపలుగాకి కిట్టులనె యంతట నంతట నైనఁగాని తా, నీపనులెల్ల మానఁడని యింతనెయాతఁడు సిగ్గునొందెనే?, 'యీపని యెంత పాని,కని యెంచెడివారును నైరి వీటిలో॥ . . . సీ॥ ఓదార్పవచ్చిన యోజఁ జేరిది నీకు మర్యాద గా,దని మరలువారు, ... 'తగనిగర్వంబూనెఁ దగినలాభం బొందెఁ గను బుద్ధినిఁక,, నని చనెడివారు॥ గీ॥ పలువురును బలువిధములఁబలికిపలికి। యేడ్చువానిని మఱిమఱియేడిపించి। యెఱ్ఱమన్నుగఁ జేసి రే నేమివ్రాతు, నెంతయైన స్వభావోక్తికే కొఱంత॥ . . . సి॥ 'పిప్పికూఁతలుగూసి . . . . దినువారెల్లఁ గవులనఁబడ,, రటంచు. . . . తే॥గీ॥ పురమునందలి పెద్దలు పొలుపుమీఱ, నాఁడె సిద్ధీకరించిరి యంతనుండి, యింటిలోనుండి వెల్వడఁడెంతకష్ట, మబ్బె నాతని కౌరార? యహహా కర్మ॥......,,

పాపము, సోదరులీపాటికేని మంచితోవకు వచ్చువారేగాని, మనోరంజనీ,హితకారిణులవ్వారి నేమో యుద్ధరించుననుభ్రాంతి వెనుకకు లాగుచున్నది

అవి చేయుచున్నయధిక ప్రసంగమునకు సుపర్ణినీపత్రికాధిపతికన్నఁ జక్కని హితబోధకులు దొరకరనుట నిక్కము, కాని యిప్పుడిప్పుడాయనంగూడ నతిరస్కరించి దూషింప మొదలిడుచున్నవి, సోదరులారా! వానికన్నను మించి ప్రసంగించుచున్నట్లు పూర్వరంగమునఁ బెక్కు సందర్భములు చూపఁ బడినవి, ఇందు వారిరిష్టరుత్తరము చదివిన వారికి వారి వాచాటత పూర్తిగా గోచరించెడిని, వారిహృదయమునకుఁ గడు నికృష్టముగా నెక్కిన మా 'గుంటూరిసీమ' పూర్వరంగము, ప్రాజ్ఞుల కన్యథాగా దోఁచుటకుఁ గారణ మేమో సుంత విచార్యము కాకపోదు గానఁ దద్బోధకములు కొన్ని యుత్తరము లుదాహరింపఁ బడుచున్నవి.

అభినందనములు.

తమ సీమ పూర్తిగఁ జూచితిని. కడు రసవంతముగ నున్నది. తత్రాపి 'యతిక్రాంచిత్సంసారులు, అనుకందమునకు సాటివచ్చెడియొక పద్యము లేదు,...''

మ॥ అపురా! శీతధరాధరేశ్వరగుహావ్యాప్తాతి గాంభీర్యగ
ర్వవినాశిత్వదుదారవక్త్ర విసర ద్వాగ్జాహ్నవీపూరధౌ
తవిశుద్ధాశయపంకపామరహృదాదర్శమ్ములందెల్లఁ గా
కవిఘూకాననము ల్వివర్ణములుగాఁ గన్పట్టె నిప్పట్టునన్. ౧

మ॥ కలుషస్వాంతు లనామకు ల్సకళాధికార ప్రియు ''ల్సత్యవా
దులు'' నా పెద్దలడంగ సాదులయి సూదు లారిల దుర్మంత్రతం
త్రులు గూలన్ దమ 'సీమ' వాస్తవము నుద్ఘోషించుచో నందన
ల్గలరూపంతయు నెల్లవారలకుఁ దెల్లంబయ్యె నుల్లంబులన్. ౨

శా॥ అంభోధ్యాభనభస్సభోచ్చగత సూర్యాలోకసంతప్తులై
జృంభ ల్లక్కుచుఁ గృష్ణలోనఁబడి వే ''క్రిందెట్టు మీఁదెట్లు క్రి
ష్ణంభల్లై'' మటుమాయమై చనిన శుంఠ ల్గొంద ఱవ్వారిసం
రంభం బెల్లనడంగఁగాఁ దుదకు సీమ న్బట్టి రీనాఁటికిన్. ౩

శా॥ సత్యాధార మసత్యదూర మగుచున్ సర్వంసహాచక్రమం
దత్యౌన్నత్యముఁ గాంచి సర్వవిబుధాహ్లాదానుసంధాయియై
సత్యాభాసులగుట్టు బిట్టడఁచి విశ్వస్తుత్యమై యెప్డు గీ
ష్పత్యుక్తాగమరీతిఁ బ్రాలఁ గల దస్మత్సీమ నిస్సీమమై ౪

కాశీ కృష్ణాచార్యులు.

2-9-13.

శా॥ కంటిన్ గుంటురిసీమలోనఁ గనకక్షోణీజాత బీజోల్లస
త్ఫాంటాస్వాదననష్టధీకుకవిరాడ్వాంతిప్రణాదక్రియా
లుంటాకౌషధదాతృసత్కవిభిషగ్లోకోత్తరోపజ్ఞతా
కాంటక్యాపహదుర్జనార్జనముఖాఖండక్రమోద్దండతల్. ౧

మ॥ బళిరే భావత్కకషాయపానమహిమంబై జాడ్యమం దాగపుం
జలుబున్నీరు హరించెఁ గర్ణకటువుల్ చండాశుధారాశ్రుత
మ్ములునుం దగ్గె బడాయి దగ్గు లపుడే పోయెన్ జుఁడీ దొంగ వ్రాఁ
తలమాఱఁగన్నెఁకఁ బుట్టఁ గూడ దన లంతర్గామము లెల్లన్న వో ౨

శా॥ బండాటంపు మలిమ్లుచాళి మొగముల్ వాయంగ దన్నం బళా!
గుండెల్ కొండొకదాని కుండునె భవద్గుంటూరుసీమాభిధా
ఖండ గ్రంథనిబంధనోత్థకవితాకంఖాణికిం దక్క సీ!
వండు ల్సైతము రాలఁగొట్టిన దదే పాపమ్ము విద్వత్కవుల్. ౩

శా॥ చుట్టాలం దనియించుపూనికమెయి హెచ్చుల్ గ్రిచ్చులుం గొట్టి యే
లట్టాలుం బయిఁ బెట్టు కోక యెటూ కాలక్షేపముం జేయు నా
గుట్టుం గిట్టలతోడఁ జిమ్మినది మీ గుంటూరిసీమాహ్వయా
రట్టానీతవినీతవీతి నిజధారాచాకచక్యంబునన్ ౪

శా॥ గంటల్ గుంటకుఁ జేర్చి మున్నొకఁడు మీ గారాబు శిష్యుండు దా
నంటుంగాజు లొసంగె శాత్రవుల; కయ్యా! "యంతమాత్రంబు గా
నుంటేచా" లనుకొంటి మప్పు;డిపుడయ్యో! గాజులున్ రాల్చె మీ
గుంటూర్సీమ కృతిప్రతీతకవితాఘోటీఖురాఘాతముల్ ౫

శా॥ కల్లల్ కొల్లలుగూర్చి లోకము నెటో కన్గప్పి వాచాటపుం
జల్లు ల్గుప్పిన దొంగయుత్తరములన్ సంధించి రన్నన్న! మీ
ఫుల్లస్ఫారవచోరుచుల్గని తమఃపుంజంబు లెల్లేనియుం
దెల్లంబాఱు నటం చెఱుంగ రెద మాదే బన్నలో సత్కవుల్. ౬

శా॥ గేహేనర్దులు ప్రతికాళుల దురుక్తివ్యక్తి చాటించి నై
జాహంయుత్వముతో ముదంపడుట లాహా! కానఁగానయ్యె నీ
యాహూత ప్రపలాయికత్థనవచః ప్రారంభ సంరంభస
న్నాహంబు న్మొదలంటఁ గూల్చవె భవన్నవ్యామృతవ్యాహృతుల్ ౭

మ॥ గురుధిక్కారముఁ జేయునిర్వరను ము న్గాటించు మీ కిప్పు డీ
గురుగర్వాంధుల వీడుపెట్టు తగు? వీగ్గాపెట్టునందాఁక, నెం
దరయంబెల్లముకొండ మ్రింగఁగలధైర్యా వార్యుఁడకొండకొ
ప్పరము నీవ్వడు నటన్నమాట కలదే భావింపుఁ డో సత్కవుల్, ౮

శా॥ అన్నా? యెన్నిపథాలఁ బోయిరి త్వదీయానూనకీర్తి ప్రకా
శౌన్నత్యంబు హరింప దస్యు, లవు డాయాదాగ్గలోఁ గంపఁ గొ
ట్టి న్నిక్కంబుగ మీక చెల్లు నురు లీటాటోటులం 'బట్టికొం'
డన్నం బట్టఁగ లేర యంబునన కాదా? వారి కాబీరముల్. ౯

శా॥ జల్లింబల్లిదు లెత్తువారలఁట? యానత్కావ్య మెట్లుండునో?
చిల్లు ల్వెల్లని నామమే తెలిపెడుం జేఁ ద్రిప్పినంగాదె పో
ట్లల్లంతన్ బయికేగుదెంచు నటుపై సత్రస్తంబో? యత్రసంబోకో?
తెల్లంబే, చిరజీవి యా నటుల మీ ర్థీవింపుఁ డో సత్కవుల్ ౧౦

ఈ పద్యములు ..నాశరీరము చాలశోచ్యావస్థలో నుండుటచే నింతటితో నంతరింపవలసివచ్చునేమో యనుశంకచే నిప్పుడు పంపుకొంటిని నాయందుదయయుంచి వీనిని గ్రహించి నన్నాశీర్వదింపుఁ డని కోరుచున్నాను. రాళ్లబండి, వెంకటసుబ్బశాస్త్రి.

Guntur

......నిన్నటిదినమున నామూలాగ్రముగా తమసీమంజదివితిని చదువునపుడు ప్రత్యక్షరము హేనగగుర్పాటు కలిగించె ఇది అతిశయోక్తి కాదు కొన్నికొన్ని భాగములయందు తాము యాథార్థ్యమును వెల్లడింప వ్రాసినవ్రాతలు చదువుచో నాకు గన్నీరుపొడమె విశేషించి కొప్పరపు తప్పదుజాబు ఘట్టమున మీరు చేసిన కష్టము, మీరు వెళ్లినపోకలు, తిక్కనను మఱపించినవి భారతపు ఫక్కి యంతయు మీకొక్కరికే యలవడినది అపరతిక్కనయని మిమ్ము దలంచుచు మీపొత్తమును గన్నులనద్దికొంటిని ఇంతకంటె నాసంతోషము వెల్లడింపలేను ప్రతిపక్షులైనను నీగ్రంథమునుదిశుద్ధిగాశిరసావహించితీరవలయునని నానమ్మకము

B. Lakhmikantam.

...గుంటూరుసీమ చేరినది దానిని...అందుకొంటిని, దానిని చదివిననాటినుం
డియు నాకు కలిగిన యానందమును మీకు వ్రాయజాలను. మీరు వ్రాసిన వ్రాతకు నూ
మాగుంటూరులో అన్యాయముగా అక్రమముగా జరిగిన అల్లరికియేమి భేదము లేక
తమరు వ్రాసిన పుస్తకమువల్ల మాగుంటూరులో 'సత్యవాదుల,మనియు,...బొంగ
రులుపెట్టుకొని సంచరించుచున్న వారియొక్క డంబము అణచినది అని నేను రు
ఢిగా వ్రాయుచున్నాను. మీయెదుటపక్షము వారియొక్క...కట్టివేసినది ...,

11-4-13 గుంటూరు.   మాటూరి బసవయ్య.

చ॥ తిరుపతి వేంకటేశ్వరులు తెంపరులై మనక్రొపుంగ వీ
శ్వరుల వృథాగ దూషిరని వ్రాసెడువారికిఁ దారతమ్య సం
కరముగఁ బల్కువారలకుఁ గాకులఁ బత్రికలందుఁ బేర్లు ధీ
వరులకు 'రామకత్తు,యన వచ్చును గుంటురుసీమ నెంతయున్.

ఉ॥ ఎక్కడి వేంకటేశ్వరుఁ డిఁ కెక్కడి తిర్పతి! రామకృష్ణులే
దక్కఁగనీరువారిఁ, దగఁదక్కఁగ నిచ్చినఁ గ్రొపుంగవుల్
నిక్క విదల్పఁగా గలరు, నిశ్చయమంచని వ్రాయుచున్న యు
వ్వాక్కులు వ్యర్థమున్ సలుపువారల మిమ్ముల నెన్న శక్యమే. ౨

సీ॥ భువిమహాకవులతోఁ బోరిననసుభవింపక తప్పనాని యంచుఁ బల్కువారు
తిరుపతి వేంకటేశ్వరు లనఁ దిరుపతి వేంకటేశ్వరు లంచు వినుచువారు
ఆత్మకూరాదిరాజాస్థానగతకథాభాగంబులను జ్ఞప్తిఁ బట్టువారు
ఎదిరింప మునుపు వాయినిఁగట్టినట్టి పెద్దలంచరిత్రలు మదిఁదలఁచువారు ౩

తే॥ గీ॥ నిన్నగాకనె మొన్ననిందించినట్టి, రామకృష్ణులు దృష్టాంతరంబటంచు
సారెఁదలపోయఁ జేసె గుంటూరుసీమ,విబుధమండలమందు వ్యాపించువేళ.

మ॥ ఎలమిన్ గ్రొపుజల్లిసీమ,యును మీ రీవ్రాయు గుంటూరు సీ
మలఁ జేఁ బట్టి నిజంబుఁ దెల్పుకొని నమ్మన్ వచ్చు సత్యంబు ని
శ్చలచిత్తంబున, నంచుఁ బూనితిమి యోసాహిత్యయుక్తుల్ ! నియో
గులునున్ వైదికులన్న నొక్కటియె మాకున్ బెక్కు లింకేటికిన్. ౪

సోదరకవులు { దూపాటి తిరుమల శేషాచార్యులు.
వేంకటరమణాచార్యులు. } 5-5-13.

...గిరశ, గుంటూరుసీమలయొక్క భాగములచ్చుముగిసినతోడనే నాకుబంపుటకొరకు, నాపేరునురిజష్టరుజేసికొని...కృతజ్ఞతాబద్ధునిగావింపవేడుచున్నాను...నిన్నటిదినమున, కొప్పరపు వెంకటసుబ్బారాయ, కవిగారిగ్రామ మరుదేరగా గుంటూరుసీమవలన, వారి సుస్వభావము నెరిగినవాడనగుటచే, అయ్యా? గుంటూరుసీమందిలకించితిరా? తమజల్లిసీమయేమైనదని యడుగ, నేమేమో, ప్రగల్భములం బలికె, జల్లిసీమ, నెలదినములలో వచ్చుననిరి...గుంటూరుసీమయొక్క పూర్వరంగమును తనివిదీరగాంచితి, కొప్పరపువారి యసత్యప్రకటనలును, తమసత్యనిర్ధారణలును, మధురసుధాధారలొలుకు తమకవితానైపుణ్యమును నాకేగాక సర్వాంధ్రులకమందానందము నొనరింపక, మానవని ఘంటాపథముగఁ జెప్పకతప్పదు

మాకరాజు నారాయణరాజు. గుంటూరు 17-4-13

గవర్నమెంటుట్రయినింగుస్కూలు.

...గుంటూరుసీమ, చదివితిని. అఖండమగు మీకవితయందలి కథావిషయగమనము అత్యద్భుతముగనున్నది. ఈకథా సంవిధానపరిపోషణ ఆంధ్రవాఙ్మయమునందు ఒకరిద్దఱు సనాతనకవులయందు తిక్కన, పినవీరభద్రుఁడు, తక్క లాంఁటి వొడలఁగనుపట్టదు..."

రుక్మామూర్తి తిరువళ్ళూరు 2-7-13.

రాయప్రోలు సుబ్బారావు.

...గుంటూరుసీమ పూర్వరంగమను గ్రంథమును... నందుకొంటిమి...సదరు గ్రంథము మాసంశయములను బోగొట్టి నిజమైనవిషయములను దెలియఁబఱచినందులకు మేమెంతయుఁ గృతజ్ఞులము. "నిజమునిలకడమీదదెలియు" ననులోకోక్తి కల్లగాదుకదా? వేయేల! సర్వవిధముల యీగ్రంథము సప్రమాణముగాను, బక్షపాతరహితముగను, చరిత్రాత్మకముగను, వ్రాయఁబడినదనుటకు సందేహము లేదు. దీనింగాంచియైనను గల హేళనలు మౌనముద్రను వహింతురుగాత.

Secunderabad Daccan. ఏ. యస్. రామకృష్ణులు. 30th March 1913

ఉ॥ చూచితినండిసీమ, పరిశుద్ధవచోనిచయాభిరామ, వి
ద్యాచతుర ప్రమోదధనధామ, యథార్థ కథానకోక్తి ము
ద్రాచణకామ గాత్రిష్యకవి తంత్రబహిష్కృతి దేవభామ, యం
బాచరణాంబుజాతరసబంభర శ్రీపతి వేంకటేశ్వరా.

శా॥ ప్రాచీపశ్చిమదిక్ స్థితాంధ్రకుకవిప్రాణానిలాహీంద్రమై
వాచాదోషవిషాక్తరిక్తజనతావక్త్రావటాసారమై
భూచక్రోపకృతిప్రసూనలతికాస్ఫూర్జద్వసంతర్తువై
తోఁచెన్ జుండి చరిత్రయుగ్మము కవీందుశ్రేణి చూడామణీ. ౧

క॥ గీరతమా! యత్యద్భుత, ధీరులవసఁదేల్చె 'సీమ' తేల్చె సహోత్థ
శ్రీరాజులవస; నార్యులు, చారుప్రజ్ఞులు భవత్ప్రశాంతికి మెచ్చన్. ౨

భాషాత్రియశాలి. 2?-4-13 గుంటూరు అగ్రహారం

D. Ramaswami Sastri.

ఉ॥ దైవముఖమ్ముఁ జూచి సమతన్ వహియించి చరిత్రయుగ్మమున్
భావవిదుల్ సెబాసనఁగ వ్రాసితి రౌనను శైలిఁ దాము, మీ
చేవ యథార్థ గౌరవ విశిష్టము 'శిష్టజనైక వేద్య మో
దేవ? భవత్ప్రతాప మతి దృశ్యదరిప్రతిబంధకం బహో.

సీ॥ సకలలోకమ్ములకు సత్యసత్త్వ మిట్టి, దనుచుఁ దేల్పంగఁ దాము వ్రాసిన చరిత్ర
'సీమ' నాకొండుప్రతి వీ.పి. చేరఁజేయ, వెంకటకవీంద్ర మొక్కెద వేవిధముల.

మాగంటి వీరరాఘవశాస్త్రి. 24-8-13

...గుంటూరిసీమ, యనువివాదాంశగ్రంథమును నామూలాగ్రముగా జదివితిని సోదరకవులకును మీకును గలిగిన వివాదసందర్భములో మీతప్పేమి లేనట్టు యీగ్రంథమువల్ల యథార్థము బయల్పడినది...ఉత్తరరంగము గూడ...బంపగలందులకు ప్రార్థించుచున్నాను, ఖరీదు ఎంతయినను నరేముందు పంపుమని సెలవిచ్చిన బంపెదను.

చించినాడ వేంకటరత్నశాస్త్రి. బెజవాడ 29-4-13

సీ॥ సిరులఁ జెన్నొందు గుంటూరుసీమ ప్రథమ, రంగమును గాంచితిని ప్రాంతరంగుఁడైతి,
వెలయనుత్తరరంగము వేమవరశ, తావధానను వీ. పి. గాదయనుబంప,
గోరివందములు సేతు, కోర్కెమీఱ.

చివుకుల పిచ్చయ్యశాస్త్రి.

స్కూల్సుసూపర్ వైజరు, పొదిలె, నెల్లూరుజిల్లా, ముకాం తర్లుపాడు 21-7-13

ఉ॥ కనుఁగొనలేక మీప్రతిభఁ గల్లరు లల్లిన ప్రల్లదంబులన్
గనివిని యుబ్బు పండితుఁ డొకండు శతంబున కైన నున్నె? యుం

డిసనలదిక్కూటాహముల నిండి పయిన్ బయిఁ బొంగినింగిఁ బా
తాళనభపదీయకీర్తిలహరిన్ నిలుపంగ నెవార లోపెడిన్. ౧

ఉ॥ అనదలు మాళ్ల లేరొకో యహంయువులై తమనోటియూసుపో
వ నుడుపురిత్త పల్కులను వంచనకల్గునె? "యూరకుక్కకూ
సినయెడ జంగమయ్య కిలఁజేటగునే?", బుధులేరు విన్న నీ?
యనుచుఁ జకారగుళ్లొసగరా? నగరా? మొగమెత్తనిత్తురా. ౨

ఉ॥ "అక్కనమాదనల్ చెలఁగునందల మెక్క సరవ్వ సాటికిన్
నిక్కుచుఁ జెర్వు కట్టపయి నిస్త్రపతన్ వెస నిల్చు మాడిక్కఁ, దా
రొక్కటురెంటఁ జామరులయొద్ద రహఃకుహనావధానమున్
జక్కనొనర్చి రన్నఁ దమసాటికి వత్తురె తక్కఁ గైనరుల్. ౩

చ॥ అనపసరంపుఁ జివ్వకు సహాయువులై విఫలోరుశాఖ దార్
పెనఁగొని మున్గడించు పెనుపేరుల నీటఁగలంచినట్టి రీ
వినయువిలేక శాలు బిఁకెఁ బెగ్గల వీడి రహస్యలంబులన్
గొనఁగుటనూని యిష్టమైన 'గుంటురిసీమకు' మ్రొక్కఁగాదగున్. ౪

క॥ సారతరహృద్యపద్యను, ధారసనిష్యంది గీరతముబలెనరయన్
మీరచిత, సీమ, సరసం, బై రాజిలె నఖిలనూరులౌననిమెచ్చన్.

రామడుగు సీతారామశాస్త్రి. 14-1-14

..."గుంటూరిసీమ" చేరినది.., మిక్కిలి శ్రమకోర్చి ఆయాపత్రికలయందలి విషయములను ముందెన్నడో గ్రంథము వ్రాయవలయునని సేకరించి గ్రంథముతయారు చేసినందువల్ల తమకు 'చాణక్య' లనుబిరుదు సార్థకమైనదానినిగా దలంచుచున్నాను. తాము నిజములని వ్రాయించిన విషయములెల్లను నేను పత్రికలయందు చూచినవగుటచే యిందుమీరెంతమాత్రము అనృతము వ్రాసితిరని నేతలంపను.

వేమూరి సుబ్బరామశాస్త్రి. ఆళ్లమూడి 6-6-13

సీ॥ అంతియేకాక నారాయణశాస్త్రు లొక్కఁడు, బయలువెడలి గుంటురిసీమపటిమ నెల్లఁ
జిలచి చెండాడి వెనుఁ జూపఁ జేయునట్టిని, కేమిపురికెక్కు గుంటూరుసీమపగ్గె
గీ॥ కాన నారాయణశాస్త్రులగ్రమ్మియాలు, మూడునేయక ముస్నె సమ్మోదమలర
నారయన్ గోరినాఁడ గుంటూరిసీమ, లోని యుత్తరరంగమ్ము లోకవినుత.

తెలికెపల్లి రామచంద్రయ్య. 25-2-14

శ్లో॥ ... పూర్వరంగ మమలం దృష్ట్వాఽఖిలం మానవ
ప్స్వాంతే మోదముపైతి సంత్యజతి శాఖా పక్షపాతాదికం॥

శ్లో॥ కాత్యాయన్యై సమస్తం పరికథిత మను జాత్యైక దేశ ప్రగల్భా
న్మాయా శాఖాభిమాన ప్రకటితవశగా శక్త దౌర్జన్య జన్యం..."॥

శ్లో॥ ... శాఖాం విజానాతి హి నీతి బాహ్యకః॥

శ్లో॥ రాజ్ఞాం గృహేషు ధనశూన్య గృహేషు సర్వం తుల్యం ద్విపా హ కాంశ్చ విభవైర్ధ్వనః
స్స్యురేవ, తద్వత్ర్ - విత్వరచనాసు పనంతి బహ్వ్యః పాండిత్య వైభవ మిదం చ
చారణీయం॥ భమిడిపాటి అయ్యప్పశాస్త్రి. 4-4-1913

మండవల్లి లింగాలపోష్టు, కృష్ణాజిల్లా.

మ॥ హరనారీ చరణాబ్జ చింతన మరందాసక్త హృద్భృంగియు
త్తరరంగం బెపుడబ్బునో యనుచు నత్యాసక్తుఁడై వేంకటే
శ్వర దైవజ్ఞుఁడు దానినే మదిసదా భావించుచున్నాఁడు కా
న రయం బొప్పఁగఁ బంప వేఁడెదఁ గవీ ద్రా! మీ ముద్రణం బైన బోస్.

ములుకుట్ల కోటీశ్వరః. 9-7-13 యింకొల్లు గ్రామం

..."గుంటూరుసీమ" యను గ్రంథములు ఆరు కాపీలు V.P. ద్వారా తగు నంత తొందరలో నా అడ్రసుకుఁ బంపఁ బ్రార్థించెదను. ఉభయభాషా కవిత్వ మహా కవు లగు తాము ప్రకృత చర్యనంతయు కలికాలము పైద్రోసివేసి.. నంతలో... మాహాత్మ్యముని... అధిక మగుననియు. పెద్ద లనుకొనుటను విని విశదపఱచుకొంటిని

మన్యం సీతారామయ్య. 2-4-13
టీచర్. టవును హైస్కూల్ గుంటూరు

...గుంటూరుసీమను చూచినాను అందు నిజానిజములు తప్పక తేలుచున్నవి. యిట్టి సత్యమును దెలుపు యీపొత్తము దేశమంతటను వ్యాపింపచేయుటకు భగవంతుని సదా ప్రార్థింపుచున్నాను. బొడ్డుపల్లి శేషయ్య. బోర్డుస్కూలు, మాష్టరు.
మందపాడు 27-3-13

స్థాలీపులాక న్యాయమునఁ జూపితిమే కాని మావద్ద నున్న సామగ్రిలో నెన్నవవంతుగాని కైకొన లేదు, సరికదా? వారినామములుగూడ నుదాహరింప లేదు, పాడుకర్మము ప్రతివిషయమునకును గ్రంథవిస్తరభీతియే మమ్ము వెనుదీయించుచున్నది, పీఠికలో నక్కడక్కడ నుదాహరించిన ప్రతివిషయమును నేదో యొకటితక్క నిక్లే లవలేశముగాఁ గైకొనినదియే కాని యేదియును బూర్తిగా కైకొననేలేదు, ఈలోటు రాఁబోవు 'సమసాక్గ' గ్రంథపీఠిక తీర్పఁగాక యని యింతతో విరమించుచు నిఁక నిందలి తప్పులం గూర్చి కొండొకచర్చించుచున్నారము, ఎచ్చటనేని యతిప్రాసములు, వ్యత్యస్తము లగుటం గూర్చి ప్రాజ్ఞులు గణింపరు, అది భ్రాంతిమూలకము, అనివార్యము, దానిం గూర్చి యితరులకు గోచరించినంత గ్రంథకర్తకు గోచరింపదు, ఆవిషయముకని పెట్టుటకుఁ బాండిత్యముతో నవసరము లేదు, యతిస్వరూప, ప్రాసస్వరూపములను దెలిసికొనుటకు సరిగా 5 నిమేషములకన్న నెక్కుడు కాలము పట్టదు. అట్టి స్వల్పవిషయమును గూర్చికూడ దినంతులు గొట్టువారు నేఁడు బయలుదేఱుటచే నీకాలము యొక్కడుస్థితికిఁ జాల విచారపడవలసియున్నది. ప్రకృతము, హితకారిణీమనోరంజనులు మాకుఁ దప్పులు చూపవలయునని యెంచి పైరీతి తప్పులనే యన్వేషించి యవాకుచవాకులను వదరుచున్నవి, ప్రథమముద్రణము నందలి స్ఖాలిత్యముల నిటీవల సవరించితి మను మాటకూడఁ బాటింపక యీపత్రిక లూరక ప్రోఁగ మొదలిడుట మఱియును విచారణీయము, స్వాత్మదౌర్బల్య ప్రకటనమునకై తమంతఁ దామే పలువిధముల సాక్ష్యము నిచ్చుచున్న యీపత్రికలు చూపు తప్పులెట్టివో తెల్పుటకుఁ బ్రకృతగ్రంథమునుండి కొన్ని యుదాహరించుచున్నారము.

„వి। ద్యామహేంద్రులు పశ్యశబ్దముపైని సారెకుఁ గొందఱు

ఇందు విశ్రమము పొరఁబడినది, దీనింబట్టి యజ్ఞతను సమర్థింపనెంచుచో తి॥ వెం॥ కవులకు, యతియననేమో తెలియదని కాని, అక్షరజ్ఞానము లేదని కాని, మొఱఁగవలసి యుండును. ఈమాట విశ్వసింపఁజేయుట కడుఁగష్టము, ఇట్టి ప్రయత్నమునకుఁ బాటుపడువారి నేమనవలయును? మఱియు.

డం। బలరు నియోగి వైదికులు నందుచునుందురు.

(పూర్వరంగము 4వ పుట 6వ పద్యము చూ)

ఇందుఁ బ్రాసము పొరఁబడినది, పైపద్యము రేఫప్రాసకము, కావున, అల

రు, ఒరయు, అందు, ఒందు, గా మార్చికొన్న సరిపోవచ్చును, యతివిషయమున 'పశ్యశబ్దము తప్పుగాదని కొందఱు' అని సవరించుకోవలెను. ఇట్టి భ్రాంతి ప్రయుక్తములగు స్వల్పలోపము లెండఱచేతనో యెన్నిసారులో సంస్కరింపఁబడుచువచ్చినను భారతాదులయందుఁగూడ నిప్పటికిని గ్వాచిత్కముగాఁ గానవచ్చుచున్నవన నస్మదాదుల లెక్కయేమి, భ్రాంతినశించినఁగాని యీలోపములు నశింపవు, అది ప్రపంచముతో పాటుండఁదగినది, బ్రహ్మాదులుగూడ దానికిదాసులు, ఇదివిషయాంతరము, ఇంకను వ్రాయవలసినవి చాలనంశములుగలవు, వ్రాసిన వానివలనఁ దక్కినవి యూహించుకొందురుగాక, పూర్వరంగోత్తరంగములలో సూత్రప్రాయముగా నాయీవివాదకు సంబంధించిన యావద్గాథయు నిముడ్పఁబడినది, ఆది ఆసనచర్చయు, అంతము వేమవరావధానప్రయుక్తమగు సమ్మానమును ననియెఱుఁగునది, ఆసమ్మానసమయమునందలి పద్యములుమాత్ర ముదాహరించి విరమించుచున్నారము.

చ॥ తిరుపతివేంకటేశ్వరసుధీకరయుగ్మ మలంకృతంబు చే
సిరికద? కంకణంబులఁ బ్రసిద్ధులు నల్వురు చెన్నయాదుల
బ్బురమును సంతసంబు నెదఁ బొంపిరివోవఁగఁ జూచుచున్నయం
దఱనయనంబులం దవి కనంబడుచున్న వదేమి చిత్రమో.

తి॥ శా॥

ఉ॥ గోడకు వెల్ల వేయుటది గోడహితమ్మును గోరి కాదు మో
మోడి భవత్కుతూహలము నోమఁగ సింగపుమేల్మి బంగరుం
బోఁడిమికంకణమ్ము లివి పూనుచునుంటిమి యిందు కర్హుఁడౌ
వాఁ డెవఁడో? యెఱుంగఁగలప్రాజ్ఞులు మృగ్యులు నేఁడు చూడఁగన్

వెం॥ శా॥





శ్రీమత్పరదేవతాయై నమః.

గుంటూరిసీమ, ఉత్తరరంగము.

శ్లో॥ ఉన్నతం పద మవాప్య యో లఘు. ర్లీలయైవ న పతే దితిబ్రువం
శైలశేఖరగతో దృషత్కణ, శ్చారుమారుతధుతః పత త్యధః॥ ౧
(రసగంగాధరము చూ)

శ్లో॥ యద్యపి నదతి సరోషం, మృగపతి పురతోఽపి మత్తగోమాయుః
తదపి నకుప్యతి సింహో, వినదృశపురుషేషు కః కోపః॥ ౨
(అలంకారశేఖరము చూ)

శ్లో॥ సంత స్సచ్చరితోదయవ్యసనినః ప్రాదుర్భవద్యంత్రణా
స్సరత్రైవ జనాపవాదచకితా జీవంతి కృచ్ఛ్రం సదా
అవ్యుత్పన్నమతిః కృతేన నసతా నైవాసతా వ్యాకులః
కృత్యాకృత్యవివేకశూన్యహృదయో ధన్యో జనః ప్రాకృతః॥ ౩
(కువలయానందము చూ)

(సదుపదేశము)

చ॥ వలదు నియోగివైదికవిభాగము, కొంపలు ముస్గుదాన, వ
ర్తిలుఁడు యథానుపూర్విగ, విధేయులు విద్యకుఁగంతు శాఖలన్
బల మిడ నెంచి సగ్రంథమును బాయఁగఁ ద్రోచు టదేటి తెల్వి, పూ
ర్వులహృదయం బెఱుంగుఁ డని బోధ యొనర్పఁ గదమ్మ శాంకరీ॥ ౧

చ॥ వలదు నియోగి వైదికవిభాగము వల్వ దసత్యగోష్ఠి, ము
గ్ధులను విదగ్ధులన్ సరిగఁ దూఁచెడి తక్కెడకై ప్రయత్నమా,
వల దపలాపముల్ గిలుక వల్వదు వల్వ దటంచు నంబికే
వలదురితంబుగా నడుచువారిఁతలకాల్ల కురిన్ ఘటింపుమీ॥ ౨

చ॥ వలవనికోరుకొలం బడినవా రెవరున్ దుద నెగ్గ లేద, యీ
కలియెడఁగూడ సత్యమునె కాంతురు గాని యసత్యమన్నఁ బె
ద్దలకుఁ బ్రపత్తి లేదు ఋజుధర్మము పట్టి చరింపుఁ డంచు మూ
ర్ఖుల ననిశాల్పుపెద్దలకుఁ గొండొక బోధ యొనర్పు మంబరో. ౩

గ్రంథప్రవృత్తి.

చ॥ సత్య, మసత్య, మంచు మనుజన్ములమంచికిఁ జెడ్డకున్, సదా
దాత్యము సేయుచుండెడిపదార్థము లందొక దాని కింకొకం
డత్యయమున్ ఘటించెడి యథార్థపదార్థము నిల్పయోగ్యులున్
బ్రాత్యులు వేఱొకండు నిలుపన్ బ్రయతించుచునుంద్రు శాంకరీ. ౧

చ॥ నిలిపిన నిల్వఁ జాలని దనిత్య మసత్యము, నిల్పకున్నను
న్నిలిచి యొసంగఁజాలినది నిత్యము సత్యము, సత్వరప్రభా
కలన కెదే నిమిత్త మది గావలెఁ గావున దానికై మహా
త్ములవచనంబు లూఁత గొని పుస్తక మియ్యది సేతుమంబికా. ౨

ఉ॥ నోటుకుఁ గాలదోష మది నోటియెడన్ గొఱ గాదు కాన నె
ప్పాటను యుక్తి సేయుడు నపర్ణత గల్గదు తప్పుత్రోవలం
దాఁటెడివారిరజ్జులు వృథా, ఋణ మిచ్చి యపర్ణుఁడున్ ద్విష
త్కోటి నెదిర్చి పేర్చి కవికుంజరుఁడున్ వెలుఁగొందు నంబికా. ౩

మ॥ మనవాఁ డెవ్వఁడు? సత్యముం బలుకుసంపత్కామి, యన్యుం డెవం
డనృతం బాడెడిదేబె, యీనియతికిన్ న్యాయైకదృష్టుల్ ప్రశుతుల్
దనియన్ బ్రొగ్గెద రన్యులోని? యొఱకులై "తాఁబట్టుకుం దేటికిన్
జనుఁ బాదత్రయమే" యటన్నను డికిన్ దాసానుదాసాగ్రణుల్. ౪

మ॥ ధనమున్ జూడరు వేషభాషలకుఁ బందల్ వోలె లోఁ జంక రె
వ్వని కేగౌరవ మంతెకాని యధికత్వం బొప్పఁగాఁ బోరు స
జ్జనులన్ దక్కఁ దదన్యులన్ మనమునన్ జర్చింపఁ గాఁ బోరు, ధీ
ఖనులంచున్ జననీ! ఋతం బడఁచు ప్రాజ్ఞశ్రేణికిన్ దెల్పుమీ. ౫

పూర్వవిద్వన్నాగరికత

శా॥ *"మీవిద్దెల్ ధన మిచ్చి కొన్నయవి మీమీపోకలెల్లన్ ధనా
శావిద్ధంబులు పూర్వనాగరికవిద్యాభ్యాసముల్ వేఱు,త
ద్భావస్ఫూర్తులు వేఱు, వారు మనకై దైన్యంబు నైకోరు మీ
త్రోవల్ వారికి నైఁప రాని వని యుద్బోధింపుమీ శాంకరీ. ౧

శా॥ పూర్వాచారులవిద్దె నేర్చు గుణలుబ్ధుల్ వారిమర్యాదలే
సర్వోత్కృష్టము గాఁ దలంతు రిపు డాచారమ్ము లే మున్నవీ
దుర్వారుల్ గనఁ బోరు, దూర్వ లెనయా దుర్వాసుతో నందు రో
శర్వాణీ! యిటువంటియోగులను లక్ష్య మ్మేల సేయన్ వలెన్. ౨

---

*ఆంధ్రభారతి యను పత్రికనుండి.)

ప్రాచీన గురుశిష్య పద్ధతి.

శా॥ బెంచీ లక్కఱలేదు "గేమ్సు" మొదలౌ "ఫీజుల్" వినన్ రావు పోష్యం చున్ నిర్ధనుఁ బ్రోచిపుచ్చరు గురుల్, "పాస్" యైననే లాభమిం। దంచున్ నేమము లేదు మీ చదువునందా లోక మీలోకమున్ । గాంచన్ వచ్చెడినార్యులార! మిము మ్రొక్కన్ జెల్లు నెక్కాలమున్॥ 1. ఉ॥ ఉక్కల నక్కలం గుఱిచి కోళ్లఁ బోత్రేళ్ల గుఱించి కాక మీ। రెక్కడఁ జూచినన్ ద్విజగదీడ్యచరిత్రుని దేవునిన్ మహా। భక్తికమై నుతించు సురవాక్కులు శిష్యులకిచ్చి వారి దౌ। వాక్కును దేహమున్ భవముఁ బావనమున్ బొనరింతు రొప్పగన్॥ 2. ఉ॥ చెప్పులకాళ్ళు ముండితపు శీర్షము శూన్యలలాటమున్ మఱిన్। గొప్ప బడాయి వేషములుఁ గుచ్చుల పాగలుఁ గోట్లుఁ గంఠమం। దొప్పెడి పట్టముల్ గలుగు నెజ్జలు శిష్యులు నీకు లేరు మా। యప్ప! చిరాయువై బ్రతుకు మమ్మరో వేదమ! నీకు మ్రొక్కెదన్॥ 3. ఉ॥ చాపలె యాసనంబులఁట; జందెములే వరవారవాణముల్। పావము పావఁజాలున దిపట్టులు శాలలు; పుణ్యలోకముల్। చూపెడి మాలికల్ మెడకుఁ జుట్టిన పట్టము లర్థమిమియే। ప్రాపగు జీత మిట్టి గురువర్యుల శిష్యుల మ్రొక్కుటొప్పదే॥ 4. క॥ ధనవంతులకన్నను ని। ర్ధనవంతులె ప్రీతిపాత్రతములగు శిష్యుల్। వనమాలిఁ దెల్పుటే చదు,వన మాలిమి నెగడు మీకు నంజలి నేతున్॥5. సీ॥ అరుణోదయమ్ముగు నప్పుడ మేల్కాంచి యాత్మాను సంధాన మాచరించి। ఆపగాదులకేగి యట స్నాన మొనరించి రవి త్రయీమయుని కర్ఘ్యము

టాటోటురటకుఁడు

ఉ॥ కొట్టు సుహాసహం బదియుఁ గొండొక కొంకు వహించు నెవ్వనిం
దిట్టఁగ దానిఁ గుట్టునలదీసుని నాలుకయు వెనకఁ దీయు నా
పుట్టుగుబమ్మచారి యెటుబొంకిన నేమగుఁ? నట్టిచీపురుం
గట్టలు గిలుకవ్రేతలకు గౌరవ మెక్కుడి దమ్మ? శాంకరీ. ౧

మ॥ ఘటచేటీకరనీచకాచకలనాక్రాంతంబు కర్ణద్వయం
బటఁ? నానానృతపాతకాంచితవృథాహంకార పంకాంకితం
బటఁ? చేతఁ; బటువంటివాఁ డొకఁడు పేరాసించి టాటోటులన్
రటియింపన్ గటువౌనుగా కవియు ధీరవ్రాతముల్ చూతురే. ౨

లోసంగి। తముఁ బోలివర్తింపఁ దగుశిష్యగణములు వెంబడిరాఁగ గృహాంబుఁ జేరి నిన్న దండెమ్ముపైనించిన నీరాకవి పుట్టముల్ ధరియించి భూతిదాల్చి॥ తే॥ గీ॥ దేవతార్చన మొనరించి దేవదేవ । నామపూర్వకముగ వేదనాదమును ద, దంగవిజ్ఞానమును శిష్యులనువదింపఁ, గాల మేగించు పూజ్యుల గారవింతు. 6. చం॥ నృపతులు వచ్చి దూరమున నిల్చి నమస్కృతిఁ జేసి పూర్తిగాఁ, దపమును వేఁడియో పయిని దగ్గఱకుం జనఁ దెంచి 'మీకు నే । ది పనియొ తెల్పుఁడీ' యిపుడె తీర్చెద మన్న "మకేమి లోటులే, దపరిమితంబ సౌఖ్య, మనునట్టి తపస్వుల మిన్నుఁ గొల్చెదన్॥ 7. ఆ. వె. పంకజోలితోడఁ జనుదెంచునట్టివి, ద్యార్థిఁ గాంచి బ్రహ్మయరుగు దెంచి, నట్లు సంతసించి యన్నమ్ము పెట్టు ప, తివ్రతా మణుల నుతింతు భక్తి, 8. ఉ. "వారలు మీకు విద్యనిడవారము లేమిడఁ జాలమే" యటం, చా అని పేర్మి దేవగతి నారసి భుక్తినిబెట్టి విద్యపైఁ। దీఱనియాస్థఁ జూపెడి విధిప్రవిమానుల నగ్రహారవుం, బాఱుల వారిగేహినులఁ బాయనిభక్తి నుతించి మ్రొక్కెదన్॥ 9. శా. ఏరాజుం గన నిచ్చలేమి 'నెటులో యీపొట్టఁ బోషించితే! తీరంగావలె' నంచు భైక్ష్య మది యెంతే శ్లాఘ్యమంచెంచి యా, చారం బొప్ప గృహాంబు లేగి వెనుకన్ ఛాత్రావళుల్ రాఁగ సం,సారం బీఁదుచు విద్య నేర్పెడి మహావంసకర్తలన్ మ్రొక్కెదన్॥ 10. కం॥ భృతకోపాధ్యాయులఁ గని, మతిలో నేవమ్ముగాఁ జూచు మాన్యులకున్ బ్రో, న్నత వేదశాస్త్రవిద్యా, రతులకు నతులిడుదు రాజరాజనతులకున్॥ 11. మ॥ శుచియౌ వేషము శుద్ధమౌ మతము సంశుద్ధం

ఉ॥ "ఆవులు దూడలుం గలుగ నార్వురు గుంజల కేల" తా నెవం
డీవిషయంబు నేమెఱుఁగ నింతకుఁ ద న్నెవఁ డీసడింపకే
పో విడుచున్ జరిత్ర మన బొంకులు బూతులుఁ గూడనా నెకో?
కావల మేడ? సత్యపుఁ బ్రకార మదేడ? వచింపు మంబికా. ౩

ఉ॥ ఇట్టి వృథా ప్రజల్పకుల హీనపు వ్రాతలు కీర్తికామినిం
గట్టుడు నాపె "కాళ్ల కురి గట్టె" నటం చొకమూల నాఁగుచోఁ
బట్టపగంటఁ జుక్కల ప్రభావము వెల్లకపోదు "తోడొగిన్
రొట్టెయుఁ గాకపో దొకనరుం డలతానును గాకపోఁ"డికన్. ౪

బు దేహం బని। ర్వచనీయం బగుపాండిత్యగరిమ ద్రవ్యంబం దనాసక్తి పూ। ర్వచరిత్రంబులయందు భక్తియును ఛాత్రశ్రేణిపైరక్తి గ। ల్గుచతుర్వేదుల సాంగులన్ నిరతమున్ స్ లో నెంచి కీర్తించెదన్॥ 12 మ॥ ఘను లుద్యోగులు వచ్చి "మీసుతునకున్ గన్యామణిన్ మేటులై। ధనధాన్యాదులతో నొసంగెద" మనన్ దత్కన్యకుఁ గైకో మనం। బున నిష్టంబదిలేక "మీరలతులుల్ పూఁబోఁడి మీకన్నె మే। మనఁగా రిత్తుల" మంచుఁ దప్పికొనుమి మ్మార్చింతుఁ బుష్పమ్ములన్; 13. చ॥ ధనమును భూమియున్ దమకుఁ దామయి యిచ్చెడిరాజు లుండ "నం। దనులకు విద్య రాదు ధనధాన్యవశంవదులైన" నంచుఁ గై। కొనక యెటో కుటుంబమునకున్ భృతి గూర్చుచు నిస్పృహత్వమే। ధనముగఁ గాలమున్ గడపు ధన్యులఁ బూర్వుల నాత్మ నెంచెదన్॥ 14. ఉ॥ రా జరుదెంచునప్పటికరఁటులతోఁటకు గొప్ప ప్రవృత్త। మ్మెజనపాలుఁ డొయ్యఁగని। "యార్య! కృతార్థుఁడనైతి మీకు న్వా। ర్యాభజము లెక్కలేదయిన భూమియొ ద్రవ్యమొ స్వీకరించి మా। తేజముఁ బెంపుఁ" డన్న గణుతింపని సూరుల నాశ్రయించెదన్॥ 16, ఉ॥ "పుట్టితిమిట్టులో యిచటఁ బుట్టిన యూరెటు వీడవచ్చునని। పట్టుననే వసించి బుధవర్యులఁ జేసెదఁగాక శిష్యులన్। బెట్టెద నే నయన్న" మని పేదతనంబనుకోక దాతలం। బట్టి స్వశిష్యులన్ బెనుచువారి నుతించి యఘంబు త్రుంచెదన్॥ 17. ఉ॥ పెట్టెలు లేవు కల్గినను బీగము సున్న విభూతి నంచియే। పట్టుదాకందు భూతి నిడు బంగరపుంగని గాఁగ రాజరా। జట్టులు శిష్యవర్గమున కన్నము విద్యయు నిచ్చువేలుపుం। జెట్టుల సద్గురూత్తములఁ జెప్పి మఱొకరి నెట్లు చెప్పెదన్॥

తిరుపతి వేంకటేశ్వరులు.

ఉ॥ వానిది నోరు గాద యలవానిది నాల్కయుఁగాద, తోఁచిన
ట్లైనరుఁడే నసత్యములనే నెగడించును, యట్టివాఁడు శ్రీ
జానిస్వనామ మూనినను జందన మూనిన రాసభంబె దూ
రానఁ బరిత్యజింతు రలప్రాయన కానినుడుల్ బుధాగ్రణుల్. ౫

ఉ॥ ఉన్నది యున్నయట్టులుగ నోపిక మీఱ లిఖింతు మంబరో!
కన్నవుదొంగ వ్రాఁతలప్రకారము నోటికి వచ్చినట్లుగాఁ
బన్నము, బన్న మాగిలుకు వ్రాయన కాండ్రశిరాన నుంచి వి
ద్వన్నుత మైనమార్గమునఁ బంపెడిభారము నీది యీదెసన్. ౬

(త్రిశంకుస్వర్గము)

చ॥ అతనిని యోగి యందు రెవఁ డల్లవసిష్ఠగవీస్రవంతికై
మతి చెడి పోరి యోడి మతిమత్తముఁడై తప మాచరించి బ్ర
హ్మత యొక కొంత గాంచె నలయాతఁడె గాధిజుఁ డాతఁ డిచ్చె స్వ
ర్గతి నొక రాజసూతికి సురప్రభుఁ డొప్పమి కాగ్రహించుచున్ ౧

ఉ॥ గడ్డము మీసముల్ పెరిఁగి గాధిజుఁ జేయవు వేని నేని యా
చెడ్డమునీశ్వరుం డొకని శ్రీపతియన్నను జేర్పఁ బోయి తాఁ
బడ్డ పరిశ్రమంబు భగవంతుఁ డెఱుంగుఁ గృతార్థుఁ డయ్యెనే!
అడ్డఁడె యింద్రుఁడే దాపయి కథాంశ మెఱుంగనివారు లేరుగా ౨

(పౌండ్రకవాసుదేవీయము)

ఉ॥ ఉండ్రు జగమ్మునందు మును పుండినయట్టులె యుండు వారు పె
క్కుండ్రు, వృథాభిమానమునఁ గర్జ మెఱుంగక కొంచ రెట్లొ చే
కొండ్రవమానమున్ దమకుఁ గూడనిబల్ బిరుదుల్ ధరించి; యీ
*పౌండ్రకవాసుదేవుల నెవండు గణించు వచింపు మంబరో! ౧

(*హరివంశోత్తరభాగమునుండి.)

క॥...అనిమిషముని యిట్టులనియె నాతనితోడన్,, ఉ॥...నీదువాక్యమున్ మానవనాథ! యన్నియును మానుసము కానివి నాకుఁ జూడఁగన్,, క॥ హరియొకఁడె! నీవెకఁడవె!, హరికిని నీకును విశేషమరయఁగ భూభృ, త్ప్రమాణువుల

(గౌతమీనది—సెలయేఱు)

ఉ॥ కొండలు వ్రీల బండ లూఁగి కొట్టుక పోవుచుఁ దేల గౌతమీ
చండతరప్రవాహ మది శాశ్వతమై భువిఁ బర్వ నెన్నియో
కొండలనుండి వచ్చి యడఁగున్ సెలయేళ్లట నూరుఁ బేరు లే
కుండఁగ "దివ్వటీసరస సుందెడిదీపములో" యనం బొరిన్. ౧

ఉ॥ అంతన పుట్టు నంతటనె యాఱుఁ గదున్ రయ మొప్పఁ బాఱు నొ
క్కింత వెడల్పుఁ బొడ్గు గలయే అది యే సెలయేఱు, దానిపై
నెంతటి సహస్రప్రవాహముగ నెల్లపుడున్ బ్రవహించుచున్ బవి
త్రాంతరగమై తనర్చెడి మహానది గౌతమియందు శాంకరీ! ౨

కుఁగలయది 'పరికింపవు' హరికినీవు ప్రతియోధుఁడవే,... తే॥గీ॥ వలవదుడుగుము నిన్నును వాసుదేవుఁ, డందరే బుద్ధియుతులు సర్వాధివాస, సిద్ధమైవాసుదేవాఖ్య నెల్లెనట్టు, లుర్విలోపలఁ బత్తులుగ్యాఁ డొరుఁడు గలఁడె,, క॥ నీచక్రమునీశంఖము, నీచాపము నీగదయు నీఖడ్గంబున్, నీచారోపితములు విను, చూచిన నవ్వుదురు వీని శూరులు ధరణిన్,,...క॥ నవ్వెదు వారల నెఱుఁగవు, క్రొవ్వున నిటు పలికె దేల? గోవిందుని నీ, వెవ్వనిఁగాఁ దలఁచితివి తఁ, డువ్విళ్లారెడు భవన్మదోద్ధతి యడఁపన్,,......వ॥...శైనేయుండు(సాత్యకి) అట్టహాసంబు సేసియతనికిట్లనియె ......తే॥ గీ॥ ఆదిదేవునిపేరు చిహ్నములు మోచి । నంతటనె యాతనికిఁ దుల్యుఁ డంద్రెనిన్ను, సింహకవచంబు దొడిగినఁ జెనఁటికుక్క, గంధ గజగంధమునకును గలదె నిలువ,,...వ॥ ... పౌండ్రుండు...ఒకదూత నాదైత్యదమను పాలికింబసిచిన,,...సీ॥ ... తిరిగి తంతటఁ బోక తేఁకువమాలి నాపేరుఁ జిహ్నములుఁ గల్పించికొంటి, వాసుదేవుండన... నేవ కా,... బ్రతుకవలతేని వినుము... చక్రమాదిగవిడిచి మత్పాదములఁబడి నడికి చనుదెమ్ము నాశరణమ్ము సొరఁగ,, వ॥ అనియిట్లు దూతముఖంబున వెడలిన విమతువాక్యంబాకర్ణించి ... కమలలోచనుండు వానింగనుంగొని సీ॥ ననునట్టులరుగుదెమ్మనియెఁ గావున నెల్లయడియాలములతోడ నరుగుదెంతు, వినుతచిహ్నమ్ములు వీడుమన్నాఁడు గావునఁ జక్రపూర్వతఁ దనరువాని, దనమీఁద విడిచెదఁ, దనశరణముఁ జొచ్చి మనుమంటగలదు గావునఁ గడంగి, తనశరణంబె పెంపొనరంగఁ జొచ్చి నిర్భయుఁడనై భూరి

(చ్యవనమహాముని)

ఉ॥ కొండలు బండలుం గలిసి గొవ్వగ నెంచి స్వపక్షపాత మా
ఖండలు చేతి కత్తి కిడఁగా గరుడుం డిడెఁ బక్షపాతియై
యుండియు నీకమాత్రత, మదియున్ జ్యవనుం డిడఁ, డాత్మశక్తి యి
ట్లుండు నటంచుఁ దెల్పుటకు నోజగదంబ? తృణీకరించుచున్ ౧

క॥ తనబలము నెదిరిబలమును, గననికతన వజ్రి ముట్టిఘనహేతియె కీ
ర్తిని గోలుపోయెఁ గొడవ, ళ్లనిమొన నటు లాచరింప నవి యేమగునో. ౨

సంపదహారింతు తే॥ గీ॥ ధరణినెందుఁ బేర్కొలవాఁడు దాను నాకు. దాఁటవచ్చు నె తనయాజ్ఞ దడయకింత ,వట్టునేఁడు నెల్లిటిలోన నిట్టలముగఁ, జేయఁగలవాఁడనంతయుఁ జెప్ప మీవు,,... వ॥ ...అద్దేవుండు దివ్యగంభీరస్వరంబున నతనికిట్లనియె,, సీ॥ పౌండ్రభూవర? నీవు భావమ్మునందు మదీయాంకములు మోవఁదివిరితేని, నాపాలికేతెంచి నమ్రుఁడవై యేను నీవాఁడ నాకిమ్ము నీదుచిహ్నా, ములనని వేఁడినలలి శాశ్వతంబులై చెల్లునువెట్టివై చెట్ట చేసి. తింకనైన వినీతి నేతెంచి వేఁడుము ... వ॥'' నీవునన్నరమ్మని దూతచేతఁ జెప్పి పుత్తెంచిన నీదెసవచ్చి తగినబుద్ధియుం జెప్పితి, నిట్లు నేయుము...అనిపలికినఁ బౌండ్రుండతని కిట్లనియె,, మ॥ అవనీనాథులనెల్ల నుద్ధతుల గర్వాంధ్యం బడంగింప నేనవతీర్ణుండ, నెఱుంగవేయకట? మిథ్యావాసుదేవాహ్వయం, బవినీతిన్ ధరియించి కొంటఱకు మోహభ్రాంతి పుట్టించెదీ, యవలేపంబు నెఱింగి కావె నిను దండార్హుండుగాఁ జూచితిన్,, తే॥ గీ॥ నాకు వెఱచి కైలాస యానంబు పేరఁ, గొంత కాల మమ్మెయిఁ దప్పఁ గ్రుంకిపోయి, తీవు లేకున్నఁ జూవె మహావిభూతి, మెఱయవచ్చిరు నీయూరనెఱుపనైతి,,...క॥ పగతుఁడు చక్రము వైచిన, నగధరుఁడు సుదర్శనమున నదితుత్తుమురై, జగతీస్థలిఁ దొరఁగెడు నట్లుగఁ జేసె సమస్తజగములును ముదమొందన్,,...వ॥ ఇబ్భంగిఁ జగతు నపగతసమస్త సాధనుంగా నొనర్చి యమ్మహావీరుండు. తే॥గీ॥ ఏమిరా? వాసుదేవుఁడ నేనయనుచుఁ, జెప్పికొనవచ్చు నేరియింకఁ జెపుమ నాకు,...వ॥...గరుడ చరణ ప్రహారంబులఁ గృత్రిమగరుడలాంఛనంబగు తదీయ ధ్వజదండంబు ఖండఁబులు నేసి...,, (విస్తరమెఱుంగఁ గోరువారు హరివంశోత్తరభాగము ఉవఆశ్వాసము చూడఁదగు)

(కాళింగులు)

ఉ॥ అంగమునిండ భూతి నిడి యల్పపువస్త్రము గట్టి చెంబు చే
లం గొని శుద్ధసద్ద్విజులలాగు నటించుచు నెందుఁ బోవు కా
ళింగులపోల్కి నేఁ డకటరే లేకు లనేకు లోకింత నేరువెం
దుం గనకే వఘానిబిరుదుం దలఁదాల్తురదేమి పాపమో? ౧

ఉ॥ వేసము పొట్టకోస మెటు వేసిన వేఱురుగాక యీరసా
భాసులు నిక్కపుం ద్విజులఁ బట్టుక "మీరును విప్రులరే మిముఁ
భూసురు లంట తప్పు మముఁ బోరునఁ గెల్చినఁగాని మీకు మీ
భూసురనామ మొప్ప" దని మొత్తఁగుదు రేమిటి కంబరీ శాంకరీ. ౨

(లూత)

ఉ॥ అంబరమందు *సాలెపురు వాదరు వింతయు లేక ప్రేలుచం
దం బొకయుష్టు తోఁచు నది తథ్యమొరే కా దటము న్నెయల్లియుం
చుం బహుజంతుజాల మది చూరున నంటుక యుండు దాని దా
రంబు మొగంపు దారపుఁ బరంపరతోఁ గలువుఁ దిగంబడున్. ౧

ఉ॥ నేయను గాత లూత యది నేర్చిన నేఁతగఁ బొట్టకోస మా
నాయము; బట్టకోసము జనంబు కువిందుని గోరుఁగాని యా
మాయపుఁబుర్వు నేఁతకయి మానన ముంచునెరే యుంచుఁబోరే యెటో
కాయమునందుఁ గప్పికొనఁగా, నది వచ్చునెరే ముట్ట విచ్చునో. ౨

*21 వ సెప్టెంబరు 1912 సం॥ కృష్ణాపత్రికనుండి

ఈఁగపులి

తే॥ కీటకములందు మిక్కిలి కీర్తిగంటి। నీఁగపులి యందు రందఱు నెల
మి నన్నుఁ। గా దెయంచును మది వృథా గర్వపడకు। సరసులదివిన్న నగుదురు
సాలెపురుగరే, కపటమున నేదొ యొకపన్నగడను బన్ని,యీఁగలను మోనపుచ్చు
ట నీఁగపులివి। కాని యెదురుగ నిలఁబడి కలనఁ గెలిచి। పేరుపొందిన దేది రూపింప
లూతరే। ఎట్టులో యొకరీతి నీకీబిరుదము। కలిగె నామాటలటులుంచు కలిగినంత।
మాత్రమున నూర్ణనాభమాషదినిమిషులు, తలనుదాఁటిన గర్వంబు దాల్పఁదగునె

ఉ॥ అల్లినదానినే మరల నల్లును, గ్రొత్తవిధాన నల్లఁగాఁ
జెల్లదు సాలెపుర్వునకుఁ జేతయుఁగా దది యెన్నిసారులే
నల్లినయల్లికే మరల నల్లెడి దానికె నంతసింత మా
యల్లిక యెందుకేని గొఱయైనది గాదుగదా మహేశ్వరీ. ౩

(నీరసాశుఘోషానిరసనము)

చ॥ ఎఱిఁగియు గ్రామ్యపుంగయిత కేమును బాల్పడఁబోదు మే మొకొ
ప్పర మొకవేళఁ బోరికి సభాస్థలికిన్ జనుదెంచెనేని; శాం
కరి! యదికాదుకూడదని కంకకుమమ్మ! ప్రసక్తి దీరును
త్తరపు క్షణంబునన్ మరల దానిఁ ద్యజించెద మాజ్ఞ యిమ్మొగిన్. ౧

చ॥ ఎలమిఁదురుష్క నిందగిలి యేగిన నాతికిఁ బ్రీతిఁ గొల్పు మొ
క్కలుఁడు తురుష్కతాప్తికయి కట్టిఁడిమార్గముఁ బట్టు భంగి వెం
గలులకుఁ బ్రీతిగొల్పఁ గలకాకవితం బురుడింప నెంచి క
శ్మలమగు గ్రామ్యధాటి కొడిసాచెడి తప్పును సైఁపు మమ్మరో. ౨

ఉ॥ తప్పులఁ దోఁపనీకు మెడఁదంగలశాస్త్రము గప్పిపుచ్చు మే
చొప్పననో దడాబిడగఁ జొప్పశలాకలఁ బోలు పద్దెముల్
గుప్పఁగఁ జేయు మెయ్యెడలఁ గొంకు ఘటింపకు మెట్లొ నూఱులన్
జెప్పినదే మహాపదవి నేయుము మాయుము గ్రామ్యవక్రముల్ ౩

ఉ॥ కష్టముగా నెటో భవదఖండ కృపామహిమమ్ముకల్మి నీ
ముష్టికవిత్వమధ్యమున ముద్దులు మూటలుగట్టఁ జాలు ని

నీపరాక్రమమునకును నీయశముకు। నీదుబిరుదంబునకు లోననీవు మెచ్చ। వలయు నీజాతివార్మెచ్చ వలయుఁగాక। యింక నెవ్వరుమెత్తురో యీఁగలపులి!, యెన్నియో గొప్పకీటము లున్నవి సుమి। వానికేమియు గర్వంబు గానఁబడదు, వెదకి రవ్వంత యల్లికల్లుదువో లేదో। మేలు నీదు గర్వము పట్టఁజాలకుండెఁ, జాలునింతటి నుంచైన సాలెపురుగ!, బుద్ధి తెచ్చుకొని నయాన బుజములెగర। వైచి కొనుటచాలించి గర్వంబువిడిచి। భద్రముగనుండు మిడియు నీబ్రతుకు దెరువు.

పిప్పర సోదరకవులు

దుష్టపుఁ బద్యమున్న నది తొల్లి రచించిన దండ్రు, వారి సం
తుష్టికి నట్లు కాదనుచుఁ దోఁపఁగఁ జేయుట యెట్లు శాంకరీ. ౪

ఉ॥ గిరగిరఁ ద్రిప్ప మ్రోఁగెడిఁ బకీరుకరమ్మున నొక్కయంత్ర, మా
“కిరకిర,, బాలురన్ దనుపఁ గీలొక్కసుభంగియె మాన్యమైనచోఁ
బరపరలాడుచున్ గవితఁ బాడెదడాబిడిగా నటంచుఁ బా
మరులు నుతించుపూనికయు మాన్యతఁ గాంచుఁ గదే మహేశ్వరీ. ౫

మ॥ స్వరవర్జ్యత్వమెఱుంగకే పొరిఁబొరిన్ సంగీతముల్ వాడి యె
వ్వరు మెప్పింతురు! గాయకోత్తములు వహ్వా నాఁగ; నట్లే పర
స్వరసందర్భము శ్రోత్రపేయతయు సౌశబ్ద్యంబు లే కెట్టులో
విరచింపన్ గవితల్ శ్రవోయుగళికిన్ విందుల్ ప్రసాదించునే. ౬

చ॥ “పదనిస, సాని దానిపన, పస్రీసరి, గామగారిసా,
సదగద, నీరిసారి, దరిసా, గరిసా, నిరిసా, రిపా, రిసా,
గదగద, పాదపాద, సదగా, పదగా, నిదగా, దగా, దగా,”
యిది యొకగానమేని యెదియేనిఁ గవిత్వమగున్ మహేశ్వరీ. ౭

ఉ॥ “చేసినదోసముల్ బయలుసేయఁగ నెంతువె! దుష్కవిత్వ వి
న్యాసము బైటఁబెట్టుటకునై గమకించెదవేల” యంచు దే
వాసురయుద్ధముల్ గెలిచినట్టిఁడు పండితరాజుచేత నీ
వీస డిలంగఁజేసి మము నెందుకు దూర్చెద విందు శాంకరీ. ౮

ఉ॥ ఎంచి పురాదులైన పదునెన్మిది వర్ణ్యములం గుఱించి వ
ర్ణించి కథానుగుణ్యముగ నించి రచించియె యుంచి రంచుఁ బ్ర
శ్నించినచో సదుత్తరము చెప్పుటకున్ దగనైనయుక్తి దోఁ
పించి యనంతరమ్ము నడిపించుమి యీకృతి కో మహేశ్వరీ. ౯

చ॥ కవివరులెల్ల మేలనఁగ గ్రంథములన్ రచియించి కప్రిపుం
జపుల జగమ్ము మెంచెడి ప్రశంస ఘటించియు నేఁడు కొప్రిపుం
గపులకతమ్మునన్ రసము గన్పడకుండెడి దిక్కుమాలు కా
కవితకు మమ్ముఁ బాలుపడఁగా నొనరించెదె మాలదైవమా. ౧౦

చ॥ గడియకు మూడువందలఁటి? గంటకు డెబ్బదివందలంటి! త
ప్పడుకవనమ్ము చెప్పుటకుఁ బూనినవారిని బుట్టఁజేసి యె
ప్పుడు నరసాశుసత్కవనముల్ బచరించు మదీయవస్త్రముల్
"బడబడ" మ్రోఁగు "తాషమరషా" నొనరించెదవమ్మ యీశ్వరీ. ౧౧

ఉ॥ వృత్తవిశేషముల్ చెడి వివేకము పాకముదప్పి సద్గుణా
యత్తతఁ దక్కి శయ్య యొకఁ డంతగ బొంతగ సంగ్రహించి యే
పొత్తును రోయకే పలుకుపోకడ నేరిపి మాదుకైత ను
న్మత్తతమైఁ జరించుకసుమాలగఁ జేసెదె మాలదైవమా. ౧౨

చ॥ తొరతొర గ్రామనామములు తొంబదియో పదియో సహస్రమో
పరపర గుక్కతిప్పకయె వాగెడి విప్రవినోదివై ఖరిల్
జరచర నోరు జార్చుటది సత్కవిధర్మము గాదటంచు నీ
వెఱిఁగియు దానికై మనము నేటికిఁ గొల్పెదవమ్మ శాంకరీ. ౧౩

ఉ॥ అక్కటి? నీరసాశువున నందముఁ జందము లేక యెట్లులో
గుక్కలు ద్రింగుచున్ వెడఁగు గొల్లలసుద్దుల నెంతపాడినన్
దక్కునె "కైత" యన్ పదవిదానికి, "గాడిదగంపెఁడూఁకదాఁ
బొక్కిన నేమిలాభ" మగు బొంకక తెల్పఁగదమ్మ శాంకరీ. ౧౪

ఉ॥ అబ్బెన మేల నేయవలె నంబరొ? తంబుర, యొంటికంటి త
బ్బిబ్బు మృదంగ,మీద్వయమె వేషమువట్టిన లోటు గాని యా
బొబ్బిలిపాటగాండ్రతలఁపుం గొలువంగల పాడుకైతముల్
సిబ్బితి గల్గి పండితులచే నుతిగాంచెడి కోర్కె యున్నచోన్ ౧౫

చ॥ కవితయుఁగాని సంతతియుఁగాని జనించిన యుత్తరక్షణం
బవిసి నశించెనేని ఫలమబ్బునె? గర్భభరమ్ము దక్క, నా
యువు లవమేని లేనిసుతు లొక్క సహస్రము రెప్పపాటులో
శివ! శివ! పుట్టనేమి యగుఁ జెప్పఁగదమ్మ, మదంబ శాంకరీ. ౧౬

ఉ॥ ఆశుకవిత్వమందు రస మారయ రాదని యప్ప నెప్పె నో
యీశకుటుంబినీ! జననమే లిఖియించిన బంతిక్రిందనే

నాశముఁగూడ వ్రాయుటది నల్వకు సమ్మత మౌనుగాక గ
ర్భాశయమే స్రవించుటకు నక్కట! దీనికి భేద ముండునే, ౧౮

ఉ॥ "మారుని గేరఁజాలు సుకుమారుఁడు, కన్నులు చేరెఁడేసి, బం
గారము మే"నటంచు స్మృతి గాంచిన బాలున కేడ్చుభంగి వి
స్తారరసమ్ము గల్గుటయు సంభవ మందెడుఁగాక నిల్వఁగా
నేరని క్రొపపాశుకవి నేరుపులేటికి మాకు శాంకరీ, ౧౯

చ॥ పలుకుల కల్కి నేర్చిన సుభాషితముల్ జతఁజేసి కచ్ఛపిన్
బలుకఁగఁ జేయ దానికి నుపశ్రుతిగా శ్రుతివిందు సేయుచున్
గలకలలాడు కంకణవికస్వర సుస్వర మట్టులుండు మా
పలుకులొనర్చెదే యనుపబాడిగ బండిరవంబు లీశ్వరీ. ౨౦

చ॥ కలుషితమైననీ ర్దురుసుగాఁ బ్రవహించెడునట్లు తప్పఁగై
తలు దొరలున్ దడాబిడిగఁ; దజ్ఞుల కెట్లు రుచింపనౌ, శర
ల్లలితకళావిలాసవిమలమ్ములు సత్కమలంబులో, రస
జ్ఞులకు రుచించునట్టిది యగున్ హిత మాశుకవిత్వ మేరికిన్. ౨౧

‡(తలకుఁదగనివ్రాఁతలు)

మ॥ కవితాతత్త్వరహస్యవేత్తృతకునై కష్టించునుత్కృష్టశి
ష్టవివేకుల్ కులగోత్రనిందకులు, వేదాచారపారంపరీ
దవవహ్నుల్, సకలాన్నభోక్తలు, సమస్తస్త్రీకుటుంబుల్, మహా
సువివేకుల్, వితరీత మీతెలివి విజ్ఞుల్ రోయ కెట్లుందురే? రే
కవులివ్వారి గణింత్రురే? వీరలొకా లోకం బన్న నేఁ డంబికా. ౧

‡(మే 10 వ తేది 1913 వ సం॥ కృష్ణాపత్రికనుండి)

చరణాయుధప్రశంస.

ఒకభాషాభిమాని:—

ఈపోట్లాటకు అంతంలేకుండా ఉన్నది. ఈకవులు కోళ్ళనుగూడా మించిపోయినారు. తురుష్క-యుద్ధమైనా ముగిసేటట్లున్నది. కాని యీకవుల కలహా మెప్పుడారంభమైనదో దానికి విసుగు విరామము లేకుండా ఉన్నది. అంత

ఉ॥ దుర్మతముల్ కడుం బ్రబలి తొందర గొల్పెడుపట్లు, ధర్మపు
న్మర్మ మెఱుంగునార్యు లవి మాపినయట్లె కవిత్వతత్త్వవి
త్కర్మరు లాఁగఁగా వలెఁ గుకావ్యము; తాదృశధర్మకార్య మే
కర్మ మెఱుంగఁ జాలనియకర్మపరుల్ నిరసింప నేమగున్. ౨

ఉ॥ జన్మము లాఁగి పోయెనొ? యశస్సుల సత్రము లాఁగిపోయెనో?
అన్నము మాల మాదిగల దండఱకుం బ్రియమై తనర్చెనో?
దున్నల కాలు భార్య లయి తోనము నందెనొ? ప్రోడ శిష్టసం
పన్నగృహస్థపుత్రికరపంకజ మంటెనొ? వీరియార్యులన్. ౩

ఉ॥ ఏనది కాదు కాని దగు నం చది దేశము నుద్ధరించు నం
చేనరమాత్రులో గిలుకునేవపు వ్రాఁతల కూఁతమై యశో
ధీనులఁ బూర్వపండితగతి న్మతిఁ జాన్పెడి జ్ఞానులన్ మహా
ధీనిధులన్ వృథా దెగడు తెల్వులవిల్వల నెంచ నేటికిన్. ౪

కంతకు కక్షలు ప్రబలుతున్నాయి. ఇరుపక్షములచుట్టు గ్రామసింహాలు చేరి గర్జనము మొదలు పెట్టినాయి. ఈపోట్లాటల నాపించే ప్రభువెవడుకనపడడు! వీటివిషయమై ఆంధ్రపత్రికలు జాబులు ప్రకటించకూడదని దొరతనము వారొకచట్టం చేస్తే బాగుండును. కవులకే బుద్ధిలేనప్పుడు నావంటివారేమి చేయగలరు?

(మే 15 వ తేదీ 1913 వ సం॥ సుదర్శనీ పత్రికనుండి)

కవులకలహములు.

గతవారపు కృష్ణా పత్రికలో కవుల కలహములను గూర్చి విచిత్ర చిత్రావళిలో నొక చిత్రము ముద్రింపఁబడినది. అందు రెండుతలల కోళ్లు రెండు ముఖాముఖిగా నిలువఁబడి యుద్ధము చేయుచున్నటులను ఇరుప్రక్కలను శునకములు అఱచుచున్నట్లును జిత్రింపఁ బడియున్నది. ఇది చూచుటకు మిగుల నచ్చెరువుగానే కనఁబట్టుచున్నది. గాని కొంచెము దీర్ఘదృష్టితోఁ జూడఁగా మిక్కిలి జుగుప్సాకరముగఁ బర్యవసించుచున్నదని తెలుపుటకుఁ జింతిల్లుచున్నారము. ఈ జంటతలల కోళ్లరూపముతో నున్న కవులెవరో యెల్లరును జెప్పకయే తెలిసికొనఁగలరు... ఇంత కాలమునుండి వీరిట్లు వాదోపవాదములు చేసుకొనుచుండఁగా నింతవఱకెవరికేమి యనర్థము కలిగినదో చెప్పఁగలరా? వైదిక నియోగికక్షలు పెరుఁ

తే॥ గీ॥ జననమరణాలలీస్టు విస్తరమొనర్ప, నవతరించిన యయ్యలే యగుదురొక్కొ-
పండితులటన్నఁ గవులన్నఁ బ్రాజ్ఞులన్నఁ, బత్రికలు వ్రాఁయు వ్రాఁతలప్పగిది గాక

తే॥ గీ॥ బుద్ధిలేదఁటె? కవులకు బుద్ధి గల్గు, వార లిఁక నెవ్వరో? కులాచారములకు
నున్నచుట్టెడి మేటిసంపన్నులొక్కొ? వీరలు నిగర్వులఁటె? గర్వులేరు జననీ.

చ॥ కవికలహప్రచారములు కట్టిఁడులన్ గరఁగింప లేవు కో
ళ్లపుడురు వారికిన్ సుకవు; లన్యులు కొందఱు కుక్కలౌదు రీ
యవినయమున్ సహింపని గుణాఢ్యుల కీలిఖియించు ప్రాజ్ఞ లే
మపుడురొ? నీ వెఱుంగని రహస్యములుం గలవే మహేశ్వరీ. ౭

గీ॥ కోడిగ్రుడ్డంతయన్నమ్ము గొసరెనుకఁడు, నిమ్మకాయంత గోరె పత్స్యమ్ము తుండు
వేఱొకఁడు; దీనఁ గల సువివేక మజ్ఞు, లెఱుఁగ రది విజ్ఞులకుఁగాక యెట్లు తెలియు

గు చున్నవందురా? ఆ పాప మిందుమూలముననే పండలేదు. అదియిదివఱకే పండి బ్రద్దలయినది ... ఈ తారతమ్యచర్చ ప్రతివిషయములోనను గలుగు చుండును...“నిరంకుశాః కవయ” అనునట్లు వారిలో వారు చర్చచేసుకొనుచుండఁగా నడుమవారు వారిని గోళ్లతోడను గుక్కలతోడను బోల్పఁజూచుట యనాలోచితము... కోళ్లు, కుక్కలు మొదలగు నీచోపమలచే వారిని బ్రజారంగమునఁ బడవేయుటకంటెఁ, గొదమసింగములఁగానో మదగజములఁగానో ప్రదర్శించినచో సత్యమైన యర్హమయిన గౌరవమయిన ప్రదర్శనమయియుండును...మఱియు వీరిట్లు నీచోపమలచేఁ జిత్రరూపమునఁ బ్రదర్శించుటయే కాక దానివ్యాఖ్యానములో “ఈకవులకు బుద్ధిలేదు. ఇత్యాది పరమతృణీకారనీచవాక్యములచేఁగూడ సంభావించిరి.

(1913 వ సం॥ రం॥ జూన్ నెల 15 వ తేదీ సుదర్శనీపత్రికనుండి)

ఇప్పుడు వివాదపడుచున్న కవియుగ్మములను గూర్చి కృష్ణాపత్రికలోఁ గోళ్లుగను గుక్కలుగను పరమనీచోపమగాఁ జిత్రించఁగా వర్తమాన కవులలో గౌరవనీయులయి యున్నవారి నింత నీచపఱుచుట చాలజుగుప్సాకరముగ నున్నదని మేము వ్రాసినది పురస్కరించుకొని “కవులు కలహించవలెనఁట” యను వ్యాసమొకటి సువర్ణలేఖ యొకచదెవరి పేరిటఁ బ్రకటించెను...అంత కంటెను అధికులు చర్చించుకొనుచుందురేని వారి ప్రశంసయే యెత్తుకొనము. ఎందుచేత? వారి

మ॥ ఉపమాకల్పనఁ బట్టి కాల్పనికునం దూహింపఁగా వచ్చు ని
క్కపుసౌభాగ్యము లెన్నియేని; యది యజ్ఞాగ్రాహ్య మెట్లో? వృథా
కుపితుల్ తోఁచినయట్లు గిల్కుదురు సంకోచింప రల్లంత న
య్యపలాపంబు సదోవిగర్హితముగా నద్దెంతు రజ్ఞత్వముక్, ౯

ఉ॥ అజ్ఞుల వ్రాఁతలే ప్రకటనార్హములౌనఁట? త్యాజ్యముల్ మహా
విజ్ఞుల వ్రాఁత లౌనఁట? వివేకులు కోళ్లఁట? కుక్కలంట? ధ
ర్మజ్ఞత మేలుమే? లివియు బ్రహ్మసమాజమతప్రపత్తి న
ర్వజ్ఞతయొక్కొ? యన్యమతవర్తుల కంబరొ? యింత జ్ఞానమే, ౧౦

వివాదము తీర్చుటకు మనమెంత మన బ్రతుకెంత యనెడు స్వసామర్థ్య దౌర్బల్యమును బట్టి మనత్రోవను మనము పోవుదుము. టర్కీ బాల్కను రాష్ట్రముల మహాప్రవిదారణము సంధిచేయ బ్రిటిషు ప్రభుత్వమువంటి వారికే యర్హత గలదుగాని యెలమంచిలి ప్రాప్రయిటర్లు, ఏమిచేయఁగలరు? ...ప్రస్తావనకవు లేతనాత్రులుగారు. కలమెట్లు చేతఁబట్టవలెనో తెలియని "చదువరి' ప్రభృత్యస్మాదృశులందఱును వంక దొరకెఁగదాయని యెద్దియేని యనిష్టకారణమున వారిని దోఁచినట్లెల్ల నీచపఱచుట కధికారము లేదు....చమత్కారముగా యుక్తిప్రయుక్తికముగా వాదములు చేయుచున్నారు. సొంపుచెడినట్లు మధ్యస్థులకుఁదోఁచుటలేదు ఇష్టములేనివారు వారివాదములను బ్రకటించక పోవచ్చును,...వీరికి నిజముగాఁ గవులు కలహించి పాడయి పోవుచున్నారని పరితాపమా లేక వారిలో నెవ్వరియందేని యనిష్టకారణమున నేదేని వంకఁబెట్టి యేవో వెలితి "రిమార్కు" లు చేసి తద్ద్వారమున నయినఁ దమయనిష్టమును దీర్చుకొందమను దురుద్దేశమా?...తొలుత రామకృష్ణకవులు తమకీశ్వర వేరులన్నమాట వినగానే తిరుపతి వెంకటేశ్వరులు 'గుర్తువచ్చపిల్లను వెక్కిరించినందుకై'' కంటగించుకొని కొంచెముద్ఘోషణము చేసిరి. ఇట్లె గుంటూరిశతావధానములోఁ గొప్పరపుకవిగారికిఁ దమ రంగస్థలములోఁ దమతో సముఁడన్న సిద్ధాంతముమీఁద సహాసన మీఁయగా నట్లువలదనిరి. లోకసామాన్యమర్యాదకై మీరెట్టి యాసనమిచ్చినను మాయభ్యంతరము లేదు గాని ప్రత్యేకించిమాతో సముఁడన్న సిద్ధాంతముపై యాసనమిచ్చిన మేమంగీకరించమనిరి.

ఇందు దప్పేమి యున్నది? సన్యసించి తపమాచరించుకొను వారికైనను నీవు

సీ॥ అమ్మ యెంతటిఘనస్వైరాలో యీబిడ రజస్వల యయ్యె ముగియదిప్పటికిఁ బెండ్లి
కితని యోగ్యత నెన్న నెవనిశక్యము పెండ్లియాడె నల్వదియేండ్లయాఁడుఁబడుచు
నా పెసంసర్గణపరాయణత్వను మిన్న యాఁ బుత్రవతి పెండ్లియాడె విధవ
ఆతఁ డిందఱకన్న నధికుఁ డేమనఁ? జందెము న్ద్రెంచె బాలుఁడైనను దెగించి
తే॥గీ॥ ఇట్లు ధర్మేతరములనే యెపుడు వినుతి, సల్పుపత్రిక లెక్కడఁ? సహజధర్మ
బద్ధ బుద్ధికిఁ గాని కన్పడని సత్య, మనెడి పరమార్థ మెక్కడ? యఖిలజనని.

కొలఁది వాఁడ నందుమేని యాతఁడూరకోఁడే! అట్టియెడ మానుషము విడనాడని లౌకికకవిపుత్రులు స్వగౌరవన్యూనతా పరాభవము నెట్లు సహించఁగలరు... కాఁబట్టి సర్వవిధములను ఏవంకనో తమ యనిష్టమును దీర్చుకొందమను దురుద్దేశమే యీ పరితాపమునకుఁ గారణమని ఘంటాపథముగాఁ జెప్పవచ్చును... ఈ హృదయకల్మషముల కొకఁ ప్రబల దృష్టాంత మిచ్చుచున్నాము చిత్తగించుఁడు...నిన్నటి సువర్ణలేఖలో..."ఓర్వలేక తగవులాడు కవులను జుట్టజుట్టు ముడిపెట్టి ఇనుపగాలములు వేసి లాగుచున్నారండో! శ్రీరామరామ" యను నొక సందర్భము లేని యపలాపమును వ్రాయించినారు..."కవులను" ప్రత్యేకించి నిర్దేశము చేయవలెనా? కవులనే కాని, యోర్వలేనిగుణము గలయితరుల నెవ్వరిని శిక్షింపరాదేమి?...లెడుబీటరు దొరగారు చెప్పినట్లు కామము దీర్చుకొనుటకు అశ్వత్థ మెంత యుపయోగమో క్రోధము దీర్చుకొనుటకిదియు నంతియ యుపయోగము. ఈయుపపట వర్ణనము విధాయకమే గనుక ఓర్వలేక తగవులాడు కవుల నుకఁరిసే కాక యాగణములోని వారినందఱనుగూడ నాలోకమునఁ జిత్రవధ చేయుట తప్పనిసరియని తెలియఁ జేయుచున్నాము. కలహించఁ గూడ దను నీతిసిద్ధాంతమే సర్వదా ఆచరణీయ మగునేనియు, నట్టివారినెల్ల నేకోళ్లగనో మేకులుగనో చిత్రింప వలసి యుండునేనియు నిప్పటివఱకనేక విషయములలోఁ గలహించుచు వచ్చిన కవులు, విమర్శకులు, పత్రికాధిపతులు, పండితులు, సంఘసంస్కర్తలు, పూర్వాచార పరాయణులు మున్నగు మహామహులనందఱి నీవిధమునఁ గోళ్ళు, కుక్కలు, పిల్లులు, పందులు, గాడిదెలు, గాఁ గూడ వరుసగాఁ జిత్రించి వారికి బుద్ధిగఱపుచుండవలెనని యుఁ దెలియఁజేయుచున్నాము. మందవిఘ్నేశ్వరపూజగాఁ దొలినాఁటి కలహకవులయిన దండి కాళిదాసులను జెక్కినొ

సీ॥ ఘనుని జట్టుక సీపజనుఁ డేది వ్రాసిన నది శిరమ్మునఁ దాల్చునట్టిఘనులు
నీచునినీచత నకర్మమ్ముగాఁ దెల్పువారిఁ బ్రాఁతలు బుట్టవైచుఘనులు
సత్యమ్ము నెఱిఁగియు శాంతులపోలిక నొప్పరికించుపరిపాటి నురుఁగుఘనులు
ఏదియో పోట్లాట నూఁదినఁ బ్రతిక కబ్బు "మేట"రటంచు నరయుఘనులు॥
తే॥గీ॥ పత్రికాధిపతిత్వంబుఁ బడసిరేని, దానివలనను గల్గెడుహాని జగతి
కెంత యవి చెప్పఁగలము లోకైకజనని, సత్యమడుగంటునెగడు నసత్యమెందు

కథాప్రారంభము.

వ॥ అంబా? దీనికేమి ప్రకృతవృత్తాంతమ్మవధరింపుము,

(సూర్యోదయము)

మ॥ పరితస్సర్పదపారభాస్వరగవీపారంపరీసన్నతై
మిరభారుండు దివాకరుండు త్రిజగన్మిత్రుండు మందేహ ధి
క్కరణోద్యోగి వెలింగె నార్యులు "కృతఘ్నఘ్నాయ దేవాయ" యం
చెరఁగన్ దస్కరకోటి కాల్కలఁది నెందేఁ బందలై పాఱఁగన్. ౧

చ॥ సరసిరుహాప్తుపాదములు సారెకు నుప్పరమందు, నెంకుఁ గొ
ప్పరపు శిరమ్ములందు నొగిఁ బ్రాఁకి ఘనాలయ పంక్తి మీఁదుగా
ధరణికి డిగ్గి యెల్లెడలఁ దామయి యామెయి వారిశైత్యపున్
భర మఱఁ జేయుచున్ నెగడెఁ బండితపామరరంజకమ్ములై. ౨

క కుకవిగను వారికిఁదగవుదీర్చిన దేవి నొక యాఁడుపందిగను జిత్రించి యది మొదలు మొన్నటివఱకుఁ దగవులాడిన శిష్టు కృష్ణమూర్తి, పిండిప్రోలులక్ష్మణకవి, వెంకటరత్నశర్మగారు, వీరేశలింగం పంతులుగారు, వేదము వెంకటరాయశాస్త్రిగారు, కాశీభట్ల బ్రహ్మయ్యగారు, వడ్డాది సుబ్బారాయఁడు గారు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి గారు, మున్నగువారి నందఱను వారివారి యర్హతకుఁ దగిన జంతువులతోఁ బోల్చి చిత్రింతురుగాక, అపూర్వోపనిషన్మతను వెలయింత్రుగాక.

(కొప్పరపువారు కాలుద్రవ్వుట)

చ॥ సరసుగ నుండె నుత్తరపుధోరణి యుత్తరగత్తరంబలెన్
ద్వరపడి తిట్టి బిరుదుగులదాపునఁ దూఱుట స్పష్టమయ్యె నె
త్తఱి నెటుఁ జేయనట్టి *యవధానము నెత్తుట వీర్వలాయన
స్థిరు లని యెంతమూర్ఖునకుఁ జెప్పక చెప్పఁ దొడంగె నంబికా. ౧

క॥ అలసూరివీటి శ్రీకా, కుళమున మఱికొన్నిచోట్లఁ గోవిదు లెఱుఁగన్
జరిపిన ప్రత్యేకపుసభ, లలవా రెఱుఁగమియు స్పష్టమైకనఁబడెన్ ౨

‡క॥ ససహాయంబుగ నవధా, నసభన్ బొనరించునట్టి నరుఁడె ఘనుఁడో తా
ననసహాయుఁడు ఘనుఁడో యది, సుమనులకుం దెలియునే ఘనులకుం దక్కన్.

‡‡క॥ తెలుఁగంటె? మీసఁబంటె? అది, నిలుపన్ వలెనంటె? వీరు నేరుతురొకో
తెలుఁ, గౌరా? తెలుఁగనఁగాఁ, దెలగాల్మాటాడు పల్కి తెలుఁగే యగునో.

సీ॥ బళిగళి యూహాప్రితతెలుఁగెల్లఁ బాటిమీఁదిపందికొఁకుఁ—బుబల"మన్నపగిదిఁ దోఁచె
వీరికి జవా బొసంగుట విజ్ఞులొప్ప, రయిన సామాన్యలోకు లట్లనరుగాక. ౫

క॥ అని యెంచి బాగు పద్యము, లను గిలుకన్ మేము వానిలక్షణమును నే
రనిపోలికఁ— ద్వవచనమున జా,బును బంపితి మంబ? వారు పురఁబురఁ బొక్కన్

క॥ పద్యములు వ్రాసితిమి వి, ద్వద్దశ గూపెట్టి మనము పలుచనగా వా
ద్యద్దె మిటు గొట్టిరని లో, గుద్దుకొనం దొడఁగి రంటె? కొప్రపుసాముల్. ౭

---

*బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వర కవీశ్వరులకు......

సీ॥ ... ... అష్టావధానంబు నాచరించెదరేని యద్దానిమించి నేయంగ లేము, శతఘంటకవనంబు, సల్పఁబూనెదరేని యద్దానిమించి నేయంగలేము...

‡ గీ॥ అన్యునిసహాయ మించుకయైన లేక, పద్యమవధానమంచు జెప్పంగ లేని, మీమహాధారణాశక్తి......

$ ......తెలుఁగు మీసంబు నిలువంగ దివురుడింక. (2(-8-11)

§ మహారాజశ్రీ కొప్పరపు వెంకటసుబ్బారాయ కవిగారికి. అయ్యా! పద్యమయంబగు తమయుత్తరమందినది, "మీపరువును మాపుమాటకు జవాబు నొసంగిన వాఁడె నన్నుఁడి" అని వ్రాయించినారు. ఏసందర్భమునం దేవిషయమునం

క॥ మనురామకృష్ణులకుఁ జ, క్కని పద్యమ్ములను వ్రాసి ఘనత నొసఁగి రి
య్యనువున మనలం జూచిరి, యని లోలో నగచిరంటని యాత్రింపుఁగవుఁ,

క॥ అనుకొంటి మేము వీరికి, ననవద్యపుఁ ఫక్కి వదన నైనన్ వ్రాయఁ
జనద, యది గ్రామ్యశైలిం, బనుపమునే యుక్తమనుచుఁ బదపడి జననీ. ౯

క॥ కాని యటు మొదట యోజన, మానసముఁ జఁ దపులకునిక్కి మఱి యాధాటిన్
బూని లిఖియింప మైతిమి, దానికె యక్కవుల కెడఁద తబ్బిబ్బయ్యెన్. ౧౦

క॥ తగినంతగూఢ గతిమే, మగుపఱచిన వీరికర్థ మగు లెట్లటు వ్రా
యఁగ నర్థము తముఁగోరఁగ, నగరాజకుమారి! వీరి నగరాని విజ్ఞుల్. ౧౧

సీ॥ అవి యనడ్వాహమ్ము లన, "మాకు నిత్య మి
యవియె కూర" కటన్న దెవరు జననిని?
ఒక్కరో! యిద్దరో కొక్కరి దేవు లనుకేలి
"కెద్దు" లంచనుకొన్న దెవరు జననిని?
"లవణం బనిన నేదో యవలికిఁ జని తెచ్చి
యెలమి వడ్డించిన దెవరు జననిని?
సభ "నథాతో బ్రహ్మ' చదువ "నీతాత" లో
నవుప్రసంగము నేసి రెవరు జననిని?
గీ॥ వారిలో వారు గారో కొత్రపంపువారు, కాక యుండిన గీత నెక్కితన వ్యత్రి
మయ్యె వీరికి నీలాటి యభముశుభము, నెఱుఁగని యమాయికులు సుస వత్త్రునేల.

క॥ ఇది యిట్టు లుండె మాజా, బది వారికిఁ జేరె మరల నలబాఙ్గ్రాముల్
గుదురుచుకొను నీలోపలఁ, బొదలిన వేళాకవిశేషముల్ వినుమంబా, ౧౨

(మ॥ రా॥ రా॥ ఏకాశామయ్యపంతులుగారింట విందు)

ఉ॥ ఇంతకుమున్నె విందనుచు నెల్లబుధుల్ విన రామయార్యుఁ డే
నంతసమానియో పిలిచెఁ జట్టన నాఁడె నియోగివైదిక

దేరూపముగా మాయేమాట మీయేపరువును మాపినదో యావిషయము విపులముగా వ్రాయించినంగాని మీకుఁదగిన యుత్తరమిచ్చుటకు వీలులేదు. కావున వెంట నే దయచేసి పై విషయమును వ్రాయింతురుగాత.— 21-8-11.

ఇట్లు, దివాకర్ల తిరుపతిశాస్త్రి.

స్వాంతము లెట్టిఁ బాటోఁ గొనసాగని యాసనచర్చకల్మి, ధీ
మంతుఁ డితండు మున్ననిన మాటకు దాఁటక వచ్చి చెచ్చెరన్. ౧౪

ఉ॥ నేఁ డరుదెంతుమన్న నుడి నిక్క మొనర్పఁ డటంచుఁ బిల్చి "మా
మోడిన త్రోవ గన్పడఁగ నొయ్యన నయ్యనఘుండు వోయె "బోఁ
గూడదు కూడు" నంచు నొకకొందఱు దందడిఁ జర్చఁజేసి రా
పాడి గడింప "కేగుటయె బా" గనె వెంకన నిర్విశంకుఁడై. ౧౫

ఉ॥ విం దనుకూలమై జరిగె విందున లోప మొకింత లేద, యెం
దెందులకేని మంచి దని యెంచిరొ యేమొ, మఱొక్క పంక్తి మా
కుం దమవారి కందఱకుఁ గొండొక పంక్తియుఁ గాఁగ నేరుపా
టుం దగఁ జేసి రయ్యది కడున్ సుఖ మిచ్చె ననేకభంగులన్. ౧౬

ఉ॥ పట్టురుమాల్ భుజమ్ము వయి బాలరవిప్రభలీనఁ బంక్తికిన్
రాట్టయి యగ్రపీఠమున రాజిలెఁ గొవ్విఫు సుబ్బరావు, బల్
దట్టులు మందసాటికులధన్యుఁడు లోనగువార లాతనిం
బట్టి క్రమమ్ముగా నతనిపంక్తి నెసంగి రభంగురస్థితిన్. ౧౭

తే॥ గీ॥ జరిగె నారీతి విందు ప్రశస్తగరిమ, భోజనానంతరమ్మున నోజఁ గొంద
ఱేగుదెంచిరి వారు కోటీశశర్మ, శాస్త్రిముఖ్యులు పదపటిచర్య వినుము. ౧౮

వ: చిఱుమామిళ్లకులుండు యోగ్యుఁ డలలక్ష్మీపూర్వనారాయణుం
డురుకీర్తిస్థవిరుండు వచ్చె నట కుద్యోగిత్వమైత్రిన్, ధురం
ధరులై తక్కిన చుట్టలున్ మఱియు నుం దక్కుంగ లారొప్ప భా
స్వర మయ్యెన్ దగు పాటిగా సభ భవిష్యచ్చర్య సూచించుచున్. ౧౯

శా॥ ఏకారామయగారితమ్ములఁటని బీ,యే,బీ,యలై ప్లీడరీ
దాఁకన్ వచ్చిన మేటియంటని మఱి యా ధన్యుండు తాంబూలముల్
వీఁకన్ గొన్ని ఫలమ్ములుం గొని సభన్ వీక్షించి తాఁ బంచె నా
పోకల్ కొండొక వర్ణనీయము లనం బోలుంజుమీ శాంకరీ. ౨౦

ఉ॥ ముందు భుజంగరాయనృపమూర్తికొ, కొప్రపుటయ్యకో, ఫలం
బందఁగఁ జేసి యాపిదప నన్యులు బందుల కిచ్చి మీఁద న

స్పందితకీర్తి కంఘ్రిజనిభాన్వరుఁ డౌనలమేటి కీయ నా
విం దతఁ డందకే కడు వివేకి మమున్ గరసంజ్ఞఁ జూపుడున్. ౨౧

ఉ॥ రామయగారితమ్ముఁ డలరారెడియోగ్యతఁ బోల్చువాఁడు సు
శ్రీమహితుండు లక్ష్మినరసింహసమాఖ్యుఁడు మా కొసంగెఁ ద
ద్ధీమహితత్వమేమి, మఱి తేఁకువయేమి మది న్నుతించుచున్
బ్రేమ ఫలమ్ము వెంకన పరిగ్రహణం బొనరించెఁ గన్నసన్. ౨౨

చ॥ తిరుపతి పుచ్చుకోక యొక తేఁకువ దాని ననాదరింపఁగాఁ
గరము మదిన్ దలంచి యటు కర్ణమునన్ గుశలత్వ మూనె, నం
తరమునఁ బత్రదాత యది తా గ్రహియించె నొకింత చర్చయున్
సరసముగా నెసంగె నది సభ్యు లెఱింగిన దే మహేశ్వరీ. ౨౩

ఉ॥ రామయగారికిన్ మఱియు రామయతమ్ముఁడుగారికిన్ గడున్
ధీమహితత్వమందునను దేఁకువయందును గల్గువారకున్
మామదిఁ జర్చ సల్పుచుఁ గ్రమమ్ముగ వచ్చినతోవ నింటి కే
మేమియు చెప్పికొంచుఁ దగ నేగితి మానిని వోయె నీగతిన్. ౨౪

చ॥ వెలవెలవోయెఁ జుక్కలు వివేకవిహీనులమోములట్లు ని
ర్మలసలిలాశయంబులు ప్రమాద మెఱుంగని వారి మానసం
బులబలెఁ దెల్వి మీఱె ఘనపుణ్యులు వైదికులు న్నియోగులున్
గలిసి యొసంగుసర్ఘ్యములు గైకొనుచుండె దివాకరుం డొగిన్. ౨౫

మ॥ అది వర్షర్తువుగాన మేఘపటలం బావంత దన్గప్పఁగో
విదమాన్యుండు దివాకరుండు తనగో విస్ఫూర్తిచే జ్ఞానిదు
ర్మదముంబోలె నపాకరించి సుదినప్రఖ్యాతి యవ్వేళకున్
గదియన్ వెల్గఁదొడంగెఁ గాక వితతుల్ గ్రాసార్థ మట్టాడఁగన్. ౨౬

క॥ తరువాతఁ దనదు స్వామ్మగు "గురుతరలీల" యనుపదముగొని పద్యంబున్
బురపుర లిఖించి మీసము, స్మరియించుచుఁ గొప్పగంపు చతురుఁడు పెలుచన్

ఉ॥ *పత్రిక నంపి యప్పుడును బద్యము వ్రాయక యుత్తరించుచూ
పత్రికఁ జూచి "వీర్మనకుఁ బద్దెము వ్రాయమిఁ జూడ" నేటి కీ

---

*మహారాజశ్రీ తిరుపతివేంకటేశ్వరకవులకు......చ॥ గురుతరలీలరేపె సభ
పూర్ణఁగ నుంటిమిగాని, భానువా।సరమున దక్క-రారెవరు,...।ఆశుకవిత్వశతావ

యాత్రము మీరు మాకుఁ గవులే యనితోఁపదు మీరు తిట్టినస
శత్రుత మాకుఁ బుట్టె ననుచందముగా మదిలోఁ దలంచుచున్. ౨౮

క॥ వదవళి* వచనమె వ్రాయుచుఁ, దుదిదనుకం బత్రికలను దాడఁగెన్ సుకవుల్
పదుగురుగల సభయనన, పైదత్రొ రాయిపడి వ్రాఁతలెల్లన్ నుఱిఁగెన్ ౨౯

క॥ †తటితిమితటిమి మునుమాను, త్తరములు లిఖియించునతనితత్తఱమాపై
నిటిగి నురిఁగి కరిగెనుపోయెను, త్తరమే వచ్చుటకు మిగులఁదడవైపోయెన్. ౩౦

ధానముల్। విరచన సేయ రానలయు, వెంటనె, మేనువియాచరించి ధీ। వరసభమీ వ్రతిజ్ఞ గెలుపం గలమీసము దీయఁజేతుము ...”

గుంటూరు, 22-8-11. }

ఇట్లు,
కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మ, శతావధాని.

గుంటూరు, 23-8-11.

*మహారాజశ్రీ కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మగారికి. అయ్యా, ...మీనపుఁ బద్యమున కర్థ మేకారణమునను మీకుఁ దెలియలేదనుకొనియెదను ... తెలియదేని పెద్దలనడుగుఁడు... (4) ఈప్రతిజ్ఞ ప్రస్తుతవిషయము కాకపోయినను మీయంతట మీరు పురస్కరించుకొని వివాదమం దిగుటచే నయ్యది యింతటినుండి మీయెడలఁగూడ నిర్వహించుట కంగీకరింపక తప్పినది కాదు....(9) మీరు మాకుఁ దెలిసినయంశములలో నేకదేశప్రవిష్టులు మాత్రమేయయినను మీకోరికంబట్టి మీ సభకు రా నుద్యోగింతుమే యనుకొనుఁడు రేపిఁక నుకరాంధ్రభాషైకదేశమగు గ్రామ్యభాషయందుఁగాని నిరర్థకగణప్రాసస్వాతంత్ర్య రసాభాస కవిమార్గమునంగాని యన్యత్రఁగాని మమ్ము జయింపుఁడని కాలుద్రువ్వినచో మాగ్రహచారమందుకు నుడఁ బడవలసినదేనా! అందులకుఁ బ్రాజ్ఞులు సమ్మతింపవలసినదేనా! మాకుఁగల శత్రులలో నేకైకదేశమునఁ నంతో యింతో యెఱిఁగినవారెల్ల మమ్మెదిరింపఁ దగువారేనా! శాంతంపాపం...(12) ఈవ్రాతవలనఁ దెలుఁగునేని మీకువదలితమని యనుకొనకుఁడు....”

గుంటూరు, 27-8-11.

†మ॥ రా॥ రా॥ కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మగారికి, అయ్యా, (1) జరూ

క॥ లలి "బాజానందశిమం, గళ సూత్రము మఱచినట్టు".గా సభకై యుటన్
గిలికిన రవివాసర మా, పలికెన్ జని వచ్చె సోమవాసర మంతన్. ౩౮

చ॥ సభయగునన్న యాదినము నందడిగా జను లేగుదేర రా
సభ యయి పోయె నెయ్యెడల సందుల గొందుల వంటపూటయిం
డ్లు భరముగా జనుల్ విడిసి "డాబులు డాబిరి యేల సేయరో
సభ"యని విప్రపుంగవుల సారెకుఁ గేరఁ దొడంగి రంబికా. ౩౯

సీ॥ పుట్టదిట్టము లేదు పోనీ నిల్చు టెట్లు కొవ్వ రమంచుఁ బలుమాఱు వలుకువారు,
తన్నుఁ గట్టలబల్మి తనయున్నతిని నిల్పు నెంత దనక్రూన టంచు నెంచువారు,

---

రు "అని 25 వ తేదీని మేము వ్రాసిన యుత్తరమునకు 27 వ తేదీ 11 గంటలకు మీ రిచ్చిన జవాబు అందది... ౧. సభ ముందు మీరే చేయవలెను, ముందుగ్గా [illegible] వ్రాసి యవధానాశుకవిత్వములకై కాలుద్రువ్విన వారు మీరు కాని మేము కాము; ...౨. మావిషయమై మీరును మీవిషయమై మేమును నవధానపు టేర్పాటులు [illegible] సికోవలసిన దేకాని యయ్యవి సభ్యులేర్పఱుపఁదగినవి కావు, ఉభయులచే నేర్పా[illegible] కొనఁబడిన సభ్యులు న్యాయాన్యాయములును రసారసములును దారతమ్యములను విచారింపఁదగినవారు మాత్రమే ౩. ఈవిషయముల కంగీకరించుచు మీరు సభ సమకూర్పుఁడు, లేదా మేము సమకూర్చెదము...౪. జరూరని వ్రాసినను [illegible] వలెనే ఆలస్యము చేయక రేపు సూర్యోదయమునకుఁ దప్పక జవాబు పంపవలెను.

ఇట్లు
దివాకర్ల తిరుపతిశాస్త్రి.

ఉదయం 8 గంటలకు 28-8-11, గుంటూరు,

అయ్యా! ఈదినమున సభ తప్పక జరుగు ననుమీ ప్రకటనను బురస్కరించుకొని యనేకు లనేక గ్రామములనుండి వచ్చి నిరీక్షించుచున్నారు. వారిని వ్యర్థాశుల నొనరించుట యుచితము కాదు కావున నవధానసభావిషయ మేమయినదియుఁ బ్రకటించి వారిసందియము తీర్పుఁడు మాయుత్తరమునకుఁ బ్రత్యుత్తరము రాకుండఁగనే మేము ప్రకటించుట యుక్తము కాదుగదా!

ఇట్లు
దివాకర్ల తిరుపతిశాస్త్రి.

తన్మానుబంధులే తన్నువంచన సేయు నవసరంబైనప్పు డనెదువారు,
నేల విడిచిసాము లేలొకోని యొకచోట నంతలోనే యుండక నెడివారు ౩౩

తే॥గీ॥ వింధ్యగర్వంబగస్త్యునవంధ్యమహిమ, ముగ్గడించి యున్కి యనియొఱలువారు
హంసకాకచరిత్ర మిష్టందలఁకును, స్మృతికిఁ దగిలె నటంచు వచించువారు.

మ॥ ఒకచో శైలగ నొక్కచో వడిగ నోహోయంచుఁ గవ్యగ్రణీ
ప్రకరం బెంచఁగ నంచ యేగె, నటు "రార"మ్మన్న కాకంబు ము
న్నొకతీ, రాపయి నొక్కతీరు, పయి నెన్నో తీరులై డస్సి, నూ
టొకయానమ్ములు చూపి కాదె శరణం బొందెన్ మరాళప్రభున్. ౩౪

క॥ అనిపూర్వగాథలెన్నుచు, మనమునఁ దమపడిన శ్రమకు మతిమతి విస్తుపొం
గనుచుఁ దిరిగిపోనెంచుచుఁ. బునఃపునర్యోజనలకు బుద్ధి చొనుపుచున్.

ఆ॥ వె॥ కొండవీటిసామి పండ నుండెడిలేడి, కొండతేనినూఁతుగుఱ్ఱమునకుఁ
దఱుచుభయము చెందిదండెంబులిడునొయ, ద్దానితోడఁ బెనఁగుతలఁపు గొనును.

తే॥ గీ॥ సింహగమనంబు నేర్వంగఁ జిన్నిలేడి, కెన్నిజన్మమ్ములెత్తినయేనిగలదె
పాల్యపాలకభావసంబంధ ముడుపఁ; దలఁచుటదియెంతయేనియుఁ దప్పిదంబు.

క॥ తన పాదములు మనమ్మన, నయము మననమ్ము సల్పునప్పటికిన్ దాఁ
గనికరము కరము గని చా, నిని మువ్వగఁ జూడకున్న నేరముహరిదో. ౩౯

క॥ హరికిన్ హరిణమునకు సం, గర మది హాస్యాస్పదంబు గా దనువా రుం
డరు దానికేమి హరిణము, కరి నెదురుటె యంద మెట్లు ఘటియించునటుల్.

ఉ॥ రంతుపు శీఘ్రగామియని రాజులు పట్టపుటేన్గు వీడి రా
జ్యాంకము గాఁగఁ గైకొనిరె యక్కట! యేనుఁగుతోడఁ బోర నా
జింకకు శక్తియున్నదె! ప్రసిద్ధికినై "యెదిరింపు"మంచు నే
కొంకును లేనివారు పురికల్పినమాత్రన యేమిలాభమో. ౪౦

చ॥ అరులకభేద్యమైన చతురంగబలమ్ములు గల్గుటేనితో
గొఱియలగొల్లలేఁ దెదురుకోలు ఘటింపఁగ నెంచి "మీరలున్
గొఱియలతోనె రండనుచుఁ గోరిన "సీ" యని రోసి దానికే
"సరి"యని సిద్ధపడ్డ వెడజాబుపరాబుల డాబు లేటికో. ౪౧

మ॥ ఇచ్చి వరమ్ము దైకొనరె యెల్లసురారులకు న్నిలింపు; లా
సక్తి రిక్తుల్ మహామహు లనన్యదహారులతో గ్రిసఁ బట్టి వా
రిచ్చిన మెచ్చు లాగికొను టేమి యపూర్వము? మెచ్చినంత నే
మెచ్చును దస్యునిన్ వలవదే? తల దాఁటిన పోక లొప్పనే. ౭౧

శా॥ దేవ బ్రాహ్మణవృత్తులన్ విడిచి సర్వింప న్నిరాకరించి భూ
దేవుల్ వీరుడు రాలపోతు నది భూదేవాజ్ఞకుం దక్కఁ దు
ర్భావం బౌతటే నూరకుండరు గదా? పైవచ్చుచో నెవ్వరిం
గావంజూతురె? కావలం బడఁ వలే? కాల్ప్రవ్వఁ గా నిత్తురే. ౭౨

ఉ॥ చెక్కిలి నొక్కుచున్ జనులు చేఁపఁగ ముద్దిడుకొంచుఁ బేర్మి మై
నక్కునఁ జేర్చుకొన్న సమయమ్మున బాలుఁడు పాలు గోలుచున్
ముక్కు "కటుక్కునన్" గొఱికె ముద్దదియెల్లను మూలఁబట్ట నా
యక్క "ఇదేమిరోరి చెడుగా" యనదోసమె? దాన రోసమే. ౭౩

చ॥ వితతతర ప్రబంధముల విశ్వజనీనములన్ రచించి కీ
రితి జగమెల్ల ముంచుచుఁ జరించెడి తిర్పతి వేంకటేశ్వరుల్
మతిచెడి కొప్పుఁగవుల మాయకవిత్వముతోడఁ బోరికిన్
గుతుకము పూనినా రని జనుల్ విని నవ్వరె మొగమ్మునన్. ౭౪

ఉ॥ అల్లిక కేమి సాలెపురు వల్లదె? 'హు' వ్వని యూఁకునంతలోఁ
బొల్లగు నల్లికల్ సరిగ బుద్బుదముల్ గదె? దీని కేసుచ్చు
కల్లజుచిత్తవేఁనియు యథార్థముగా ముదమందునే? యెటో
యల్లిక దేల కావనఁగ నంచది నే, లను టొక్కఁ మెచ్చెనో. ౭౫

ఉ॥ మంగలివాని యద్దము క్రమమ్మున మున్న రచించినట్టి వే
మంగలి కీడ్చి పాతమును బొల్పగ నప్పఁగఁ జెప్పశిష్యపో
లిక్కంగదు ఘాటిగాఁ జదివి కేవల మొక్కఁడొ యొక్కఁ టొక్కఁ టో
జంగ యిత్తంబు నెప్పట యశస్కరమే? సుకవీంద్ర సత్యమే, ౭౬

ఉ॥ విప్రవినోదినంచి నెటు వేఱొక వస్తువు లుండు నట్టులే
కొత్తపువారు నంచి నిడుకొందురు వర్ణన లన్ని చేసి, యా

మా పరిష్కృతిన్ రచించి రని స్తుత్యు లమాయికు లంద్రు మర్మముల్
న్యున్నతులై గ్రహింపు రిది చూచిరి పట్టి రనేకు లెల్లెడన్. ౪౮

ఉ|| గుట్టలపైఁ బెట్టుటకుఁ గొండ వెలింగియు సంశయించు రీ
పట్ట నడంగియున్న నెటు చేటు దొలంగునొ మహాకవిత్వవి
పట్టసుధానధామకవితా నవతామరసాన నావచః
పట్టణ వైభవస్థిత బంధుర సౌధ విలాసలక్ష్మికిన్. ౪౯

ఉ|| జీవనమూలమౌ మాకసి వచింతురుగా కొకకొంద అట్టి వా
జీవగమైన జీవనము నీవయిఁ జేలురుగాక చైత యే
గావల నేసి మజ్జాక్రుగతి గానఁగరాదె, యమాయి కాత్ములన్
జీవితమై జగం బుపహసించునటుల్ గికురింపఁ జెల్లునే. ౫౦

ఉ|| ఇటులూరక కొంతమంది కడు నెల్లిదపుంగతి దోఁప నాడ న
ప్పటు పలుకు లలపక్షము వారు సహింప "కేల యీ
కటుపులు కొత్తపుంగవు లఖండులు వారల శక్తి చూడుఁ, డు
త్కటు మాటి, గౌరవంబనెడి కావ్యమునందగుపట్టు నావుడున్. ౫౧

ఉ|| అప్పరమేశ్వరీ దయను నాకరులన్ గదలించి దానిచే
గొప్పను గోరి గర్వమునఁ గూలి యెటో పయి లాఁగడంగి యీ
కప్పల రావముల్ కొలయుఁగా వని లోనఁ దపించి పొక్కుమీ
కొప్పరపుంగవీశులకు గౌరవమే హితమెన్ని భంగులన్. ౫౨

చ|| అనుటయు వారిపక్షపు జనావళి వారలయందు పూర్తిగా
ననుమునఁ బట్టియుండు మఱుమాట వచింపక యూరకుండ వ
చ్చిన జనసంఘమందలి ప్రసిద్ధులు కొందఱు కొప్పరంపువా
రిని గని కొన్ని మాటలను రేఁగగ నేరెద మంచు నెంచుచున్. ౫౩

ఉ|| వినుచుండి వారిపక్షమున్న నవా రొకకొందఱు లేఁగి మొగి నేమెమో
యన నిటుపడి 'మీ రెవ్వరునీ, చనుఁడా, మేముడుగ నటకుఁ జనవలెననుచున్.

శా|| కాలింప ప్రత్యర్థి రూపకుండెదరె సంసారులు జగమ్మందు వే
వేలు నాకు గలవారిఁ గోరికొనుఁ డావిద్యాంసు లేతెంచి మీ
మీలో వస్తుల నేర్పరించెదరు సామర్థ్యోద్ధతి కెవ్వారికిన్
వీలౌ తెల్పెద రీనుడిన్ వినఁగ నువ్విళ్లూరెడిన్ లోకముల్. ౫౫

క॥ తిరుపతి యెట్టిదియోని కొ, ప్పరమెట్టిదియో కవిత్వభర మెట్టిదోని సం
స్కారణం బెట్టిదియోని ధి, క్కారణం బెట్టిదియొని తెల్పఁ గల రవ్వారల్.

చ॥ పరు వెటువంటిదోని చెలుచు బాసయు నెట్టిదోని లేశమేని సం
స్కారణము పూజ్య మయ్యు సరిగంగల నాడుట యెట్టిదోని సమ
స్ఫురణకు నాసనమ్ము నెడఁ బోరెడిధీరత లెట్టి వో కాని వి
ష్టరము లాసంగు టెట్టిదియొ సత్కవితా వనితా వినోదముల్. ౫౭

ఉ॥ కోరిక యెట్టిదోని యచటఁ గొం కుదయింపమి యెట్టిదోని పరి
ష్కారము లెట్టివో కాని మమకారము లెట్టివోని యంతఁ బోక ధి
క్కారము లెట్టివోని పయివికారము లెట్టివోని బారుబారలం
కారము లెట్టివో కాని యధికారమ దెట్టిదోని కారమెట్టిదో. ౫౮

ఉ॥ సారము లెట్టివోని పయి నసారము లెట్టివోని కాలుద్రవ్వు ఝుం
కారము లెట్టివోని పయిఁ జకారము లెట్టివోని యంతలో దభ
క్కారము లెట్టివోని మఱి నికారము లెట్టివోని పిమ్మటం దిర
స్కారము లెట్టివోని పొరిఁ జూత్కారము లెట్టివోని కాటు లెట్టివో. ౫౯

ఉ॥ బీరము లెట్టివోని తిరుగు బేరము లెట్టివో పిమ్మట న్నమ
స్కారము లెట్టివోని పయి ప్రకారము లెట్టివోని యాపయిన్ వష
ట్కారము లెట్టివోని పయి నకారము లెట్టివోని మీదుమీదు నా
కారము లెట్టివో కాని నుడికారము లెట్టివోని వైరమెట్టిదో. ౬౦

ఉ॥ హారము లెట్టివో కాని వ్యవహారము లెట్టివియొ కాని యీచమ
త్కారము లెటివో కాని బయికారము లెట్టివియొ కాని పై బహి
ష్కారము లెట్టివో కాని యుపకారము లెట్టివియొ కాని యీయహం
కారము లెట్టివో కాని యపకారము లెట్టివో నేరమెట్టిదోని. ౬౧

ఉ॥ పారము లెట్టివో కాని పయివారలశూరత లెట్టివో కాని స్వీ
కారము లెట్టివో కాని గుణకారము లెట్టివోని చుట్టునున్న ప్రా
కారము లెట్టివోని పయి లకారము లెట్టివోని చాటు చాటు న
త్కారము లెట్టివోని తెలుపఁగాఁ గలవారలు పండితుల్ గదా. ౬౨

చ॥ కవి యన నెట్టిఁడో? కవిత గాఁ దగునట్టిది యెట్టిదో? వృథా
రవణము లెట్టివో? కవులరావము లెట్టివో? సత్కవీశ్వరో
త్సవ చరితము లెట్టివో? బుధత్వ మదెట్టిదో? యేరి కేరికిన్
శివ? శివ? సామ్య మెట్టిదియొ? చెప్పఁగలారు బుధోత్తముల్ గదా. ౬౩

చ॥ ఎవరును నేరు సుకవియెడ నెల్లరు మెచ్చఁగఁ గూయుచున్న నె
వ్వరు నెకో! యెరికిం దగదో? యకటా? శక్తులు పట్టి చూచి "వీ
రకటా లలవారలో! కవులు గాఁ దగువార" లటంచుఁ దెల్పఁగా
నెవరితరంబు? పండితకవీంద్రులు దక్క జగత్త్రయమ్మునన్. ౬౪

ఉ॥ రా మనిరో కటా! పండితులు, రమ్మని కోరనె లేదో? సదృశః
కాములు మీరు వారివయిఁ గా లటు ద్రివ్వ యుపేక్ష సేయఁగా
నేమి! వృథాగ లోకమున కింత పరిశ్రమ మేల పెట్టినా
రీమెయి నూరకుంట తగునే! యని కొంకెద మంచుఁ బోవుచో. ౬౫

ఉ॥ ఏమిది! యీజనంబునకు నింతటిపక్షము వారియందుఁ, ద
న్మానము వీరి కింతగ మనస్సున కెక్కఁగ నేల! కొవ్రిపు
న్మానము కోపపాత్రముగ నాటగ నేల! స్వదేశవాసు లన్
ప్రేమముగూడఁ గన్పడ దరిప్రకరమ్మును మించి రీప్రజల్. ౬౬

చ॥ అని మనమందు నెంచుకొని యవ్వలి పక్షపువారు "మీరు వ
చ్చిన పనిచూచిపోవుటకుఁ, జెప్పెడిమాటలు పెద్దమాట, లే
ఖ్ఖను లయి మీకుఁ గష్టములు గప్పెదరి రింతటి కంఠశోషకుం
బని గనుపట్ట" దంచు నుడువన్ "బని లేనిదె వచ్చినారమే. ౬౭

మ॥ కవితావాద మటన్నఁ జూచుటకునై కష్టించి యీసత్ప్రభా
సువిశేషంబుల నాలకించుటకు నచ్చోనుండి యిచ్చోటికిన్
జవసత్త్వమ్ములు వెచ్చఁ బెట్టుకొని రాఁ జన్నే! వృథాహంకృతి
స్థవిరుల్ సించినపత్రికల్ గని యథార్థం బంచు నూహించుచున్. ౬౮

మ॥ అదిగా మారక వ్యాఘ్రముం గదుపులా గంతంత మిట్టిక్క నె
మ్మదికి న్నెమ్మది దక్క మీనములపై మాత్సర్యమున్ గ్రక్క సా

గద యంచుఁ దల ద్రుక్కి పాఠకవులన్ గన్గొంచుఁ జనన్ రాదె! యే
మిది! మీపూనిక యెందు కిందె!' నని పేర్మిన్ బల్కఁగాఁ గూడదే

చ॥ అడిగెద మేము మీ; మ్మతుకుఁ డట్టులె మమ్ములను మీ, రటన్న వే
న్నడమి యదెట్టిదో? కపటపద్ధతు లుద్ధతు లెట్టివో కొ! యా
గడబిడ లేమి యయ్యెనుకొ? కా లటు ద్రవ్వ టదేడ కేగెనో!
మడమలు ద్రొక్కి మీసమును మట్టునడావడు లేడ డాఁగెనో. ౨౦

ఉ॥ "మీసము" లంచు మీసములమీఁదికిఁ బోవుటె కాక వారియ
ర్ధాసనమందుఁ జేరుటకు నానన మూఁచుటె కాక యెన్నియో
దోసపు బాసలన్ గిలికి దుందుడు కందుటె కాక పై రసా
భాసము చేసి పాలుటిది భావ్యమె కొప్పగపుంగవీశ్వరుల్. ౨౧

చ॥ సమరము చూచి ఖేచరులు సంబర మందుట యెందు విందు మ
య్యమరులవోలె సభ్యులు జయాపజయార్థులు గాక వారు వి
శ్న్యము లిడ నెవ్వ "రగ్గుఁడు వసన్ గనుఁ డగ్గిద' మంచు వారు న
క్రమముగ వ్రాయ నందులకుఁ గాక పరాఙ్ముఖులైతి రేటికో. ౨౨

ఉ॥ గ్రుద్దెనఁ టాంజనేయుఁ డొక గుద్దను రావణుఁ బట్టి, మూర్ఛమై
నద్దివిజారి జాఱి తెలివంది "బళీ" యని మెచ్చెనంటి? యా
సుద్దికి నంజనాసుతుఁడు సుంతయు నంతస మంద 'కౌరవ? నా
గ్రుద్దరుచిన్ వచించు టొనఁగూడెనుగా?' యని వంచె వక్త్రమున్. ౨౩

ఉ॥ "మీసము" లన్న "ఖు" ట్టనుచు మిమ్ములను వా రన వచ్చుఁగాదె! యే
వాసియు లేనివారియెడఁ బంతము పాజ్ఞుల కేల? మీరసా
భాసపువ్రాఁతయే తెలుపుఁ బండితదూరు లటంచు; నశ్వభా
షాసము మీది, మీ రిఁక నెరుంగక చేసెడి దేమి కైనరుల్. ౨౪

వ॥ "గురుతరలీల" పద్య మది కో! యని యార్చుచు నుండె మీరు పై
బరు విడుకొన్న వారలు సభం బొనరించుట కంచు, నేల యీ
పిఱికితనంబు నెవ్వఁ డని బిట్టడుగన్ వలె నంచుఁ బోయి కొ
ప్పరపుకవుల్ కనంబడక వచ్చిరి వా ర్నముఁ జూడ నంబరో. ౨౫

చ॥ ఆపు దాకచోట విందునకునై చనియుంటిమి మేము మానివా
సవదము చూచి వీరలును జాతిరో! యని యాడుకొంచు న
ట్టిపనియు నుండునే! యనుచు, డీకొని కొట్టెడిసేనపోలిక న
య్యపరిమితప్రజానిచయ మయ్యెడకే చనుదెంచె నంతటన్. ౨౬

శా॥ అందుం గొందఱు బ్రాహ్మణుల్ మఱియు వైశ్యశ్రేష్ఠులుం గమ్మవా
రెందుం గన్పడి రిందఱున్ వితతై యేతెంచుటంజేసి యం
దం దించించుక గోష్ఠి గల్గు టనుమేయం బయ్యె నోయంబ! మే
పొందు న్మన్ననియుండ మిందఱను దాదృగ్భక్తిసంపన్నులన్. ౨౭

ఉ॥ నాలవజాతియందలిజనంబులు తూర్పన సుంద్రు గాని యీ
నాలవజాతివేఱు పయి నాగరికత్వముమాట కేమి వి
ద్యాలయములన్ బ్రాణముల నర్పణ చేసెడిపాటిభక్తులుం
జాలఁ గలారు కమ్మకులజన్ములలో శతముల్ సహస్రముల్. ౨౮

ఉ॥ చారలు నన్యులుం గడు నవారిగ వీధికి రెండువ్రక్కలన్
బారులు గట్టి నిల్చి యిటు వచ్చుట, క్రొత్తవారిఁ జూడఁగాఁ
గోరికతోడ నేగి తమకున్ మఱి వారగువట్టమిన్ వృథా
శ్రమై రహి నిండ్లకున్ మరలు, టాదిగ నొండొరులాడుకొం చొగిన్. ౨౯

శా॥ అయ్యా! తిర్పతివెంకటేశ్వరులు! మే మత్యాశపై వేడ్క మీ
కయ్యంపున్ సభఁ జూడ వచ్చితి మిటన్, గా ల్ద్రివ్వినా రెవ్వరా
యయ్యల్ మోమును జాటు వెట్టిరిఁక మా యాయాసముల్ వ్యర్థమే
యయ్యెన్, వచ్చినత్రోవఁ బోవుదుమొ, లేదా? యుందుమో? తెల్పుఁడీ. ౩౦

చ॥ ఎఱుఁగుదు మేము "కొత్పర" మదెట్టిదొ? వారిని జూడ రాము, మి
మ్మెఱుఁగము మీదుపాత్రముల నింపెసలారు "ఫొటోలు" దక్క నేఁ
డరసితి మయ్యె ధన్యము భవాదిక; మూరక పో మ్మటందురో?
దరిసెన మిచ్చి నందులకుఁ దగ్గఫలం బొసఁగం దలంతురో. ౩౧

చ॥ అనుచు ననేకభంగుల జనావళి యూషయిఁ గల్గుప్రేమమున్
నుపడఁగ జేయుచున్, బలుకఁగా నభుడేమ వసించుసౌధ మొ

య్యనడిగి నాటకాలయమునం దొకమేటిసభన్ బొనర్చి నే
ర్చినగతి వారికిన్ గలుగఁ జేసితి మగ్గలమైనమోదమున్. ౮౩

సీ॥ "తిరుపతివేంకటేశ్వరులఁ జూచితి" మంచుఁ బలుమాఱు సంతసంపడెడివారు,
ఉవ్విళ్లూరుచు లేచి యొక్కదండముగాఁ బడి నమస్కారమ్ము లిడెడివారు,
కొప్రింపువార లీగొడవఁ దెచ్చుట మేలె యయ్యెఁబో? యని పేర్మినాడువారు,
కయ్యంపుసభఁ జూడఁగలభాగ్య మిఁక లేదు వారుపాఱిరటంచు దూఱువారు,

గీ॥ పాఱ కేమి యొనర్తురు వారికున్న, నరుకు నెఱుఁగమెయని చర్చసలుపువారు
ఐనచోఁ గాలు ద్రివ్వనేలనెడివారు, అడుగుమవ్వారి నటకేగుమనెడువారు.

ఉ॥ అన్నిట వీరిదృష్టిని శతాంశము వారలు గారు దగ్గడన్
దున్నకవిత్వమందు వలఁతుల్ మనవారలె యౌదు, రంచు; నే
మున్నది దానిలో ననుచు, నుండిన దేదియొ యున్న దంచు, నా
తెన్నొకకష్టమే యను, చుదీర్ణతరమ్ముగ వాదు లాడుచున్. ౮౪

ఉ॥ ఏమియు రానివార లెటు లేది యొనర్చిన మంచి దా సుధీ
గ్రామణు లట్లొనర్చునెడ గ్రాంథికు లొప్పరు సాఁగఁ దీతు రిం
తే, మనవారు వోలె నలతిర్పతివేంకటపండితుల్ వచ
స్తోమము జార్చ లేరె యది దోసముగాఁ దలపోయ కుండుచో. ౮౫

ఉ॥ జార్తురు గాక నో రెటులొ చయ్యన, నొయ్యన నల్లె పద్దెముల్
గూర్తురుగాక వీరు "చెవి గోసిన మేఁకల" పోలికన్ జాలనే
పార్తురె! డయ్యరే? యుభయు లంత బలాఢ్యులె దేహదార్ఢ్యమం
దేర్తురు కొప్పరంపుఁ గవు లీకవియుగ్మము నెక్కు డ్రేల్మిడిన్. ౮౬

చ॥ అనునెడ దేహదార్ఢ్యమునఁ గా యలవారలు గాలు ద్రివ్వరి
వ్వనియెడ నేను జాలనొకో? పాండితియున్న భయమ్ము గాని వీ
రిని మఱి వారినిం గలిపి రేనియు నాబుజ మొక్కటే సుఁడీ
పనిఁ గొని యాఁపు నం చొకడు బాహుబలాఢ్యుఁడు పల్కె నల్కమై. ౮౭

క॥ అని వారి వారికిన్ దోఁ, చినగతిగాఁ "బిచ్చ పాటి" చెప్పికొనుచు భో
జనపుం బసలకుఁ జని మఱు, దినమున నటనుండి బయలుదేఱిరి వారల్.

చ॥ నెలవున స్నానసె సూర్యులునకుఁ జెచ్చెర సంకటశాస్త్రము నెన్ని, యీ
కలహము దేలునంతకును గాల్గదలింప నటంచుఁ బంతముం
గలిగి వసించె నప్పురిని, గయ్యపుసంగతు లాలకించి శి
ష్యులు మఱికొంద ఱయ్యెడకుఁ జూడఁగ వచ్చి తనున్ భజింపఁగన్. ౯౦

చ॥ సరసులు యోగ్య భోజనులు సంతతమున్ గవితాదరమ్మునై
నెరఁగుచు విందులన్ దనిపి యొంతయు గౌరవ మాచరింప న
ప్పురమున వాసమై యచటిపూజ్యులకున్ దలలోనినాల్కయై
తిరుపతి యప్పు డప్పు డరుదేరఁగ, వెంకన యుండె నయ్యెడన్. ౯౧

శా॥ “ఆసీమాంత మొనర్చి గాని విడువం డా వెంకటేశుం” డటం
చా సీమన్ జనులెల్లఁ జెప్పికొన నిత్యమ్మున్ గవిశ్రేణి కెం
తే సంతోసము గూర్చుచున్ విమతు లంధీభూత చేతస్కులై
యీసున్ జెంది కృశింప మూడునెల లందే యుండె నుద్దండతన్. ౯౨

ఆ॥ వె॥ మొదటఁ గాలు వెట్టినది యల్ల*శిష్ట్లాహ్వ, నామదార్య గేహసీమ యచటి
నింబభూరుహంపునీడ సాక్షాత్కల్ప, పాదపంబునీడ గాఁ దనర్చె. ౯౩

ఉ॥ చావలు నిండి బల్లలకుఁ జాలి గజకిణకీలితంబు భూ
మీపద మాక్రమించి వయిమిక్కిలి వీథికిఁ దాఁకి గేహపుం
దాపున నున్న యన్యసదనంబుల ప్రక్కల నిల్చి సారెకున్
శ్రీపతి వేంకటేశ్వరులు చేయుప్రసంగము విందు రెల్లరున్. ౯౪

శా॥ ఆంబాళి నింబము సీనివాస మదిరోహి యభ్రంకషానూనశా
ఖం బచ్చో నెపు డీపు పొల్చు టది సిక్కెంబే, భవత్సాక్షికం

(గుంటూరినుండి బాకలు దేఱు సమయమునఁ జెప్పినది.)

*సీ॥ తిరుపతి వెంకటేశ్వరుని కొండకు నీకు భేదమే కనుపట్టలేదు తల్లి, శ్రీశైలమల్లేశు శిఖరమ్మునకు నీకు భేదమే..., మధురమీనాక్షి వేశ్మస్థలికిని నీకు భేదమే..., కాశికావిశ్వేశుగర్భగుడికినీకు భేదమే... తల్లి, తే॥ గీ॥ ఎట్టిసుముహూర్తమందుఁ దాఁగట్టెనుకొ, ఘనుఁడు శిష్ట్లాహనామదాఖ్యాక సుకవి, అడుగు వెట్టినదాది బ్రహ్మసభఁ జేసి, పంపుచుంటివి నినుబీడ వలసె నేఁడు. (వెం॥ శా)

బుం బూజ్యాశయసాక్షికంబు నగుచుం బొల్పారుతత్తత్సభా
లంబంబౌ కవితాప్రసార మది యేలా నొక్కి వ్రాక్రుచ్చుటల్, ౯౫

మ॥ ఎటు నీభక్తులవాజ్ఞథుద్రవము లందే పారె, శత్రువ్రజం
బటకున్ వచ్చి మనంబునందు నెటు "ఫీ" లౌవార, లాకోప్రపుం
గటువాక్యమ్ముల కెట్లు వారురక దుఃఖం బందువా, రెట్టుగా ని
గుటకల్ మ్రింగెడివారొని స్పమది మెఱుంగున్ జెప్పఁగా నేటికిన్. ౯౬

ఉ॥ ఐనను శాఖ బాధకయి యాపలికిం జని తప్పుచొప్పులన్
బూని యవాచ్యముల్ గిలికి పుచ్చియు నెమ్మన మాఁగ లేక మా
పై నెనరున్నయట్టులుగ వచ్చి రసం బది గ్రోలి పోవు వా
రేని యథార్థముం దెలియునెల్లదు నీవును డాఁగుచింతురే. ౯౭

చ॥ ఎలమి వచించి తీరవలె నీకపటాత్ములసత్స్వభావ; మీ
యలఘుల కేమి శత్రువులపై మఱి మావచనంబు లెట్లు వీ
నులకు రసాయనంబు లగునో? యవి జీర్ణము లైన వెంట లే
ఖుల కపవాదముల్ గిలుకఁగాఁ గరముల్ దిరుగాడు టెట్టులో. ౯౮

క॥ ఖలజనులవర్తనములకుఁ, దల యూని తోఁక యని చెప్పఁ దరమే? యలపా
పుల కేమి నింబకుజభూ, తలసభ లవి యెంత కేని దగు జగదంబా. ౯౯

శా॥ అరు లగువారి కిట్టు లెదయందలికుంపటివోలె నుండి యా
తిరుపతివెంకటేశ్వరులు "తీర్పరులన్ బిలిపింపుఁడీ, సభన్
జరుపుఁడి మీనముల్ తెలుకఁ జాలినచోఁ బెఱుకుం డ,,టంచుఁ దీ
వరముగఁ దెల్పఁ గొప్పగపువారిబడాయికిమ్రక్కమ్ముగన్. ౧౦౦

ఉ॥ తగ్గి యిదెట్టులేనియును దప్పికొన న్వలె నంచు నంతటన్
బగ్గెలు వ్రాయ మాని తమపక్షము గుర్బల మాట నెట్టులు
న్నెగ్గ దటంచు లో నెఱిఁగి *నెయ్యుఱుకుం గడు గూఢవృత్తిపై
నగ్గతి డాఁచి స్నేహ మగు టర్హ మటంచు లిఖించుచు న్వెసన్. ౧౦౧

చెన్నపురి; లైబ్రరీ, గురువారం.

*....నిన్న కొప్పరపుంగవులు నాపేర 8 పేజీల ఉత్తరం వ్రాసినారు, వివాదప

చ॥ పయికిఁ బ్రగల్భవాక్యములె పల్కుచు నప్పరసుండె తీరికన్
గయికొని కూరుచుండిరి ప్రకంపితమైన మనంబు చంద మె
ల్లయెడల నెల్లరుం దెలిసి "బ్రావఝి" రంచు వచించుచుండు న
ప్రియములు పూర్తిగా వినియు బీరము పూనర వారు మాటలన్. ౧౦౨

ఉ॥ అంతట వారిపక్షమున కాదరు వొకులవృద్ధుఁ "డక్కటా!
యంతన తేలి పోవు ననియంపు మటంటిమి పత్ర మల్లవా
రెంతటివట్టు పట్టిరొ కొని యిప్పరి వీడరు కొప్పరంపువా
రెం తలవారి ధాటి; కిపు డేమనుకొన్న మ తేమి లాభమా. ౧౦౩

మ॥ పులిపై బెడ్డను వేసి చెట్టుపయికిం బోవన్ వెసన్ దక్కఁజ
స్థలమందే యది పీఁట వెట్టి యెటులో సాధించుఁగా దే పగన్
దొలి నాలోచన చాల దయ్యె నపు డేదో వ్రాయు మన్నార మి
ప్డుఁతెంబో కది "యేకు మేం," కనెడి సామ్యం బయ్యె నేట్లో కదే ౧౦౪

ఉ॥ పాపము! "వారిదాసులము వారలలోన శతాంశమేనిఁ గా
మోపము వారి," కంచు నతివోగ్యుఁడు కొప్రిపు జ్యోస్తుఁ డప్పు తా

రిత్రమును వ్రాసినారు, తమదోషము లేశమును లేదనియు వెం॥ శా॥ అన్యాయముగా గర్హించిరనియు, మొదలుగా వ్రాసినారు. దానివైఖరిచూడఁగా వివాదమునుండి తప్పించుకొనుట కిష్టపడుచున్నారని దోఁచుచున్నది. అట్టిప్రయత్నమున్నచో తప్పక మీరును అంగీకరింప వేఁడెదను ఈ వివాదసభలు కార్యకారులు కావు. నడుమ వారికి పండువు, పోరాడువారికరువ్వరకు శ్రేయము కన్పడదు, ఈసభలలో తీర్పుతీర్చువారెవరు? ఎట్లుసాగును? "లోకోభిన్నరుచిః, తథాపి స్వస్వపక్షాభిమానోబలవాన్ బాధతే, వారు "కాలెంజి," ప్రచురించినందుకు, శివరామశాస్త్రి మరల ప్రచురించెను. ఇంతట నాఁగిన బాగుండునని నేను తలంతును నాప్రార్థన మిదియే. .... ఏవిధముననైనను తగవు మాపుకొనుట బాగు, నేను వారికేమని సమాధానము వ్రాయుటకును పాల్పోకయున్నాను, జబాబు వెంటనే వ్రాయించవలెను...."

వే॥ ప్రభాకరుఁడు.

నోపిన యంతవట్టు మొగ మోడక చెప్పె వృథాభిమానపుం
దాపము నాఁడు మామదికిఁ దద్వచనమ్ములనెక్కిరి నీ దహో. ౧౦౫

ఉ॥ ఎంతటి ధైర్యముల్ మఱియు నెంతటిశక్తియు లేక యున్నని
శ్చింతగ నాఁటి సత్సభ "సనేమిర వారల కాసనంబు మా
చెంత ఘటింపఁ గూడ,, దని చెప్పఁగ నేర్చునె? వేఱు సీమ య
న్నంతన భీతి పుట్టవలదా? కలదా? యిటువంటి చేవయుల్. ౧౦౬

చ॥ ప్రముఖుల పెంతమంది పని పట్టితి మక్కట! వారిముందు మా
ఱు మయితి మింత కెంతటిపరాభవ? మూరక కొప్పరంపువా
రి మొరప మిక్కుటమ్మనఁ బొరిం బొరిఁ దగ్గఁగఁ జూచ్చె నేయుపా
యమున నెు వీరిపైఁ బదునపాయముఁ బాయఁగఁ జేయఁగా వలెన్ ౧౦౭

మ॥ * అని యోజించుచు నుండె నంత నొకనాఁ డాయీప్రసంగంబు నె
ల్లను విన్పింప సభం బొనర్చి తగుహేలన్ విన్కి నేయంగ వ
చ్చినవా రెల్లరుఁ బత్రికల్ వినుచు మంచిన్ జెడ్డ యోజించుచుం
డునెడన్ గొందఱు వచ్చి రయ్యెడకు నెట్లో యానద స్వాఁగఁగన్ ౧౦౮

* నిష్పక్షపాత హృదయులును యథార్థపరిజ్ఞాతలును గుంటూరుపురవాస్తవ్యులు నగు నార్యసోదరులారా! కొప్పరపువారు ప్రతిజ్ఞాపూర్వకముగా 27 వ తేదీ ఆదివారమునాఁడు సభకు రావలయునని ముందుగా మాపైఁ గాలుద్రవ్వి పత్రిక వ్రాసి, యందులోని యసందర్భములను దెల్పుచు మేముత్తరమీయఁగా వానికిఁ దగు సమాధానము వ్రాయక యేవో కొన్ని యుక్తులతోఁ గొన్ని యుత్తరములు వ్రాయుచు సభ ఆదివారము దప్పించి సోమవారమునకు మార్చి తుద కాదివారము నాఁటిరాత్రి యనేక గ్రామములనుండి విచ్చేసిన మహాజనుల విఫలమనోరథులం జేయుట యుచితము కాదని మే మాదివారము నాఁడు వ్రాసిన యుత్తరములోఁ గొన్ని పండితసమ్మతములైన నిబంధనము లుదాహరించి "యీ ప్రకారము మీరు సభకూర్పఁడు లేదా మేము గూర్చెదము అంగీకారానంగీకారములు రేపుదయమునకు దెల్పఁడు లేదా మీరీయుద్యమము మానుకొన్నట్లే ప్రజలు దలంతురు గాక" అని స్పష్టీకరించినను దానికి జవాబు వ్రాయక సభానియదినమునందుఁ గూడ నుదయము 8 గం॥కు మరల రిమైండరు పంపినను దాని

ఉ॥ వచ్చిరిగాని యీసభ యవార్యముగా జరిగెన్, సమస్తమున్
నిచ్చిన సంటిపందుబలె విజ్ఞులదృష్టికి స్పష్టమయ్యె "ని
ప్పచ్చర మెందు కీగతి గబాగబలాడరొకో?" యటంచు వె
న్నిచ్చిన వారి మాటకి "హిహీహి యిహీహి", యని కొందఱయ్యెడన్. ౧౦౯

కని నేమియుఁబలుకక పల్లఁగా నాదినమెల్ల దాఁటించి ఆమఱునాఁడు 29 వ తేదీని మాకవసరము లేకున్నను మేము మరల "మీయుపన్యాసము మానుకొన్నట్లేయని తలఁచి మేము రాకనేడ వెళ్లుచున్నా"మని వ్రాసిన యుత్తరమునకును దగిన సమాధానము నేమియు వ్రాయకుండుటచే వారు సభను మానుకొన్నట్లు ముమ్మాటికిని స్పష్టపడినది. పిదప సభామాటట్లుంచి మీ మా యుత్తరప్రత్యుత్తరములలోని సారాసారములను న్యాయాన్యాయములను ప్రాజ్ఞులమూలముగాఁ దీర్చికొని పిమ్మట వివాదమునకుఁ బ్రవర్తింతమనియు, ఇందులకు రేపుదయము 8 గం॥కు లోఁగా జవాబిండనియు 29వ తేదీ రాత్రి 7గంటలకు మా వ్రాసిన యుత్తరమునకు నేఁడు 10, గంటలకు ననవసరపు యుక్తులతో దానికిఁగూడ నంగీకారమును దెల్పక "యుత్తరప్రత్యుత్తరములు ముగించుకొన్నాము" అని వ్రాసిన యుత్తరమునుగూడఁ జూచి వారికి జవాబు వ్రాయుట యింతతో ముగించుకొని ఆయీయంశములు లోకులకు ప్రకటింపఁదలఁచి ఈనాఁటి సాయంకాలము 6ఘంటలకు శ్రీ ఫస్టుకంపెనీ నాటకశాలలో నుపన్యసించుచున్నారము గాన దామెల్ల విచ్చేయఁ బ్రార్థితులు.

ఇట్లు,

గుంటూరు, 30-8-11. తిరుపతివేంకటేశ్వరులు. శతావధానులు.

పైనుదాహరించిన యాహ్వానపత్రిక ననుసరించి శ్రీ ఫస్టుకంపెనీ హాలులో మిక్కిలి యనేకులు పౌరులును నితరులునగు మహాజనులు నియమితకాలమునకు మున్నే వచ్చియుండిరి. పదపడి కాలేజి ఉపాధ్యాయులగు బ్ర॥ శ్రీ॥ మల్లాది వెంకటసోమయాజులవారి కోరిక ననుసరించి శ్రీమాన్ వంగిపురం కృష్ణమాచార్యులు బి. ఏ. ఎల్. టి. (వీరును కాలేజీ యుపాధ్యాయులే) గారగ్రాసనాధిపత్యమును వహించిరి. వీరు సంస్కృతాంధ్రములలో గ్రంథముల రచించిన పండితకవిసత్తములు. పిదప నాయీయుత్తరములు తిరుపతివెంకటేశ్వరులు వినిపింపఁ దొడంగిరి. మొదట వెంకటశాస్త్రిగారు శ్రీకొప్పరపువారి మొదటియుత్తరమును మాత్రము

ఉ॥ పనిగొనియుత్తరాల్ వినుచుపట్టున నాసభ నాఁగుపూనికన్ వ
చ్చిన యల శ్రీనివాసగుణశేఖరువైఖరి «కొప్పరంపున
ర్తనములయుత్తరమ్ము లవి ప్రాజ్ఞసభానసుకూలదుర్వచః
ఖను లని యెల్లవారలకుఁ గన్ననఁ జెప్పక చెప్పె నొప్పగన్. ౧౧౦

వినిపించి ఆనాఁడే 12గంటలు మొదలు మూఁడు గంటలవఱకును గోష్ఠులోఁ గంసాలులనుగూర్చిన వ్యాజ్యములో సాక్ష్యమిచ్చి యుండుటవలని యాయాసము చేఁ గాబోలును పదపడియుత్తరములను దిరుపతిశాస్త్రిగారిని వినిపింపుమనిరి. తిరుపతిశాస్త్రిగారు వినిపించుచుండఁగాఁ గొందఱు పెద్దమనుష్యులువచ్చి యంతతోఁ బ్రకృతసభ ముగించుటకై వెంకటశాస్త్రిగారిని గోరిరి కాని తగినంత హేతువునుజూపి కోరనందున వెంకటశాస్త్రిగారందుల కంగీకరింపరైరి. పిదప గంభీరముగాఁ దిరుపతిశాస్త్రులుగా రాయాయుత్తరప్రత్యుత్తరముల నుపన్యసించుచుండఁగా వేంకటశాస్త్రులుగారు దానినాఁపనుంకించువారితో సహేతుకముగా మెల్లఁగానుపన్యసించుచుండిరి పదపడి సభ నాఁపుడని కోరినవారు తామేదో మధ్యచెప్పుటకు నవకాశమిండని కోరిరి అందులకును దుట్టతుదకుఁగాని వీలులేదనియు నప్పుడేని యగ్రాసనాధిపతుల నడుగఁదగియుండుననియు వెం॥ శా॥ గారు బదులు చెప్పిరి. పదపడి యుత్తరములనెల్ల దిరుపతిశాస్త్రిగారు విసిపించినపిదప నెవరుసమర్థులో, యెవరు కారో, యెవరియుత్తరములు దరుసుగానున్నవో యెవగివట్టివికావోని యెవరు కోరినషరతులు పండితసమ్మతములో యెవరివికావో, యెవరి వెనుకటిఁతవలన సభకాలేదో, లోనగు నంశములు సభ్యులకే కాక సభ నాఁపవచ్చిన యుత్తమపురుషుల హృదయములకుఁగూడ స్పష్టపడినవి. ఆ యీయంశములనే శ్రీ అగ్రాసనాధిపతిగారు తుట్టతుదనుపన్యసించుచు «మీసముల పద్యము యొక్కయర్థమునుగూర్చి», తాముగూడ నిదివఱకుఁ బొరపాటుగానే యన్వయించుకొంటిమనియు నిప్పుడది స్పష్టముగాఁ దెలిసినదనియు నుభయభాషలు రానివారు దానిజోలికిఁ బోఁగూడదనియు సంస్కృతము రాని తెలుఁగు గణనీయము కాదనియు నుపన్యసించుచుండఁగా సభ నాఁగుపూనికతో విచ్చేసినవారు ప్రకృతమావిషయము నాఁగవలసినదనికోరిరి. దానిమీఁదనగ్రాసనాధిపతిగారు «వీరికోరిక ననుసరించి యాపద్యార్థమునిప్పుడు విస్తరింపక వదలితి»మని చెప్పి యావిషయము మానితమకీయుభయకవులయందును భగవంతుఁడు న్యాయముగాఁ బోషించిన యభిప్రాయమును వెల్లడించిరి. ఆదివిని సభ్యులెల్ల నా

చ॥ జ్వరితుఁడ నయ్యు సజ్జనులు సారెకు రమ్మని పిల్వ రానిచో
గరువము గాఁ దలంతు రని కస్తి గణింపక వచ్చినాఁడ ని
ప్పురపునియోగివై దినులపాత్రి సుమంతయు నే నెఱుంగ ద
ర్భర మనమాన కక్ష యిటు రాఁ దగి యుండఁగ నెల్లెఱింగెదన్.

ఉ॥ ఐనను గాలు ద్రవ్వఁదొనఁ గాదెన నుండుటఁ జేసి యంత మా
హై నెపముం గడ దీ విపుడు పత్రిక నంపెద వేనిఁ బోరికిం
దా నయి పిల్చినట్లు యయి "తకెక్కుఁడ" సామెతగాఁ దనర్చు నీ?
మానఁగ దయ్య యిట్టి యసమానపుఁ గక్ష్యకు దీక్ష యేటికిన్.

ఉ॥ ఎప్పటికేని మాయెదుట నే పడఁగా వలె వార, లప్పుడా
తప్పును కైతపద్ధతులు తజ్ఞులకున్ విశదంబు కావలెన్
జెప్పి ప్రసంగముల్ సలుపు పెద్దలతోడుత నీకు నేల? నేఁ
జెప్పిన మాట చొప్పనకుఁ జేతము చొన్పుచు మిన్నకుండుమీ.

చ॥ వెనుఁబడి కాకవుల్ తనదు వీపు జయింజరణమ్ము లుంచి తా
చిన నది లెక్క గాఁ గొనక చివ్వకుఁ బూనక వైనతేయుఁ డే
మనక శిరమ్ము వంచుకొని యల్లనఁ బోవఁడె? శక్తిమంతు లెం
దును నలఁతుల్ పొసర్చు నలతుంరుడుకుల్ గణియింప రంతగన్.

ప్రు గారి పేరున వ్రాసిన జాబు చేరినది, మా యుభయుల నమస్కారములను అంగీకరింప వేడుచున్నాను, యథార్థవాదియొక్క వ్యాసము యథార్థముగనున్నను లేకున్నను దానిసత్యాసత్యములు మేము గ్రహింపజాలము ....మీరిలేనిపోని కలహములలో జిక్కికొని ఆరోగ్యమును, బుద్ధిని చెడగొట్టుకొనుట మాయభిప్రాయము కాదు. వారిని గెల్చినను మీకీర్తి హెచ్చునా? ఇదివఱకే మీఖ్యాతి జగద్విఖ్యాతమైనపుడు మీకీపోరాటము లెందుకు? వారుకుర్చీమీద గూరుచుండిన మనకేమి? ఇంటి కప్పమీద గూరుచుండిన మనకేమి? మీబలాబలములు లోకము పూర్తిగ నెరిగియే యున్నది. ఈపోరాటములను గుంటూరు చెరువులో దొక్కి వెంటనే బయలుదేరి రావలయునని మా ప్రార్థన..."

ఆ॥ నారాయణరావు.

ఉ॥ ఇంతకు నీవు పత్త్రికల నెన్నిటి నంపిన నేమి లాభ? మా
వింతకవీశు లెన్నఁటికి విజ్ఞులు తీర్పరు లున్న సత్సభా
భ్యంతర మందు ని న్నెదురువా రనుకోకుము వారితం దనాల్
గాంతు రెవారు వారికడ గంతులు వేయుచునుం డ్రెలుంగునన్, ౧౨౪

శా॥ "ఓ కెన్నో మతివంక" లన్నఁ దెలియన్ రాజింపఁగా లేనిస
ద్దీకల్ వారికిఁ బోదు, వారిదియుఁ దాదృగ్ధీవిశేషంబె యీ
యేకాకారులు సత్సభాస్థలికిఁ దా రేమంచు నేతెంతురో? నీ
వీకార్యమ్మునకుం గడంగకుము మేమే యుంటి మన్నింటికిన్. ౧౨౫

చ॥ అనుటయు నాతఁ డప్పటికి ననస్రము చెప్పక మిన్నకుండె నె
మ్మనమున బాల్యచాపలము మానని చందము తోఁచుచుండె, నా
తని కొకకొంత తిర్పతి స్వతంత్రత నిచ్చె ననంతరంబు వెం
కనఁ గికురించి యిర్వురను గ్రక్కున నేగిరి "ప్రస్సు" ప్రక్కకున్. ౧౨౬

ఉ॥ * పద్దెము లచ్చు వేసి యవి పంపి నభోమణి రెండుయామముల్
ప్రొద్దును దాఁటునప్పటికిఁ బూర్తి యొనర్చిన మేటికావ్యముల్
దద్దయు మెచ్చుకొంచు బసదగ్గఱకున్ జనుదెంచి చెప్పి రిం
కెద్దియుఁ జేయ రామి సహియించెను వెంకన కొంతసుప్పుతో. ౧౨౭

మ॥ రా॥ రా॥ శ్రీ కొప్పరపు వెంకట సుబ్బరాయశర్మగారికి.

* చ॥ తిరుపతి వేంకటేశులకుఁ దెంపరివై సరివైఖరిం గవీశ్వరుఁడగు నాఁడు నోటనుడువన్ గడు సిగ్గిలు నాశుధారకున్, బిరికొలుపం దలంచితె 'సమానము' యంచు వచింపకేటి య, ల్లరియిది సింగ సేస్తుపలలంబు భుజింపక పూరి నమేయునే. మ॥ అనిమిత్తంబుగఁ గాలుద్రవ్విన త్వదీయాహంత నాఁపుందలం, పున నీనీరసనిర్గుణాశుకవనంబున్ జెప్పి సిగ్గెల్ల నెం, చిన యుష్మద్గురు పద్యులన్ సుకవితాశ్రీధుర్యులన్ మానిపిం, చి నినున్ గెల్వఁగ వచ్చినా నిదె సభం జేయింతువో వత్తువో. ఉ॥ గంటలు గట్టికొంటివట? "గంటకు వందలు వేలు పద్యముల్, గెంటుదు నంచు' నేఁడు పరికించెద గెంటుట మెట్టిదో? నినుం, గెంటెద నే విధానమున గెల్చెద నీరసధారయందు నీ, ఘంటికలూడఁ గొట్టెదను గాచుకొనం గనుకింపు మిత్తఱిన్. సీ॥ గురుపాదసేవఁ జేకూఱిన వ్యాకృతిపాండిత్యగరిమ యొట్టుండనిచ్చి, ఉభయభాషాకావ్య విభవాభిరాముమా పాండిత్యగరిమ యటుండనిచ్చి

శా॥ * రామస్వామి యనంతరమ్ము కడుధీరత్వమ్ము చెన్నార నే
నేమో పద్దెము లల్లి తెచ్చి యవి మ మ్మీక్షింపుఁ డన్నన్ క్షణం
బేమిం జెప్పక పిమ్మటం జదివి "ఏమి? ఈ పద్దెముల్ వారిదా
సామర్థ్యమ్ముఁ గడున్ యథార్థముగ నిచ్చల్ నచ్చి వాకుర్చెడిన్ ౧౨౮

చ్చి, రసవత్ప్రబంధనిర్మాణధీచాతురీపాండిత్యగరిమయటుండనిచ్చి, సురుచిరలక్షణభరితాశుకవిత్వపాండిత్యగరిమ యటుండనిచ్చి॥ గీ॥ ఆశుపఠనం బటుంచుఁ గొండాడఁదగిన, తావకాశుకవిత్వంపుఁ జేవఁగూడఁ, దావకశతావధానవిధంబుఁ గూడఁ, జూడఁదలఁచితి వేంకటసుబ్బారాయ! చ॥ తిరుపతి వేంకటేశ్వరసుధీవరశిష్యుఁడ నాదుపేరు వేలూరి శివరామశాస్త్రి యని లోకము వాకొను సామర్థ్యమైన వ్యాకరణముజీవనమ్ము నధికారము కావ్యపురాణనాటకాకరములఁ జేయఁజాలుదు నఖండము నాఁగ శతావధానమున్॥

గుంటూరు
31-8-11

ఇట్లు వినీతవశంవదుఁడు,
వేలూరి శివరామశాస్త్రి,
శతావధాని.

---

* మహారాజశ్రీ కొప్పరపు సుబ్బరాయశర్మగారికి—సీ॥ అటువ దేశంబున నవధాన మొనరించు, టో కాదని యిదియు గుంటూరుసీమ, పల్నాటిసీమలోఁ బద్యంబులను జెప్ప, టో కాద! యిదియు గుంటూరుసీమ. ఆయూర నాయూర నాశుకవిత నెప్ప – టో కాద! యిదియు గుంటూరుసీమ, గుడివాడసీమలోఁ గొన్నియూళ్లను జెప్ప – టో కాద! యిదియు గుంటూరుసీమ, గీ॥ యెట్లుదక్కించు కొందురో యుపుడుమిము, నిండుకొలువున మిమున్న దండిబిరుదు, లూరకే పోదు పూజ్యులఁ గాఁ దలఁచిన, నాశుకవిసింహ కుండిన హంసలార. ఉ॥ బట్టులరీతిఁ బద్యములఁ బల్కెడికాని శతావధాన మెప్పట్టుల నేదిచేసితిరి; పండితులెల్లరు మెచ్చినారలో, గుట్టుగఁ బోవకీగతిని, గొంటెతనంబును జేయఁజూతురే, "పెట్టెలుక్రొవ్విపుంజులయి, పీఠముఁ జూపిన" లాగుఁదోఁచెడో. గీ॥ జగతి వైదికులౌట మీసాలఁదీసి, కొన్న నెవ్వరునవ్వరు; నిన్ను నవ్వ, కుందురే కన్నవారు నియోగివయ్యుఁ, మీసములఁ గాచుకోలేక మిడుకుచుండ. క॥ గంటలఁ గట్టెవరే! ము, క్కంటికి తురగములకు హాలికవితానంబీ, గంటలు మఱియేకార్యము, పొంటె వచింపుండు కొ

ఉ॥ వారలకన్నఁ దెల్గునెడ వారక సంస్కృతమందుఁగూడ నీ
వారయఁ బెద్దపండితుఁడ వైనను వారలు బ్రాహ్మణుల్ మహా
శూరులు మేల్నియోగులును "శూద్రుఁడ వీ" వని యీసడింతు రి
వేరమునందుఁ గా లిడక వేగమ యేగుమ యంగలూరికిన్.

తే॥ గీ॥ వారితప్పదుఘారను వడిగఁ బోయి, సభ్యులగరంప నీకు నసాధ్య మౌన్నా
డేని పనివడ్డచో మేమె యేగ వలయుఁ, బిదపనిదితప్పటంచు నొప్పింపవలదు.

చ॥ అనుటయుఁ బిన్ననవ్వు నగి యాతఁడు "చిత్త" మటంచు నేగి నే
మని మది నెంచెనో? తుదకు నాతనిపద్దెము లచ్చులోనికిన్
జనుటయె కాక, కొప్పరపుసన్నిధికిం జనె వీని నెల్ల నే
మనిపిన వే యటంచును యథార్థ మెఱుంగని వారు దూఱఁగన్,

ఉ॥ ఉన్నయథార్థ మియ్యది మహాత్మము లొప్పుదు రంచు మేము సం
పన్నగృహస్థులం దనుప వ్రాసితి మింకొకకుట్రశిష్యుఁడున్

ప్రపుంగవులారా. సీ॥ శతఘంటకవనంబు సల్పుదు మన్న మీ - శక్తియడంప నేఁ జాలనొక్కొ, అష్టావధానంబు నాచరింతుమన మీ - శక్తియడంప నేఁ జాలనొక్కొ, ఆశుకవిత్వంబు నాచరింతుమన మీ - శక్తియడంప నేఁ జాలనొక్కొ, సద్గ్రంథరచనంబు జరపుదుమన్న మీ - శక్తియడంప నేఁ జాలనొక్కొ, గీ॥ ఇంగిలీషున పట్ట రో యెఱుఁగియడపఁ - గరము నేఁ జాలనొక్కొ నూగుదవులేల, రండు వేగమె [illegible] రుదులు దెండు పెట్టి - పొందు నిందుసభను గొప్పపుంగవులార. గీ॥ ఓడినారని తలపోయువాఁడమిరు - నాకుఁ బ్రత్యుత్తరంబును నీకపోన, ముద్రవహియించు లేని నీముచ్చటెఱిఁగి - ముందుపనిఁ జూతుఁడీ కొప్పరపుఁగవులార. కం॥ ఇవ్వారా నా కవికిఁబోలెన్ ! జవాబు నొసఁగకయె వ్యర్థగ జంపునదిపినన్, వ్యవసాయమున [illegible] నుఁడీ ! వ్యవధింగయికొనక యిందు ప్రత్యుత్తరమున్,

అంగలూరు,
3-9-1913.

ఇట్లు, బుధజనవిధేయుఁడు,
త్రిపురనేని రామస్వామి.

గ్రన్నను *గొన్ని పద్దెములు గానుక గొవ్రపువారి కంపె నా
చిన్నతఁ దొకర్ సాహసము చేసె వచింతుము తత్స్వరూపము౯. ౧౩౨

ఉ॥ బందరునుండి పద్దెములు వారికిఁ బోవ్వున: బంపి మీఁద మా
కందఁగఁ జేసె దానివల్లి; యకట్ఁటని యాఁగుట యెట్టుని లిట్టులే

బందరు.

శ్రీ మద్గురవే నమః.

(ఇయ్యాది కొప్పవరపువారికి వ్రాసినయుత్తరమునకు సరియైన నకలు.)

*1. చ॥ ఉరుకరుణాయుతుండు, సమయోచిత ధీమహితుండు, భక్తులం, దయికెని గల్పకద్రుమవిధంబున నుండెడువాఁడు నట్టియా, తిరుపతి వెంకటేశ్వరుఁడు తిన్నని చూపుల మిమ్ముఁ జూచి యె, ల్లరును ముదంబు నొందునటుల౯ దయ, మీకు జయమ్ముఁ గూర్చుత౯. 2. చ॥ ఉరుతరధీవిశేష మహితోన్నతులార! గుణాఢ్యులార! యో, స్వరపుకవీంద్రులార! వినవచ్చెను మీదు ప్రతిజ్ఞ; యెంతొ సం, బరము వహించి నాఁడను, రమాపతి మీకు జయంబు నిచ్చు, నా, తిరుపతి వేంకటేశుల నెదిర్చి గ్రహింపుఁడు వారిమీసముల్. చ॥ ధనమునుగడించి యుంటి రవధానములం బొసరించి మీరటం, దనుక శతావధాను లనునామముతో; నిఁకమీఁద నట్లు కా, దనుచు శతావధానములనక్కడనక్కడఁ జేసిపండితుల్, వినుతిని మొనర్చ మీసములఁ బీఁకుఁడు నూతన నామధారులై. 4. గీ॥ తెలుఁగు తిర్పతి వెంకటేశులకుఁ గూడ, వచ్చుఁ గావున నోడింప భారము గుసు, గాని వారికి నేత్రావధానమందుఁ, బ్రజ్ఞ లేదందు మీరు గెల్వంగలారు. 5. క॥ నేత్రావధానమది స; ర్వత్రజయంబిచ్చు మీకు, వదలక దాని౯, మాత్రిని పెట్టిన నప్పుడు, శత్రులనోడింప మీకు సాధ్యంబగు నే. 6. చ॥ వినుతగుణాఢ్యులార! యొకవిన్నపము౯ వినుఁడయ్య "గ్రుడ్డు పిల్లను గని వెక్కిరించినటుల౯" గనుపట్టెను వీరియుత్త" మం,చు నిటు జనుల్ వచించి రది నుంతయు నాయుడు నమ్మఁ బోవ నే, మనిన నియోగినాఁటఁ దగవారి యది నమ్మి మిముం ద్వజించుటల్. 7. మ॥ "సభమీరెవ్వటఁ జేయువార" లని ప్రశ్న౯ వేసిరవ్వారు, మీరుభయుల్ మాపురికేగుదెంచియిట సభ్యుల్ మిమ్ముఁ గీర్తింపఁగా, సభ నేయంపుఁడు, తోఁచినంత సహాయ్యము౯ జేతు నా. కభిమానంబది మీయెడంగలదు రండా మోదమున్ బొందుచు౯. 8. ఉ॥ "ఆరయ సీవు చేసెడిసహాయ మదెట్టిది? పిల్లవాఁడ" వం, చూరక నెంచఁబోకుఁడు మహోదధివారినిబంధనంబు చే.కూఱఁగ

కొందఱు *సూక్తులుశిష్యు లొకకొన్నిటి నంపిరి, మే మెఱింగిన
ట్లందఱు గాక యున్న జను లందరు గొందఱు మాన్ప నేర్తుమే ౧

చ॥ “తిరుపతివెంకటేశులకుఁ దీవ్రముగా సభ కేగుదెం డటం
చఱిముఱి వ్రాసి కొప్పరపుటాయన దా సభ కేగుదెంచెనే?
“పరపర” వ్రాసి రమ్మనినఁ, బాఱుద మంచలసూక్తులుఁగుఱ్ఱ లెం
చిరి యని తోఁచుఁ జర్చఁ దగఁ జేసిన యోగ్యుల కెల్ల నిప్పనుల్. ౧౩

రాముఁడయ్యుడవిఁ గోతులసాయముగోరలేదె? సు, శీఘ్రహిమించ మీరు దయచే జయంబు వహించుఁడో బుధుల్. 9. క॥ తప్పక దయచేయుఁడు మీ. రిప్పరికి జ బుదీని కిడుఁడు సరగునన్। మెప్పగనుఁడయ్య వైళమ? కొప్పరపు కవీంద్రులా గుణమణులారా!

ఇట్లు
సుకవిపాదరేణువు,
వడ్లమన్నాటి నరసింహశర్మ.
VIth Form C. Division,
Noble College.
Masulipatam.

శ్రీ మత్పరదేవతాయై నమః.

11-9-11 బందరు.

*గురువర్యా! చ॥ మనమున భక్తినిల్పెదను మాధవపాద సరోజ యుగ్మ చ తన్వపరిలబ్ధదివ్యకవితా వనితా మహితప్రభావ సం। జనితలసద్యశః కుసుమ జాలవి నిర్మితహార ధారులై। తనరెడు వేంకటేశ్వరబుధాగ్రణి? మీపగు పా కంజముల్ ఉ॥ ఇందులనుంచు పద్యముల నేనెరచించియు నచ్చువేయఁగా, నం యమొందుగల్గితమన్నిధి కంపితి వానిఁజూచి నా,కుందయ వ్రాయవేఁడెదను గా కకయెట్టులు నేయుమందురో? యందులనుండుదోషములన్నియు దిద్దుచునంపవేఁ దన్ మ॥ తమసందర్శన మెప్పుడబ్బునని చింతాక్రాంతచిత్తుండనై, కుముదంబులే శశిఁగోరు భంగిఁ దమవాక్సూనామృతాన్వేషసం,భ్రమమే పారనెఱంగు వాఁడని టు

క॥ ఎటు దోఁచిన సరియే మే, మిట లేశమెఱుంగ మెఱిఁగియే మెవ్వరి నాఁ
గుటకు యతించితిమో? వి, స్ఫుటముగ నినునున్న దానిఁ జూపితిమిక దా.

చ॥ చరితము గాన వ్రాయఁ దగుసంగతి వ్రాసితి మంతె కాని యే
ఱెఱుఁగరు మేము కొప్రమున కిట్టులు శిష్యుల రేఁపి పంపుసం
బరమున కొప్పవారమొకొ? స్వబాహుబలమ్మునఁ బోవువారమో?
యరులు నిజం బెఱింగియును నాడఁగఁ జూచ్చిరి వేఱురీతిగన్, ౧౩౬

చ॥ ఎఱిఁగిన దేకదా? జగతి యెల్లఁ గుశిష్యుల రామకృష్ణులన్
మఱి యలయిర్వరందు నొకమానిసి కన్న బహుశ్రుతుండు కొ
ప్పరమున వారి కంపెనొకపత్రిక *"నేత్రవధాన మందు వ
త్తురె,, యని రామకృష్ణు లటుదూఁకఁగఁజేసి రనంగఁ జెల్లునే॥ ౧౩౭

రాగ్రేసర స్తుత్యని,త్యము లేఖార్థము చూచునాఁడఁగృపతో నంపంగఁ బ్రార్థించెదన్

చిత్తగించవలెను　　　　　　ఇట్లుతమశిష్యుఁడు

కోకా రాజారావు, హైస్కూలు, బందరు.

మ॥ రా॥ రా॥ శ్రీ. కొప్పరపు సుబ్బారాయశర్మగారికి...మ॥ "ధరణీచక్రము గూలఁగా వలదె! సప్తాంభోధి భాస్వద్వసుం,ధరభారంబు వహించి మించునలమాతంగంబులున్ వీడి; కొప్పరపుంబండితమానులార? తమకున్ భాషాద్వయీ కావ్యసం,భరితుల్ తిర్పతివేంకటేశ్వరులతో వాదంబు శ్రేయంబొకో,,మ॥కరిశార్దూలమృగేంద్రసత్త్వములు గంగాభంగకల్లోలలీ, ల "విజృంభించి పెనంగుచుండఁ గవిమార్జాలాదిసంపూజ్య లీ,రవధానంబు రచింపబూనితిరహా? హాస్యంబె యార్యోక్తియున్ "శివుఁడుంతాండవమాడనాడవెపిశాచీభూత భేతాళముల్ ...ఉ॥ చెప్పిన మాట చెప్పకయె చెప్పఁగ నేర్తుఁగవిత్వధారగా,నొప్పిదమౌనిధంబున బుధోత్తములందఱు మెచ్చనీరమున్,దప్పిక ద్రావుభంగివచనంబున గెల్వఁగరందు నన్నహో?,కొప్పరపుంవీశ్వరులకుందగదే మొకొ?నాప్రతిజ్ఞయున్......"

---

*విద్యాచర్చాపత్రిక,

"అయ్యా? తమకును బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరమహాకవులకును, ఒక మాసమునుండి జరుగుచున్న కవితా కలహంబును పత్రికాముఖంబున వింటిని

చ॥ పనిగొని రామకృష్ణులు "సెబాసుని బళీయని", కొప్పరంపువా
రౌనరుచుతప్ప లన్నిటిని నొప్పలు గాఁ దలపోయుచేరెఱుం
గనిరి దలవారిబంధు వను కారణ మొక్కఁడె చూచి యట్లనన్
జనునెని యశక్తి దుర్జనత సర్వ విగర్హిత మెన్నిభంగులన్॥ ౧౩౮

క॥ ఇది యిట్టులుండె మమ్మున్ బదిబది, యాసీమ నున్నప్రాజ్ఞులు పూజా
స్పదులుగ నవధానాదులఁ, బొదలించుచునుండి రరులు పురపురఁ బొక్కన్.

శా॥ ఆపైఁ గొప్రవఘవారిపక్షమున వా రాలోచనల్ సేసి రిం
కీపై నెయ్యది కార్యమి మీపురమునందే వారికిన్ సారెకున్
బ్రాపై గౌరవ మిట్టు లౌనె? యిది యెట్లో సహింపంగ నాఁ
గోపం బూనుటయే యనుగ్రహము గాఁ గూర్చుండి రవ్వారిటన్. ౧౩౯

సీ॥ చుట్టుపట్టులనుండి చూడ వచ్చినవారిసంఖ్య వందలకన్నఁ జాలహెచ్చు
వచ్చి "మాయూరికి విచ్చేయుఁ,, డనువారిసంఖ్య యేఁబదికన్నఁ జాలహెచ్చు
"రాఁజాల,, మన్న "దీగదు రాక, యనువారిసంఖ్య యిర్వదికన్నఁ జాలహెచ్చు
ఏమాట వినిచిన నింపునై వినువారిసంఖ్య రెూని వేలకుఁ జాలహెచ్చు
తే॥ గీ॥ పద్ధతినియోగులం దేరొ పట్టుదలకుఁ, నేగకున్నను నెల్లవా రేగి వారి
చుట్టునుం గూరుచుండి చూచు టెట్లు, త్రిమతములు వారిపక్షమై తిరిగిపోవు

శా॥ * ద్వైతాద్వైత మొకండు దక్క నఖిలాద్వైతంబు నద్వైతమున్
శైవంబున్ మఱి వైష్ణవంబు నొకపై ఛత్రంబుగా వారలన్

...సర్వసాధారణమైన యాశుకవితకేమి? తమకు నేత్రావధానంబున నెన్ని బి
రుదులున్నవో... వానిని మీరంతె సతిశయించి కాఁకరపర్తి విద్వత్సభలో ది 20
సెప్టెంబరు 1911సం॥ రం తేదీని తత్తదంశంబుల నెఱవేర్చ యూహించు చున్నా
ను గనుక నీనోటీసు అందిన వెంటనే మీప్రజ్ఞా విశేషంబును గనుపఱుప నారో
జునకుఁ గాఁకరపఱ్ఱుమీరు రాఁగోరెదను "లేనిచో మీతో విద్యాదర్పలకు రాఁజా
లను,, అని నాకొక జాబైనను వ్రాయఁగోరెదను....

ది 14—9—1911 సామవేదుల సూర్యనారాయణావధాని
నేత్రావధాని, అండష్టావధాని. మకాం కాఁకరపఱ్ఱు అగ్రహారం, తణుకుతాలూకా

*ద్వైతాద్వైతము.

 వరా:—అనఁగాని నిది యొకనవీనమతము, దీనికే పద్ధతినియో

బూవుంబంతులపోలికం జూచెదరు. రేపు న్మాపు నవ్వారితోఁ
బ్రోవై యుండుఁ బురంబు వారివచనంబుల్ వేదముల్ వీరికిన్. ౧౪౨

చ॥ ఇతరులమాట కేమి? మది నించుక కోపము కల్గి యున్నా నా
కుతుకముగూడ వా రనినఁ గొండొకపర్వులు వాఱు వారివా
క్ప్రతతి వినం గుతూహల మపారము గల్గియుఁ బోను వారిపెం
కెతనము నాకు నచ్చమియె కేవలమింతకు మూల మెమ్మెయిన్. ౧౪౩

ఉ॥ "పెంకెలు గారు సాధువులు పేర్మికి నిక్కలు గర్వదూరు,, లం
చంకిలి లేక చెప్పికొనునట్టిరుసుం గల రల్లవారి; ని
శ్శంకగ వారు వారి కటు చల్లఁగఁ దోఁచుటయు న్నిజంబె యే
పంకమొ యస్మదాదులకు వారు రుచింపరు వేయు నేటికిన్. ౧౪౪

ఉ॥ పాండితి లేని యీమనము పాండితిపట్టున వారి గెల్వ లే
మొండొక త్రోవఁ జూడవలె "హుమ్మను" వారిది మాపఁగా వలెన్
గండతనం బడంచుటకుఁ గాఁ గబురంపితిఁ గాని బెల్లపుం
గొండకవీంద్రుఁ డేమిటికిఁ గొంకెనొ? "రా,, నని యుత్తరం బిడెన్, ౧౪౫

తే॥ గీ॥ వీరి కూర్చుండి పెట్టి రీవైర మనుచు,న తఁడుకొండొక నిరసించినట్లు వినికి
యితరులకు న ల్లైతోఁచుఁగాకిది యునట్టి, దెట్టులగు? నాననము నీయ రేమి మనకు.

ఉ॥ పండితపామరుల్ గలిసి వారలకే హితు లైరి వారలన్
గండ డఁగించు టెట్లు? మనకక్ష జయించుట యెట్లు? తోఁప దొ
క్కండు నుపాయ మంచుఁ దనగాదిలిపద్ధతివారితోడఁ గొ
ల్వుండి విచారణల్ సలుప నొండొక నేర్పరి పల్కె నీగతిన్. ౧౪౬

గమనియుం బేరు, ఇది సదుద్దేశముతోడనే శ్రీనందిరాజు లక్ష్మీనారాయణ దీక్షితులవారు పుట్టించిరి, వైదికు లసురులనియుఁ దాము దేవతలమనియు వారిసిద్ధాంతము, ఆయీయంశము, దైవాద్వైత పదమే తెల్పెడిని, సుప్రసిద్ధాద్వైతము వీరికి నసురాద్వైతము, విస్తరము వారివిశ్వపత్యసురవిజయము లోనగు గ్రంథములవలన నెఱుఁగఁదగు. ప్రకృతకలహమునకుఁ గారకు లేతన్మతావలంబులలో స్వల్పసంఖ్యాకు లని చదువరు లరయుదురుగాక.

చ॥ మఱియొకఁ డిట్లు పల్కె "మఱుమాట వచింపకుఁ డింతకన్న నొం
డరయఁగ రాదు పాయ మొకరైదు గురేనియుఁ జాలు పార్థి కం
దఱు నొనరించినంత విలువై చెలువారెడు నంతపాసగా
దొరకవలెన్ సరాసరిగఁ దూఁగెడువారుగ నుండఁగావలెన్. ౧౫౯

తే॥ గీ॥ శాఖ కొకొక్క రుండు గాఁ జర్చ చేసి, యేర్పఱిచి వాళ్లఁ జేయించితిమేనిఁ జాలు
సంధి కన్నప్పుడేమని సమ్మతింప, రరయరే? "సంధిమిచ్ఛంతి" యన్న నుడువు.

సీ॥ ద్వైతులకెల్ల నాతనిచేతఁ జేయింత మద్వైతులకు నెల్ల నతనిచేత
నతనిచేఁ జేయింత మలవిశిష్టాద్వైతశాఖకెల్ల నతండు చాలువాఁడు
ఇంక ద్వైతాద్వైత మిందుఁ జేసెడివార లెందఱేనియుఁ గల రెంచనేల
శుక్లయజుశ్శాఖ ముఖులకెల్ల నయ్యనఘుచేఁ జేయింత మతఁడె చాలు

గీ॥ తప్పెవరిదేనియగుఁగాక తగు మనుష్యు, లిరువురకు సంధిఁ గూర్చుచో నేమిదానఁగు
పైకి నటియింత మిట్లు చేర్చి వాళ్ళు దొరకు, వఱకుఁ బిమ్మట మనయిచ్ఛ నుఱుకవచ్చు,

ఆ॥ వె॥ సంధి కొప్పిరేని "చాల లే" కందము, సమ్మతింపరేని "శాంతిదూరు
లంద" మవల; దీనియట్టియుపాయమ్ము, మనకుఁ గానరాదు మఱియొకండు

క॥ చెఱియొకటిగఁ బంపినఁ గొ, ప్పరమునకున్ లాఘవంబు పైఁబడ దెవరో
యెఱిఁగినవా రెట్లాడిన, నరయరు దూరగులు యోగ్యులందురు మనలన్!

తే॥ గీ॥ ఒకరొకరికి నెప్పట్ల నోడువారు, కారు తుల్యులుకయ్యమ్ము గలిగినప్పు
డేరి నేరు జయింతురో? యింతలోన, సంధి చేసిరి పైవారు శాంతి గోరి, ౧౫౦

క॥ అనుగ్రహ గల్గిన మనకున్, ఘనతయె మనకవుల కింతకన్నను గొప్పం
గొని తేఁగలమే? మును పా, సనమేనియుఁ గోరు టీయశమ్మున కె కదా.

తే॥ గీ॥ ఆసనం బిడ నందుల కల్లవారి, మీసములు బీఁకుడు మటన్న బాస చాలు
నిపుడు మనవన్న గడఫలియించె నేని, "కోటలోఁ బాగ వేయుఁబో? కొప్పరంబు

క॥ అనునతని మాటచొప్పున, ఘనుఁ డావృద్ధుండు సలుపఁగా నెంచియు వా
ళ్లనుకూలింపమిఁ గొండొక, దనుకన్ మాకడకుఁ గాగితము రాదయ్యెన్

గీ॥ అంత బ్రాహ్మణకోడూరియగ్రజన్ము, లెల్లమమ్మునాహ్వానించి యెలమి నొక్క
సభను గావించి మేటియుత్సవ మొనర్చి, గౌరవించిరి వైరులు కళవళింప,

బ్రాహ్మణకోడూరు శతావధానము.

సుగుణకలితకవితావనితానేతలును సురుచిరాలంకారవిధాతలును విలసితపాకశ్రోతలు నఖిలార్థదాతలు నగు శ్రీ తిరుపతి వెంకటేశ్వరుల యవధానవిధానంబులం బరికించి యానందించి యీజంట సత్కరింపవలయు ననుతలంపున గుంటూరుమండలమందలి బాపట్లతాలూకాలోని బ్రాహ్మణకోడూరు నివాసులందఱేకగ్రీవముగ నిర్ణయించికొని తద్గ్రామంబునకు వారలఁబిలువనంపిరి. కడచిన శనివారము 9-9-11 న వారలను, శ్రీమన్నథర్వశాస్త్రసంపన్నులును బాలసరస్వతీ బిరుదాంచితులును, లలితగతి శతావధానధురీణులు నుభయభాషాకవితాధురంధరులు నయిన శ్రీ కాశీ కృష్ణాచార్యుల వారినిఁ దద్గ్రామంబున కా పురజనులు రావించి గ్రామోపకంఠంబుననే యీత్రిమూర్తుల శిబికాసుఖాసీనులం గావించి నానావిధ హృద్యవాద్యంబుగ నూరేగించి బ్రహ్మశ్రీ పెరవలి పార్వతీశ్వర శాస్త్రులవారి భవనంబున విడియించి యుచిత సత్కారంబులు సలిపి సగౌరవంబుగ నాఁటికి వీడ్కొనిరి. అయ్యెడ నీక్రిందిపద్యముల నొక బాలుఁడు చదివెను.

ఉ॥ స్వాగతమయ్య! మీకు విలసత్కమనీయ యశస్సుధారస
శ్రీగురుతావిభూషిత విశేషనభోంతరరమ్యదీధితుల్
సాగరకన్యకాఘనకుచస్థలచందనచర్చితప్రభా
భాగమరమ్యదేహు లగునార్యులు తిర్పతి వేంకటేశ్వరుల్.

ఉ॥ స్వాగతమయ్య సత్కవిహృదంతరదంతురిత ప్రభావసం
ధ్యాగమతర్పితాఖిలజనాహ్వచకోరులు దర్పవద్విరో
ధ్యాగతహుంకృతిస్ఫురదహంయులు నిస్తులితోరుశక్తి సం
భాగరిమావధానకృతిదాతలు తిర్పతి వేంకటేశ్వరుల్.

ఉ॥ స్వాగతమయ్య మీకు రచనాతిశయాన్వితకావ్య సద్యశో
భాగ విశేషవేష్టితవిభాస్వరలోకులు గౌరవ ప్రథా
సాగరమజ్జదుత్తమవిశాలయశస్కరిపుప్రభావు లం
హోగరిమ ప్రణాశనమహోయుత తిర్పతివేంకటేశ్వరుల్

ఇట్టియుత్సవంబునకు సుగుణ సంపత్తి గలపౌరులయుత్సాహము నైకమత్యమును గాగణములు, అచ్చట కాపులుఁ గరణాలు" వీరగ్రజన్ములు వీరలితరులంచు భేదభావంబుంచికొనక యెల్లరు సోదరుల భంగిఁ జెలంగి మెలంగుటఁ జూడ నేరికేని వింత పుట్టింపక మానదుఆహా! యైకమత్యమన్ననిదియకదా? యైకమత్యము, ఇట్టియైకమత్యముకదా భరత ఖండవాసుల నుద్ధరింపఁ గలదు మఱియు నీవర పౌరులు నలుగడలనుండియుఁ దత్ప్రజ్ఞాదర్శనంబునకై గౌరవనీయులగు మఱికొందఱఁ బెద్దలరావించి వారల నుచితవిధుల మన్నించిరి. వీరల సౌజన్యము శక్తి, సామర్థ్యము, నిష్కల్మషహృదయతయు, నెంతయు శ్లాఘనీయములు.

మఱునాడు 10-9-11ఆదివారంబున నవధానసభసేయ నిశ్చయింపఁబడియె, ఆనాఁడు భోజనానంతరము రెండుగంటలకు శ్రీనాగమల్లేశ్వరాలయపురోభాగంబున స్థాపింపఁబడిన నారికేళస్తంభవిలసితంబై పచ్చతోరణంబులరాజిల్లు తాళదళంపుఁ బందిట సభకూర్పంబడియె, అందు నానాగ్రామ సమాగతవిబుధవరులును గూడియుండిరి. నాఁటిసభ కగ్రాసనాధిపత్యము వహింప శ్రీకాశీకృష్ణాచార్యులవారు ప్రార్థింపఁబడిరి పిమ్మట వారియాధిపత్యము క్రింద నాసభసుముఖంబుగఁ బ్రారంభమయినది. అవధానంబును ముగిసె అంతటఁ దద్గ్రామవాసులు నితరులును జక్కని మృదుమధురశైలిఁ గొన్ని పద్దెంబుల, శ్లోకంబుల,రచించి యవధానుల కర్పించిరి. తదనంతరము సభ చాలింపంబడియె.

ఉ॥ రంగారావు, బి, ఏ., డిస్ట్రిక్టుకోర్టు వకీలు.

(అవధానప్రారంభపద్యములు.)

చ॥ "వయసుగతించుచున్నదిఁక వద్దవధానము,,లంచు మేము త
ద్దయు బతిమాలి యేటి కవధానములన్ సమకూర్చె దన్న"నా
దయ కొకఁడున్నె వార్ధకము తాత!,, యటంచు వచించెదే మొ య
ట్లయిన "తథాస్తు" నీయభిమతార్థమె తీర్చెదమమ్మ శాంకరీ॥ తి॥శా॥

శా॥ ఊరేగించుటె కాక మాయెడల మీయూరెల్లఁ జూపించు వి
స్తారోదారపు గౌరవమ్మునకు నేచాయన్ బ్రతీకారమె
ప్పారన్ జేయఁగ నేర్తు మేము;రసవద్వ్యాహారముల్ గొన్ని శ్రీ
వారిం గొల్చి గడించుకొన్న వెటులో వ్రాక్కుత్తు మాలింపుఁడీ॥ వెం॥శా॥

(అవధాన పద్యములనుండి 2 మాత్రము)

(బ్రాహ్మణకోడూరు)

మ॥ గణనీయుల్ ద్విజు లల్లరాజులు యశస్సాంద్రముల్ కిరాటుల్ లస
ద్గుణగంభీరులు కమ్మవారు తనరన్ దోరమ్ముగా ధాన్యపుం
గణముల్ గొట్లుగఁ బుట్లు పండఁగల భాగ్యంబెందుఁ బెంపారు బ్రా
హ్మణకోడూరుపురంబు చెన్నలరు లక్ష్మీవాసమై వాసియై. 5

ఆంగ్లేయులప్రభుత్వము.

శా॥ పాఱంజొచ్చె నృశంసవర్గములు, దైవారంగ నీరెల్లచోఁ
బాఱంజొచ్చె సమస్తమానవులకున్ బల్ సౌఖ్యసంపత్తి, పెం
పారన్ జొచ్చె సితాస్యరాజ్యమున "నాహా! యిట్టి రాజుల్ సుదం
బారన్ వర్ధిలఁగావలెన్ మనకు విద్యాసంపదల్ గావలెన్. 23॥

అవధానాంతమున నితరులు చెప్పిన పద్యములనుండి కొన్ని.

మ॥ సకలాంధ్రావనిపాలకోత్తమ సభాస్థానమ్ములన్ సత్కవి
ప్రకరమ్ముల్ దలలూఁచి మెచ్చఁగఁ గవిత్వస్ఫూర్తినైకావధా
నకళోద్భూతజయేందిరా ప్రథితసన్మానమ్ములన్ గాంచుచున్
"సుకవీభేంద్రమృగేంద్రు"లన్ యశముఁ గైకొన్నారు వీరిర్వురున్. 3॥

శిష్టాహనుమచ్ఛాస్త్రి.

మ॥ కవితాకన్యనుఁ బెండ్లియాడియు మహాకళ్యాణముల్ పొందియున్
వివిధోపాయప్రధారణావనితనుం బెండ్లాడి తర్వాత నా
సవతుల్ గూడి యనన్యచిత్త లగుచున్ సంసక్తి సేవించ నా
రవితారం బగుకీర్తిఁ జెందుకవి సమ్రాట్తల్లజుల్ మీరెగా.

మొదలి నాగభూషణము.

సీ॥ ఎదిరిగొడుగుఁగన్న నీసడించెడిసాము లెవరికి ఛత్రమ్ము నెత్తువారొ
యొకరుగజంబెక్క నోర్వలేని మహీంద్రు లిభము పైనిడి దేరియుంపుగాంత్రొ

కలనైన్నరులచామరలఁ జూడ మనుదారకేళీవన లెవరికి వేయువారొ
పైరాజులైనఁ గప్పంబిడు టొప్పని యిను లెవ్వరికిఁ గానక లిడెడివారొ
తే॥ గీ॥ బ్రహ్మహస్తములు భారతీ హావభావ, విలసనము లెల్లయెడఁ జల్లి వెలయునారు
నీకె కనరయ్య? తిరుపతివేంకటేశ, కవులు కమలాంగనాఖర్వగర్వహరులు.

ఇట్లు సజ్జనవిధేయుఁడు తాడేపల్లివెంకటప్పయ్యశాస్త్రి.

సీ॥ భువిలోఁ బ్రసిద్ధమౌ భూసురాన్వయమందు నరుదారఁగా జన్మమందినారు
శైశవంబున నె శ్రీదేశిక సేవచే మించు విద్యల గ్రహియించినారు
శతవధాన ప్రవీణత రాజసభలందుఁ బలుమారు జయములఁ బడసినారు
శాటిగృహీతాది భాసురగ్రంథముల్ చేసి సత్కీర్తిని జెందినారు
తే॥ గీ॥ ఇట్టి సుగుణంబులను గల్గునట్టిమిము, భవ్యతరకీర్తి నెన్నఁగ వశమె మాకు
గీర్తికాంతానమాసక్త మూర్తులార: సరస తిరుపతి వెంకటేశకవులార.

తెలికపల్లి వీరరాఘవశాస్త్రి.

సీ॥ ప్రతివాదిజనభయ ప్రదమైన యన్ముఖం బంతేవసత్పాళి కమృతమొసఁగు
సభ్యులకడ లిడఁజాలెడుయద్వాణి కబ్బంబులందు సౌఖ్యము ఘటించు
తథ్యాంశమన్న స్వతంత్రించు యద్ధాటి మిథ్యాంశమన్నఁ దామిన్నకుండు
త్రైలోక్యరంగనర్తకియైన యత్కీర్తి విబుధమనోగోష్ఠి నిడువకుండు
గీ॥ సత్తురుః వీరితలును శతావధాన, ధారణాధోరణీ చిత్రితప్రముఖులు
నస్మదీయ గురూత్తములవని నాయు, వునుయశంబును గనుచుంటపొనరుఁగాత
సీ॥ ఆంధ్రదేశావస్థితాశేషభూమిభృత్కోటీరమణిఘృణిఁ గూడియాడి
సవితాకృతానేకగణనీయ పూర్వపుణ్యాతిశయంబులఁ జోతలంది
గోదావరీతీరసాలంకపామోఘపాండితీప్రథకు జీవంబు వోసి
సమసీయుగచనాప్రకారకారణయశస్సీమంతినీలాస్యశేష మరసి
తే॥ సరసగనపుష్టి భావత్కసత్ప్రబంధ, బంధబంధురతత్కవిత్వప్రభావ
భావగంగాప్రవాహభాస్వత్తరంగ, రంగకలనయఖండచిత్రంబునొసఁగె
సరసతిరుపతి వెంకటేశకవులార.
సీ॥ అన్యాదృశంబైన యశమును గర్హించుదోషజ్ఞబృందంబుఁ దూలనాడి
విషమపరీక్షావివేచనాప్రౌఢులౌ సంస్థానపతుల సంశయము దిద్ది
భిన్నభిన్నరుచిప్రభేదముల్ గల్గులోకులనెల్ల నొకకమేకున బిగించి

అష్టావధానశతావధానామరభాషితపాండితీబలము నొసఁగి

గీ॥ అఖిలదిక్కుల జయవైజయంతికావి, జృంభణము మీకుముందుఁగై సేసియుంచు
తమపురాకృతపుణ్యంబు దరమె పొగడ, సరస తిరుపతివేంకటేశ గురులార!॥

అవ్వారి, సుబ్రహ్మణ్యశాస్త్రి.

సీ॥ పట్టుమంచొక గీతపద్యమ్ము వ్రాయరాదా! యేమి నోరులేదాయెఁ గాని
ఆశుధారయటన్న ననలె మాచేతఁగాదా! యేమి ధారలేదాయెఁగాని
అవధానతంత్రంబు లందు మాబుద్ధిపోదా! యేమి మేధ లేదాయెఁగాని
వాఙ్ముఖమ్మున మాదువక్త్ర మించుక సాగదా! యేమి మాటరాదాయెఁగాని
గీ॥ మాకు ననుకొనుపండితుల్మహిని నెంద, ఱో కలరుగాని యీమేలు సోకలు
పడఁగ నవధానమొనరించు వారుగలరె, ధరణిఁదిరుపతివేంకటేశ్వరులు దక్క.

కాశీ, కృష్ణాచార్యులు, శతావధాని.

సీ॥ కన్నబిడ్డలవలెఁగాపాడి విద్యల శిష్యాళి కెప్పుడు చెప్పుచుంద్రు
సాహితీగ్రంథముల్ చక్కఁగ బోధించి పండితులను జేసి ప్రబలుచుంద్రు
సారకవిత్వంపుసరణిని నేరిపి సద్గ్రంథములఁ జేయ సాకుచుంద్రు
ఆశుకవితధార నలవడఁగాఁజేసి ఛాత్రులఁ గనుఁగొని సంతసింత్రు
గీ॥ పుడమి వీరికి సరియగుపురుషు లెవరు, నరుఁడునారాయణుండునుబరమకృపను
వరుసఁ దిరుపతి వేంకటేశ్వరులె యగుచు, జగతిజన్మించినారలు సత్యమిదియు.

నోరి, హనుమచ్ఛాస్త్రి.

క॥ నిక్కనసిల్లినఁ దమకెపు, డెక్కుడివారేని సామ్య మొనయరు నిక్కం
బిక్కరణి నేను వ్రాయఁగ, నక్కఱయేలేదు జగతి యంతయుఁ బలుకున్.

వలివేటి, వెంకటనరసింహము.

☞ దిఙ్మాత్రముదాహరించితిమి, తక్కినవి యచ్చయియున్నపుస్తకమున
నఁ జూడఁదగు దానివెల రు0—2—0అణాలుమాత్రము.

క॥ పిదపఁ బినపాడు లోనొక, సదస్సిటులె జరిగె నంత ఛాత్రుఁడొకఁడుగో
విదమయ మగుకాలేజీ, సదస్సులో శతవధానచతురిమనెఱపెన్. ౧౬౩

శ్రీ పినపాటిశతావధానము.

ఆర్యులారా! జగత్ప్రసిద్ధులగు బ్ర॥ శ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులు గుంటూరు పురవాసులచే ప్రార్థితులయి అచ్చట బ్ర॥ శ్రీ, కాశీ కృష్ణాచార్యుల వారి అగ్రాసనాధిపత్యమున అవధాన సభ జరిపి స్వకవితా సుధాసారముచే తద్గ్రామవాస్తవ్యులను సంతసపఱిచిరి, పిమ్మట వారిసమావేశమును జేసికొన దలంచి మేము అతికుతూహలాయత్తచిత్తులమయి మాగ్రామమునకు దయచేయుండని వారిని(ముప్వరను) ప్రార్థింపవల్లెయనిరి 21-9-11 తేదీని సాయం సమయమున వారు దయచేసి మాచే నునర్పఁబడిన వాహనాదియుత్సవముతోఁ గూడ పురజనులు జయధ్వనులొనర్చుచుండ మాగ్రామము నలంకరించి భోజనానంతరమున కొంతతమకవితామృతముచే మమ్ముల నానందిపఁజేసి నాఁటిరేయి సుఖముగఁబుచ్చిరి, మరువాఁడు అనగా 22-11-9 పగలు మ॥ శ్రీ॥ కాశీకృష్ణాచార్యులుగారి యగ్రాసనాధిపత్యముక్రింద పగలు 9 ఘంటలకు అవధాన సభ ప్రారంభింపఁబడియె నాఁటిదినంబున తెనాలిమున్నగు గ్రామముల లౌకికవైదిక విద్వద్గణ్యులు విచ్చేసి సభ నలంకరించిరి. మరునాడు సభ బహుజన పూరితంబగుటం జేసి సమ్మర్దమెక్కుడు గలిగినందున 9 ఘంటలకు మాత్రము 31 మందికి ఏకైక పాదక్రమంబున జెప్పి ఆమరునాడు సాయంసమయమున తక్కినది పూర్తి చేసి సభికులను శ్రవణానందము నొందచేసిరి. అవధానము సంపూర్తి చేయుటకు పట్టిన కాలము మొత్తము 8 ఘంటలలోపు అయియున్నది.

ఇట్లు విన్నవించువిధేయులు,

తెనాలితాలూకా పినపాటిపురవాస్తవ్యులు.

(అవధానప్రారంభపద్యములు.)

ఉ॥ ఒక్కొకచోట నొక్కగతి నొంజగదంబ! భవద్విలాస మ
న్నెక్కఘటించు వస్తుచయమంతయు శక్తిమయంబు దానికిం
దక్కినవార లెందులకుఁ దారసమర్థులటం చెఱింగి నే
నిక్కృతికిం గడంగెద నిహీని యనిపింపకుమమ్మ శాంకరీ. 1

ఉ॥ మానియుఁ జేయఁబూనిరని మాపయిఁ గోప మదేల నీకు, మా
పై నెనరూను ప్రేరకులపై ననురాగ మదేలని యెట్టులో

పూనితి మిష్ట పొమ్మనినఁ బోదువె? "బోటశిరమ్ముఁ ద్రుక్కి జం
పూనఁ బనేమి రోఁకలి, కెటో నటియింపు శతావధానమా॥ 2॥ వెం॥ శా॥

మ॥ స్వయమేపారశతావధానకవితాసామ్రాజ్యనేలించి త
చ్ఛయశోమాలము గాఁగ, నీవగటి వేషాలెన్ని నాళ్లింక, సూ
పయికేరే నరుదేర వారల నదల్పంజాలుధీశక్తి యి
చ్చి యెటోమన్నుట నీకు భారముగు నీచిత్తంబు కామేశ్వరీ॥ 1॥ తి॥ శా॥

అవధానపద్యములనుండికొన్ని.

వైదికనియోగులకు సఖ్యమునుగూర్చి.

ఉ॥ ఎవ్వరు వైదికుల్? మఱియు నెవ్వరు నియోగులు? సూక్ష్మదృష్టి తే
ర్చివ్వకు డీకొనన్ గలుఁగు చేటిఁకఁ; దక్కిన జాతివారికిన్
నవ్వఁగ నందుగాదె! యటు నవ్వఁగఁ జేయుట ప్రాజ్ఞధర్మమే?
యెవ్వగనైన వీరిరువు రేకముగాఁ జరియించు టొప్పదే॥ 7॥

బ్యాసుగారిచట్టము.

మ॥ కలికిన్ గంటికిఁ బ్రీతిగొల్పు నెడ వేడ్కన్ దేని నేనిన్ నరుం
డెలమిన్ గైకొనవచ్చు దానిపయి నెందేఁ జేర్మి వో నప్పుడ
క్కలికిన్ వీడఁగవచ్చు నొండొకట భాగ్యంబున్న నిర్వ్యస్తతోఁ
గలియన్ వచ్చును "బాసు" చట్ట మురరీకారంబు గావించుచో॥ 15॥

ఇప్పటివారి కవితా సంస్కారము.

శా॥ చారుశ్రీకములౌ నలంకృతులకున్ సన్మాన్యసముత్తత్వం
గారంబెల్లను గారమయ్యె గుణముల్ ఖండంబులై పోయె సం
స్కారమ్మెల్ల నశించె భాషలకు దౌర్గత్యంబు ప్రాప్తించె సం
స్కారమ్ము ల్పొనరించువారికతనన్ సర్వంబు మానెంజుఁడీ॥ 27॥

పృచ్ఛకుఁడిచ్చినవిషయము.

సీ॥ శాలివాహనుని దౌశకమునఁ బదుమూఁడు వందలయేండ్లపైఁ బార్థివాఖ్య
వత్సరంబున మాఖబహుళచతుర్దశి శివరాత్రితిథి రాజశేఖరుండు
వీరనారాయణాభిఖ్య గల్గిన రెడ్డి శంకరమునికి కలంకదాన

సుపురఁగా నగ్రహారము గాఁగ నొసఁగె నీ పినపాటిగ్రామంబు నృపవ్రుఁ; నేఁడు
కారణంబెద్దియో గల్గి నేఁడి యయ్యె నైనను బంట లత్యధికముగను
తే॥గీ॥ బండఁ జేసెడి సూణులు ప్రాభవమున, సిరియు సంపదయు నగల్గి చెలఁగుచుండె
నెల్ల కాలమ్ము నీరీతి నెసక మెసఁగ, వృద్ధిఁగాంచుత మాపిన పాటియూరు ॥61॥

సభ జరిగినచోటు.

సీ॥ ఎద్దానితూర్పున నెసకం బెసఁగుచుండు లీలనై మదరాసురైలురోడ్డు
ఎద్దాని నైఋత్య మెంచి కొల్పింతుమే నాలువందల గజాలై చెలంగు
ఎద్దాని పేరు మెంతే నొప్పఁ దేవదూలనులతోఁ దేవవాసములలోఁడ
ఎద్దానియంతరం బింపారు సత్క్రవిపటలిచే సద్గవీపటలిచేత
తే॥ గీ॥ సరుగోష్ఠంబుగాని యేయూరనైన, మత్తియుఁ బట్టణములనైన వఱల దిట్టి
"సాలు,, నాఁ జనుబద్దాని నాలకొలను, కొట్టుకోటామగట్టించెఁ కులుక మొసఁగ

సమస్యాపూర్తి.

శా॥ కుంచాలన్ గొలిపించి యిచ్చితినిగా గుగ్గిళ్లకై యల్వలన్
గంచాలం దిడఁబోకు మన్న మిపుడెక్కన్ బోరు సంసారి "సా
వంచాలం డిగి దప్పిగొన్న విరసుబ్బా! నీన్ను వేవేగ దె,,
(మ్మంగం చాలన్ బిగియించె గుంజలకు నమ్మా! బిందియన్ దేగదే?)॥ 62॥

సమస్యాపూర్తిః.

శ్లో॥ నహి సంతతిస్తు నరకార్ణవాపహా, త్వతిదుఃఖి మాతృపితరం నిరీక్ష్య సా
తనయా దదౌ స్వతనయం తతస్త్వహో! (అనుజో బభూవ తనుజో ఽపి యోషితః)

అవధాన మొనరింపఁ జేసినవారు.

సీ॥ తూములూరిమహాబ్ధిసోముండు విద్వద్విధేయుండు కోటయ ధీరుఁ డొకఁడు
పినపాటి వంశాబ్ధినిధుఁడు శ్రీవీరభద్రయకవిత్వరసప్రధానుఁ డొకఁడు
ఖాస్త్రసూద్యన్వయవారాశిచంద్రుఁడౌ శ్రీరామనామక సూరి యొకఁడు
తూములూర్యన్వయోద్యుండు శ్రీసూర్యనారాయణాభిధకవిగేయుఁ డొకఁడు
తే॥గీ॥ లక్ష్మీకాంత మొకండు సులక్షితుఁడయి, వఱలు నన్నము భొట్లసువంశజుండు
పేరుగుటియించి రవధాన మూనఁగఁ బిన, పాటిసాంబశివాభిఖ్య భవ్యుఁ డొకఁడు

అవధానాంతమున నితరులు చదివినపద్యములనుండి కొన్ని.

మ॥ తము సమ్మానముఁ జేయ శక్తియిసుమంతన్ లేదు మీశక్తి యి
త్థ మటంచున్ గ్రహియింపలేము నరనాథ ప్రార్థ్యులై యొప్పు కా
ర్యము చేయన్ సమకట్టినార మిట లోపాలోపముల్ దిద్దుమా
ర్గము మీదేయని వేఁడుకొందుము నమస్కారంబు గావించుచున్.

చంపకమాలిక.

తరతమభావమున్ భువిని దజ్ఞులు పండితు లెల్లవారు గొ
ప్పరవు కవిద్వయంబునకుఁ బండితులై యలరారుమీకు నీ
వఱకె గ్రహించినార లది బాగుగ లోకమువారు గూడ నె
ల్లరును గ్రహింపఁగా మనములన్ బొడగట్టినకోర్కె పేర్మి చే
కుఱఁగను వారికిన్ దమకుఁగూడను గమ్మలిఖించినాఁడఁ గొ
ప్పరమిట కేగుదేర దల వారికిఁ గార్యభరంబు పెండొకో?
............దీనికిని సాటిగఁ గొండొకఁ జెప్పబోవఁగా
నౌరకొనవచ్చునే! తొలుచటఁ నోయజమిత్రుని ముందు దీపము
ద్ధురమగునే? నేస్గుముందటను దోమను బోల్పఁగవచ్చునే? ధురం
ధరమయి యెల్లమానవులఁ దానయి పూతులఁ జేయు గోవు ముం
దర ఖరమున్ మహేశ్వరుని దాపున రాక్షసవర్గ మెందు నుం
తురె! యని ప్రేక్షకుల్ తమమదుల్ బయిపెట్టఁగ నొప్పనట్టి శ్రీ
తిరుపతివేంకటేశ్వరుల దివ్య కవిత్వ మహత్వ మిప్పు డా
దరమునఁ జూడఁగల్గె ఫలితంబుగ నయ్యెను జన్మ మిత్తఱిన్.

తూ॥ కోటయ్య

ఉత్పలమాలిక.

నీతులు పల్కవచ్చుఁ బరనింద లొనర్పఁగవచ్చు నిట్టు లా
సేతు హిమాచలంబును బ్రసిద్ధి వహించు నృపుల్ సెబా సనన్
భీతులు త్రోవఁబట్టి తల వెనక్కుఁ ద్రిప్పుచు జాఱుచుండఁగన్
జాతవిరోధులే పలుకు సాగక యొక్కెడ మూల్గుచుండఁగన్

సుగాత్రులూ విప్పి పొత్తమువడి మూర్ఖులు కొందఱు తారుమారుగా
ఖ్యాతిఁ దలిర్ప పండితులయూరె! భళీ; యనుపురా! యన...,"

తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రి చందవోలు.

సీ॥ చక్రశంఖాది లాంఛన విరాజితుఁడైన విష్ణుఁడె యీ కాశి కృష్ణుఁడంచు
కవితాసరస్వతి ఘనత నాడించు గీష్పతి దివాకర్లతిరుపతి యటంచు
సకలపవిత్రపురదైవతకులభిమాగస్త్యుఁడౌ నీశుఁడే యీ వెంకటేశుఁడంచు
ప్రజలు మాన భేదము లేక గనుఁగొన్న మూఁడుమూర్తులను నొక్కమూర్తి యంచు
గీ॥ మానవోత్తము లేమహామహుల నెన్న, వలుకుచుండెద రాకవిబ్రహ్మలను మ
దీయ హృత్పద్మమున నిలుపించుచుంటి, నెలమిఁ దిరుపతివెంకటకృష్ణకవుల.

ఇట్లు విధేయుఁడు, వెందుకూరి సోమనాథశాస్త్రి.

సీ॥ శేషాద్రి గాక యశేషదేశీయుల నిత్యోత్సవములచే నెగడినారు
వడ్డికాసులు గాక యడ్డులేక జనాళి యర్థకాసుల సంగ్రహించినారు
నగభూమపదభోగవసతి గాక యభూమపదభోగవంతులై పరఁగినారు
ఈశ్వరబిరుదు గ్రహించుట గాక కవీశ్వరబిరుదు గ్రహించినారు
గీ॥ కొండపైకి మాత్రమే మహిమ నుబ్బినమాట, గాక యొండుల నానందఘనులు నైరి
యిన్న దాతిరుపతివెంకటేశు నెంచి, యిలను నీతిరుపతి వేంకటేశకవులు.

చ॥ సుగుణతరళీల నీసభను జూచ్చిన బుద్ధిమదగ్రకోటికిన్
సరసశతావధానుల కెసంగు సభాపతికిన్ సభాస్థలిన్
తిరమగు కల్పజాతికిని ద్రష్టకు పిన్నపాటివారికిన్
నిరతసుఖంబు లిచ్చుతను నీశ్వరుఁ డంచిత శ్రోతృసంఘనాళికిన్.

ముదుకుట్ల, వెంకటకృష్ణశాస్త్రి, శతావధాని.

శ్లో॥ ఉద్ధవ్యస్తు శతాత్పవేచ కవలో జల్పస్తు నిస్సంకటం
సోత్సాహా తరుణిత్వాద్విశాస్త్రవిషయే సతతల్పనా చాతురీ

ధీమత్పణ్డితమణ్డలీహృదయసంతోషప్రదా సద్గుణా
నైవాన్యం సముపైతి కిన్తు భవతో జిహ్వాం విహాయ క్షణం

వేమూరి, శివస్వామిశాస్త్రి.

సీ॥ మీధారణాశక్తి మితిలేనిదనుటకు డంబౌ శతావధానంబె సాక్షి
సాహిత్యసామ్రాజ్యచక్రేశు లనుటకుఁ దమరుకూర్చిన పుస్తకములె సాక్షి
కాకవీశ్వరమత్తకరిహరు లనుటకుఁ గోత్రపుంగవుల నేకుటయె సాక్షి
అఖిలరాజన్యపూజ్యత నొంది రనుటకు బిరుదులున్నవి వేనవేలు సాక్షి
గీ॥ ఎలమి మిముఁ బోలు సుకవీశ్వరులు ధరిత్రిఁ గలుగ రనుటకు మాఱువల్కమియె సాక్షి
విమలమతులార! తిర్పతివేంకటేశ, సుకవిమణులార! బహుతరాసుకవులార ॥3॥

గూడ, కృష్ణయ్య, పెరవలి.

గుంటూరుకాలేజీశతావధానము.

చ॥ ఎఱుఁగడు పిల్లకాయ యెటులే నొనరించు శతావధానముల్
సరసులు మీర లెల్లరును సభ్యులు పేర్మి ననుగ్రహింపుఁడా
దరమునఁ దప్పులన్ విడిచి తద్దయు నొప్పులు చూచి మెచ్చుఁడీ
తిరుపతి వేంకటేశ కవిధీరుల శిష్యుని వృద్ధికామునిన్॥ (వెం॥శా॥)

☞ అవధానపద్యములన్నియు వదలఁబడినవి.

....

శా॥ నీకున్ శ్రీయును ధీయుఁ గల్గుత మఱి నీ కంఠసారస్యము
స్తోకంబై యలరారుఁగావుత నినుం దూలింపఁగా లేరు దు
ర్థీకుల్ గ్రామ్యశతావధాను లిఁక వ్యర్థీభావనుం గన్రమా
కేకాకారయశంబు గైకొనఁగదోయీ! ఛాత్రచూడామణీ. ॥3॥

మ॥ కుతుకంబొప్ప సరస్వతిం గొలిచి నేఁ గొంతార్జనం జేసితి
న్మతిమన్ముఖ్యుని బ్రహ్మఁ గొల్చి మఱికొంత న్నేర్చితిన్ విద్దె ని
చ్చలి నీకు న్నఱిఁ గొంతమందికి యశశ్శ్రీ నిల్పితే వో జగ
న్నుతనామా! శివరామ! నీకు నొనరింతున్ దీవనల్ హెచ్చుగన్. ॥4॥

మ॥ ఎదిరిం దమ్ము నెఱుంగకే యెవరొ మహాత్రుం తేని నిందించునా
యదన న్వచ్చితి వద్దు చొచ్చితివి ని న్నెవ్వారు లక్షింపనై
రది లోకం బెటులో యెఱింగె నథ గణ్యత్వంబు నీ కిచ్చి ర
య్యా? దేసల్ నండె భవద్యశంబు శివరామా! ఛాత్రచూడామణీ!॥ 5॥

సీ॥ నీతండ్రి వేదవిద్యాతత్పరుం డిటు నున్నచో నెట్లు నిన్నెంతు మనుకొఁ
నీతల్లి లోకవిఖ్యాతదివ్యచరిత్రి యంది గన్నఁదా నెంత ముదముగనును
నీయన్న విద్యావినీతితత్పరుఁ డిట నిపుడున్న నెంతటిమెలమి గనును
నీతమ్ముఁడవధాననిపుణుఁ డీకృతి గన్న నెంతయామోదమ్ము నెనయు నొకొఁ
గీ॥ ఇది మాహాత్మ్యంభవంబు సీయెల్లబంధు; వులును బొందెడిమోదమ్ముగలిసియొకఁ
నన్ను నేపొంపెభరమునఘనంబుమాయు, టెట్లు శివరామ! చెప్పుమా యూ! కుమార!

మ॥ కలవిద్దెం బలుమంది కిచ్చితిని వీఁకం గొంద ఱిట్టట్టులో
యెలమిం గూర్చిరి పంగనామ మిడి యెట్లేఁ గొంద ఱానందముం
గొలుపం బూనిరి నీకతమ్మునఁ దగ్గుంగాక యామెగ్గుఁ ద
గ్గులు; వేవే శివరామశాస్త్రి! మది పొంగుంగాక నాకుద్ధతిన్. 7.

శా॥ "సంతానం బది లేదు నా"కను మనశ్శల్యంబు నీవైదుషీ
కాంతుల్ ద్రోచెఁగదోయి! తండ్రి! నిను వాక్కాంతుండుఁ దద్భార్యయున్
స్వాంతం బుంచి యనుగ్రహించి బహుధా సంతుష్టునిం జేయుచున్
మంటు ల్గ్రాత సమస్తలోకమును సమ్మానించుఁగాత న్నినున్ ॥8॥

చ॥ "అఱువదియేడు లాయు,,వని యందురుగా కలిలోన, నల్వ దీ
వఱకె గతించె నిప్పటికి వ్యాఘ్రము మనన్ జర నోరువిప్పి మ
మ్మరయుచునుండె మాభరము నంతయు నీతలఁదాల్చి చేయు మే
ర్పఱచినత్రోవ నోయి శివరామకవీ! బహుళావధానముల్ ॥ 9॥

క॥ "య,,న్ననుచుఁగొందఱనఁగా,"బ,,న్ననుచుంగొందఱనఁగ బాలుఁడవయ్యున్
నిస్సీమ యశముగొంటి మ' హాస్సాగర! వృద్ధినందుమా! శివరామా!॥ 10॥

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి, శతావధాని.

మ॥ జగతీనాథులు పెక్కుఁ మంది ముదితస్వాంతంబునం గానఁగ లం
పఁగ సాంగంబు సలక్షణంబుగ శగద్వావింశతిం బేర్మి హె

ప్పంగఁ గూడ యేలిన యావధానకవితాసామ్రాజ్యభారంబు మో
యంగఁ బూనంగదవయ్య తండ్రి! శివరామయ్యా! చిరంజీవివై. ॥1॥

మ. శిష్యులే తెంచిన రాపడంచుచు ధరిత్రీనాథు లర్పించు స
న్మానపదవ్ గైకొనుచుం బ్రమత్తుఁడవు గా కుద్యన్న వేందుండవై
ప్రకటంబగు త్రోవఁబోక కవితావీరుండవై వర్ణనీ
యపరాక్రాంతి వహింపుమయ్య శివరామయ్యా! చిరంజీవివై ॥2॥

శా. బాల్యోద్రేకము హెచ్చి నేదిర్పతిని కొప్రంపుంగవిం గ్రంథసా
కల్యంబుం బొనరింతొ లేదొ యని నీకై కొంకు నస్మన్మన
శ్శల్యం బిప్పటి కూడఁదీసితివి వత్సా! సత్సభాశోభివై
కల్యాణంబులఁ బొందుమయ్య! యికవీఁకన్ శిష్యచూడామణీ. ॥3॥

మ॥ అవనీదేవులు నిన్ను మానకవితావ్యాపారవారాశిసం
భవపీయూషరసాభిలిప్తలలితవ్యాహారసీహారులై
యవలోకింప శతావధానమున మాకానందముం గూర్చి గా
రవము న్దెల్పితివయ్య మా ఋణము దీర్చన్ శిష్యచూడామణీ. ॥4॥

శా॥ స్వర్ణశ్రీలావతులెల్ల రద్భుతపదవ్యాహార మేహార మూ
ర్ధన్యప్రహ్లాసుధీగురూత్తమునిహాహా పూర్తిఁ గీర్తింపఁగా
సత్నాటంబునఁ గోరిమాదరికి భక్తిన్ శిష్య నే జేరఁగా
వర్ణం జేసితి వస్మదీయగురువిద్యావంశచూడామణీ. ॥5॥

దివాకర్ల, తిరుపతిశాస్త్రి, శతావధాని.

సీ. శతవధానవిధానసందర్భములనెల్ల నేర్చి దిక్కులఁ గీర్తిఁ దార్చినావు
అవధానముఁ బెట్టినట్టి చిక్కులనెల్ల నేర్చి నీసరి నీవ తీర్చినావు
సభమూ ద్రుంగఁగ వ్రాయు నదిమివాసలకష్టమార్చి గీతిని నారిఁ జేర్చినావు
పున్నామనరకంబు పోవునా? యనుచింత దీర్చి యాజ్ఞకుఁ దుష్టిఁ గూర్చినావు

గీ. మేలు, శివరామశాస్త్రి! నీ నెమ్మి గురుని, కనుపమయశంబు ఘటియించునట్టి నిన్నుఁ
జేరి, గురువులతోఁ గుస్తీలాడ రెవ్వరు, గురుయశంబుల నార్జించికొనఁగవలయు.

కాశీకృష్ణః, శతావధాని.

... ...



క॥ మాకును మాశిష్యులకు న, నేకులు ప్రాజ్ఞు లిటు లెల్లయెడఁ జేసెడియ
స్తోకపుగౌరవముల కల, లౌకిను లెంతేని జింతలన్ జివికి వెసన్. ౧౬౯

గీ॥ యుత్సహ మెంతేని యొనరించియుం డ"విశద,,వాఖ్యఁదగుపత్త్రిలో సభ నఘటించి
రాసభావిశేషంబుల నరసి తీర,వ ఱయు నంతియె యంబరీ నీ వరయ లేదె.

గీ॥ వాని"కలవాటులేనియాహాసనములు"కొప్పరపుసోదరు లొనరింపనొప్పికొనరు
పాపమేమి సేతురు వారిఁ బట్టికొనిన, గ్రహములనుబట్టి మిక్కిలి కష్టపడిరి.

క॥ "తాటికెగఁ బ్రాఁకఁగఁబూనిన,చోటన్ మఱియెంత దనుకఁ'జూచో" యనుచున్
మాటికి నెగఁద్రోయుదు,, రను,మాట కుదాహరణముగ శ్రమంబడి రొప్పెన్.

గీ॥ కొప్పరం బవధానంబు కొలఁకుఁబూని, *వశము గాకపడెడిభంగపాటులెల్ల
చూచి యిసిబోల్పఁదొడఁగిరిమంత్రబలము, చాలఁగలమాటలౌకికాచారపరులు.

మ॥ అవధానం బెటు చెడ్డ నేమి, "బళి, మే, లాహా, జగమ్మందు లే
రవధానుల్ మఱి యొక్కరిట్టి రని యాహాకారముల్ వ్రాసి తా
నెవఁడో పత్త్రిక కంప దానిఁ గని "యిట్లే నిక్క మంచున్ జగం
బవలోకించు మనమ్మునందు నిజ మేలా తేలు నప్పట్టునన్. ౧౭౪

ఉ॥ $"బాగుగ నుండెఁ గొప్పరపువారి" దటంచు లిఖించునప్పుడున్
డాఁగిగొ గిల్కు రెండవచో హుటాహుటి వ్రాఁతలు డాఁగనేలనో యే
పాఁగుడొ నెల్లఁ బెట్టునెడ వ్రాయనకాఁ డటు సేయఁ గాక "మేల్ ని
బాగుని భళాని భళా" యనెడిపట్టున డాఁగుట కర్థమే మగున్. ౧౭౫

---

* ఈభంగపాటులనుగూర్చి పూర్వరంగము 108, 109, 110, 111, 112, పుటలుచూ.

$(1911 సం॥ రం 13వ అక్టోబరు తేదీ, ఆంధ్రకేసరి పత్త్రికనుండి.)

(గుంటూరి శతావధానము.)

...సభ అసమానవైభవంబుతో జరుపబడినది. 51 పృచ్ఛకులకు నిరాఘాటముగా జరుపబడినది. అవధానపుపద్యములైనను ప్రబంధపద్యములను మించియున్నవి యిందియంతయు జూచినతోడ ప్రతిపక్షులకు నోరెత్తుటకున యినను సందుదొరికినది కాదు అంత సభానంతరమున ప్రతికక్షివారిచే కూడ మెప్పువడసిరని వ్రాయుట

క॥ కలనిజమెల్ల నిటులె యీ, కలహమ్ము న్గనఁ దెలిసికొనినఁ గాక తెలియదే
వలుగో పేర్మార్చి యెదో. గిలికెడి నిజ మెట్లు తెలియుఁ గృతబుద్ధులకున్.
ఉ॥ ఇయ్యెడ భిన్నభిన్నతను వేటికి నెత్తిరొ? ప్రత్తిపాటి కా
మయ్యయు, రామకృష్ణులును, నందఱు దాఁటెడి కాళ్లనూరినా

కు గడుసంతసిల్లుచున్నారము యిదివరకీగ్రామంబున జరిగిన సభలలో నేదియు నింత జయప్రదముగా జరిగి యుండలేదు,

ఇట్లు, యథార్థవాది.

(ఆన 1911 వ సం॥ అక్టోబరు 4 వ తేది ఆంధ్రపత్రిక నుండి.)

గుంటూరు సమాచారము.

గతనెల 18 వ తేదీని గుంటూరుతాలూకా "విశదల" గ్రామమున కొప్పరపు సోదరకవిశ్రేష్ఠుఁడగు బ్రహ్మశ్రీ వెంకటసుబ్బరాయ శర్మ కవిగారిచే శతావధానము జరపింపఁబడినది. నాటిసభకు బ్రహ్మశ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగా రగ్రాసనాధిపత్యము వహించిరి. నాటి శతావధానమునకు గుంటూరు నుంచి యుద్యోగస్థులు, విద్యార్థులు, న్యాయవాదులు, పండితులు, కవులు సుమారు. 150 మంది వచ్చియుండిరి. వారికందఱికి పిండివంటలతో సహభోజన సదుపాయములు జేయబడినవి. వీరిధారణాశక్తియును, సమయోచిత యుక్తి శక్తులును, కవితాపటుత్వమును' మేధాశక్తియును, శ్లాఘనీయములు. సభానంతరము కొందఱు పండితులు, కవులు తమయుత్సాహములను దెలుపుచు గొన్ని పద్యములను జదివిరి.

ఒక పృచ్ఛకుఁడు.

☞ ఇట్టివ్రాఁతలు పెక్కులు, లోపల నిజమెఱిఁగియుఁ గప్పిపుచ్చి శ్లాఘాభిమానమును వెల్లడించునీవ్రాఁతలోఁగూడఁ జక్కఁగఁ బరికించువారికి "విశదల"లో నవధానముకన్న భోజనమే కొండొకమెఱు గనుతత్త్వార్థము దొరకకపోదు. అది యటులుండె, ఈరసాభాసావధానము మాయవధానముకన్న వేయిరెట్లధికముగ నున్నదని వ్రాసిన యతనివ్రాఁతను పూర్వరంగము 46 వ పుటలోఁ జూడఁగోరెదము.

రయ్యయుఁ జట్టిసింగయయు నట్టిరె నాఁ డగుపోన్నిపోత లీ
యయ్యలు పూర్వజన్మమున యంశ దోకరే యని తోఁచు నంబికా. ౧౭౭

క. అవధానంబా రీతిగఁ, జపుటంబడు నిట్టులట్లు నమయుడు శాఖా
యువతిమనోహరులు తమ, ప్రతివేకము నెల్లఁ దెలుపఁ జొచ్చిరి వెలువన్.

ఉ. వెంకటరామకృష్ణులను వీరికిఁ దోడుగఁ దెచ్చి తిర్పతిన్
వెంకన నూడఁ బుత్తు మిది వీ లని కొందఱు వారికోసమై
శంకలు గొట్టికొంచుఁ జని సాగను గన్గొని "ఫీ" యటంచు ని
ష్ఠంకుల నింకెనట్లు జను లెంచఁగ నింటిమిన్నుమిత్తి శాంకరీ. ౧౭౯

చ. "మునికిన బోసిన క్రమయిఁ గొండొక తాటిఫలమ్ము పడ్డ" దన
య్యనఘున రామకృష్ణు లిది యారని యుండవలెన్ దెగించి యి
ష్పని పయిఁ బెట్టికొన్నఁ బిమసాండతి బైటికి రాదె మారసం
జనులు సమీపగుల్ బలె స్వశక్తిమహత్త్వ మెఱింగి నవ్వరే. ౧౮౦

తే.గీ. "ఎడమచేయి చూఁబట్టి చేయి చూ" నటన్న, సాహితయొవీరి కవధాన చర్యవట్లి
తకుఁ సామగ్రిలోన భేదాబుబోలెఁ, దెనఁగుఁ గొప్పంబునకు రామకృష్ణులకును,

ఉ. వచ్చిన రాకయున్నఁ దను వాకుఁ లఁ, దోడుగ నంపుచేనియున్
మెచ్చు ఘటించుఁగాని యనుచు మాటలు మాటలు "శృంగభంగముల్"
వచ్చిక మోఁపులుంబలె నై సంపిరి సాహసులై రామకృష్ణులే
మిచ్చఁ దలంచిరో? నిజ మెరుఁ బయ లౌ నని తా రెఱుంగమిన్. ౧౮౨

ఉ. వెంకటరామకృష్ణుల వివేకవిశాలపు 'శృంగభంగమున్'
జంకల నూని జన్మదినసన్మననే యనధీన తాప్తి ని
ష్టింతుయు గొన్ 'శతఘ్ని'న్, బఠియించుచుఁ గొప్పువారి బందుగుల్
పంకపుఁదోపలంబటి స్వపద్ధతి వెళ్లఁగఁ బెట్టి రంతటన్. ౧౮౩

తే.గీ. బందుగులటన్న దగ్గఱివారు గారు, ఏకశాఖీయులని యొ నీవెఱుఁగుమంబ?
వారు లోలోనఁ గొప్పంపువారినత్తు, నెఱుఁగ రనుకొను మెఱిఁగియు నిట్లు లైరి

తే.గీ. ఒకరొ యిద్దరొ తక్కిన నీరసాగులందు, గొప్పరపు ధారయన నొప్పుకొన నివారె
కాని యాసన చర్యాభిమాన హీన, మాన సాంతము లై మేను మఱచిచెడిరి. ౧౮౪

సీ॥ "పండితంమ్మన్యు" డంచుఁ బండితిట్టులు తిట్టి మెచ్చాఁడు తన హైన్యమెఱుక పఱచె,
"సత్యవాది" యటన్న చాటు పేరున లేనిపోనివాదుల నేఁడు పూని వ్రాసె,
అతని కెక్కుడుగ 'యథార్థవాది' యభిధానమున నెవ్వఁడు లిఖించెన నృతములను,
వంటబ్రాహ్మణుని యుత్సవమ్మున కేవాఁడు తన యశ్వము నొసంగి ఘనతఁ జెఱిచి

తే॥గీ॥ కొనియె నీసల్పురను మఱికొంతమంది, దక్కు మాయందు ద్వేషంబు దగులు జనులు
లే రట నియోగులందు నివ్వారికతన, వృథగ నెందఱికో చెడ్డపేరు వచ్చె. ౧౮౮

మ॥ జననీని కొప్రపువారి వక్షమది నీచంబో ఘనంబో? కనుం
గొనుమీ నిపుడటు నియోగి నశ్వముపయిన్ గూర్చుండఁగాఁ బెట్టి యూ
రున నేగించిరి వాద్యఘోషములతోఁ గ్రొంగ్రొత్త దీపాలతో
"ననయుల్ వీరికి బుద్ధి లే" దని పురంబా బాలముల్ గోలగాన్. ౧౮౮

మ॥ శివరాముం డవధానమున్ సలిపి వానిన్ బేర్చుడున్ వానిగా
రవ మొప్పన్ ఘను లట్లు చేసి రని యోర్వన్ లేక కొప్రపంబు దా
నవధాన మ్మిటు చేయఁ జాల దెటు లట్లో నుత్సవం బంచుఁ గుం
దు వెలార్చన్ దమపాచకాధముని నెందుం దిప్పి రప్పట్టునన్. ౧౮౯

తే॥గీ॥ దీనిచేతనె సకలంబు తెలిపినట్టి, దయ్యెఁ బ్రాజ్ఞుల కిఁక నన్య మనవసరము
ఐన నాయా యుసందర్భముంతో యింతో, తెల్పకున్న దూరగులకుఁ దెలియు టెట్లు

చ॥ "విశదల"లో వధాన మది వెల్తిగఁ దోఁచినమీఁదఁ గూడ నీ
ర్ష్వశయము దక్కు గుంటురుపురిన్ సభఁ బెట్టి చెడంగఁ జూచి "దు
ర్దశులకు నుత్సవం బనినఁ దప్పగ నుండు" నటంచు నెంచి యీ
పశుకృతి కిచ్చఁ జేసి నగుఁబాటుల పాలయి రంబ నైలౌకికుల్. ౧౯౧

మ॥ అభిమానంబన కర్తపూస్థితని యోగస్వర్గే సరాధీన నుం
చు భయం బించుక లేక చెప్పఁ దగు నెచ్చో వారలర్థాన్నికై
శుభదూరంబు నసత్యమున్ శుభద మంచు న్నమ్మి భాషింతు రే
రభసప్రక్రియ కేని సిద్ధపడి యారంభింత్రు దుర్వ్యాహృతుల్. ౧౯౨

క॥ కుకవిశ్వముపై నెక్కిన, నికవుసంతోన మందునిపుణులు కవులం
దెక్కువ తక్కువ లరయుదు, రొక్కొక్కనిఁ జవిన నవ్వరొక్కొకని విబుధుల్.

క॥ ఇదియిటులుండఁగ రాజీ, కుదిరింపఁగఁ బ్రతమది యొకొంచు మునుపె యా
సదమతులు వ్రాసియుంచిరి, కడపటి తచ్చరితమ్ము వినికి గావింతు మిఁకన్.

క॥ ఇరువదినాలుగు దినములు, పరిపరి యోజించి తుదకుఁ బత్రిక మా కి
చ్చిరి తెచ్చి* గౌరవస్థులు, మఱిమూఁగురు; దానిఁ గాంచి ముదమును మోదవన్.

ఉ॥ అంతకుమున్నె "పత్రికటులా గతమా," నని నిన్నె నాఁడె వా
క్కాంత యనుగ్రహమ్మున నొకానొక కల్పన దోఁపఁగా,, యశః
కాంత వివాహముం,, గుఱిచి కట్టియ యుంచిన పద్యసప్తకం
బెంతయుఁ బేర్మి వారు విని హెచ్చిన మోదము గాంచి రయ్యెడన్. ౧౼౬

---

*(1911 సం, అక్టోబరు 20, తేదీ కృష్ణాపత్రికనుండి.)

బ్రహ్మశ్రీ తిరుపతివెంకట కవీశ్వరుల సముఖమునకు. ఈదిగువ సంతకము చేసిన వారు నమస్కరించి వ్రాయువిజ్ఞాపన:—

ఈపురమున నీమధ్య శతావధాన సభ జరిగినది మొదలు దమకును గొప్పరపు సోదర కవులకును వైషమ్యము లేర్పడి ఉత్తర ప్రత్యుత్తరములు నడచినవి. మాగ్రామములో తమ తమ మధ్యవైషమ్యము లేర్పడుట మాకు మిక్కిలి శోచనీయముగానున్నది. తమరును కొప్పరపు కవీశ్వరులును మాకు గౌరవార్హులేయగుట మాగ్రామమునుండి వారలను మిమ్ములను సఖ్యపరచి పంపుట మాకు యుక్తమనియు గౌరవమనియు దోచుచున్నది. కావున మాయుద్దేశ్యమును మీరును అంగీకరించి మీ రీసభ మొదలింతవరకు నొండొరులంగూర్చి వచించినవియు లిఖించినవియు మరల్చుకొనుచు నొకరినొకరు లిఖితరూపముగ తెల్పుకొని యెప్పటి స్నేహభావ మవలంబించిన మేము మిక్కిలి సంతసించెదము. మా విజ్ఞాపన నాదరించి మీ వైషమ్యకారణములను మరచి మాకు సంతసము గూర్పుదురని నమ్ముచున్నాము.

గుంటూరు. }
4—9—11 }

చిత్తగించవలెను.
ఇట్లు తమ విధేయులు.

యేకా రామయ్య, జి. రామనాథయ్య. వంకిపురం కృష్ణమాచార్యులు. న్యాపతి హనుమంతరావు. కొండ వెంకటప్పయ్య.

యశః కన్యకాపరిణయము.

సీ॥ తారతమ్య మెఱింగి తరలి వచ్చెడియూరు కొప్పరంబం చెఱుంగుదురు మీరు
తప్పెటల్ మ్రోగంగఁ దరలి వచ్చెడియూరుకొప్పరంబం చెఱుంగుదురు మీరు
తరుణతాభరముపైఁ దరలి వచ్చెడియూరు కొప్పరంబం చెఱుంగుదురు మీరు
తగుబాంధవులతోడఁ దరలివచ్చెడియూరు కొప్పరంబం చెఱుంగుదురు మీరు
తే॥ గీ॥ తిరుపతియొకకన్యకాదాత తెరువు వదలి, వచ్చుచోనింతయాతిథ్యమిచ్చు రాక
యున్నచో నప్పుడే పెండ్లి సున్నయయ్యె, నొకరు వారింపనేటికో యోగ్యులార. 1


సీ॥ కలదొక్క కూఁతురు కవిగారి: పెండిలికాకమున్నె వడుగు గాక మున్నె మాడు
నాంధ్రగీర్వాణభాషాంగనాతిలకము ల్లిరువు రక్కన్నియ నెత్తి పెంచి
రీడేఱె నెందఱో యాకన్నెఁ బెండ్లాడఁగా నెంచి యత్నించి కడకు దీని
చే నీసడింపుల నూనిపోయిరి తల నరయంగఁ దఱియయ్యెఁ బరిణయంబు.
తే॥ గీ॥ లేకయే పోయె ననుకొనుపాక మెఱిఁగి, కొప్పరపువారు తరలి రాఁగోరి రంత
సంతసించితి మంతనే జాఱఁదొడఁగి, రూరకుంటిమి తప్పేమి యోగ్యులార. 2

సీ॥ 'తల నరసిన నాతిఁ గలయుట కామశాస్త్ర విరోధ'మని మదిఁ దలఁచిరొకొ?
'ఉభయభాషలు నేర్చు నువిదఁ బెండ్లాడఁగాఁ దగ'మంచులోలోనఁ దలఁకిరొక్కొ
'పెక్కుమాటలు నేర్చు పెంకెపిల్లను గొన్న మాటదక్క' దటంచు మానిరొక్కొ
'ఎందఱో జంకిన యెమ్మెలాఁడిని గొన్నఁ బరువు దక్క'టంచుఁ బఱచిరొక్కొ
తే॥ గీ॥ 'కట్నమే చాల' దనుకొని కనలిరొక్కొ, వారు గోరినదిచ్చు మానేరమేమి
ఎట్టులో పెండ్లిపొసఁగించితిమెలమిపైన. దస్యమునఁ బండితులఁ దన్పఁ దలఁపుఁడయ్య. 3

సీ॥ వియ్యమ్మునకు వారె విందుల నంపింపఁ దుల లే దనుచు ముందె పలికినాము
"కాదుకూడ,,దటంచుఁ గాల్చెకల్పు కరాగ "మంచిదే"యనిసమ్మతించినాము
ఒకమీసమే కట్నమోలిపైఁ గోరఁ దక్కిన మీసమునుగూడ నునిచినాము
కన్యావరణదాఁకఁ గార్యంబొనర్చితి. మంతలో సుముహూర్త మగున టంచు
గీ॥ దలఁచుచుండఁ బురోహితుల్ దగినవారు, కావలసి వచ్చి రంతటఁగాలివాన
వచ్చి కథయాఁగె నింతలి పొచ్చె మెఱిఁగి;యేల నెపపెట్టెదరు మమ్మహీసులార. 4

సీ॥ "ఎంత మీసమ్మైన నివి వెండ్రుకలె,,యంచు నీసడించిన రోసమేమి మాకు
"వైదికకన్యక వలదు వైకొను,,టంచు నీసడించిన రోసమేమి మాకు

"శాస్త్రంబు చదివిన సతియేల మా కంచు నీసడించిన రోసమేమి మాకు
"పెచ్చువంగడపు మీయింతి మా కేల,,యం చీసడించిన రోసమేమి మాకు
గీ॥ మొదటఁగోరితి పిమ్మటఁ జరుపు సంద, లెతిఁగిరొ? యేమొ వెనుదీసి రెండుకేసి
సమ్మతించితి మింక మీర్నెమ్మిగూర్పఁ; బూనుటది పునరుక్త మోజ్ఞానులార 5
సీ॥ రుద్రాక్షపూస లఱుతఁ దాల్పు వారికి బంగారు వారి కేబాంధవంబు?
వెలిబూది దాల్పువారలకుఁ దిర్మణి తిరుచూర్ణాలవారి కేచుట్టఱికము?
"ఇత్యర్థలితిభావ,, లేవేళఁ బల్కువారలకుఁ దెల్గులతోడ రాజియేల?
గురుపాదసేవఁ జేకొనినవిద్దియకు బాజారు విద్దియతోడ సఖ్య మేల?
గీ॥ ఏడ 'తిరుపతి, 'కొప్పరం, బేడ? నహహ, ఆహవమె కాని మఱి వివాహంబె కాని
స్నేహమే కాని మాకెల్లచెల్లుఁ జెప్పుఁడు, సరసులార, గుంటూరు వాస్తవ్యులార 6
సీ॥ గోదావరీనదీ కూలమున్నవారికిఁ గొండవీటి కూపమ్ముతో నేర మేల?
ఆమ్రాదితరుజాల మలరుతోఁటలకు గోఁగాకుభూములమీఁదఁ గాఁక యేల?
ఎచటఁజూచిన నిప్పులే వొల్చుపొలముల కేలయ్య? జొన్న పొలాల చెలిమి
తిరుపతివేంకటేశ్వరున కంకాలమ్మ జాతరమీఁద విశ్వాస మేమి?
గీ॥ ఇంతకును గాల్రదవ్వున దెవ్వరో మొఱుంగుదురు మీ; రలెవరిస్వరూపమెట్టి
దో యెఱుంగుదు రరక యేగోవిధమున, మమ్ము నెపపెట్ట నేల? మోమాన్యులార.7



చ॥ పదపడి కొన్ని పద్దెములు పత్రికలోఁ *బ్రకటించి సంశయా
స్పదులగు లోకులం దనిపి ప్రాజ్ఞుల సంధికిఁ గొల్పు యోగ్యులన్

(*1911 సం, అక్టోబరు 20, 28 తేదీ కృష్ణాపత్రికనుండి.)

పైసంతకము లొనర్చినవారికి నమస్కార పూర్వకముగా మాయొనర్చుకొను వినయపూర్వక పద్యమయ విజ్ఞాపనము:—

ఆర్యులారా! 4-9-11 తేదీగల తమ పత్రిక 28-9-11 వ తేదీ సాయంకాలము సుమారు 5½ గంటలవేళ మ॥ రా॥ రా॥ కొండ వెంకటప్పయ్య పంతులుగారు బి. ఏ; బి. ఎల్; గొల్లపూడి రామనాధయ్యగారు బి. ఏ; బి. యల్; గోవిందరాజు శ్రీనివాసరావు పంతులుగారు బి. ఏ; బి యల్; అను నీపెద్దమనుష్యులవలన మాకు నందియుపాహారానందము సమర్పినది. దానిపైఁ గొన్ని పద్యములు భగవతితోఁ పింపఁగా సయ్యవి యన్నియును దమసన్నిధి కంపికొన దలఁచితిమి గాని

ముదమున మించి యచ్చటనె మోదమెలర్పఁ గవిత్వగోష్ఠి పెం
పొదవఁగనుంటి మావయికథోదయముఁ౯ వినుమంబ పేర్మిమై. ౧౯౭

(అప్పుడుప్రకటితమైనపద్యములు)

సీ॥ అనవసరమ్ముగా నాసనమ్మును గోరి యవధానవిఘ్నమ్ము నాచరింప
"మది యయుక్తం" బటంచు నగ్రాసనాధిపుఁడనిన పిమ్మటఁగూడఁ బెనఁగఁబోము
పెనఁగియుఁ దుదకది గొనలేక సభవీడి యవలి కేగి యసూయనందఁబోము
అందియు నాటకాభ్యంతరమ్మున నుండు నప్పుడు పద్యమ్ము లంపఁ బోము.
గీ॥ ఎఱుఁగకే మీసములఁబట్టి యెట్లొ ప్రేలఁ, బడము దుందుడుకందము పలికినట్టి
పలుకుమూఁడులోకమ్ములనిలిపికొనఁగఁ, జాలుదుము పండితులయొద్ద సరసులార 1
సీ॥ ఒకని పెండిలిలో మఱొకఁడు డావల్లకీ నిఱుక నుంకించు టెంతేనిఁదప్పు
ఎఱుఁగక యత్నించిరే యంద మాపైనిఁ దెలిసియుఁ బెనఁగు టెంతేనిఁ దప్పు
అధ్యక్షుఁ "డిది కూడ"దంచుఁ జెప్పినమీఁద నేని యాగమి మటెంతేనిఁ దప్పు
అక్షరతత్త్వంబు నరయ కాపై భీతి దీఱి కాల్ద్రవ్వు టెంతేనిఁ దప్పు
తే॥గీ॥ "మీసముల"పద్యతాత్పర్యవాసన యిసుమంత తెలియక ప్రేలుడు టెంతయేని
దప్పు "తప్పని" నేఁ జెప్పటొప్పుగాదు, పండితులచేతఁ జెప్పింపవలయుఁ జుండు 2
సీ॥ తిరుపతి వేంకటేశ్వరులకుఁ గవయును గొప్పరంబునవారి గొప్పఁదనము
ఆంధ్రగీర్వాణభాషావరత్వము గ్రామ్యభాషావధూటీప్రభావగరిమ
ననియమాశుకవిత్వమునఁగల్గు లోపం బనియమాశుకవననిర్దిద్రమహిమ
అవ్యాజరచనావహాస్యత్వమును బూర్వసంచితపఠనప్రశస్తతయును॥
గీ॥ సభ యొనర్చినపైఁగదా! సహృదయహ్రాద;యావగతమగుఁ, గాల్ద్రవ్వుటలఁతి
వారు, సేయఁదగు కార్యమా! యెంత చేవయేని, నుండియే తీరవలెఁ జుండిరోగ్యులార!

గ్రంథవిస్తరభీతియును విలువగలతమకాలమునకు లేనిపోని పని గల్పించినవారమగుదుమేమో యను సందియమును వెనుకంజ వేయించుటచే నందలిదశాంశమును మాత్రముఁ బంపికొనుచున్నారము. వ్రాసి పంపినచోఁ దమకుమాత్రమే యిందలి మంచిచెడ్డలు బోధపడును గాని యావదాంధ్రలోకమునకును బోధపడవని పత్రికాముఖమునఁ బ్రకటించికొంటిమి. ఇందుఁగలతప్పులను మన్నింప వేఁడుకొనుచున్నారము. (తిరుపతివేంకటేశ్వరులు)

సీ॥ ఊరూర నారేగు నుత్తరప్రత్యుత్తరముల కేలాగు నాశము ఘటిల్లు.
నొప్పు తప్పగఁ దప్పు నొప్పుగాలిఖియించు "సత్యవాదుల" వ్రాఁత సష్టుయు టెట్లు
ఇహపరమ్ము లెఱుంగకే ప్రవర్తించు "యథార్థవాదుల" థార్ష్ట్యమడఁగు టెట్లు
తిరుపతికన్నఁ గొప్పర మెక్కుడనెడియీ పాటిబండలగోల దాఁటు టెట్లు?
తే॥ గీ॥ ఊరకే స్నేహమును గూర్పఁ గోరినారు, మీరమాయకు, లవియన్ని యేరికతనఁ,
గట్టెనో నంత యోజింపఁగా భవద్ధ,నత్వము నటింతు మింక విజ్ఞానులార॥ర॥
సీ॥ అకటా! కవులకున పయశంబబ్బెఁగా! యనెడి మీహృదయంబు నరసినాము
అది యాసన ప్రసంగాధీనమనెడిమీయాశయం బాసాంత మరసినాము,
ఆప్రశంసను దెచ్చునమలాత్ములెవ్వరో ఆమూలముగ మున్నె యరసినాము
ఈ సఖ్యమొనఁగూర్చియింతమూలమున వారనఘాత్ములగు పూనిక నరసినాము
గీ॥ ఆవులించినఁ బేవులనరయఁగలరు, కవులు, రవియెఱుఁగనిచోట్లు గాంచఁగలరు
కొప్పరపుసోదరులెయెఱుఁగుదురు సకల, మకటా! యాసనంబెంత చిక్కు దెచ్చె
సీ॥ "ఒడలెఱుంగనినిసివమున్నదే" యెందేని మాశక్తి నెఱుఁగమే మాన్యులార?
ఈఁతమి మించులోఁ తెందేనిఁ గలదెని కా నిండయ్య యొకసారి నిండుసభను
వైదికత్వమున కేవ౦ పేటి కెట్లో మిసాలు దీయింపుఁడీ నరసులార
విద్వద్వనూ ననుల్ విను టగ్రమమున కే మాపయశమ్ము నుగూర్పవరయు. ఁడనఘు
తే॥ గీ॥ లార! సత్యవాదులుసు, యథార్థవాదు। లెప్పరమ్ము నఁ బుట్టుటెంతేనిఁదప్ప
గాని విద్యలలో నేరుఘును భారిమెఱుఁగు। పూనికలుతప్పగావయ్య పూజ్యులార!
సీ॥ "కాశికృష్ణబుధుండు కరమందు లిఖియించినన్నఁ జేసిన', దెంత సత్యమయ్య!
"అభిమానమున మమ్ము నర్పించిరే కాని "శుద్ధమూర్ఖులె" యంటనూనృతంబె?
"రామకృష్ణులఁబట్టి రహిఁదట్టినా' రన్నవ్రాఁతయెంతటి సత్యవంత మయ్య!
"నలుబది మందికే నలిపి రివ్వా' రని వెక్కిరించుట యేటిఘక్కి యయ్య!
తే॥ గీ॥ తమ తెలుంగని దింతులేశమును లేదు। ఆసనమె తెచ్చిపెట్టె నీయనృతములను।
నిజము చెల్పి యశమ్ము చే నెగడరయ్య। వలదు జంపింక గుంటూరు వాసులార
సీ॥ "కృష్ణా" వ్రాఁత నిష్ఠేని మీరొకసారి పరికింపుఁడీ హితవాదులార।
"దేశమాత"యొనర్చు దివ్యోపదేశమ్ము లరయుఁడీ యొకసారి యార్యులార।
"ఆంధ్రకేసరి" లోని యంశమ్ములొకపరి చూడుఁడీ యిష్టేని శుద్ధులార
తక్కువత్రికల యథార్థంపు వ్రాఁతలింకేనిఁ జూడుఁడి మహాజ్ఞానులార॥

గీ॥ సభను జరిగినయట్టి వాస్తవమదెట్టిది, దెట్లువ్రాయుచునున్నారొ, యెఱిఁగి శాంతి
చేయఁ డీవ్రాఁత ప్రోలికిఁ జెడ్డయశము, గూర్చు నిజ మెట్లొ పైకి రానేర్చునేని.

సీ॥ వేనవేల్ సత్యవిజ్ఞాను లుండియుఁ జెడ్డకీర్తిఁ గొనునె గుంటూరుపురము
సభ నున్న మీవంటిసరసులకన్న నాకాశంపుసూర్యుఁడా? కర్మసాక్షి
పంచభూతముల మాపాండిత్యతత్త్వంబుఁ జెప్పఁగా నవ్వించెదరె పౌరు
లెవ్వరో యొకరిద్దరే హేతువై పుణ్యమ్మునకు ప్రతిష్ఠ రాఁబోదునయ్య.

గీ॥ 'రజకువాక్యమ్ములనువిను రాము'లౌట, యుచితమయ్యమీవంటియోగ్యులనుసకల
మెఱిఁగినందుకు ఫలమేమిని యిట్టిపట్టు, నందుదాసీనులగు టెంత యర్థమయ్య

సీ॥ "ఆననం బొప్పలే"దని కోపగింతురా? అది గోరుటే పెద్ద యనుచితంబు
"అనుచితం"బనుట కేయాధారమందురా! కొంప్రంపుకని దాఁచికొనుటె సుండు
"అనుచితంబగుకోర్కె ఘనుఁ"డెట్లుకోరువాఁ డందురా! అది ప్రమాదాతిశయము
మఱిప్రాజ్ఞులకును బరిమాదమాయందురా! $ "వారికే"యంచు నిర్ధారణంబు.

గీ॥ చేసి వ్రాసిరి వ్యాఖ్యాతృశేఖరులు, ప్రి. వాదములు విశ్వసింపమి మాకుఁ దప్పు
అంతమాత్రానఁ గంతులకనుమతింత్రె, సోదరులు చెప్పఁడయ్య! యోగ్యులౌఁగ.

సీ॥ ఉచితమో యనుచితంబో చేయుపండితుం డగయుఁ గావలె భవిష్యత్ప్రశంస
అని * భర్తృహరిచెప్పినదైనఁ జూడక యేరిపేరణమ్మునను దుర్వాదు లగుచు
గాలిదవ్విష్వి యెన్నియోగాములు ప్రకటించి తలకుఁదగని ప్రయత్నములొనర్చి
"పండితసభ"యన్న పైఁ గొంత శాంతించి పండ్లబిఁక మొకింత వ్రాఁతయందుఁ

గీ॥ జూపి, ప్రాజ్ఞులసమ్మతి పాపకార్య, మనుచు మము వెక్కిరించిన యట్టివారి
నక్ష్య మది మాకు లేకున్నఁ జచ్చిపోము, వృథగ నెపవెట్టకుండుఁడు సుప్రథితులార.

సీ॥ 'ఓంశాంతి'యనెడుమీయోగ్యత వేనోళ్ల శ్లాఘింపవలెఁ జూండు సరసులార
ఈయూహ మీకప్పుడే పుట్టెనేని మీసములమీఁదికి వారు చనరు సుండు
అంతకొక్కింతపైనైనఁ బుట్టినవారు "కుచమర్దనములు" పేర్కొనరు సుండు
సకలమ్ము జరుగుపై శాంతిఁజెప్పుటకన్న నన్యాయముండునయ్యా! మహాత్ము

$ శ్లో॥ ప్రమాదోధీమతామ" పీత్యత్ర, అపిశబ్దఏవకారార్థక ఇత్యభియుక్తాః.
* శ్లో॥ ఉచితమనుచితం వా కుర్వతా కార్యజాలం, పరిణతిరవధార్యా యత్నతః పండితేన. (భర్తృహరిచూ)

గీ॥ లార! విద్వత్తులోఁ దప్ప నన్యవిషయ, మందుఁ గొప్పింపువారి సఖ్యంబు మాకు
సమ్మతము, దానిలోఁ గూడ సమ్మతింతు, మేని భారతి మమ్మింక నీసడించు.

సీ॥ చోరవమై నెదిరించి సొంటకాయకోఁతలు కోసినారు కటార్లు దూసినారు
అవధానమందు మిమ్మతిశయించెద మంచు వ్రాసినారు సవార్లు చేసినారు
మీఁది మీఁదికివచ్చి మీసాలపైఁ జేయివేసినా ర్చేదుగుళుల్ గూసినారు
పసిపూసి యెట్టులో మారేడుగాయఁ గాఁ జేసినా ర్త్ర స్మైడఁ బాసినారు

గీ॥ పెనఁగి మామీసమింతేనిఁ బీఁకకుండ, నెదిరియవధానమున నమ్ముఁగదుమకుండ
నేటి సఖ్యంబు మాకు? మీ కేటిభరము, సభను సముహూర్పుఁడయ్య! యశస్వులార.

సీ॥ బంగరేమయ్యెనో? "ప్రెస్సు" లేమయ్యెనో? పుస్తకా లేమయిపోయెనొక్కొ
అచ్చేమి యయ్యెనో, ఆస్తి యేమయ్యెనో? వర్తకం బేమి కావలసెనొక్కొ
'షూల్' లేమి యయ్యెనో? బాలురేమయిరొకో? యుద్యోగమే మూల నుండెనొక్కొ
ఇళ్లేమి యయ్యెనో! యితరమేమయ్యెనో? మిత్రవర్గంబు లేమి యయిరొకొక్కొ

గీ॥ వచ్చినదె రాఁ యయ్యె నీపాటికేము, నెలవు గైకొనుచున్నాము స్నేహభావ
ముంచి పంపింపుఁడయ్య! యేమున్నదె! 'వడ్ల, గింజలో బియ్యపుంగింజ' గే స్తులార.

సీ॥ శ్రావణమాసానఁ జనుదెంచితిమి భాద్రపదమాశ్వయుజము నిప్పట్టణమునఁ
బూర్తిగాఁ గడచె నిప్పుడు కార్తికమువచ్చె నిప్పటికేని మాకింటి కేగు
నిచ్చ పుట్టుట లేద, యిదియెల్ల సీసీమవారియాదృతియు నుదారమైన
మీ స్నైత్రియునుమాదు $ మీసాల మహిమయుఁ గొప్పింపువారి మిక్కుటపుఁ జేర్మి

---

* ఈక్రింద నుదాహరింపఁబడు పద్యములు, ప్రకృతము మద్రాసులో బి. యే (B. A. Honours) చదువుచున్న శ్రీ వారణాసి శ్రీనివాసరావుగారు తత్కాలమం దంపిన 200పద్యములనుండి సంగ్రహించి కైకొనఁబడినవి, గ్రంథవిస్తరభీతిచేఁ గొంచెముమాత్రమే యుదాహరించిన క్షమ్మవ్వారు మన్నింతురుగాక.

$ మ॥ తొలుదొల్తన్ గలనూఁగు లేఁ జెమట నెంతో కాంతులన్ గుప్పఁగా, తలఁ జెప్పించితి ధారుణీపతులు హృత్పద్మంబులొప్పార ని, శ్చలవాగ్ధోరణి మారుతిక్రమము స్పష్టాంగంబుగా వ్రాలఁగా. బళిరా! మీసమ! నీకు నీవసరి దిప్పన్ జెల్లురా ని

గీ॥ యమునాజుండీ! లేకయున్న మేమెకటనింత, కాలముండుటిప్పట్టునఁ గల్గు లేన్గా
తక్కిన ప్రసంగములకేమి దైవకల్పి, తమ్ములాజ్ఞ యొసంగుండీ ధన్యులార.

సీ॥ స్త్రీకర్తమా? కాము, బీ.యేలమా! కాము, ధనికులమా? కాము ధన్యులార!
అర్థులమా! కాము, వ్యర్థులమా! కాము, ప్రభువులమా! కాము, [illegible]లార!
[illegible]లమా! కాము, మానులమా! కాము, మానులమా? కాము, మాన్యులార!
[illegible]లమా! కాము, బద్ధులమా కాము, వృద్ధులమా? కాము, వేత్తలార!

[illegible]కక్. మ॥ కలరుర్విక్ గడునుకిక్రవుల్ మద: శులీగర్వాంధు లవ్వాన్యయమా, [illegible]ల నేనేశులటంచు రోఁతలను నెందుక్ గైతలేయంచు ని, శ్చలచంభవ్రతని[illegible] [illegible]ప్యకతమై సంచారముక్ జేతురా, బళిరా! యెల్లెడ, వారిఁ గాంచినినుఁ [illegible] [illegible]రా, మీనమా? మ॥తలమీఱక్ దలపోసియీానుగొనిగ ద్వాలాత్మనూ ర్వా[illegible] [illegible] లసంస్థానములందుఁ బండితులునిన్నన్ దీయయత్నింపను, జ్వలవాగ్వాహిని గొట్టి [illegible] తిరి[illegible]ంచత్వాంజితీవైఖరిక్, బళిరా! మీనమ? నీకునీవసరి తిప్పక్ జెల్లురా [illegible]కక్. సీ॥ నీనూఁగు నీవూడ్చనే యూడ్చ వప్పడే గురుకీర్తి కాసాటకొం[illegible], న్పతసభాప్రకరసాన్నిధ్యంబునక్ జైత్రపత్రికలను దెచ్చి ప్రబలి[illegible], [illegible] [illegible]కవిత్వాశనెల్లెడ నేగి యలరారు బిరుదంబులందితయ్య, వాగ్విలాసము చేల [illegible] కావ్యములు వ్రాసి కవికేసరిఖ్యాతి గాంచితయ్య, గీ॥ నిన్నుఁ జెనయుఁగ [illegible] దు నేస్తరనఘ, చాల రటుగాన పెంచఁగఁజాలు దీవ, తిప్పఁద్రిప్పంగ మ[illegible] [illegible] [illegible], దిప్పఁద్రిప్పంగ నినుఁ జెప్పి చెప్పవలయు॥ సీ॥ పి[illegible] చి వృత్తీవతులు గొల్వ నిక్రింపఁ జేసితి నీవకావె, వాదింపఁగా వచ్చు వాని [illegible] దంబుల నీఱుగావించితి నీవకావె, వర్ణాశనస్థితిఁ బడయ గా దసురాచ నైమి[illegible] స్రవేకింతు నీవకావె, మానవ్యంబు తిప్పించుమార్గంబుచూపించి నేస్తంబుఁ [illegible] నీవకావె, తే॥ గీ॥ మీనమా? గాఢ గౌరవావాసమైతి, వెంతఁజేసితి ముక్ ముం[illegible] కెంతఁ జేయఁ, జాలవెప్పుడుఁగడుఁ బెంచఁజాలియుందు. త్రిప్పఁద్రిప్పంగ నినుఁ జెప్పి చెప్పవలయు. క॥ నినుఁ దీయుపనుగల క, త్తిని జూడను [illegible]లు [illegible], [illegible] దున నేమో, యని కొంకుదు ధరణికేఁది కక్రనవచ్చినఁ గాదెనీకొంత గాఁడగు [illegible] [illegible]. క॥ కానర కూనర నుడి నం, తోనిల్లఁగ నానుకయితతో సాగెడిసి, [illegible] [illegible]సరులేనని, మీనమ? నినుఁ దీయఁ గలుగుపేధాగతికిక్. చ॥ మన మెటుచాలియు[illegible]

గీ॥ కవుల, మిప్పటి 'రూల్సు'కుఁ గట్టఁబడము, ఘనులు * పండితరాయాదికవులు చూపు
త్రోవలం బట్టి పోదుము దేవునైన, లక్ష్య పెట్టము † మాకు వల్లభులు లేరు.

సీ॥ తిరుపతి వేంకటేశ్వరుల పేరులు మీకు జ్ఞప్తిలో నిల్పు నాసనపుఁ జర్చ
అల్లకొప్పరపు సోదరుల పేరులుమీకు జ్ఞప్తిలో నిల్పు నాసనపుఁ జర్చ

దు మని మంచియుఁ జెడ్డయు నెంచకుండఁ బైఁ, జని మనపైకిఁదెచ్చి కొని సర్వవిధంబులఁ జింత సేయనె, యయ్యనుపునఁ బాఱునే నేసితిమి! యస్త్రోకఁ డంతన జాలియుంటిమం, చును దలపోయుచుండి రిఁకఁ జూడుము కోపము మానిమీసమా. చ॥ కలరు కవిత్వసాగ్రులును గల్గుదు రీకవితాభిమన్యులున్, గలరు కవిత్వ భీములును గల్గుదు రీకవిమాద్రిపుత్రులున్ గలదు కవిత్వధర్మమిఁకఁ గల్గుసమస్తము గల్గకుండినన్, గలుగ వెనీవు కృష్ణుఁ డనఁగాఁ దగి దుష్టుల నెంచ మీసమా. చ॥ దుడుకుదనంపు పోకలను దోసపు సేఁతల కాలవాలముల్, కడు నెగురంగ నంతకు సుఖంబుగ డిగ్గెను వారిపేఁచ మో, ప్రడఁపఁగ షాలలో దనము వచ్చిన వెంటనె నీవువత్తు వి,ప్పుడు దయఁబూనుమా యలుకఁ బూనక మానుమ నీవుమీసమా, సీ॥ అలబృహదశ్రుశక్తి దరియనప్పుడ నీళ్ళ మిఁగిన విషచ్చుమీసమెంత, దుర్యోధనుని గూల్పఁ దోడుగాఁ గృష్ణుండుమిడిశ్రీనవలలాంకుమీసమెంత, వాలినివధియింపవంచ నావృత్తిపైఁ మెమ్మె యనిన రాముమీసమెంత, ఇంద్రజిత్తునికీలు నెఱిఁగి త్రుంచుచుదాడ నేసిన సౌమిత్రిమీసమెంత, గీ॥ నీవ మీసంబ వీనుహి నీవ 'తుంతి, తంబు, నాఁగలపలుకు'నెత్తిఱినెఱుంగ, వెస్సు డనయాన విగ్రమంశేవహించి జయము గొఁటిని జగతి మీసంపుకేఁడ, చ॥ అలఘుకవిత్వకీర్తిఁ గొనసంద ఱకున్ దరమానె మించునె, త్తులగమకింపసందలుదుఁడోఁచునె తోఁచిన 'జీలుగెత్తు'గా, వెలయదె మేకుమాటమఱిపించదె వెంచదె గిరతంబు; లీ, వలుగకు సంనస్కృతాంధ్రకవితైకమహత్త్వమే చాలు మీసమా. మ॥ సుమనిరస్సన్ధకగంధగంధకవితాశుద్ధాంతభృంగీరవో, పమభక్తప్రతిపత్తితో వెలయుచున్ బాండిత్యగంధానిలం, బమలంబై తెమలంగ లోకజనసమ్మానక్రియంబోల్తు వో, కమనీయప్రతిభావిలాసమని నమస్కారం బిదే మీసమా. (13)...

---

* శ్లో॥ మనస్వీ మ్రియతేవాఽపిస్వోత్కర్షం నైవ ముంచతి।
అపి నిర్వాణ మాయాతి నాఽనలో యాతి శీతతామ్॥

‡ నిరంకుశాః కవయః

విద్వత్కవీంద్రసంవిద్విలాసము మీకు జ్ఞప్తిలో నిల్పు నాననవుఁ జర్చ
కేవల కవుల యకించనత్వము మీకు జ్ఞప్తిలో నిల్పు నాననవుఁ జర్చ
గీ॥ మేటి యానన చర్చకు,మీకునత్య,వాదులకు, మాకును, "యథార్థవాదుల"కును
మఱియు మామీనములకుఁగొప్పరపుసోద, రులకు,దీర్ఘాయువిడినల్ల పోషించుఁగాక.

(పరిశిష్టపద్యములలోఁగొన్ని మాత్రము.)

సీ॥ కాళిదాసునిమార్గ గరిమంబు నెఱిఁగినవా రంచు మిమ్మెంతు ధీరులార
భవభూతి యనుమహాకవిమార్గ మెఱిఁగినవారంచు మిమ్మెంతు ధీరులార
పండితరాయలదండితన మెఱుంగువా రంచు మిమ్మెంతు ధీరులార
ఆంధ్రకవీంద్రనిరాఘాటత నెఱుంగువా రంచు మిమ్మెంతు ధీరులార
తే॥ గీ॥పలుకనేపలుకఁ జెప్పట్లఁబండితుండు,పలుకనానిల్పునే గానిభయము గొనఁడు
ఇదియె విద్వత్కవీంద్రుల కింపునింపు, మార్గమనిమీ రెఱుంగరే మహితులార.
సీ॥ మాకపకీర్తి సంపాదింపఁగా నెంచి దేశమాతకు దూఱు దెచ్చినారు
మాకప్రతిష్ఠ సంపాదింపనెంచి కృష్ణను నప్రతిష్ఠచే నడిపినారు
మాకు దుష్కీర్తి సంపాదింప నెంచి కేసరిని దుష్కీర్తిపాల్పఱచినారు
మాకు దుర్యశము సంపాదింప నెంచి యాంధ్రపుఁ బత్రికకు నదితార్చినారు
గీ॥ ఎందఱో "యథార్థవాదు' లిం కెందఱేని, సత్యవాదులిప్పరమాన జననమంది
నారు శివరామశాస్త్రి యీనాఁటికిశివ, రాముఁడయ్యె మాకేలక్రొంపుఁజెలిమి.
సీ॥ సఖ్యపఱచి మమ్ము సాగనంపుటకు మీచేయుయత్నము గడు శ్రేష్ఠ మయ్య
సాగనంపకమున్నె చనువాగమే కాని చుట్టుపట్టుల నుండుసూరివరులు
సభలు చేయుటఁ జేసి చనకిందు నిల్చితి మంతియే కాని సభాంతరమున
కింకను సోదరు లేలెంతు రని కాదు గాయత్రి సాక్షి నిక్క మ్మెఱుఁగుఁడు
తే॥ వారి సేమంబు గోరినవారు గాన, సంశయించుచు నున్నారు సకల మెఱిఁగి
నట్టిమాకడ డాఁచ నేలయ్య! వారి, వదలి చిరకాలమయ్యె సహృదయులార.
సీ॥ వ్రాసి యుండంటిరే? వారితోఁ బోరాట మానికొంటిమటంచు మాన్యులార
వ్రాఁతవ్రాసిన యంత నే తప్పిపోవునే! కాల్ద్రివ్వువారి బింకంపుఁగంపు
కాల్ద్రివ్వ బెట్టినో గనుఁ గొన్నపైఁ గాని నిదురఁబట్టదు మాకు నిక్క మయ్య
యీయూరఁ గాకున్న నేయూరనైన మీసమ్ముఁ బీఁకుట చూచి సఖ్య మంతఁ

గీ॥ జేసి విడుతుము మామీఁద నీను గొనకుఁ, డనఘులార! దెబ్బను దిని నట్టిపులికి
నూరు పెటులబ్బు మీ రెన్ని యోర్పు మంత్ర, ములను బఠియించు రేని యనఘులార.

సీ॥ పుట్టుపుట్టునఁ జిట్టిబుట్టు లచ్చొత్తించి పట్టణంబునఁ బంచిపెట్టునాఁడు
"కాంపిటీష" నటం చెకాయెకీ నరుదెంచు ప్రజలకోరిక భంగపఱచునాఁడు
అక్షరతత్త్వ మావంత తెఱుంగక మీస లొగిఁ బట్టియయ్యాల లూఁగునాఁడు
ఎఱుఁగని నాఁత లేవేవియో గిలుకుచుఁ "గుచమర్దనములు" పేరొకొనెడునాఁడు
గీ॥ మీర లేమైతిరో కొక్ర! యిమ్మొయిని జేయు, కాలుమీఁద నాకులకు యతాళ్లివేల
యద్భవతి తద్భవత్వేవ, యనెడిమాట, లెఱిఁగి వర్తింపుఁడయ్య యింకేటిసంధి.

సీ॥ సత్యవాదియెవరో "జంట్లిమన్" పదవాచ్యుఁ డేమంట! యానూరి నెఱుఁగుఁడయ్య
అతని జ్యేష్ఠభ్రాత యగు "యథార్థప్రవాది" గూడ నట్టిఁడె యంట! చూడరయ్య
ఈ యవతారమ్ము లెత్తువారలరసనాంచలమ్ములకు భర్మాంచితములు
భూషణమ్ములు దెచ్చి పొల్పుగా నర్పించి వానిపై నూరేగఁ జేసి పిదప
గీ॥ సోదరులకును మాకును వాదుతీర్పఁ, బూనుఁడయ్య తరతమత్వములను బట్టి
మారుకొలనెనంగుఁడయ్య మీమతిశేష, మెల్లవిద్వాంసులును మెచ్చనెనఁగుడయ్య

సీ॥ "కుక్కతోఁకను బట్టి గోదావరీఁదువా" రిరుపతి వెంకటేశ్వరులు కారు
"వేఁడినీళ్లనె యిండ్లు వెలిఁగింపఁ బూనువా" రిరుపతి వెంకటేశ్వరులు కారు
"గానమ్ముచేఁ జింతకాయలు రాల్చువా" రిరుపతి వెంకటేశ్వరులు కారు
"కంజాప్తు ధూళిచేఁ గప్పనెంచెడివారు" తిరుపతివెంకటేశ్వరులు కారు
గీ॥ పైకి రాకున్న నెవ్వరి పైకిఁగూడఁ। జనరు తిరుపతివెంకటేశ్వరులు వారి
భారతీతత్త్వమును జూచి వారివీరి। తారతమ్య మెఱుంగుట తగదె మీకు.

సీ॥ పిలువని పేరంటముల నెనర్పరు గౌరవార్హుల నవమానమంద నీరు
ధూర్తుల నైఁపరు ధూర్జటియైనను దగవుమాలిన చోటఁ దగవుపెట్టి
తీరుదు గూరక యేరిని గదలింప రెవరేనిఁ గదపిన "నితఁడు తగఁడు
మనతోడఁ బోర" నంచనుకోక యవ్వాని నెదిరించి తమకున్న కదనశక్తి
గీ॥ అంతయో యింతయో యగ్గలైన పండితులు పొనర్చెడి సభలోన నిలిపికొనఁగ
బూనుదురు పక్షపాతుల పూనికలను। వినరు తామెఱింగిన యట్టివిషయమేయిది

సీ॥ 'సత్యవాది' పదంబు చంపాలమయ్యె నద్దాని యాపద దీర్పఁ దలఁపుఁడయ్య
ఆదరాపదయె 'యథార్థవాది' పదంబు గనియెఁ దద్దుఃఖంబు కడపరయ్య

శాస్త్రీయమైనట్టి సరసాశుకవిత ధిక్కృతయయ్యెగెలుపోదు తెలుఁగుఁడయ
పదియాఱుకళల యవ్వానితో రిక్కల నెనఁజేయుప్రానికల్ గొనకుఁడయ
గీ॥ కీర్తికాములరై కవితార్తిఁబాపి, పక్షపాతులవ్రాఁతల వలనఁ గలుగు
దేశఘోషంబు నుడిపి యుదీర్ణగరిమ। వఱలఁజెలువారుఁడయ్యధీవరులు మెచ్చ

సీ॥ లేదు శాస్త్రజ్ఞత లేదు కావ్యజ్ఞత సంస్కృతజ్ఞానలేశమును లేద
శబ్దమంజరిఁ గూడఁ జదువంగ లేదయ్యె నదియట్లులుంచుఁ డింకాంధ్రమందు
లేదు వ్యాకరణంబు లేదు పాండిత్యంబు లేదు సారజ్ఞత లేదు శిష్య
లకు భారతాదుల నొకపద్యమేని పాఠముఁ జెప్ప శక్తి నిక్కముగ నేరి
గీ॥ కట్టియయ్యలు మమ్మాంధ్రమందు నెట్టి। మీసములు పీఁకుటకు నెట్లు మీసములు మ
హాత్ము లొప్పుదురో? తెలియంగవలయు, సభనుసమకూర్పఁడయ్య యశస్వులార

సీ॥ తాఁ జెప్పినట్టి పద్యమునకే నర్థమ్ము చక్కఁగాఁ జెప్పినఁ జాలుఁజుండు
తా నుచ్చరించు పదములకే నర్థంబు చక్కఁగాఁ జెప్పినఁ జాలుఁ జుండు
కవనంబనఁగ నేమొ కవు లున్నసభలోనఁ జక్కఁగాఁ జెప్పినఁ జాలుఁజుండు
పద్యమ్ములటులుంచి గద్యమేయనుకొందు చక్కఁగాఁ జెప్పినఁ జాలుఁజుండు
గీ॥ ఆంధ్రమంతయు వల్వదచ్చాంధ్రమైనఁ, జక్కఁగ నుపన్యసించినఁ జాలుఁజుండు
మేము వదలెద మూరకే మీసముల మా। టంచు మీసముఁ దలపెట్టు టర్హమగునె.

సీ॥ మచ్ఛిష్యుల నటుంచి తచ్ఛిష్యులకుఁ గూడ శుశ్రూష జేసి నేర్చుకొనఁదగిన
పాటిపాండితి లేనివారు మామీఁదికి వచ్చి కాఱులు వ్రాసి హెచ్చుతగ్గు
తెలుఁగక మీసాల నెత్తి పీఁకెద మన్న మాట కేమర్థంబు మాన్యులార
శాఖాభిమాన పిశాచంబు వైదుష్య మీ నేర్చునయ్య యహీనులార
గీ॥ తగినమందులు పక్షవాతమ్మునకు ల। భించుఁ బక్షపాతమునకు లభింపఁ బోవు
"కొఱవిఁబెట్టి నెత్తినిగోఁకికొనియు, నిప్పు। డేటి రాజీలు మా వారి కెఱుఁగఁ జెప్పుఁడే

సీ॥ ఆంధ్రమ్మునందేసి యష్టావధానంపు నామ మెత్తఁగ వీరి కేమిహక్కు?
శతవధాన మ్మనుశబ్దంబు నెత్తంగ వీరిదే యూరయ్య వేత్తలార?
నేత్రావధానమ్ము నిగమజ్ఞులదికదా! దానిపై ర్వీరలెత్తఁ దగునయ్య?
నిజమైన శక్తియుండినఁ "బండితులుగల్గు సభ"యన్నయంత నే జాఱుటేటి
గీ॥ కయ్య! వారుమమ్మెదిరించు టాశుకవిత। యంచు యుక్త మూమాత్రమేమైన మేము
విశ్వసింపకయున్నను విశ్వమెల్ల। నమ్మతించుట కొంతేని సంభవించు.

సీ॥ "ఆశుకవిత్వమ్ము నందేని మీ రేల విశ్వసింప" రటంచు వేయు ప్రశ్న
కుత్తరమ్మూహింపుఁ డూరకే యెల్లెడ్లొ "బడబడ" వాఁగు వప్పట్టునందు
నేరేనిఁ జాలుదు రేమానవులొ దాని మెచ్చిన నా మెచ్చు మెచ్చు గాదు
పండితులగువారు "పకపక"నవ్వుదు రవ్వారు నవ్విన యాశుకవిత
గీ॥ అందు వేరొకఁడు నామంబునట్టిదాని, కెవ్వఁడీకొను "నిహిహిహీ! యిహిహి, యిహిహి
యిహిహి, యనిపండితులు నవ్వనిట్టి పూన్కి గొనరు విద్వత్కవులు గనుంగొనుఁడు మఱియు

సీ॥ కట్టుఁబాటులు గల్గు గానంబె గానమో? కట్టునీడిన దియే గానమౌకొ?
కట్టుఁబాటులు గల్గు కాంతయే కాంతయో? కట్టుదప్పిన దియే కాంతయౌకొ?
కట్టుఁబాటులు గల్గు కాయమే కాయమో? కట్టు వాసినదియే కాయమౌకొ?
కట్టుఁబాటులు గల్గు కవనమే కవనమో? కట్టూడ్చికొన్నదే కవనమౌకొ?
గీ॥ మీమనమెఱుంగదే? మేరమీఱి పంచి, పెద్దలరయక యెన్నియో చెట్టలఱచు
వారి నేరంబు నైఁచుట పాడిగాదు, కూకలిడుఁడయ్య సత్కీర్తిఁ గోరుఁడయ్య.

సీ॥ సంస్కృతగ్రంథవాసనయె లేకున్నచోఁ దెలుఁగు గాదది పెద్దతెగులు గాని
ఆంధ్రరహస్యనైయాత్యమే లేనిచోఁ దెలుఁగు గాదది యొకఁడెలుఁగు గాని
శబ్దశాస్త్రప్రవేశము సుంత లేనిచోఁ దెలుఁగు గాదది మేసినలుఁగు గాని
నాటకాలంకారనైపుణుల్ లేనిచోఁ దెలుఁగు గాదది చెడ్డపలుగు గాని
తే॥ గీ॥ ఈరహస్యంబు నెఱుఁగని వారెవరు, తెల్గులోనేని వీర లెదిర్చి యేమి
నేతు రనుకొంటిరో? సుంత చెప్పుఁడయ్య, సంధిసంగతికేమి యోసరసులార.

సీ॥ ఏపండితుండైన వచ్చి యివ్వారితో మమ్ముఁ గులఁదూఁచి తనకీర్తి నిలిపికొనును?
ఏకవీంద్రుండు వచ్చి యివ్వారితో మమ్ము సరిఁజేసి పద్యశశ్యాలి యగును?
ఏజనుండైన వచ్చి యివ్వారితో మమ్ము నెనఁజేసి తా వన్నె కెక్కఁగలఁడొ?
ఏదైవతము వచ్చి యివ్వారితో మమ్ముఁ బురుడించి దీప్తినిల్పుకొనఁగలఁడొ?
గీ॥ చూచిరే? మీరు మాయిందుఁ బాడవచ్చు, సంధిసంగతుల్; లెస్సే ని సభయొనర్పఁ
గడఁగుఁడయ్య! నేఱొక గతి గాంచఁబోకుఁడయ్య! నేర్తురె రప్పింపుఁడయ్య! యొయ్య

సీ॥ చెప్పింపుఁడయ్య! దేశికులనుకొఁరుని బిల్చి చదువ సందెలు మనశిష్యకింక
చేయింపుఁడయ్య! యిప్రాయమందున నె శుశ్రూష కాశ్యజ్ఞు నిచ్చోట నిల్పి
మాన్పింపుఁడయ్య! "దమాడామాసుముడమాల్" "పాలిజ్ఞు లీపాకలాప్స" రని చెప్పి
బోధింపుఁడయ్య "యీబుడబుడకలు" కాసుకసితాత్రశాస్త్రిదక్క దని నుడివి

గీ॥ మీకు యశమబ్బు వారికి మేలుగల్గు, మమ్మెదిర్చినపనికి లాభమ్ము వెంట
నే కనంబడు నాకెంతయేని మోద, మబ్బు సంధియు నామీఁద ననుసుటించు.

సీ॥ వైదికలౌకిక వైషమ్య మెవ్వారు తెచ్చిపెట్టిరో? సుంత తెలియుఁడయ్య
ఆత్మగౌరవమునకై పాటుపడువారె దీనిఁబెట్టుదురు సందేహ మేల
తగుగౌరవంబు విద్వత్త్వకుండును గాని యున్నమ్మునకు నుండ దనుట ధ్రువము
గానఁ "దదన్య లీకక్షుకుఁ గారకు" లని యెవ్వరేనియు ననకమాన
గీ॥ రకట? విప్రులు, దేవాంగులట్లు పళ్ళ, తో హరులయట్లు వెలిపెట్టిరోప్రవఁబోవఁ
గావలెనె? దీని మానుపఁగ డఁగుఁడయ్య; సంధి గోరుమీ కియ్యది చనుఁగదయ్య.

సీ॥ ఆంధ్రభారతకర్త యైనతిక్కనసోమయాజిజన్మస్థాన మైనకతన
శ్రీనాథకవిరాజశేఖరు నేలినకొండవీటికిఁ బ్రక్క నుండుకతన
ప్రాకృతంపుఁగవుల సంభావించుగద్వాల రాజ్యంపుఁ దోఁపలోఁ గ్రాలుకతన
వెనుకకాలమునందు వినుతింపఁ దగుపెద్ద విద్వత్కవులు దీనవెలయుకతన
గీ॥ నింతకవితాదరంబు మీకిచ్చె మెచ్చ, వలదె గుంటూరిపురిని విద్వత్కవీంద్ర
జనని, కేవలకవితిరసక్రిశి, దీని, మహిమ మెంతేని శ్లాఘ్యంబు మాన్యులార.

సీ॥ నిందింపనేమయ్యె? నిజమైనసత్కీర్తి గడిగించు "సత్యవాదులు" గలారు
గర్హింపనేమయ్యె? గణుతి నర్హించుయోగ్యు లగుయథార్థ వాదులు గలారు
కయ్యాలకేమి? సత్కవికదంబములపై వ్రాలయింపఁగలనియోగులు గలారు
అభిమానమున కేమి? యాత్మీయుకతన శత్రులఁగూడమన్చుమాన్యులు గలారు
గీ॥ వీరిచే మెచ్చుగొనదు గుంటూరిపురము, నగనతకుఁ దావు బలువన్నెనిరులఁ బ్రోవు
మీకుమీప్రోలికిని మేగమీయునిరుల, నిచ్చు భగవంతుఁ డంకమ మ్మెగ నిండు.

సీ॥ ప్రేమించితిమి మున్నె పెద్దఱికము నిల్పుకొన్నచో వారి కేకొఱఁత రాదు
వారినేమముఁ గోరువారె "యాదవకుల మునకు ముసలము" నాసనపుఁ జర్చ
కల్పించి రదిపూర్వకవిసమ్మతము గామి మాకు సంస్కృతి లేక పోయె
దీని నామీఁద వైదికనియోగపుఁగక్షగాఁ బొల్చి రెవ్వరో ఘనులు వారి
గీ॥ నెఱుఁగుఁడయ్య! 'యనవసరమిట్టిపక్ష,లింపుగాఁబో'వను చుమంచలింపుఁడయ్య
యెరువైదికులు? నియోగులెవ్వ? రొక్క, విప్రులేగారటయ్య! యోవేత్తలార.

సీ॥ ఘనుఁడు పదార్థఖండ పాండిత్యభూషణుఁడు సీతారామశాస్త్రికన్న
సుభయభాషాకవితోద్వహాయశాలి శ్రీ హనూమత్ప్రవిశాస్త్రికన్న
కృతి యభినవసరస్వతి నేత పట్టాభిశబ్దపూర్వక రామశాస్త్రికన్న
ములుకుట్లకులుఁడు నిస్తులుఁ డాశుకవి గుణశాలి వెంకటకృష్ణశాస్త్రికన్న

గీ॥ మఱియు నుంగల శాస్త్రవిద్వాంసులకన్న, మొలచిన వేకొమ్ము లితరులకేమి యుండు?
నవసరము లేని యాసనం బడుగనేల? చర్చ పెంచఁగనేల? యశస్వులార.

సీ॥ వేదవేదాంగాదివేత్త చేబ్రోలి వెంకటశాస్త్రులకెన యన్నఁ డగునె?
రామయగురుకులుండు ధీమన్మణియు రామకృష్ణశాస్త్రులఁ బోలనెవని వశము?
కంఠపాఠము నాటకములెల్ల శ్రీనోరి హనుమచ్ఛాస్త్రిని కెవ్వఁ డగును దీటు?
అతిశాంతమూర్తి సాహితివట్టు శ్రీపార్వతీశశాస్త్రికి సాటి యొకఁడు గలఁడె?

గీ॥ మఱియు నెందఱు లేరు ధీమంతులందు, వీరిలో నేను గొప్పవాఁడ నని చెప్పుఁడ?
నారికేళాసనంబును గోరనేల, చర్చ పెంచఁగనేల యశస్వులార!.

సీ॥ కవి కర్ణాటభాషావగాహి వంకిపురవంశజుఁడు శ్రీకృష్ణమాచార్యకన్న
బలిజేపల్లి కులసంభవుఁడు కవిత్వవిస్ఫూర్తి లక్ష్మీకాంత సుకవికన్న
సకలకళానైపుణికిఁ దావు సాటిపల్లాది వెంకటసోమయాజికన్న
నాలుగేలనిదోరాగి ఘనజాపూడివంశజ హనూమచ్ఛర్మశాస్త్రికన్న

తే॥ గీ॥ మఱియు నుంగల సత్కవిమణులకన్న, లౌకికాగ్రేసులకన్నను లాఁతివారి
కాసనము గోరనేలయ్య! యనుచితముగఁ, జర్చ పెంచఁగనేలయ్య సరసులార?

సీ॥ శొంఠి భద్రాద్రిశాస్త్రులవారిశిష్యుండను తచ్ఛాలి గలదైత దసరు సుకృతి
"అవధాన మేఁ గూడ నాచరించితి నని స్వయముగాఁ జెప్పికోఁజాలుధట్టుఁ
డేకశిలనే కాక ప్రకటితంబుగఁ బలుశైలులఁ గవనమ్ము సలుపుజాణ
ఎప్పుడు రచించిన శ్లో కనుపట్టకే పలుకృతుల్ ప్రకటింపఁ గలయువాఁడు

గీ॥ శాస్త్రి శ్రీపాద్రి ప్రభువునాచార్యపదము, ప్రసిద్ధతమంత్రి ప్రగడవంశభవుఁడు శ్రీ భు
జంగరాయుల కేల యాసనమడుగ?. రాయలు వీరికి మిన్నలే యోగ్యులార?

మ॥ పటుజంఝానిల ఘోరనీరదగళత్ప్రావృడ్గభీరనాంధ్రాటవీ
తటశాఖాపటలాంతరస్థగణితానంత స్ఫార ఘోరాగ్నిరు
ద్ఘటనాఘూపితభస్మసాత్కృతకురుటారుండంబుతో వహ్నికిన్,
ఘటియింపం బలెజెట్టినారు కదా! సఖ్యం భాగ్యము హా మహాత్ముల్.

మ॥ స్వకృతాగ్రగ్రకర పరిచారనిహతాహారస్వయోధ ప్రజా
నికరాత్మైకశరణ్యసర్వధరణీ స్నిగ్ధత్వతాభాగ్యభా
రకృతాహంకృతితో సుయోధనునితో భ్రాజిష్ణునిన్ ధర్మపు
త్రికునిన్ గల్పఁదలంచినారెవె? యిది ధర్మ్యంబె? ట్టులో హో! హితుల్.

సీ॥ “గర్వం”బనెడి మిష గల్పించి దుఃఖంబు దీర్చుకో నుంకించు ధీరుఁ డొకఁడు
“పండిత లక్షణ” ప్రస్తావమిష చేతఁ బడద్రిట్టినట్టి సర్వజ్ఞుఁ డొకఁడు
“వంటబాపనికుత్సవం”బంచుఁ గల్పించి రసఁ జేరుగను యశో రాముఁ డొకఁడు
“రామేశ్వరీయ”మన్నామంపు పొత్తాన బూతు లేకరు వెట్టుపుణ్యుఁ డొకఁడు
తే॥ గీ॥ మఱియు నెందఱో శాఖాభిమాను లిట్లు, బయలు దేఱిరి యింక నుబయలు దేఱఁ
గలరు కీరితి చేకూర్పఁ గలరు సంధి, కొస్సరపు వారి కేటికిఁ జెప్పఁడయ్య.

సీ॥ “ఈలకూరకుఁ బోయి యిల్లటం బున్నట్టు”లయ్యె మా వర్తనం బార్యులార!
ఆలపాశుపతమహాస్త్రాగ్ని హోత్రజ్వాల లాఁగిపోయెను దీన ననఘులార!
కాఁకరపర్తి “శృగంపుభంగపు” వ్రాఁత లడఁచుపూనిక దీన నడుగుఁబడ్డె
చర్ల నారాయణశాస్త్రి “బార్హస్పత్య” మరయు వేడుక దీన నంతరించె
గీ॥ గీరతము సారెకుం గోరు గీరతులకు, తూహాలమ్ము నకించుక దొడరె విఘ్న
మికఁ గ్రొత్తమ్ము, నఁక నింటికేగ నాజ్ఞ, యొసఁగుడయ్య గుంటూర్పురీయోగ్యులార.

సీ॥ కొపరింపువారు మాకుఁ గనిష్ఠులవ్వారి కరయఁగా జ్యేష్ఠుల మగుదు మేము
కొపరింపువారు మాకు సుశిష్యులవ్వారి కరయఁగా నొజ్జల మగుదు మేము
తత్కవిత్వంబు “నదరు మరాటా రైలు” “మదరాసు రై”లయ్యె మాదు కైత
మిత్రుల నవ్వారు మెప్పింతు రేము శత్రులఁగూడ మెప్పింపఁగల మొకింత
గీ॥ వయసుకా! పెద్దలము మేము, వారు పిన్న, లంతియే భేద మింతకు నింతకలసొ,
హెందులకు? స్నేహితులమైతి, మింక మీరు, శంకదక్కండు సెలవు నొసఁగుఁడు మాకు



క॥ ఉరుకీర్తి నరసరాట్పుర, వరవాసుఁడు వంగనామవంశ్యుఁడు సుగుణో
ద్ధురుఁడు నరసింగరావ, ప్పురమునకున్ మమ్ము నుస్వయముగఁ దాఁ బిలిపెన్

తే॥గీ॥ అతఁడు శాఖాభిమానుల, కహితమైన, పనికిఁ బూనినకతన నప్పట్టణంపు
శాఖలోని గుణాఢ్యులు సాగకుండఁ, జేయవలె నని యత్నంబు చేసి రంబ,

ఉ॥ *ఆపురికేను రేపు చనునట్టికుతూహల మూనియుండ నే
సాపిని యొక్కాని యయ్యరఘుపజ్జకుఁ బోయి "వృథాప్రయత్న మే
లా పొనరింతు? విప్రులకి నల్లకవుల్ చనుదేర భీతి లో
దాపర మయ్యె వారి" కని తా నొగి బొంకె కలంచె నాతనిన్. ౨౦౦

చ॥ కలఁచు ప్రసిద్ధ వంశ్యుఁ డరికాండము నైతము మెచ్చఁ బగ్గఢీ
బలమున కెక్కిన యా "పయిడిపాటి" నివాసి, యశస్వి తానగి వి
ద్యలకు నిధాన మంబ? కవితా వనితా హృదయంగమంబు పే
ర్వెలసిన "రామరా" వనెడి పెల్లముకొండకుఁ దీసుఁ డున్నతిన్. ౨౦౧

---

*(నర్సరావుపేట శతావధానపత్రికనుండి.)

...నర్సరావుపేట.

ది 30-9-11

నాప్రియమైన ఆర్. హనుమయ్య గారికి— శ్రీ "తిరుపతి వేంకటేశ్వరకవీంద్రుల" నిక్కడకు దయచేసి వారి కవితావైపుణ్యమును జూప నిక్కడకు రమ్మని యాహ్వానము జేసియుండుట మీకు తెలిసిన విషయమే కదా; వారిని ఆహ్వానము చేయుటకు తగుప్రయత్నములన్నియు సిద్ధపర్చుకొని యున్నాము. నోటీసులు పంచి పెట్టి సొమ్ము వసూలుచేసి పెండాలువగైరా సిద్ధముచేసి యున్నాము. వారు రేపి క్కడకు వత్తురని నిరీక్షిస్తూయున్నాము. అవధానము రేపు 1 గంటలగాయితు ఆరంభమగునని నోటీసులలో ప్రచురించినాము. ఇక్కడ శతావధానమే లేదనియు, యిది యంతయు నబద్ధమనియు. పి. నరసింగరావు సదరుకవులను మోసగించదలచినట్లున్ను, ఎవరో వారితో చెప్పియున్నట్లు, వినుట మిక్కిలి విచారకరముగా నున్నది. అట్టిమాటనేమన్నను తలంచ లేదనియు, యీశతావధానముకై పూనినవారంతయు మరియాదగల పెద్దమనుష్యులనియు, మేము రూఢిగా చెప్పుచున్నాము. అవధానమిచ్చట జరుగుట యిష్టములేనివారలు పన్నినకుట్రమాటలై యుండునని నేను తలంచెదను. ఈవిషయమై మేమింక వ్రాయవలసిన యవసరముండదు. సదరు విద్వత్కవుల మనస్సునగల సంకోచము మీరు నివర్తించకోరుతాము, రేపుపుదయం 9 గంటలకైన రైలుమీద వారు యిక్కడికి దయచేయవలయును. ఈ ప్రత్యుత్తరం తెచ్చినవారు ప్రత్యేకించి వారినిక్కడకు తీసికొనివచ్చేనిమిత్తం

ఉ. అక్కనికి మాటెదకా మఱియు నాయనయందున మాకు నినిర్వహై
నరిలేరనైన కీర్తి యలరారెడి నత్పురిలో వధానముకా
గులుకముపై నొనర్చి కనుఁగొంద మటంచుఁ దలంచుచుంటి మ
త్రైత్తఃని పైపై నొకర్కుఁడు కడిందిగఁగయ్యము దయ్యముంబలెకా. ౨౦౨

పంపబడెను, రేపువారు ఇచ్చుటకి రానియెడల మాకవమానకరముగా నుండును, దయయుంచి వారు రేపు బయలుదేరులాగు చేయకోర్తాము. ప్రస్తుతము గుంటూరులో యితరులు "శతావధానము" చేయుచున్నను, వీరిప్రఖ్యాతి యిదివరకే లోకములో వాడుకొనియున్నది. కాబట్టి దానిని లక్ష్యము చేయక తప్పకరాగోరెదము.

ఇట్లువిధేయులు
ఆర్. కృష్ణమూర్తి.
పి. నరసింగరావు.

పరా—(ఇంగ్లీషు వుత్తరమునకు సరియైన తెనుఁగు.)

చంపకమాలిక॥ "భయపడినారు రా" రనుచుఁబలిర్కిన వాఁడెఁటని మెవ్వఁడో మహాశయుఁడు భవత్సమీపమున; జం కనునట్టిది మాకుఁ జెప్పదు,ర్జయుని ప్రమింపు తావకఘనత్వము శ్లాఘ్యము "సత్యవాది" దు,ర్జయను, "యథార్థవాది" యపరాధము,నింతకుమున్న పత్రికల్,స్వయముగ వెల్లడింపఁగని వారలవారణ మొట్లటంచు నూ,హామెదియుఁదోఁప కేవగచున న్మదఖండరుపాగ్నికీలక్,వ్యయితదురూహదుర్జయము లాజ్యము గావుటకించు కేని సంక్రందియమును గల్గునే! యకట! తిర్పతివెంకటశాస్త్రులెందుకో? భయపడెటల్; రిపుల్ మనుపె పాటిరి దూఱిరితోఁచినంతయుకా, నయమొకయింత నేరనియనాథలువాఁగుట తప్పనన్యమే, యీభయకారణం బరుగు పేరదు వారలనోరుమూయ మీ,కెయనఁగ నేల! దుర్మినకు నేని యశక్యమె? దేవుఁడెందునీ, శ్చయముగ లేఁడ"టంచనెడి సాహసులకా భఱంతుఁడేని యే,మియు నొనరింపనేర్చునె! యహేయున కేనియసత్యవాది దు,ర్జయుఁడె స్వయంకృతమ్ములపరాధము లేటుదిరూపుమాపుచో,గయకరుగకా వలెకా దురిత కారకులా మొఱకుల్; తదీయని,ర్జయతరవర్తనంబడఁపరా దదివృద్ధికి వచ్చు లేనుఁడీ; యయమొనఁగూర్చు సజ్జనుల; కద్ది

చ॥ కలహము పెట్టువానినియు గవ్వకు మాలెడివాఁడు గాఁడు పై
నెలకొని వాని నూఁత గొని యెన్నఁడు నిగ్రహములు పెట్టి చెట్టు నీ
దొలమురిపంపుజీవనపుఁ డక్కరు లంతని పాటి వారె యు
య్యలఘుఁడు రామరాం [illegible] యాధ్యుఁడు సర్వనిధాల నంబికా. ౨౦౩

శా! పైకిన మనస్ఫూర్తిలో వ్యాపార ప్రియములు పలుకుచు నలుపుఁ బేరును మాటిచి మా
యా నైర్మల్య సంఘయశము కోసమై మిగులఁ గష్టము నర్పించు, నంచు వాఁగు నిర్దయను న
మ స్త్రమునం జెలిని నాస్తికుఁడై యనృతమ్ము లాడు గో, మయజల నేచ నాధ్యుఁడగు మాన
వుఁడు [illegible] వివేకితోడ నా, భయరహితాత్ముతోడ నలపాతకపుంజముతోడ నట్టి
సం, శయలవహీనునితోడ నలసాహసికాగ్రణితోడ నట్టిమృ, న్మయయశుతోడ నట్టి
సత్ప్రయాత్మనిరుద్ధునితోడ నట్టియా, మయముఖుతోడ నట్టిఖిలమాన్యునితో నటువంటి
[illegible]తో, నిజమతదురాసతో జితమనీషివశేణ్యునితో నపాత్రుతో, నియమితలజ్జతో
నె [illegible] నెయ్యఁ బెనఁగఁగ; మిమ్ము వంటివా, రియశము నందె యెట్లులో పరిశ్రమ చేసి
[illegible] నిగాఢ నిర్ధనుఁ [illegible] యుంచెఁగా! అపుర! దంభ, మహాయవివేక! మార! దు
[illegible] ! [illegible] ! [illegible] మహా, శయులను బోలె మిమ్ముఁ
[illegible] ంచెఁగాదు రా, [illegible] ; [illegible] నలహాయలు వన్నె
[illegible] లేక [illegible] చేతు [illegible] గా, కయతనితో
[illegible] ! [illegible] భయ, , మను మాట మాగృహము వజ్జ
[illegible] లే, [illegible] చెపుదుఁ నమహార్పి తీరు
[illegible] ని, ప్రియముఖులై యడం
[illegible] నిలుపనొ?
[illegible] మిత్రుని నున్నానె,
[illegible] మన నేమి యా దురా, శయులు న శిం
తుర్తి [illegible] శ్రమచేసినందులకు నంబిక నీ
[illegible] నిల్పెదుఁగాక
[illegible] పిలిపించి చేయించు సభకంటె శాస్త్రవసభయే యశఃప్ర
దము, [illegible] గోరెడి సభాసదులకంటెను బరాజయము గోరెడిసభాసదులె హితు
లు, [illegible] నరసప్రశ్నములఁ గోరు [illegible] సంప్రశ్నదుల కరము హితులు, స

క॥ అతఁ డింట నుండియే శం, డితులం బిలిపించి విద్య నేర్చెన్ శాస్త్ర
స్మృతిముఖ్యసంస్కృతకళా, గతి నసదృశుఁ డంతె కాదుకవితానిపుణుఁడున్
తే॥గీ॥ నరసరావుపేట శతధానంబుఁ మొదట జరిగె నందునొకానొక జనుఁడు రామ-
రావు వడిగి సమస్యవైరంబుకతనఁ, దెచ్చి మాకిచ్చె నదిమాకు నచ్చెదయ్య ...

నరసరావుపేట శతావధానము.

ఉ॥ మాకొఱకొక్క బ్రహ్మను సమస్తకళాకరు సృష్టి చేసి యా
వ్యాకరణామృతాంబుధికి వారిదముల్ బొనరించి మమ్ము; మా
స్వీకృతశిష్యులన్ నదులఁ జేసి యశం బనిశంబు నించి లీ
లాకలనంబునన్ నరసులన్ దనియించుపరాంబ నెంచెదన్.

ఉ॥ రెండవసారి యర్జునుఁ డరిందమయాత్రకు నేగుచుండుటన్
ఖండనమందు గాండివము పార్థునిహస్తమునుండి జాఱిన
ట్లొండొకచో స్ఖలద్గతియు నుండిన గెలి యొకర్వకుండు మా
చండిక వచ్చి వెంబడినె సర్వము నిర్వహణం బొనర్చెడున్. వెం॥ శా॥

ఉ॥ "ఎందులకై జనించితిరొ యేపనికై మఱి పూనియుంటిరో
అందులకై శ్రమింపక యందను నిందుఁ జరించుటేల" యం
చుం దరిలేనినీదయను జూపఁగ నెంచితి వోమదంబ! యీ
చందము గావధానములు సాఁగఁగ నిమ్మటు లేని యీశ్వరీ. తి॥ శా॥

సభ్యులిచ్చినకల్పన.

సీ॥ చుట్టుపట్టులనెందుఁ జావట్టదే సింగ మని మనంబున ధైర్యమును వహించి
జంబుకమ్మొక్కఁడు జంకింతయును లేక గర్జించె నటు! "సింహగర్జిత" మని
ఆసమీపస్థకుంజాంతరమ్మున నిద్రఁ గనుచున్న యొక్క సింగమ్ము కన్ను
లర విచ్చిచూచినయంత నే యానక్క వీఁక యంతయుఁ జెడి తోఁక ముడిచి.

మ్మాన మొనరించు సజ్జనావళిఁ గంటెఁ బడఁదిట్టువారెయాస్తవ్రజంబు తే॥ గీ॥ మాక
సుచు నెంచు లోకసమ్మతులె కాని, "శతావధానసభ" యంచు మదిలోన జంకిపోఱు,
వంచకశతావధానులవంచలోని, వారు తిరుపతివెంకటేశ్వరులు కారు. (తి॥ వెం॥)

ఇప్పటికొండవీటిసీమవైఖరి.

శా॥ జానన్నన్నంబులు పాడి చెల్లకయు హెచ్చుల్ గొల్చు రాజనా
లన్నంబు ల్లభించు బన్నయమునోఁగా కన్నఁ గల్గన్య సం
పన్నంబై ఘనభూములన్ సంతర్పించు నీకాలము
ఏనన్న! జ్ఞానన్యసం! సీమ ప్రజ నేత్రైశ్వర్య మింకెన్నినో. ౨౭

కొండ్లమూర్గాలమాలలను గూర్చి.

శా॥ హాలక్, కనర్చు లుద్యోగాదిచుండనోగ, కార్తాలకప్తాగా నుప్పరమ్యం
ఖారంబుగా గనుకొన్న హెచ్చటనుకా గన్గొన్న ఘటించు జన్
ఘోరాకారము గల్గువ్యాఘ్రములు నైకొన్నట్టికొర్వంబు మా
ర్గారంబుల్ ప్రారంభ నేర్పు నెటు లాపక జల్పి జన్మించినన్. ౨౮

(అవధానాంతమున, ఇతరులు చెప్పిన పద్యములు కొండకొన్ని.)

సీ॥ ఆశుకవిత్వంబు నల్లుట జగతిలోఁ బలిఁ జూపిన [illegible]
అవధానసంపద నతిలాఘవముగఁ జూపి కీర్తిఁ గాంచినపుణ్యకీర్తి యోధులు
సంస్కృతాంధ్రములందు సరిలేని పాండిత్యగరిమఁ గాంచినయట్టి [illegible]
ఎలమిరాజులచేత నెంతేని మర్యాద లందియు, నందుచున్నట్టి సుకవులు

తే॥ గీ॥ నాఁచు నీయవధానమింపలరఁ జేసి, మమ్ముఁ గన్నారఁ నిండుప్రేమంబుతోడ
సుకవిశేఖరు లంపను సూరిజనుల. పలుకు నిజముగ్ సంప్రజ్ఞ [illegible]

ఇట్లు, భువనగిరిబుచ్చిపరదేశి సోమయాజులు.

క॥ అరయంగ నరసరాట్పుర, వరమున విబుధేంద్రులెల్ల బళిరే యనఁగాఁ
దిరుపతివేంకటసూనుఁ డులు, మురిపమున శతావధానమును సలిపిరిగా.

గడియారం వెంకటశాస్త్రులు.

చ॥ ఇపుడు సజీవులైన మన యెల్లర కిట్టి శతావధానపుం
సుఫలము సాదభాషికులనో ముచూపెడు వెంకటార్యులఁ దీ
విపులను దల్ప్రకృతనవీనపు [illegible] యవధానమార్గమున్
విపులము చేసి కొనిరి వి[illegible] తిరుపతివేంకటేశ్వరుల్.

ఉ॥ ఇట్టివిధంబు చూపుటను [illegible] యష్టవధానులెటు కాఁ
బట్టి వధాని [illegible] గూడ నవస్య భక్తిమై

వరధవళేశ్వరంబున నివాసముఁ జేసిన బ్రహ్మశాస్త్రి భూ
సురవరసిద్ధ శాస్త్రిములు సుస్థిర తత్పరిగించి వారిస
త్తరమున శష్పముం దినుచుఁ దత్పదవర్గముఁ బోలెఁ జిప్పలుల్
నరనుత విత్తమార్గములు సభ్యులు మేలని చెప్ప వారి యు
త్తరువునుబొంది సద్గురుని దద్దయు భక్తి నుతించి వేగవే
తిరుపతివేంకటేశ్వరను ధీమణు లిద్దరు ప్రాజ్ఞులై భువిన్
దిరిగిరిసర్వదేశములు తేజమెలర్పఁగ విద్వకన్యకా
వరులయి రాజ్యపూజ్యులయి పండితులు వేలు వసంగరాని సుం
దరవతకాదిభూషల సుదారధనంబులఁ గొంచు సర్వరా
ట్పురమున కేగుదెంచిరి సుపూజ్యత సేయఁ దలంచు మంజనా
వరతనయా! యటంచు సభిణాదన మొనరింతు మాసరిన్

బూరుగుపల్లి లక్ష్మీనరసింహాచార్యులు,

మ॥ నితతాత్మీయశతావధానకవితా విద్యాపయోరాశి సం
భృతశిష్యాంబుదపాజ్య యామృతరస ప్రీతాఖిలాంధ్రప్రజా
ధృతరజ్యద్రసికావతంసకృతవందిస్తోత్రమాలావిభూ
షితు మావేంకటశాస్త్రి నేఁ బొగడెదన్ శిష్యస్వరూపమ్మునన్.

దివాకర్ల తిరుపతిశాస్త్రి, శతావధాని.

☞ అవధానపద్యములేమి, అయ్యవధానాంతమున నితరులు చెప్పిన పద్యములేమి కడుస్వల్పముగా మాత్రమే యుదాహరించితిమి, ఇందు దివాకర్ల తిరుపతిశాస్త్రి, అనుచేవ్రాలుగల పద్యము, అష్టావధానాంతమున, వేం॥ శాస్త్రినిగూర్చి చెప్పినది. అష్టావధానపద్యములను, అచ్చయియున్న నరసారావుపేట శతావధానమందే చూడఁగోరెదము. దాని వెల రు 0-3-0 లు మాత్రమే.



క॥ అందుఁగల "పశ్య" శబ్దము, సందేహాస్పదమె కాక సరసతరముగా
డెందమున కుఁ దగులదు త, త్సందర్భము కతన దుష్టతకుఁ దావనుచున్. ౨౦౯
సీ॥ పృచ్ఛకుఁడు మూర్ఖుఁగాన నప్డేమియనక, పైడిపా డేగి మఱునాఁడు వచ్చి వచ్చి
నప్పుడా రామరాట్పూగినటుకుఁ దెచ్చెఁ, "దప్పెటులొ తెల్పుఁ" డనెడివాదమ్ము కొఱకు
క॥ గతదిన మే కౌముదిఁ జూ, చితి మే మద్దానికొఱకు, శ్రీకరుఁ డలదీ
క్షితుఁ డటఁ "బశ్య" యనియుఁ దా, హృతిఁ జూపె "నూత్రమందిఁ కేమన వచ్చున్,
తే॥ సీ॥ సాపరీసులరాణారావల్లబలమయూరి, వాదమున నేగు దెంచి యవ్వానరమున
నలువు నష్టావధానంపు సమయమందు, మరల నడుగంగఁ జేసె నమ్మెఱకు చేత
ఉ॥ అంత కొకింత పూర్వమె* సమస్యను బూర్తి యొనర్చి మేము ని
శ్చింతగ నుండియున్ "మును పుచెప్పితి చూఁ గదరీ తప్పటంచు ని
ర్ధాంతము సేయఁగా వలయు నానుడి యట్లొనరింపమేని దు
ర్దాంతులు వైరు లిక్కతనఁ దాండవ మాడుదు" రంచు నెంచుచున్. ౨౧౦
క॥ అది యెట్లు తప్పగునొ? త, త్పదుపాయము చూడకయె వెసన్ సాహసమున్
మది నూని మున్నె బలెఁ "ద, ప్పది" యని పల్కితిమి మే మనాతంకముగన్.
ఆ॥ వె॥ "ఎట్లు తప్పనెప్పఁడీ?, యని యతిపిన, యంబు మెఱయ మమ్ము నడిగె మొఱకు
'ఇపుడు గాదు పిదప నీవని తీరిచి, చెప్పవార' మనుచుఁ జెయ్యి వలుడిగె. ౨౧౨
ఉ॥ కౌముదిఁ జూచియుండియు నఖండుఁడు రామకవీంద్రుఁ డన్నదు
స్సామత కోహటించి మది ధైర్యము చాలక మిన్నకుండె నం
బా? ముగిసె నవధానము క్రమమ్ముగ నంతట రాత్రి యయ్యె నా
యామహితుల్ గృహమ్ములకు నమ్మెయి నేగిరి నంతసమ్మునన్ ౨౧౩
ఉ॥ ఏమును నింటికేగితిమి, యేగినయంత కె శ్రీయుత్తరం బొకం
డేమనుజుండొ తెచ్చె నట నెందును రామకవీంద్రువార్తలు లె ౨౧౪

---

* శ్లో॥ యః పశ్యతి జగ త్సర్వం యోన పశ్యతిసర్వతః, తాపుభౌ పరమా
త్మానం పశ్యాపశ్యౌ స పశ్యతః॥ (విస్తరమునకు 'పశ్యాంపుశ్యాం' చూ)

శ్రీ బ్రహ్మశ్రీ తిరుపతి వెంకట శాస్త్రుల వారికి.

బ్రి॥ .... రావు వ్రాయున దేమనగా? నిన్నటి దినము శతావధాన
ములో బ్రహ్మశ్రీ ......యయ్య, అను నొక పృచ్ఛకుఁడు అడిగిన "పశ్యాపశ్యౌ న పశ్య

జాహెయిః జాచి "రామకవి కంతగ ధైర్యము లేదులే" దటం
చేము మదిన్ దలంచి *శ్రుతి యించుక వంపితి మల్లజాబుకున్.

తమ" ఆను సమస్యతప్పని మీరు అనేక పర్యాయములు వక్కాణించి యున్నారు. ఈరోజున ఉదయము కూడా "తప్పులేదని చెప్పిన పండితు డెవ" డని పండితదూషణతో ఉల్లంఘన జేసియున్నారు. ఈరోజున అష్టావధాన సమయమున తిరిగి అప్పృచ్ఛకుడే ఆవిషయమును అడుగగా సభానంతరమున మీరు చెప్పిన విషయమును సమర్థించుకొందుమని చెప్పియున్నారు. గనుక మీరు చెప్పినప్రకారం తప్పను చూపించుటకు సామర్థ్యము కలిగిన యడల పండిత సభ చేయించుటకు సిద్ధముగా నున్నాము. అందుల కియకొననిచో వ్రాతపూర్వకముగా సమస్యలో తప్పు లేదని యొప్పుకొనుచు "సమస్యతప్పు అని చెప్పుటయేతప్పు" అనిమీరు తెలియపరచవలయునని కోరుచున్నాము. పండితదూషణనివృత్తికొరకై యేది విధియో ఆప్రకారము నడచుకొనవలయునని కోరెదము. సాహసముగా సభలో పండితదూషణ చేసినందుకై ఇట్లు వ్రాయవలసివచ్చినది. వెంటనే జవాబీయగోరెదము. కాలయాపన ఉభయత్ర కష్టము.

Yours Sincerely,
(ఇంగ్లీషుచేవ్రాలు.)
2-10-11
Narasaraopeta.

---

*శ్రీమత్పరదేవతాయై నమః.

మహారాజశ్రీ .... రావుగారికి

అయ్యా

తమయుత్తరమందినది. అందప్రస్తుతవిషయములు కొన్ని వ్రాసినారు. నేను పండితదూషణము చేయలేదు. ఆసమయమున నాయుచ్చరించిన మాటలు విద్యావిషయములు గాని పండితదూషకములు కావు. అదియటులుండనిండు. ఇది పండితవిషయముగాని తమ విషయము కారు కావున నావిషయమై తమకు జ

శ్రీ॥ మఱునాఁడు ఉదయమున్నొకటియు, మరల నిశీథమున నొకటి మఱి యొక్కటి గాం
చుట తెవ్వరో చే వ్రాలిడి, పురపురఁ బంపియు జనాళిఁ బొందరు మా పే.

నా యీ వ్రాయుట నాకనవసరము ప్రతివాదులగు పండితులచే వ్రాయించినచో దా నికే సమాధానమిచ్చెదను.

3-10-1911 నరసారావుపేట — దివాకర్ల తిరుపతిశాస్త్రి.

Narasaraopet
3rd October 1911

*మహారాజశ్రీ తిరుపతి వెంకటేశ్వర్లు గార్లకు.

.... రావు వ్రాయునది యేమనగా? మిమ్ము కోరిన యంశమును మా [illegible] తప్పించుకొనుచు మీలో తిరుపతిశాస్త్రిగారిచే వ్రాయబడిన జవాబును చూచి చాల సంతసించినాము. "మీరు ప్రచురము చేయురీతిని విశేషములు గల పండితులు కా"రనే యుద్దేశ్యముతో "మిగుల తెలియపరుచుకొన్న సంగతులను సమర్థించుకొనగలరు"యని మిమ్ము పండిత సభ నేర్పరచుమని కోరగా నట్టి సందర్భమున సభకు వచ్చుటకు నొప్పుకొనదగిన పండితలక్షణమునకు విరుద్ధముగ "సభ నిర్మాణము చేయుటకు ఒప్పుకొనిన వారు పండితులైతే జవాబు నిత్తు"మని పండితలక్షణము గలిగినట్లు కనుపడునట్లు మారుపేరు పెట్టుకొని "వ్రాసిన వారి విషయము కా"దని పండితలక్షణమునకు వెలితిగా జవాబు నిచ్చినారు. ఆ విషయమును తమ కే పరదేవత తెల్పినదో తెలియదు. న [illegible] మీగురుని [illegible] తప్పించుకొనుచు ఛందోలక్షణ అనభిజ్ఞులగు [illegible] పిల్లలు [illegible] వారికి మాత్రము శతావధానము చెప్పుచూ పరదూషణ [illegible] చేయుచుండుట మాత్రము పండితలక్షణమా? అట్టి నారే పండితులని మీయభిప్రాయమా? [illegible] ప్రసంగములు గలుగజేసుకొనుటయే పండితలక్షణమా? ఇట్టి సందర్భములలో మీరు పండితులనుట కెటుల వగుదురో తెలియకున్నది. "పండిత సభ చేయ [illegible]"మని [illegible] వ్రాయగా యిట్లు తప్పించుకొనుటవలననే "మీరు పండితులు కా"రని మాత్రము స్పష్టమగుచున్నది. మా పాండిత్య విషయమును మీరిటుల నిరాకరించిన మాత్రమున మాకు [illegible] లేదు అందువలన మీకు యేవిధమైన

తే॥ గీ॥ శ్రీరామరాఘపత్రికలోన వ్రాలు చేసి, పంపుచో నుత్తరంబీయవలయు ననియు
పట్టి "శశోష్ఛటి, గాంగ్రడతో వాదమేల, యనియు భావించి ప్రతి పంప మంబరీయేము

గౌనన్నత్యమును కలుగ నేరదు. ఇంతటనైనను విజయదశమినాడు మాచే వ్రాయబడిన ప్రకారము స్వవచన పోషణ సమర్థత్వము గలిగిన పండితస ఘు వచ్చెదరని తలచెదము.

(తెలుంగుతో చేవ్రాలు.)

నరసారాయునిపేట

3-10-11

శ్రీమహారాజశ్రీ తిరుపతి వెంకటేశ్వర్లగార్లకు

అయ్యలారా!

"పశ్యాపశ్యాన పశ్యతః" యనుసమస్య విషయములో రెండుదినములయందును "సమస్యలో తప్పు గలదుగాన పూర్తి జేయవీలులే,, దనిమీరు దృఢముగా జెప్పియున్నారు పండితులు సాధువని చెప్పినారని తెలియపరచుకున్నను పండితుల నగౌరవసూచకముగా నింద నల్పినారు సామర్థ్యముగలయెడల స్వవచన పోషకము చేయుడీయని బ్రహ్మశ్రీ.........రాయులవారు మీకు వ్రాసిన సదుత్తరము లివ్వబూనరైతిరని తెలియవచ్చినది పైసమస్యతప్పుగా నున్నదని మీరు పండితలక్షణముగ సిద్ధాంతపఱచినయెడల నూటపదియారు రూపాయలు మీకుతప్పకుండ నిచ్చుటకును సాధువని సిద్ధాంత పఱచిన నట్టిమొత్తమే మీరుమాకునిచ్చు నట్లుగను మీరు వడంబడిక చేయునెడల నందులకు మేమంగీకరింతుము పైప్రకారముబూనెదరా, మీతరఫున జానపాటిపట్టాభిరామశాస్త్రిగారు వచ్చి మాట్లాడగా నీసంగతులచే మీతో కలసి మాటాడి జవాబునిత్తు మని చెప్పి కాలవిడంబము చేసినందున నీకాకితము వ్రాయవలసివచ్చినది వెంటనేజవాబువ్రాయకోరినాము.

ఇట్లు

......శర్మశాస్త్రి.

......శర్మశాస్త్రి.

చ॥ ఉదయము మాప్రియాణ మపు "దూరమున నేగఁగఁ జేతు"మంచు స్వాం
తొదవఁగ యత్నమున్ సలుపుచుండు నెడన్ 'రయి'' లేచు వేళ కి
య్యది తుదముట్ట దేగవలె నక్కఁడ నింకొకచో సవస్సు మా
కొదవు కతాన'' నంచు నలయుత్సవ మాఁగితి మంబ! యే మొగిన్ - ౨౦౭

శా॥ "ఊరేగిం పొనరించి తెచ్చితిమి మీ "మ్హారాజా'' యన న్నేఁడు నిం
పారన్ బంపెద మట్లె'' యంచు నరసింహరావు లోనైన యా
ధీరుల్ పల్కఁ దొడంగి రెట్లొ యలసద్ధీమంతులన్ మాన్చి కా
ర్యారంభంబునఁ జేసి యేగితిమి హే మానాఁడు గుంటూరికిన్ ౨౦౮

చ॥ పతితుఁడు *"సత్యవాది'' తరువాత నెటో లిఖియించె వాని చే
గతి పరమందుఁ గల్గెడినొ? కట్టఁడి సర్వ మెఱింగి, యనస్త సూ
నృతము నడంచి యాత్మను జయించి వృథా వదరు ల్లిఖించు నా
చతురుని సాహసమ్మునకు సల్పవలె న్నతు లెన్నియేనియున్. ౨౦౯

శా॥ అంబా! యిట్టి యసత్యవాదులకు నీ వావంతయే నల్గ "కా
లంబింపం జన దీరసత్య మని వాలాయం బెదేరీతి జ్ఞ
ప్తిం బుట్టింపుము, నీదు కోపమున కీ "దేవయ్య'' లే పాటి? కో
పం బూనన్ బని లేద, పిచ్చుకల పై బ్రహ్మాస్త్రముల్ నింతురే. ౨౧౦

ఆ॥ రైలు కదలు వేళ రయమున నొకఁడొక్కఁ, §యుత్తరమ్ము తెచ్చియొసఁగె

---

*ప. రా:—ఈ 'సత్యవాది' తప్పుడు వ్రాఁతను గుంటూరిసీమ, పూర్వరంగము 58 వ పుటలోఁ దుట్టతుదను జదువి, దానిసత్యాసత్యములను గూర్చి మ॥ రా॥ రా॥ పంగనామాల నరసింహరావుపంతులుగారికిఁ గాని వేరొక సంపన్నగృహస్థునకుఁ గాని యోగ్యుఁడని మీకుఁ దోచిన యెవరికిఁ గాని వ్రాసి తెలిసికొనఁ గోరెదము,

---

§ఓం పరదేవతాపతయే నమః
బ్రహ్మశ్రీ తిరుపతివేంకటేశ్వరుల గార్లకు.

బ్రహ్మశ్రీ ....రాయశర్మ వ్రాయునది.

అయ్యలారా! నైమందు జూబిలీ రీడింగురూం వారు నిర్మాణము చేసినటుల శ్రీపంగనామల నరసింగరావు పంతులుగారు తమ నాహ్వానము చేయుటచే తామి

దానఁ, "ఐక్య" గోలలేదు, పదపడి గుంటూరికి కరిగి గానికెదితియుండు!* బాము.
గీ॥ అంతతోఁ జల్లఁబాఱె నయ్యయ్యలుఖ్యు, పిదప "బాపట్ల" వారలపిలుపునఁ జేఁగి
నటకు నేగియచ్చట వాక్షురులకినానఁగు, సత్కృతులుగొని గుంటూరు గొనియాడిరి న.

ప్పటికి విజయంచేయగా రీడింగురూం వారిలో నేనుకూడా నొంటరిగానుంటిని రీఁగ
గుహూం సంబంధము నాకుబోధపడకుండ మీరు శతావధానము చేయునట్లుపిరిది నా
కాహ్వానము లేనందున నేను రాసందర్భము గలుగదయ్యె ఆగాక చే తయారుచేసిరను
ధానులనుచు వచ్చినపుడు మీ సామర్థ్యము చూచి సంతసించుకుండుట న్యాయము
గాదని తోఁచి మరు యథావిధిని శతావధానము సంపూర్ణముగా నాగరమున గా నగ
సంస్కృతాంధ్ర భాషాద్వయములో చేయు శక్తి మీకు గలిగినచో ఫలముగలదానికై
15 స్థిరవాసరముకకు సరిగాగు 7-10-1911 తేదీన నేను శతావధానము చేయ
యించబూనితిగనుక యీ ప్రకారమున జరుగబడుటకు మీయుద్దేశము నాకు తె
తెలుపఁగోరినాను ఆప్రకారము మీరు జరిపినచో నూటపదియారు రూపాయలబ
హుమతి నిచ్చుటకు సిద్ధముగా నున్నాను.

నర్సారావుపేట }
4-10-1911 } (ఇంగ్లీషు చేనాగ్రేలు)

4-10-11 తేదీని 3 గంటలకు.

*శ్రీమత్ప్రతివాద తాత్పర్యము.

మహారాజశ్రీ....... } గుంటూరు, క్రొత్తపేట
రాయశర్మగారికి } బ్రి॥ శ్రీ॥ తిప్పాభట్ల నరసింహశాస్త్రిగారి నమస్కృతి.

ఆర్యా!

తమ 4-10-11 తేదీగల యుత్తరమందినది. ఇంతవరకు నేను పదునైదు సం
వత్సరములనుండి సంప్రదాయసిద్ధముగాఁ బండిత సమక్షమున శతావధానాష్టావ
ధానాదికములు సల్పుచున్నమమ్ము "యథావిధిని శతావధానము సంపూర్ణముగా
నుసారముగ యథార్థముగా సంస్కృతాంధ్రభాషాద్వయములో చేయుశక్తి
మీకుగలిగినచో" అనివ్రాయుటచే మమ్ముఁ బరీక్షించుతలంపుతో మీరు వ్రాసినట్లు నా
కుఁ బూనితిరని స్పష్టపడినది. కానిందు మీయభిమతార్థము తీర్చుటకు కాని మీవలెనే

రులచేఁ దోడ్తోఁ గూర్పఁబడి ఘంటకంపెని రెండాలులో నవధానంబొనర్చి పండితజనహృదయాహ్లాదంబుఁ గావించిరి. ......మూఁడవ పాదము నులవముగా నాల్గవ పాదము సంఖ్యనుడివి ఎవ్వరేపాదము చెప్పుమన్న నాపాదము చెప్పుచుండుటఁ జేయుటచే వీరియద్భుతధారణాశక్తి సభ్యులకుఁ దెల్లమయినది. ... సభ్యులలో నెవ్వరోయొకరు పద్యములన్నియుం జదివినంగాని యవధానపూర్తి కాదని తమ యసూయను ప్రకటించినను సభ్యులు కాలహరణమున కోర్వలేరైరి. కాని శ్రీ

ఇతనిపిమ్మట, నిరువురు 'శర్మశాస్త్రు'లను వారలు గలయుత్తరములలోని, రెండవవానిని సిధరించిన, శర్మశాస్త్రి' బిరుదము, 'పండితునకుఁగాని మేముత్తరమీయము' అనుమాటచేఁ గల్పించినది. అతనిని మొదటియుత్తరమున 'బ్రహ్మశ్రీ అని సంబోధించి... అయ్య, అను నొక వృచ్ఛకుఁడు' అనియే యీకలహప్రవర్తకుఁ డగు "రావు" గారు వ్రాసినను, గాని సమయానుకూలముగానీ 'శర్మశాస్త్రి' భూమిక నతఁడు వహింపవలసిన వాఁడయ్యెను. ఎట్టిమూర్ఖునకేని యీగుట్టునుగనుమే యగుటచే గుట్టుమట్టులెఱుఁగని వారమయ్యు మేమిది గుఱితింపఁగల్గితిమి, కావుననే యీ 'శశ్శోటులకు' మేము జవాబాసంగమైతిమి, ఆపిమ్మట నిదితోఁ బ్రవగాదని 'అవధానార్థమాహ్వానించుచున్నవారమిఁక నొకయుత్తరమంపిరి, అందలి 'పరదేవతావతి'' శబ్దమును, దాని 'పరదేవతా' శబ్దమును, విచారించినచో మఱికొంత వారితెల్వి బయలువెడలఁగలదు. అటులుండులుండె, పాపము! ఏగ్రంథమునందుఁగాని 'పశ్య, శబ్దము సాధువు కాదని! వాఁడుఁబడియుండ దనుదృఢనిశ్చయము రామారావుగారి కుండుటచే వారి 'శశ్శోటులను చేరేపియుండురనునది మేము వ్రాయకుండఁగనే ప్రపంచము తెలిసికొనఁగలదుగాన విస్తరింపఁబనిలేదు సమస్య పంపినవారుగాన రామరావుగారు స్వయముగా మమ్మడుగ వచ్చును, చెప్పఁగలిగినచోఁ దగుసమాధానమును, లేనిచోఁ బ్రమాణములను మేము చెప్పనువచ్చునుగాని 'చల్లకువచ్చి ముంతదాఁచిన' సామెతగా శ్రీ రామరావుగారు, ఎందులకును గొఱగానిమానిసులకు 'శర్మశాస్త్రి' బిరుదములను దగిల్చియుఁ దగుల్పకయు, అవమానకరములగు నుత్తరములను వ్రాయించుటను గూర్చి సజ్జులే విచారించుకొందురుగాక. మాయుద్దేశమును బట్టి వారిట్లు ప్రవర్తింపఁదగువారు కాకున్నను నట్లు ప్రవర్తించుట భావ్యపజయసూచకమనియు నందులకే పైనవట్లు ప్రేరేపియుండుననియుఁ బొడకట్టెడిని, ఇందునుగూర్చి, కొన్నిపుటలలో ముందు "బందరు" అనుశీర్షికగలచోఁ జదువఁదగు.

శాస్త్రుల వారికి సూచితము కాలహరణమునకు కోర్వలేని సభ్యులు వెళ్లిపోయినను ఈ సందేహమును కలవారు పూర్వచంద్రచోళ ప్రశ్నకు అన్నిపద్యములును జదివెదమని రి కాని వారట్లుచేయక పోవుటచే ఆపని జరగలేదు. ......తరువాత ప్రశంసావచనములతోడను జయజయధ్వనులతోడను సభ ముగిసినది. ...... తరువాత మఱునాడు మహాశాస్త్రులకు సభ ప్రారంభింపఁబడినది. అందు శ్రీతిరుపతివేంకటేశ్వరకవులు లేటు శ్రీ విజయనగరము మహారాజా మొదలగు రాజోత్తములపై రచించిన పద్యములును, పరిపదనీతిసారంబగు గీతశతంబును గద్యరసాయనముగ సావధానముగఁ జదివి సభ్యుల కానందంబమందంబుగం గల్పించిరి. .. ..,,

ఇట్లు, విధేయుఁడు
కైవారం వెంకటలక్ష్మీనరసింహం.

పౌరులొసంగిన స్వాగతపద్యములు.

మ॥ చిత్రానానావిధ బోధశోధనసమృష్టి భూతశాకాద్యలం
కృతశోభాఢ్య మధురీతిగీతిఫణితి శ్రీమాధురీసాధురీ
తిస్ఫూర్తి ప్రాస్వతంత్రనితామహాఖురలి కాహాంయు ప్రతిభైచితీ
మాతులతా! తిరుపతి వేంకటేశకవి సింహులా! స్వాగతం బీయదే.

మ॥ నీతిరామసన్మతి భవ్యభావ్యకవ్యాధిప సద్గిద్రివ్రాతా పౌర్వజా
తితిరసువ్రతర్ధ దహీంసవర్ష్యఖు... వేళాలాల నీరంధ్రపూ
రంపూరిత భరభ్రమభ్రమిత నీవృత్తప్రభాలావర్తకా
యుత శ్రీతిరుపతి వేంకటేశకవి శంభో! స్వాగతం బీయదే.

శా॥ ఆ... సమప్రాకంభరంబాఫలా
...స్వాగతసాయనప్రచుర విశ్లిష్టప్రభావిని
...సాగరసన్మతి మంజుశ్రావణ సమిన్మల్లితాంతాంతవ
... తిరుపతి వేంకటేశకవిశేఖరా! స్వాగతంబీయదే.

మ॥ కృతవిస్తారసుసారమాగ ప్రచుర ప్రౌఢప్రోద్ధారావిసా
రితవిద్యాశరీవినిసుమ మహాప్రాగ్భార గోదావరీ
కృతసత్కావ్యసృత సారణోపమితనిర్వ్యస్తాసుధారాప్రవా
హాలగ్నా తిరుపతి వెంకటేశ్వర సురాశా! స్వాగతం బీయదే.

మ॥ కొలుకుందోటల జాటు సట్టనడుమః జెన్నూరి చెల్వారు బం
గరు పూరుపేనిచు మేటికొత్తరంగలంగ్రంపుం జెందిన్పలం
గజ్జై సేమనుమాణిక్కైకేతనడిదీనం గూడి య్యుయ్యాలహో
? కంగు బాల్యేశు కోయిలలీకవులు! వాళ్లికి స్వాగతంబిట్టినో.

బాపట్ల పౌరులు.

సీ॥ శ్రీమద్వ్యాసకవి సింహాఖ్యానలరాదు ఘనవ్రణుఖ్యాక! స్వాగతము మీకు
తా షేశ్వరీకవకమః సంసేవక మతియుతులార! స్వాగతము మీకు
అవధానమహిమచే నకలంకవిఖ్యాతి గను ఘనులార! స్వాగతము మీకు
తిరుపతివేంకట దివ్యనామాంచిత ఘనకీర్తులార! స్వాగతము మీకు
గీ॥ శాకశాకముర్తులై మెప్పి సాంద్రసైన, యశను దనవిశాలంబును జనుల స్తు
కట్టి మీము శాకశాకాలపూడుంగాంచి, స్వాగతము చెప్పుచుంటిమి సంతసమున

కర్లపాలెం సూర్యనారాయణ.

శా॥ వరనకలావిలానయుతచాతురి మీఱ సురాంధ్రభాషలన్
గరము నసంబు లొప్పగ గతిం గైత న జేయుము గాంగ చెప్పి నం
దరు లన మేటికారి మిఠితం జనంగం జరయించు నట్టి శ్రీ
తిరుపతి వెంకటేశ్వర సుధీవరులార! గొనుండు మావినుల్.

చందవోలు మాన్వితంబరు వాస్తు.

శ్లో॥ శ్రీమత్తిర్పతి వేంకటేశ్వర మహావిద్వత్కవీంద్రా త్రినా
నానాభూపనభాంతరాళవిలసత్కీర్తిత్రాతా రాపతీ
శ్రీమత్పాణిని గౌతమాది మునిభిః ప్రోక్తేషు శాస్త్రేషు త్రా
నారజ్ఞా చ రసజ్ఞసభ్యసుజనవ్రాతైః గిరీశో2 వతు
శ్లో॥ కింకవీంద్రఘటామధ్యే మృగరాజయశోన్వితం
శశ్వంతః సకలాధీరాః, శ్రీమత్తిర్పతి కోవిదం
శుకవీంద్రఘటామధ్యే తథా బిరుదసంయుతం
వేంకటేశ్వరనామానం కవిరాజం సుపశ్యత
మాతాపితోస్తు తనూ్నానం పూర్వజన్మతపః ఫలాత్
జజ్ఞే తిరుపతికవి ర్వేంకటేశకవి స్తథా

ప్రేకంఠం తాఽతిఘోరం సమర మమరదృక్కోషదాయి ప్రవీరాః
క్షోణీయం శూన్యరూపా జని తదను మహాభారతానాం స్వయోఽభూత్.

చంద్రకళంకము.

శ్లో॥ నాఽకాశోఽయ మపారవారిధి రియం నోతారకా బుద్బుదా
శ్చంద్రో నాఽయ మనంతశేషఫణిరాట్ స్త్వదంతర్గతః
య శ్చైతే కిల తత్ర నీలజలదాకార స్తదంకో హరి
స్సోఽయం సాంద్రితరేణుకాంతివిసరః పాథోధివీచీచయః

(రైలుస్టేషనువద్దఁ బ్రయాణసమయమునఁ జెప్పినవి.)

మ॥ నరసీజాలయ నీయెడ న్నిలువ నిచ్చల్ భావనారాయణ
స్థిరకారుణ్యరసాతిరేకమున వృద్ధిం జెందుచున్ మస్తులన్
స్మరియింపంగదవమ్మ చూపఁగదవమ్మా? నీదయాపూరసం
భరితాంతఃకరణప్రచార మెపుడున్ మాపట్ల బాపట్లరో.

మ॥ చిరసౌభాగ్యము కల్గి ప్రాగుదధివీచీమాలికాడోలికా
చరవాతార్భకసేవ్యమాననిజవత్సం బైన బాపట్లపూ
రరుణాంభోజదళాక్షి! మాకు సెలవిమ్మా? ప్రోవుమా? గొల్లవ
త్సరముల్ తిర్పతివేంకటేశ్వరనిభాతంబుగా జయస్తంభముగా. ॥ధీ॥ ॥

ఇతరకులవధానాంతమునఁ జెప్పినపద్యములలోఁ గొన్ని

ఉ॥ నిన్నటికంటె నేఁడు మఱి నేఁటికి మించియు రేపు సత్కవి
ఖ్యాతస్ఫురితి మీయుభయకవనముల్ బుధకోటికి నింపునింపు లై
సన్నుతకీర్తులార? విలసద్భవదద్భుతసత్కవిత్వమున్
గ్రొన్ననబోణి నిర్జరతఁ గోమలతన్ దనరారు నిచ్చలున్.

ఉ॥ క్రొత్తమెఱుంగులన్ విబుధకోటి నుతింపఁగ నాఁడు నాఁటి క
త్యుత్తమ మౌచు మీకవన మొప్పెనటా రెడుకారణంబునన్
"క్రొత్తొక వింత ప్రాఁత యొక రోఁత", తమల్లోకులపలుకుల్ బాగారున్
రిత్తలటంచుఁ బల్కు విపరీత మదేటి కగున్ వచింపరే॥

ఇట్లు,
కురుగంటి శ్రీరామశర్మ.
9-10-11.

శ్లో॥ శ్రీమత్పతీశ్వరవచోద్ధికృతావతారా, విద్వత్కవిస్తుతసమస్తగుణప్రపూరా
భా త్యప్రియుక్తముఖదోషగణాతిదూరా, శ్రీ శ్రీశ వేంకటపతిః కవితాసుధారా

సీ॥ అన్న! తెల్గులసొంపు తెన్నఁ దిక్కన్న తిక్కన్న యంచపకీర్తి నందకున్నె
అన్న! యల్లికసొంపుగన్నఁ బెద్దన్న పెద్దన్న యంచొక దూఱు నందకున్నె
అన్న! గుంఫనము గన్గొన్న లింగన్న లింగన్న యం చెగతాళి నందకున్నె
అన్న! ముద్దులపలుకు తెన్నఁ దిమ్మన్న తిమ్మన్న యంచొక నింద నందకున్నె
తే॥ గీ॥ వీరికవితామహాసుధావారిరాశి, ననుచు జనులెల్ల వేనోళ్ల వినుతి సేయ
జగతి యశమును నింపిన సరసకవులు, ధరణిఁ దిరుపతి వేంకటేశ్వరులు గారె.



గీ॥ ఆ పట మఱికొన్ని నాళ్లుండి యనఘులైన, వారలొనరించు విందులవలనఁ దనిసి
సెలవు పూర్తి చెందుటయు నా సీమ విడిచి, యెవరి యిండ్లకు వారేగి యెనక మెనఁగ.

గీ॥ పాండుతనిఁ గొప్పరపు వారి సోమ దలఁచి, భంగపడిన బంధుగులు *దర్బారటంచు
పత్రికను కందుకొని దగిశ పాడునుడులు, గిలుకఁ దొడఁగ రితమ తెల్విచులు కవడఁగ

మత్తకోకిల॥ మంగళం జయమంగళం శుభమంగళం జగదీశ్వరీ!
మంగళం నినుఁ గొల్చు మాకును మన్నుఁ దిట్టెడి వాండ్రకున్
దొంగ వ్రాఁతలు వ్రాయువాండ్రకు తూలమ్మనకున్ సదా
మంగళం జయమంగళం శుభమంగళం జగదంబికా. ౨౧౫

మత్త॥ "పోచిరా" జాకరుండు బూతులబుంగ సారెకు విప్పెడున్
"పేచిరా" జాకరుండు ప్రేలుడుఁ బెట్టె బైటికిఁ బెట్టెడున్
"ఫీచిరా" జాకరుండు చెన్నఁటిబీకుఁ గైతము గోఁకెడున్
కాచి కొప్పరపు వారి నెట్టులొ గట్టు నెక్కఁగఁ జేయఁగన్. ౨౧౬

మత్త॥ "త్రోసి రాజులు" కొంద ఱొక్కెడ దూలనాడుచు నుండఁగా
"వేసి రాజులు" కొంద ఱొక్కెడఁ వెక్కిరింపలరింపఁగా
"త్రిసి రాజులు" కొందఱొక్కెడఁ దిట్లు బిట్టుగఁ దిట్టఁగా
వాసికెక్కిన దవరంగ మాపయి వైరులాడి రధీరులై ౨౧౭

* ఈ దర్బారునుగూర్చి పూర్వరంగమునఁ గొండొక చూపఁబడియె, ఇది యెంతకు పాఁతలవంటిది దీని ప్రచురణము చూచి తీరవలయును.

మత్త॥ "పోతురాజులు" విఱ్ఱ వీఁగుచుఁ, "బోకిరీ" నుడు లాడఁగన్
"బూతురాజులు" పేరదప్పుచు బూతు లేకరు వెట్టఁగన్
"ఓతురాజులు" "మేవుమే" వని హుంకరింపులు నింపఁగన్
గోతు *రకక్రూటని కోఁత లెన్నియొ కొవ్విపుంగవు లాపయిన్. ౨౧౮

మత్త॥ బండలో క్రొడఁ బండలో క్రొడ బారు బూరులు నూఱఁగన్
మొండివ్రాఁతలవారు సారెకు వ్రాఁత లేమియొ వ్రాఁగఁగన్
పిండి లేకయె రొట్టెఁ గాల్చుచు బింకముల్ తెగబొంకుచున్
దండుబల్మిని గొప్పరంబు వృథా ప్రగల్భము లాడెడిన్. ౨౧౯

తరల॥ తెలివి తక్కువ యీసు రోసము తెల్లమోమును వ్రాఁతయే
తెలుపనంచు నెఱుంగ కూరక తెల్లవాఱిన దాదిగాఁ
బలుగువ్రాఁతలు మమ్ముఁగూరిచి బండ్లఁదోలుచు దాసిచే
గెలుపు కొప్రపువారికీ గమకించి రాప్తులు కొల్లగన్. ౨౨౦

(*ఫిబ్రేవరి 10వ తేది1912 సం॥ దర్బారునుండి.)

4-9-1911 తేదీన, మాకును దిరుపతి వేంకటేశ్వరులకును వైషమ్యములు వల దని యుద్దేశించి తదనుగుణమయిన పత్రిక నంపి అందు సంతకములు చేసిన ప్రజ్ఞానిధులకు వినయపూర్వకముగా నమస్కారములొనర్చి చేసిన విన్నపము....

సీ॥ ...గీ॥ చేసిన ప్రతిజ్ఞఁ దప్పుచు చెప్పుమితర, మార్పుఁడీ సంశయం బొనఁగూర్చ నెఁటి
సభఁ, బంపుఁడీ వార్త దిశలకు నింపునింపుఁ, డో సరసులార! గుంటూర్నివాసులార!
గీ॥ పత్రికలఁ దెల్పికొనినట్టె ప్రతిన లెల్ల, వీఁక నిగ్గించుకొందు మీలోకమందె,
యింత కేమాఁడు లోకాల కేగ నేల? వేగ సభఁ గూర్పుఁడో జగద్విదితులార!,

ఇట్లు

కొప్పరపు సోదరకవులు, శతావధానులు

☞ ఈపాట కోఁతలు పీరు సంధిపత్రమందుకొనిన 5మాసములకుఁ బిమ్మటివని యెఱుఁగుఁడు. సారమరయుఁడు, తి॥ వెం॥

మత్త॥ మంగళంబగు నాశుఘోషసమాఖ్యకుం గరపృచ్ఛమున్
గంగ నీదఁగ నూఁతగాఁ గొను కాకవిద్విజపాళికిన్
మంగళంబు నిజం బెఱింగియు మాయశమ్మును మార్పఁగా
వెంగలుల్ పొనరించు నాయవివేకపుం జెడుగోలకున్. ౨౨౧

సీ॥ ఎండగండిని బట్టి యెండుగండి, యటంచు వ్రాయఁజొచ్చిరి వృథా వాగ్వ్యయముగ
తమపాఱిపోక లోకమెఱుంగుటయెఱింగియు నుమచ్చ్రఁబాటిరంచనఁదొడఁగిరి
వృథవుగా నేదేని మేము వ్రాయఁగ దుందుడుకు మీఱి తందనాలకుఁ గడంగి
"రవధానమును జేయక వధానులెటులైతి,, రనకెక్కసక్కెముల్ త్రాడఁదొడఁగి
గీ॥ రకటని లోకమ్ము గుడ్డిదియంచు నెంచి, కించిచెలరేఁగిమమ్ము దూషించఁదొడఁగి
రేమిచెప్పఁగ వచ్చు నిజామరోష, రూషితములు కొప్రవువారి భాషితములు.

క॥ ఇది యిదిలుండెను వాదా, స్పదమగు నల "వశ్య" యనెడిశబ్దమ్మునకై
వదరులు వదరుచుఁ బ్రికటిం, పఁదొడఁగి రొక కొంతమంది పత్రికలంతన్

క॥ 'కాశిక' యనుపేరెఱుఁగని, ధీశూన్యులు గూడ దాని దెగఁదిట్టుచు శా
ఖాశౌర్యప్రాగ్భరా, వేశమ్మునఁ దఱుచుఁ దాండవించిరి జననీ ౨౨౪

గీ॥ రామరావు వ్రాసెడిదనఁ వ్రాయరాద, యుత్తరంబనిమిన్నక యుంటిమేము
వట్టువ్రాయనేమగుసెకొ యీవివాద, మనుచు నాతఁడు పత్రికఁ జంపఁడయ్యె.

గీ॥ అపుడు పాయమ్ము దోఁచక యతని పేరు, గూడఁ జేర్చి శిష్యుడు వ్రాయు కొంటె*వ్రాఁత
చూచి యాయన సైరణఁ దోఁచిపుచ్చ, రాక యాతని బుద్ధి దీర్పఁగఁదలంచి.

శ్రీ
శ్రీహయగ్రీవాయ నమః.

*బ్రహ్మశ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులకు.

అయ్యా,

మీరు నరసారావుపేటలో యీ సంవత్సరము అక్టోబరు 1, 2 తారీఖుల శతావధానమను పేరుచే 40 మందికి సభఁ జేయునపుడొక పృచ్ఛకుఁడు "వశ్యా వశ్యానశ్యత:" అను సమస్యనిచ్చి పూరింపుఁడనఁగా నా సమస్య తప్పని చెప్పి, పృచ్ఛకుఁ "డిది పండితు లొప్పికొనినదియే తప్పుగా" దనిపల్కఁగా 'ఎవడా పండితుఁడు

తే॥గీ॥ కాశికా వృత్తిలోనున్న గ్రంథమల్ల, రామరావున కెఱుగంగ రానిదనుచు
నతఁడువ్రాయించు వ్రాఁతలకతన నెఱిఁగి, దానిచేమానుడినినిల్పఁదలఁచిమఱియు
క॥ *కలహామునకుఁ బూర్వమ్మొక, యలఘుఁడుతచ్ఛిష్యుఁడెలమినంపెను దోష
మ్ములగని యగు రామకవీ, ట్తిలకుని కావ్యమ్ము దాని దెలిచితి మంతన్.
ఉత్త॥ ప్రాజ్ఞుఁడయ్యును రామరాట్కవి భావియోగవశమ్మునన్
విజ్ఞులెల్లరు నవ్వుకైతను వెల్లఁ బెట్టెను దానిలో
నజ్ఞులత్తఱిఁ జేయునల్లరి కాతఁ డూఁతముగా పుటన్
దజ్ఞుడంచు నెఱింగి యుండియుఁ దప్పులేరితి మంచికా. ల.ల.న.

పండితుఁడైన నిట్టితప్పుసమస్య నేల నొప్పుకొను’నని పండితదూషణం చేసితిరి దా. అందుపైఁ గొందఱు పండితులీ సమస్య తప్పుగాదని, మేము సమర్థింపఁగలమనియు మీరు తప్పని సమర్థింపఁగలరేని సభకు రావలసినదనియు మీరు తప్పని ధ్రువపఱచిన యెడల మేమునూటపదారు లిచ్చెదమనియు ధ్రువపఱచలేనియెడల మీరు మాకు నూటపదాఱు లిచ్చిపోవలయు’’నని యుత్తరము వ్రాసిపంపఁగా బ్రహ్మయ్యుత్తరమీయక నరసారావుపేటనుండి గుంటూరునకు వెళ్లిపోయిరి ఇంతవఱకుఁ దగిన ప్రత్యుత్తరమిచ్చినవారుకారు. కావున నిప్పటికైనన్నువచనపోషణ సామర్థ్యమున్న యెడల వట్టియుక్తులుపన్ని కాలము వ్యర్థపుచ్చక తప్పని నిశ్చయపరచుట కొప్పుకొని తెలియపరచిన తత్క్షణమే పండితసభఁజేయించుటకును, అనమస్య తప్పుకాదని సమర్థించుటకునుఁ గృతనిశ్చయుఁడనై యున్నాడను. (యిందులకతి శీఘ్రముగనుఁ బ్రత్యుత్తరం బొసంగనిచో మీరోడినట్లే తలంపబడుదురు.)

బ్రహ్మశ్రీ బెల్లంకొండ రామారాయ కవీంద్రుల శిష్యుఁడగు
1-11-11: ములుకుట్ల లక్ష్మీనారాయణశాస్త్రి.

☞ కుండలితమగు వాక్యము ప్రేషకునిస్వహస్తలిఖితము తక్కినదిఅచ్చు

---

*మహారాజశ్రీ చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి శతావధానిగారికి యిచ్చేది
రవాణా, బందరు, భైరవప్రెస్సు. 27-6-11 బండారుపల్లి.

నమస్కారములు.

తత్క్షేమం యీమధ్య తెలియలేదు, గిరకముయెప్పుడుబయలువెడలునది తెలియలేదు, ప్రస్తుతం మా గురువుగారు బెల్లంకొండ రామారావుచేసిన కృష్ణలీలాంత్ర

మత్త॥ *తప్పు లయ్యవి బ్రహ్మకేనియు దాఁట రానివి యాటచేఁ
"బప్పులోఁ సడు" గన్న సామెతఁ బట్టిపోఁదలంపు లా
చొప్పు చొప్పడెఁ దక్కువారలు శుద్ధశుంఠలు సారెకున్
విప్పిచెతము పేరిబెడ్డలు వేయఁ జొచ్చిరి మాపయిన్. ౨౩౦

మత్త॥ "రామరా వెటులేని బైకిఁక రాఁగలేఁ"డని కొవ్విపుం
గోముకైనవులంతటన్ దమ గుంపు గూడిరి మెల్లఁగన్
సాము సేయఁ డొడంగి రెందు నసత్యమే యొకవిద్యగన్
వాము మార్గముఁబట్టి సారెకు వాగ్వ్యయ మ్మొనరించుచున్. ౨౩౧

రంగిణీని మీవద్దకంపినాను. దానిని తాము చిత్తగించి గుణదోషములను వెల్లడింతురుగాక; నాశరీరము కొంచము నెమ్మదిగా నున్నది. ఇంకా పదిరోజులకు వారు చేసిన రుక్మిణీపరిణయ చెంపూప్రబంధమును పంపఁగలను. శ్రద్ధగా పరిశీలింతురుగాక.

(మక్కికిమక్కి నకలు)

జూపూడి.హనుమచ్ఛాస్త్రి.

(*శ్రీరామారావుగారి కృష్ణ లీలాతరంగిణి నుండి)

(1) శ్లో॥ ...న నందతనయః కరపంకజేన పస్పర్శ శి+ మ్...,,
(2) శ్లో॥ మయి మాత్రేణాయ సదనా ద్బహి ర్గతే,,
(3) శ్లో॥నవనీతచోర తవ శి+మాహారామి ... మమ శి+చుంబనమిదం...,,
(4) శ్లో॥ సుభగే త్వదీయ మయి శోభనంభ+ం మమ దర్శయ ...,,
(5) శ్లో॥ అధిరుహ్య నైష శయనంశయానమ,త్తనయాశ్రుతౌ నిహితవాన్నిజంపదం
(6) శ్లో॥ మమబాలికాభ+బిలేతవాత్మజో నిధధే కరాంబురుహమధ్యమాంగుళిం
(7) శ్లో॥ ...అత్మమాతృవివృతా ననాన్తరే సమమూత్రయత్,,
(8) శ్లో॥ ...ఇతి బాలికాంగ మఖిలం వినాఽఽత్మనః పరిలిప్తవాన్...

దిఙ్మాత్ర ముదాహరించితిమి ఇట్టివెన్నో కలవని యెఱుఁగునది ఇందునుగూర్చిన విచారణమునకు 'శలభాలభనము', చూడఁదగు 'పశ్రీమాదోధీనుతామపీత్యత్ర అపిశబ్ద ఏవకారార్థకః, అతో నరామరాయ స్యైతావతా కించిదపి న్యూనతా నతు సర్వథా సమర్థ ఇతి శివమ్,

మత్త॥ రామరాయని కైతలోని దురర్థపున్ విరసప్రయో
గామయమ్మది త్రిప్పరానిది యౌట మిన్నక యుండి వి
ద్యామహేంద్రులు "పశ్య" శబ్దముపైని నారెకుఁ గొంద ఱే
మేమొ వ్రాసిరిగాని నీదయ నేమె కొంటిమి గెల్పులన్.

గెల్పులు.

☞ మరా:— 'పశ్య' అనుశబ్దము తప్పనియు, ఉపసర్గపూర్వక 'పశ్య' శబ్దము సాధువనియు, కాశికావృత్తిమతము, రెండును సాధువు లని కౌముదీమతము, మొదటిది ప్రాచీనమతము, రెండవది నవీనమతము, మొదటిదే మంచి దని మేము, రెండవదియే మంచి దని మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రులవారు లోనగుకొందఱుపండితులు, ఇందునుగూర్చి పత్రికావాద మొక సంవత్సరమ్మరవఱకు జరిగినది, కాని యీక్షణమువఱకు మావాదమే నిల్చియున్నది. ఇందుఁ గౌముదీమతానుసారముగా వాదించినవారు (1) మంత్రవాది సూర్యనారాయణశాస్త్రులవారు, (2) తాతా సుబ్బరాయశాస్త్రులవారు, (3) పుదుమస్సి క్ష రామశాస్త్రులవారు, ఇందు, తుట్టతుదివారు బెల్లంకొండ రామారావుగారి గురుపుత్రులు, వీరు కడు శీఘ్రముగా నోడిపోయి రని చెప్ప వలసివచ్చినందులకుఁ జింతిల్లుచున్నారము, మొదటివారు తమశిష్యుపేరితోఁ బత్రికలు ప్రకటించినవారు వీరు శ్రీరాయఁడుశాస్త్రులవారిశిష్యులగు జయంతిభగీరథశాస్త్రులవారిచే నోడఁగొట్టఁబడిరి, ఆయీవిద్వన్మణులు వివాదమునకు దిగుటకుఁ గారణము మొట్టమొదట మేము ప్రకటించిన 'పశ్యాం పుశ్యాం' అనుచిన్నిపొత్తము, వీరిలో వీరిట్లు ఖండనమండనము లొనర్చుకొనుచుండఁగా మున్నుదాహరించిన మహామహోపాధ్యాయులవారు తటస్థులుగా నొకతీర్పును దీర్చి ప్రకటించిరి, దానిపై జయంతిభగీరథశాస్త్రులవారు వ్రాయవలసినవిధియున్నను సర్వాపవాదక మగుగురుశిష్యన్యాయమును దానికి బాధక మయినది, అంతలో శ్రీరామారావుగారు తమవాదము గెలిచిన దను సంతోషముతో నిట్లాకరిపేరఁ బ్రకటింపించిరి.

(నవంబరు 1వ తేదీ 1912 సం॥ దర్బారునుండి.)

పశ్యాపశ్యానపశ్యతః.

1 పాఘ్రతి సూత్రములో పైసూత్రమునుంచి ఉపసర్గపదమును కాశికాకారుడు అనువృత్తి చేసినాడు గాన పశ్యశబ్దము సాధువు, కౌముదీకారుఁడు అను వృ

త్తి చేయక పోయినందున పశ్యశబ్దము సాధువుఅని కొందరందురు గాని అది సరి కాదు-కౌముదీ కారునికంటె కాశికా కారుడు ప్రాచీనుడు గాన ప్రాచీనమతమే సాధువు అని "పశ్యాం పుశ్యాం" గ్రంథ కారుడు వ్రాసినారు. 2 దీనిని ఖండించి మంత్రివాది సూర్యనారాయణశాస్త్రిగారి శిష్యులు నల్లాని చక్రవర్తి వెంకటాచార్యులవారు జ్ఞానాదిగుణములచే నధికుడు గాన కౌముదీకారుడు చేసిన అననువృత్తియే బాగున్నది అందువల్ల వైదిక ప్రయోగములు మహాకవి ప్రయోగములు కుదురు చున్నవని వ్రాసినారు. 3 ఇందుమీద మహామహోపాధ్యాయ తాతా సుబ్బారాయశాస్త్రిగారి శిష్యులయిన జయంతిభగీరథశాస్త్రిగారు జ్ఞానాదిగుణములచే కాశికాకారుడు తక్కువవాడు కాడు. ప్రాచీనుడు గాన నీతనిమతమే గ్రాహ్యమని వ్రాసినారు. 4 దీనిని ఖండించి వెంకటాచార్యులుగారు, కాశికాకారుడు ఉపసర్గపదమును కొందరనువృత్తి చేయరని వ్రాసినందున కౌముదీకార మతము కాశికాకార మతముకంటె ప్రాచీనమయినది. కాన అదే గ్రాహ్యమని వ్రాసినారు. 5 విజయనగర మహారాజ సంస్కృత కలాశాలా ప్రధానోపాధ్యాయులును మహామహోపాధ్యాయులు నగు తాతా సుబ్బారాయశాస్త్రిగారు ఉపసర్గపదమును అనువృత్తిచేసిన అన్నంభట్టాదులే పశ్యశబ్దసాధుత్వము నంగీకరించిరి. కాతన్త్ర వృత్తికర్తయగు దుర్గసింహుడు కూడ పశ్య శబ్దము సాధువని వ్రాసినాడు. సారసత్వ వ్యాకరణమునందుకూడ అనువృత్తి లేదు- గాన పశ్యశబ్దము సాధువేనని వ్రాసినారు. 6 (వాత్యార్థ చన్ద్రికా వ్యాకరణగ్రన్థకర్తలగు బ్రహ్మశ్రీ భాగవతుల హరిశాస్త్రిగారి శిష్యులగు పురిఘళ్ల రామశాస్త్రిగారు సూత్రభాష్యకైయటములయందు పశ్యశబ్దము ప్రయోగింపఁబడి యున్నది గాన కాశికాకారమతము తద్విరుద్ధమైనదని వ్రాసినారు. 7 ఇవియన్నియు అచ్చుపడేయున్నవి. ఇక 'పశ్యాంపుశ్యాం' గ్రంథకారులకు ఉత్పన్నపాఠుల స్వపక్షపాతమే గతిగా కనబడుచున్నది.

[illegible] నాడు. హితవాది.

పైప్రకటనము శ్రీరామారావుగారు వ్యాకరణవిషయమునఁ బరప్రత్యయనేయబుద్ధులని చెప్పక చెప్పఁగలదు, అదియటులుండె. ఈ హితవాది పంట నామధారి కడువృద్ధు, శాస్త్రాభిమానమును బురస్కరించికొని మమ్ముఁ బరోక్షమున దుర్భాష లాడుటలోఁ దప్ప నన్యత్ర యితఁడు మంచిచెడ్డల నెఱిఁ

[illegible]వారు, ఉత్తరమే ప్రకటింపఁ బడిన పైపత్త్రిక యొక్క మాతృక మావద్దకు వచ్చి యున్నది. [illegible] 19 అక్షరములను హంసపాదముంచి రామారావుగారు వ్రాసిరి. [illegible] రామారావుగారు కారణాంతరమునఁ దమపేరితో వాదమునకు దిగకున్నను "[illegible]యమే లేక యున్నా" రనువారి వాదము సత్యదూరము, ఈ [illegible]శము నేయా క్రిందిపంక్తులు బలపఱుపఁగలవు.

(అభినవసరస్వతినుండి.)

"...[illegible]క్షములు చూడనికతన రామారావుగారు "పశ్య" అనునది సగ్గను [illegible] వ్యాఖ్యానము చేయను విశ్వాసముతో నరసారావుపుర వాసులు వారియు నుత్తరములకు సమ్మతించిరి. వవపడి యథార్థమెఱుఁగ మిన్నకుండిరి. అది వారి [illegible] తమ [illegible] జాటుచున్నది. అనవసరముగా దూషించి మన బోఁటులు [illegible] వలవలనఁ జేలఁదగునంశమును నేను వేఱే వ్రాయనక్కఱలేదు. చేతనైన చోఁ [illegible] త్రికాముఖముననో సభాముఖముననో సమస్యను గూర్చి పండితసమక్షమునఁ [illegible] టయుక్తము, లేదా? యింతట నేని మిన్నకుండుట యుక్తము - యథార్థము [illegible] కొన్నచో మనకప్రతిష్ఠ లేదు - జన్మాంతరమున కేని రామారావుగారు, సమస్యను [illegible] పలేదని కాని, నరసరావుపేటసభకు వచ్చి వెళ్లిపోయి పదంపడి యుత్తరములు [illegible] పలేదని కాని యందు రని నేననుకొనను సమస్యతప్పని నిరూపింపఁగలిగిన చో [illegible] లు తామిత్తుమని యొలేనిచోఁ దమకివ్వవలెననియు రామారావుగారు [illegible] పేశ్వరులకు నాచేతనే చెప్పిపంపిరి. నేనబద్ధమాడుదునని యెడల

సీ॥ రక్షకులు సుజనులై రాజిల్లు పులిపాక పూర్ణయ్యగారెనా మొదటిసాక్షి
[illegible] సిద్ధపడిన రూపెనగుంట్ల హనుమంతరావుగారవలిసాక్షి
[illegible] పండితద్వంద్వమా పైనిసాక్షి
[illegible] వెంకటకృష్ణాఖ్య మేదినీదేవుఁ డామీఁదిసాక్షి

తే॥ [illegible] వారిందఱేల, రామరాయాఖ్యపండితరాజ [illegible]
"చెప్పి వృత్తెంచ లేదిట్టులవ్వ"డనుచు, బలికిన [illegible] నాకుఁజాలు సోద్రస్రోతసులారా.
రామారావుగారు స్వయముగా వాదమునకు దిగకుండుటకుఁ గారణము [illegible]

[illegible] శ్రీకృష్ణలీలాతరంగిణిలోని హేయప్రసంగముగాని వే కాదు, అది యటులుండె, [illegible] పేము 'పశ్యశబ్దవిచారము' అనువ్యాసమును వ్రాసి మహామహోపాధ్యాయులవారివాదమును ఖండించుచు, "గ్రామం గచ్ఛన్ తృణం స్పృశతి" గా [illegible]

దిట్టిన వారినోటికంపుబయలువకునే కాని వాదము నెగ్గదు- సమస్యాపూర్తిం గూర్చి చొప్పదంటుశంకలను బ్రకటించితిరిగదా; అందు బద్ధబద్ధాదులచే బ్రాలుచేయించితిరేమి? నానావిధముల మమ్ముఁ దిట్టియు వేళాకోళని బొగడియు నెవరికి 'బ్రహ్మపట్టము, గట్ట నుంకించుచున్నారో వారివ్రాలే యందుఁ దగిలింపుఁడు- వస తెలియఁగలదు- ఏకకాలమునందు సర్వజగద్దర్శనయోగ్యత లేక పోవచ్చునుగాని పర్యాయముగా నేల యుండఁగూడదు- మఱియు 'యః' అన్నచో 'జడపదార్థః' అనిరాఁగూడదని యేపండితుఁడును బలుకఁడు- 'పండితాయతే,లుపలుగ్రుట వింత కాదు "సర్వనామ్నాం బుద్ధిస్థత్వోపలక్షితధర్మావచ్ఛిన్నే శక్తిః" ఇది నిష్కృష్టసిద్ధాన్తము- గత్యంతరమేదియును లేక వృథాగ బూతులు తిట్టుమీకీమాత్రమేని వ్రాయుట యనవసరమే- అంతేవాసులలోఁగూడ మీకుఁ దుల్యముగాఁ దిట్టువారు మాకుఁ జేకూఱమి నింతటితో నివ్వటికి విరమించితిమి. "మూర్ఖం ఛందానురోధేన"

ఇట్లు,
తిరుపతి వెంకటేశ్వరులు.

మ.త్త|| ఆంతదనర్కను మాప్రతాపమహత్త్వమే యలరారుతన్
జింత నొందుచుఁ దిట్టి పోయుచుఁ జేతిగాజులమ్రోఁతతో
గొంతు బొంగురు వోవ రోఁజుచు గోఁకి కొంచు శిరమ్ములన్
మంతనమ్మునఁ గుట్రఁజేయుచు మూర్త్తు రుంమత మంబికా. ౨౮౦

మత్త|| "చాల దీయవతార మింకను జాలలోపము లుంటచేఁ
జాలువాఁ డుదయింపఁ గావలెఁ జాల నందులకైతపం
బోలిఁ జేయుఁడుఁ మీరలెల్లరు నూఁగకే యిటు మ్రోఁగుటల్
శీలవంతులు మెచ్చ,,రంచును జెప్పమంబరొ వారికిన్. ౨౮౧

తరల|| పరశురాముఁడు రాజవంశముపైన వారొనరించె నీ
పరశురాము లటుల్ పొనర్చమి ప్రాజ్ఞులెల్ల నెఱుంగరే
ఉరక తిట్టుట కట్టువ్రాయుచు నుంట నింతవచింపఁగాఁ
దఱి ఘటిల్లెను యుక్తిచెప్పమి తప్పు సత్కవి కంబికా. ౨౮౨

చ|| కపితము గట్టు చుట్టములు 'గాడిద' లెద్దులు, మొద్దు, లంచు న
చ్చపుఁదమతెల్వి యంతయును శాశ్వతమై రవిచంద్రమోనభః

కుపదవు లుండునంతవఱకున్ వెలుఁగన్ గిలుకంగఁ జూచ్చి రీ
కుపితులు గోఁకు పద్దెములకున్ దరి యంచును గాన మంబికా ౨౮౩

తే॥ గీ॥ అన్నితిట్లకు నాఁటి సహాసమున, కేమి మోమోడమనుటయే హేతు వంబ!
వారిమోముఁజూచినయంత వారిలోఁతు, స్వాంతమున కెక్కు కతన నాసనము నీము.

చ॥ ఇతరు లెఱుంగు టెట్టు లెవఁ డేపని సేయును దానిగుట్టు తా
నతఁడె యెఱుంగుఁగాక భుజగాంఘ్రుల పద్ధతి నేఁ డెఱుంగు, నూ
ర్జితుఁడు మఱొక్కచో నయినఁ జేసెడిదేమి మఱొక్కపట్లు! నే
చతురుఁడు వీరి మెచ్చినను సత్సభ* స్వాంతము దాఁచియేనుమీ. ౨౮౪

పోష్టుముద్రి	4 సెప్టెంబరు 1911 ఎగ్మూరు.	లైబ్రిరీ సోమవారం

*... ఈవివాదమునుగూర్చికొంతవ్రాఁత చూచిననాటిరాత్రి 27 తేది...మీ కాగితములు వచ్చినవి, ఈస్థితిలోనున్ననాకు ఒడలు పులకలెత్తెను, మహోత్సాహానందములు కల్గెను, నేనుకూడఇప్పుడు గుంటూరురావీలుండిన బాగుండును ...నౌకరీవీలులేదు, .. కొవ్వరపుంగవులు ఇక్కడనవధానములుచేయుటలో అష్టావధానము పేరేగాని, లక్షణమింతేనియు లేదు, సమస్యలు ముందు చెప్పించుకొనుట...వ్యస్తాక్షరిలేదు... ఒకవేళ వివాదసభలు జరుగునేని ... అష్టావధానము ప్రధానముగా ముందుపరీక్షింపవలసినది, అందు వ్యస్తాక్షరిముఖ్యతమము, వారిఆశుధార గొప్పదేకాని ... వేలకొలదిపర్యాయములుతిరుగుచున్న మామూలుచక్రిమే గాని క్రొత్తరీతిని దిరుగదు. ఈయూరనిచ్చిన కథవారు చెప్పనేలేదు ఇతరం వారి బాటను కొట్టిపోసిరి. వారి బాట తప్పించి (సంభవించెనేని) ఆశుకవిత చెప్పింపవలెను. మాలో శివరామశాస్త్రి కృతార్థతముఁడు, నాయానందమతనికిఁ దెల్పుఁడు. మీరావారితోఁ దులగా వాదింప వేనిచ్చగింపను. గెల్చినవచ్చెడు ప్రతిష్ఠయెంతని ఇఁక నీవాదములేల? మీరువదలుటయే నాకోరిక. శివరామశాస్త్రియు వలదు, వారెట్టి పాండితికలవారని;...నాటి వివాద స్వరూపము, బీజమూ, ఎట్టివి? ఆయూర నిరువాగులను బ్రిథాను లెవరు. యావదంశము మీకు వ్యవధిలేకున్నను మనకుఁ బరమమిత్రులగు బ్రిహ్మశ్రీ...గారిచేనయిన వ్రాయింపుడు...ఇంకను అచ్చులోనున్నరికార్డుప్రూఫులయినను వెంటనే పంపుదురుగాక. వే. ప్ర.

ఉ॥ వచ్చెడి పండితుండెవఁడు? వచ్చినవచ్చుత వచ్చి సత్సభన్
మెచ్చెడి పండితుండెవఁడు? మే మఖిలంబు నెఱింగినార మీ
పిచ్చికవిత్వ మూఁతగొని పీఁకెదరంచు? దడాల్న మీన మీ
నర్చెఁటితుల్, వృథానుడులు సైఁచెదరంటు? స్వవత్సు లంబికా. ౨౪౬

చ॥ ఎఱుఁగని యప్డు "వీరు కవులే" యని యొప్పినతప్పు సైఁపు మి
ట్టెఱిఁగితి మాస్యముం దెఱచుటే తడ వంతయు స్పష్టమయ్యె, నీ
శ్వరుఁ డొకసాక్షి వీ రున్నడువు పద్దెములం దపు డెన్ని వీరు గూ
ర్తురొ మును పల్లి యెన్నియుట దూర్తురొ యంబిక? నీవెఱుంగవే. ౨౪౭

ఉ॥ పత్రికవారి ఘోషయను శామరతన్ మొగమోడి మెచ్చు మా
మిత్రులఘోషయున్, దెలిసి మేలు ఘటింపఁగ నెంచి మెచ్చు మా
ఛాత్రుని ఘోషయున్, గని ప్రశంస యొనర్చుచు నాఁడు యోగ్యతా
పత్రిక సంపుతప్పిదము పండితమండలి సైఁపఁగాఁ దగున్. ౨౪౮

ఆ॥ వె॥ శక్తిలేక పూను 'సర్టిఫికెట్టు' లా,యువు లవమ్ము లేకయును దమంతఁ
బెండ్లివేళ నిచ్చు పెద్దలదీవనల్, పొందినాక మనుచుఁ బొంగిపడుట.

క॥ అవసర మైనకతమ్మున, వివరించితి మంబ? ఘోషవితపొల్లను నీ ౨౪౯
సవిధమున నెఱిఁగి యనృతము, దవిలించితిమేని నీవ దండింపఁ దగున్.

శా॥ ఖండింపంగలశక్తి యున్నయెడఁ గాకవ్యగ్రిణీవ్యగ్రితా
ఖండాఖండకృతివారకం బయిన యీకబ్బంబు నేరేనియున్
ఖండింతుర్గద, సోదరుల్ పృథగవాక్రుండూతి వోఁ గొట్టుకో
"నెండుంగండి, గ నేమొ దూఱుదురు మా కేమంతలోఁ బోయెడిన్. ౨౫౦

గీ॥ వారుదూటినకొలఁది నవారిగాఁగ, మాయశము లోకమునఁ బరువ్వఁబోకుఁ గీర్తి
కన్న నన్యలాభమ్ముల నెన్నఁ బూని, లేదు ప్రకృతశేషమ్ము నాలింపు జనని.

ఉ॥ అంతట నయ్యె వేమవరమం దవధానము వైరు లెంతయున్
జింతలచేఁ గృశించి పరిశీలన చాలక సారెఁ దప్పదుం
బింతలవెంబడిం బడి ప్రభూతనయుల్ 'కదు' రోయ 'దూయమా
నాంతరులై మఱేదియు నుపాయము గానక కుంద పొందఁగన్. ౨౫౨

సీ॥ తలుపోరగామూసి వెలవెల్లమోముతో నొక్క "శశ్శోభటి" మాదికుక్క చూచు
తనయింటి యెదుటి కందలము రావేగవే యొక్క "శశ్శోభటి", తలూపించి వైచు
"పశ్య" వాదంబు 'స్వప్నభుముల్లె' యయ్యె' నంచొక్క "శశ్శోభటి" సిరోద్భవగనుల
"కాశిక" నటుపాముగ అచెంగా 'హు' మ్మంచునొక్క "శశ్శోభటి" వండ్లురకకొఱుకు

గీ॥ కాశికనుజూపి "సూతార్లు" గతుక్క మనుచు:, గోష్ఠి కీడ్తురా యేమి నాకొంపదీసి
యంచునొక్క "శశ్శోభటి" లో నటమటించు, నరస రాట్పురిత్రోవ మేమరుగుతఱిని

ఉ॥ "పాటిరి కృష్ణదాంటి" యని వాగ్వ్యయము న్మను సారెంజేయునా
కారణ మంతరంగను నగల్పంగ వేమవరమ్ము మే మెటుల్
చేర భయమ్ముం గొందు మటు చేకుఱం జెన్నంటిసేంత లెన్నియో
కూరిచి వ్యర్థులై చెడిరి కొప్పరపుంగవిపత్తు లత్తఱిన్. ౨౫౮

చ॥ సకలము నీమనం బెఱుంగు సత్యవిదుల్ పలుమం దెఱుంగుదు
ర్నికరము దేల్చి పూర్వమె మనీషిహితమ్ముగ ముద్రితంబునున్
బ్రకటితముం బొనర్చి నప్రబంధ మెఱుంగును గాన దానిం బ్ర
వ్యకయటం జూచికొం డనుచుం బ్రాజ్ఞులకున్ వచియింతు మంబికా ౨౫౯

గీ॥ అంబ ని యంతకు మును చేసినట్టి చెట్ట, సేంత లొకతల వేమవరాత్త తాగ్ర
హారసత్సభాప్రత్యూహ మలవరింపం, బడ్డపాటు లింకొకతల వ పశమని. ౨౬౦

ఉ॥ తప్పుడు తోవలన్నియును దజ్జులు దగ్ధము సేయ నంతతోం
గొప్పర మూరకుండక ప్రకోపము చెంది* "రిజస్టరుత్తరం

---

* ఆశుకవి చక్రవర్తి, శతావధాని, కొప్పర పు వెంకటసుబ్బరాయశర్మ, కొప్పరము- సంతమాగులూరు పోస్టు, గుంటూరుజిల్లా గొబ్బినుండి. } (రిజస్టరుత్తరపు నకలు) బ్రహ్మశ్రీ తిరుపతివేంకటకవులకు కాకినాడ, & బందరు.

అయ్యా, మీరు ప్రకటించిన 'గుంటూరుసీమ, పూర్వరంగము', అను పొత్తను జూచితిని, అయ్యది 'సీ॥మాయమాటలకు నమ్మకమైన వ్యాఖ్యాత తులలేని పచ్చిబూతులకు బుంగ'. అను మీ శ్రవణానందమునందలి ముదుసలిభోగము దాని పద్దెమునకు దాహరణముగ నున్నదని చెప్పవలసివచ్చినందులకు జాలిపడుచున్నాండను. 'సత్యంవద' ధర్మంచర; అను వేదవాక్యములకు విరుద్ధముగా నసంబద్ధములై

చెప్పుడు పంచెఁ “గే”స్నాకటి యావలఁ దెత్తు నటంచు సత్యమున్
దప్పి చరించువారలకు ధర్మముతోఁ బని యేమి శాంకరీ. ౨౫౭

గ సంస్కృతవాక్యములతో మమ్మును, మమ్ములనుబట్టి మానియోగిశాఖను, ఈనిధము గనిప్పవచ్చినన్నెల్ల నిందించుటకై మీకాలమును, మీపాండిత్యమును, వినియోగించి, ఇట్టినికృష్టోద్యోగమునకు, మీమిత్రులఁగూడ నియోగించి వారిచేఁగూడ, అసత్యప్రకటనములం జేయించి, యకారణముగ మాహృదమున కాయాసముంగలిగించితిరి.

2. ఏడనో యున్నవా రున్నట్లుండక మదీయానుకవిత్వావధానములను బద్యములతోఁ బ్రశంసించుచు ముందుగ మాకు లేఖ వ్రాసి మాస్నేహమును సంపాదించుకొని పిదప మాప్రతిభయు, మాకీర్తియు, మారాబడియుఁ జూచిసహింపలేక వృథాభిమానులగుమీశాఖవారిదుర్బోధములకుఁగూడ లోనై యనవసరముగ నానన చర్చ యొకటి గల్పించి యస్మత్కృతోపకృతినేని స్మరింపక, కయ్యమునకుఁ గాలు దువ్వి మేము ప్రతిజ్ఞాపద్యములను వ్రాయవలసిన యవసరమును గల్పించి చివరకు సభకు రాక సాకులు పన్ని తప్పించుకొని బందరు కాకినాడలకు, వేంచేసితిరి.

3. అప్పటినుండియు విరామము లేనిమాయవ్రాఁతలకుఁ బూనుకొని మాఱుపేరులతో మాయలేఖలం గొన్నిటిని బ్రకటించి స్వజనముచేఁగూడ నట్టివే కొన్నిటిని బ్రకటింపించి యంతతోఁగూడఁదృప్తిలేక “హితోపదేశము” అను పేరునఁ గొన్ని యనుచితములు వ్రాసిప్రచురించితిరి, అప్పుడే మేము మీమీఁద గొంత చర్య జరిగింపవలసియున్నను, ఎన్నటికేని మీతప్పులను మీరు తెలిసికొని పశ్చాత్తాపమును బొంది క్షమార్పణమును బ్రకటింతు రను సదుద్దేశముతో గొంతహితమును గలుపనెంచి ‘జ్ఞానోపదేశము’ అను పేరునఁ గొన్నిపద్యములు వ్రాసితిమి కాని మా‘జ్ఞానోపదేశము’ మీకడఁ జెవిటివానిముందు శంఖ మూదినట్లయిపోయినది.

4. తరువాత మీరు వక్రకృతవ్యవహారమునకుఁ గారణభూతమైనట్టియు, నసత్యముల ప్రోవైనట్టియు, “గుంటూరుసీమ, పూర్వరంగము”ను, వ్రాసిప్రకటించితిరి, అందు మొదటినుండి చివరవఱకును మీరువ్రాసిన యసత్యాంశములను సాగ్రముగాఁ దీయించుకొన్న యసత్యపులేఖలను, నారాయణశాస్త్రమూలకముగా ఖండించి లోకమున సత్యమును స్థాపించుటకై మేము ధర్మదేవతచేఁ బ్రోత్సాహపఱుపఁ బడుటచే

ఉ॥ ఇట్టి వృథాప్రజల్పకులు నిట్టివదావదసార్వభౌము లై
నట్టి రవత్రిపాధికరణాన్యహృదంతరు లైన కొప్రపుం

మిక్కిలి దారుణమైన యీక్రిందివిషయమును గూర్చి మాత్ర మిప్పుడు తెలియఁజేయుచుంటిమి.

5. మాకపకీర్తిను గలిగింపవలెనను దురుద్దేశముతో "గుంటూరుసీమ, పూర్వరంగము 87వ పుటలో" కొప్పరపువారితప్పవ్రాఁతలు" అనుశీర్షికక్రింద నొకకల్పిత(ఫోర్జరీ) లేఖను బ్రకటించి, అట్టిదానిని మేమెవ్వరికో వ్రాసినట్లును, దానిప్రతి మీకు లభించఁగా, దానింబట్టి దీనిఁబ్రకటించినట్లును, నొకయసంబద్ధపుఁగథఁ గల్పించి యుదాహరించితిరి, ఈమీమాయవ్రాఁత మాకప్రతిష్ఠను గలిగించునది మాత్రమే కాక, మాగౌరవమునకుఁగూడ భంగము గలిగించునదిగానున్నది. అందులకై తగు విచారణ జరిగించుట మాకుఁ గర్తవ్యము కావున మీకీలేఖ యందినది మొదలు 24 గంటలలోపల నాలేఖను మేమెవరికి వ్రాసినట్లు తెలుపనెంచితిరో, ప్రతియెవ్వరివలనల భించినట్లు తెలుపనూహించితిరో వారిపేరుల నెఱింగించుచు, అట్టిమాయలేఖను మీరే యేనిమిత్తకారముమీఁదఁ బ్రకటించితిరో లిఖితపూర్వకముగా మాకుఁ దెలియఁజేయఁగోరుచున్నాఁడను, "అంతకింతైనది, ఇంతకెంతగునో" అనుసామెతకుఁ దారుణముగా మీవ్యవహారము పరిణమించుటం జేసి ముందుముందేమిసృష్టింతురో యనుభయముకూడ మమ్ముఁ జాలఁగా బాధించుచున్నందున నిట్టిచర్యలోనికి దిగవలసివచ్చినందులకై విచారించుచున్నాఁడను.

ష. రా:— ఈవిషయము మీరిదివఱకుఁ దేల్చికొనినదియే యగుటం, మరల నాలోచింపవలసిన యవసరముండదు. లేనిపోని యుక్తులతోఁ గాలముగడపక సదుత్తరము త్వరగ నొసంగుఁడు.

వ్రాసినది, ఆశుకవి చక్రవర్తి, శతావధాని కొప్పరపు వెంకటరమణకవి, కాగితములు 4, నాలుగు, పంక్తులు 55 పంపబడినవి (మక్కికెనక్కినకలు).

ఇట్లు,
కొప్పరపు వెంకటసుబ్బరాయశర్మ,
శతావధాని.

చదువరులారా:—

పై రిజస్టరుత్తర మెందుకుఁ బుట్టినది, ఎందుకేమిటి సోదరులు

దిట్టల మాకు వాదులుగఁ దెచ్చిన తావక తారతమ్య సం
ఘట్టన మేరు మెత్తురు జగాన వచింపఁ గదమ్మ శాంకరీ. ౧౫౮

చేయనిపని చేసినట్లు మీరు ప్రకటించినందుకుఁ బుట్టిన దండుగా? అట్లు లేని వారిస్వహస్తలిఖితములగు నీక్రింది యక్కరములను దిలకింపుఁడు.

శ్రీరాములు.

4-4-13. కొప్పరము. సంతమాగులూరు పోస్టు.

అస్మద్గురుమూర్తులైన బ్రహ్మశ్రీ రామకృష్ణశాస్త్రులవారి పాదపద్మముల సన్నిధికి.

భవత్ప్రియశిష్యుఁడు. నమస్కారపూర్వకముగా వ్రాయు విజ్ఞప్తి.

"...వృథాహంకార లాంఛనంబగు వేంకటశాస్త్రిగారి మీసమును దీయింతునని ప్రతిజ్ఞ సేయునప్పుడును. "సింహమున్నదని తెలిసియుఁ గొప్పరపుఁగవులు కాకినాడకు వచ్చెదరా!" అనిన తిరుపతిశాస్త్రిగారు నివసించిన కాకినాడకుఁ జనునప్పుడును, కాకినాడలోఁ బలుసభ లొనర్చి, సామర్థ్యమున్నయెడల మాకు శత్రుండగువాఁడువచ్చి మమ్మెదిరించి జయింపవలసినదని ప్రతిజ్ఞాపద్యములం జెప్పునప్పుడును, ఎంతకతినముగాఁ గాలుద్రవ్వినను నెదుటికివచ్చి శత్రువులు మారొడ్డనమిచేఁ గాకినాడలో సుకవిపండిత శిఖామణులు సంతసించి స్తుతింప జయస్తంభము నాటి వచ్చినప్పుడును......"

చిత్తగింపుడు.

ఇట్లు, భవత్ప్రియశిష్యుఁడు,

కొప్పరపు వేంకట సుబ్బరాయశర్మ, శతావధాని.

☞ దీనివలనఁగాకినాఁడలో—తి॥ వెం॥కవులఁబరాభవించినట్లు సోదరులు ప్రకటించుకొనుచున్నట్లు విస్పష్టమే యగునేని దానినే విపులముగాఁదెల్పు వీరివేరొక లేఖయొక్క నకలును బ్రచురించినమాకు సోదరులు రిజస్టరుత్తరము వ్రాయుటకర్థ మేమో? విచారింపుఁడు, "ధర్మదేవత చేతనఁట? వీరఁట? పోత్రాత్మాహపటుపఁబడిరఁట?" "నాఽశ్లీలం కీర్తయేత్" "బుద్ధిః కర్మానుసారిణీ" శాంతం పాపం, ప్రతిహతమమంగళం, అస్తుస్వస్తి. సర్వే జనా స్సుఖినో భవన్తు".

గా నలవారు *తప్పనుడికల్పన లెల్లెడఁ జేయఁ బూని రెం
దేని యమార్గగాములకు దేవునివల్ల భయమ్ము గల్గునే. ౨౫౯

చదువరులారా:—

పై నుదాహరించిన రిజిష్టరుత్తరపుఁదుందుడుకుప్రసంగము వేమవరావధానమునకుఁ జాలనిటీవలిది, ఇంకను నిట్టి వెన్నో జరగవచ్చును, ఇఁక నీచరితము ముగించుచుఁ జరిత్రాంశమునకు మాత్రము సంబంధించిన పద్యములు గొన్ని వేమవరావధానమునుండి యుదాహరింతుము.

గా వినిపించిన పిదపనే చర్య జరుపవలెనని యెంచి ముందుపని ముగించి ప్రస్తుతము మేమాప్రయత్నములోనే యుండఁగా, మీరిజస్టరుత్తరము వచ్చినందున దానికి జవాబుగా నీయుత్తరము వ్రాయుచు సదరు విషయమై క్రమమైన చర్య జరుపఁబోవుచున్నామనికూడ నిందుమూలముగానే తెలియఁజేయుచున్నారము,

చిత్తగించవలెను.

(సమ్మతిని) (1) దివాకర్ల తిరుపతిశాస్త్రి, (2) చెళ్లపిళ్ళ వెంకటశాస్త్రి, } శతావధానులు { బందరు, భైరవప్రస్సు.

15-9-13.

---

*ది 27-10-13 సం॥......

అయ్యా!

సోదరకవులు కొద్దికాలము క్రిందట మీకు వకరిజస్టరునోటీసును 24 గంటలలో జవాబు యివ్వవలసినదిగాను అట్లా యివ్వనియడ్ల మీమీద డామేజి తేవడమగునని సదరు నోటీసులో వుదహరించినట్లున్ను అందులకు మీరు సోదరకవులను క్షమాపణకోరినట్లున్ను మాచుట్టుప్రక్కల గ్రామాదుల్లో విశేషవాడుక కలుగజేశినారు అయినప్పటికి యిదివరలో నేను మిమ్ములను యెరిగివుండి మీసామధ్యతను గుర్తెరిగి యుండుటచే అందుల నిజానిజములు ప్రత్యేకం మీచేత విన గోరి వ్రాసినాను తక్షణం జవాబు వ్రాయించకోర్తాను. దివ్యచిత్తముకుతేవలెను

విధేయుడు, పసుమర్తి లక్ష్మీకాంతం వ్రా॥లు.

ఇందుఁ దుట్టతుదనుదాహరింపఁబోవు శ్లోకము, నాఁటి యవధానమునకు మంగళశ్లోకమని యెఱుఁగఁదగు. ఈయవధానమునకు సంబంధించిన విశేషములు సమగ్రముగాఁ దెలియఁగోరువారు దానికై ప్రత్యేకించి యచ్చయియున్న వేమవరాగ్రహారశతావధానమునందే చూడవలెను. దానివెల పోస్టేజీతో రు 0-14-0. (ఇది 200 పుటలు గలది.)

వేమవరాగ్రహార శతావధానము నుండి.

ఉ॥ చెన్నపురంబు చేసె నొకచెన్నఁడు, వేమవరంబు నేఁడ హో?
చెన్నపురంబుగాఁ దొడఁగెఁ జెన్నయగారియుదారతాప్తిచే
నెన్నియవధానముల్ సలిపి యేమిఫలం? మిట్టువంటి యన్నదానో
న్నతి యిట్టితృప్తియును నొండొకటన్ గన మోమహేశ్వరీ. ౧

ఉ॥ ఎందఱు పెద్దలన్నిలిపి? తెందఱ పాదరజంబుచేత ని
మ్మందిరమున్ బవిత్రగరిమమ్మున నించితి? వెంతమంది నా
నందమునందు ముంచితివి? నవ్యులు గొందఱదేమొ కాని నీ
జెందఁగ నాడువారఁట? యిసీ? యిసి? యోసిశతావధానమా ౨

ఉ॥ అన్నముకోస మామడల కామడ లేగెడికాలమన్ననో?
“సున్నయు హాళ్ళి” యయ్యె నినుఁ జూచుతలంపునఁ జేసి గాక యీ
యున్నతులింద ఱిట్టి క్రియ నొక్కటఁ గిక్కిఱియంగ నేల? మా
యన్న? శతావధానమ? కృతార్థమవైతివి వేయునేటికిన్. ౩

తే॥ గీ॥ “భాగి” పదమిప్పటికిఁ బుణ్యభాగియయ్యె
“చెన్న” పదమిప్పటికి నుతిం జెన్నుమీఱె
వేమవర మగ్రహారంబు హేమవరపు
నగ్రహారంబుగా నూఱె నంబ? యిపుడు. ౪

చ॥ జననపులగ్నమందలరు శక్రగురుండును శుక్రుఁడున్ గుజుం
డును నలరాహువున్ ననుఘనుం బొనరించెడినంతె కాని యే
నును నొకసత్కవీశ్వరుఁడనో “తిరప” య్యయు నొక్క పేటి యో
యనఘ కవిగ్రహంబులు గ్రహంబులు గవ్వను జేయవ్రజమున్. వెం॥ శా॥

సీ॥ మరల నెప్పుడు మీరు మాకు లభింతురో వందనంబయ్య ? విద్వాంసులార ?
మంచిపద్యములు క్రమ్మఱ వినుటెన్నఁడో జోహారులయ్య? రసికవులార?
కన్నులు చల్లఁగాఁ గాంచుటే నాఁటికో మీకుఁ బ్రణామముల్ మిత్రులార ?
మరల నెన్నఁడు కనంబడును మీకన్నిరు మీకు మంగళ మోయమిత్రులార ?
తే॥ గీ॥ మరల మాచేత శారదమాన్యచరిత, ఉరక యెన్నఁడు చేయించునో? శతావ
ధానమా? దివ్యకీర్తి కథావిధాత్రవ, ధానమా? నీకుఁగూడ వందనములమ్మ.

సీ॥ విశ్వజనీనుండు వితతభాగ్యుండు భా, గ్యన్వవాయుండు చెన్నయ్యగారు
పరమసాధువు మేళ్ళచెఱువు వంశాంభోధి, చంద్రముఁడైన శేషయ్యగారు
యజ్ఞోపవీతాన్వయాంభోధి కబ్జుండు, వేంకటాచలపతి వితతయశుఁడు
భాగి వంశ్యుండు వెంపటివారికిం, దత్తుఁడైన వెంకటసుబ్బయార్యవరుఁడు
గీ॥ అశ్వమేధంబొ? రాజసూయంబొ, సత్ర, యాగమోనాఁగ నవధానములవఱిచిరి
సాటి వెల్నాఁటివారును సాటిలేని, వారు వారికిఁగూడ నావందనములు. తి॥ శా॥

గీ॥ ఇతరశాఖయటంచు లోనించుకేని, భేదమెన్నక ననుఁ దద్దఁ బేర్మిఁ జూచి
గౌరవించినమి మ్మెన్నఁగలనె యేను, సర్వనములార? వెల్నాఁటిచతురులార?

చ॥ తిరుపతి యేన్గు గాఁగ గడిదేఱిన శిష్యు లనేకు లొప్పనైఁ
బోరిఁబోరి రోఁజుచుఁ దనదుపొంతను బెబ్బులిపిల్లలట్టు చూ
పఱులకు దోఁపఁ గేల నొకపాటిది, బెత్తముఁబూని వేంకటే
శ్వరుఁడు శతావధానమను "సర్కసుఁ" జూపెడిఁ జూడుఁడో బుధుల్.

వెం॥ శా॥

చ॥ తిరుపతి వ్యాఘ్రమై బయలుదేఱిన శిష్యులు గున్న యేన్గులై
వఱలఁగఁ దేఱఁగాఁ దగినవారలు బెబ్బులిపిల్ల లెల్లమా
రు రు కపికుర్కురమ్ము లయి తోఁవఁగ వేంకటశాస్త్రి వీరకే
సరిగ శతావధాన మను "సర్కసు" చూపితివమ్మ శాంకరీ. తి॥ శా॥

సీ॥ "కాసుచొప్పన నింతగా నార్జనము చేసి, తెంతదెచ్చినను మాకెంత లేదు
గడగడలాడి సెక్ గానఁగా నేతెంత్రు, గ్గానఁబోయిన మమ్ము గాంచు టరిది
ప్రీతితో నీకు సర్పింతురెంతైన మా, కింత యిచ్చియు నెంతు రెంతొ యనుచు
సేవించి నీకు వాంఛితములిత్తురు సేవ, గావించినను మాకుఁ గాసు నీరు"

గీ॥ అనుచు మును పెన్నఁడో యాడినట్టి మాట, కన్యధాత్వంబు గూర్చి సిగ్గందఁ జేసి
తైన నేమయ్యె నీయుత్సవాదికమ్ము, లీవ కైకొమ్మ? యో వెంకటేశ దేవ.

ఉ॥ కాశికనుండి యొండెడకుఁ గాల్గదలింపని వానిఁ గాశివి
శ్వేశుని దెచ్చి యొక్కయెడ నింటికి దాపున నిల్పె నద్యశో
రాశి భవత్పితామహుఁడు ప్రాజ్ఞుఁడు; తిర్పతివేంకటేశ సూ
రీశుల నీవు తెచ్చుటది యేమి విశేషము చెన్నయాగ్రణీ. వేం॥ శా॥ ౧౨

ఉ॥ ఎవ్వరునిన్ గ్రహించిరో బుధేంద్రులు రాజులయొద్ద వారి పే
రివ్వసుధన్ జెలంగునటు లెంతయు నోమిన చెన్నయాదులం
దెవ్వధినేనిఁ జేర్చి భరియించుచు మేల్ సిరినింపుమమ్మ మా
యవ్వరొ? యింక మాకు సెలవా! యలవేమవరాగ్రహారమా. తి॥ శా॥

సీ॥ ఎక్కించితివిగదా? యేగుచో మేనాల, సర్వతస్సుమవృష్టి సంకులముగ
పట్టించితివిగదా? బ్రహ్మరథముఁ గూడ, స్వస్తివాచనపురస్సరము గాఁగ
కల్పించితివిగదా? గాఢోత్సవమ్ముల, వారాంగనాకదంబములతోడ
తాల్పించితివికదా? తలలపైఁ బాదర, జంబు నాబాలవృద్ధంబు గాఁగ
గీ॥ దురభిమానగ్రహావేశ ధూమధూపి, తాప్రయోజక గర్వపురాంతర స్థి
తాత్మపద్ధతిపక్షానుయాయి సుజన, సంకలిత నిత్యమూర్ఛ, ఆసనపుఁ జర్చ.

సీ॥ పాదరజం బానపడక, యూరక వంక, వంక దండము పెట్టువారు లేరు
"బ్రాహ్మణత్వం బూడిపడ్డదే యాకసం, బందుండి" యనుకూళ లెందు లేరు
భక్తిసారస్వప్రపత్తిసత్త్వాలిత్త్వ, మలవడకున్న బ్రాహ్మణులు లేరు
పరమపాతివ్రత్య పరిపాకగరిమఁ జై, న్నెనలారకున్న గేహినులు లేరు
గీ॥ ఒకట పద్ధతి దౌర్భాగ్యముండుఁ గాక, అదియు పానదుపాయ సంపదకు నొదుగు
దూరగు లెటుంగరకట? నీసారసుకవి, వినుత సుఖభూమ యో కొండవీటిసీమ.
వెం॥ శా.

సీ॥ ఏయింటఁ జూచినఁ బ్రాయికంబుగఁ జేతి, జిడ్డువాయని మంచిగడ్డ పెరుగు
ఏపాలందబరసినఁ గాపుటాంధ్రు చరించు, పలుకఁ బాటిన చాలు పంటచేలు
ఏబావిఁ గనుఁగొన్న 'సేబా'నసఁగఁ జాలు, సమృతంబుతోఁ బోరునట్టి నీరు
ఏగ్రామ మేగిన నింతలంతలు గూడఁ, బదధూళిఁ దలఁ గోరు భక్తివారు

గీ॥ బ్రహ్మశబ్దంబుదాల్చిన పాడుదండి, కుజనులనుదాల్చు పద్ధతికొలకుఁగా నె
పాదరక్షలు దాల్పంగవలయు నీదు, విధమెఱిఁగినామ యో కొండవీటిసీమ.

తి॥ శా॥

☞ ఆయాపద్యము లేయేసందర్భమునఁ జెప్పఁబడినవో యాయాసందర్భములకు, వేమవరావధానము చూడఁదగు.


మంగళశ్లోకః

శ్లో॥ కళ్యాణం రసనే నమ స్సుకవితే భద్రం పదేభ్యో నమ
స్సారః కాల్పనికోత్తమాయ మనసే వృత్తాని వో వందనం
అస్తు స్వస్తి శతావధానవిధయే విద్వజ్జనా యాంజలి
ర్వ్యక్తాయుక్తవివేకినే సుకవితా సారస్య సంగ్రాహిణే. ౧౭ తి॥ శా॥

గద్య

ఇదిశ్రీకింకవీంద్రఘటాపంచానన, విద్వత్కవి, బాలకలానిధి, బాలసరస్వతి
శతావధాని, తిరుపతి వేంకటేశ్వరసంకలితంబును
అనృతపర్వత దంభోళినమ్మతంబును నగు
గుంటూరిసీమ, ఉత్తరరంగము
సంపూర్ణము.

శ్రీపరదేవతార్పణమస్తు.



తప్పొప్పుల పట్టిక.

ముఖ్యముగా దిద్దవలసినవి.

పుటు.	పం.	తప్పు.	ఒప్పు.
13	20	పంక్తిపూర్తిగా తొలఁగించి 19 వ పంక్తితుదను, రే, అను నకారము,రో, అని చదువఁదగు.	
27	14	అగు	అగ.
30	4	ఉద్దడు	ఉద్ధతు.
31	26	గుపఁడగ	గనుపడఁ.
32	4	ఉవ్వెత్తుకా	ఉవ్వెత్తుగా.
41	13	జయిం	పయిఁ.
68	1	చుఁబండ	చుబండ.
68	16	దస్భ	దర్భ.
68	20	బాబు	బాటు
71	6	చూర్ణాల	చూర్ణాల.
72	17	హాషా	భాషా.
75	9	మయ్యైనో	మయ్యెన్నో.
102	2	గలఁగ	గలంగ.
103	16	హేహాబు	హేబు.
103	25	భీషో	భీష్మ.
105	1-3	పంక్తులలోని, శ్లోకము, సీసము, ఇవి కాశీకృష్ణాచార్యులవారివని యెఱుఁగఁదగు.	
111	16	సత్వ	స్వత.
112	7	వ పంక్తి, సీసపద్యము తుదివఱకును గల భాగము, జానపాటి పట్టాభిరామశాస్త్రులవారిది, సమాప్తి ద్యోతకమగు—ఇట్టిగుర్తు, సీససమాప్తి యందుఁ జూచుకోఁదగు.	
112	26	వేకాదు	వేఱుకాదు.
116	8	వచ్చినే	వచ్చిన్నే.

ఇంతవఱకు స్థూలదృష్టిచేఁ బ్రధాన గ్రంథభాగమునఁ జూపిన దిద్దుబాటులు, గీటుక్రిందఁగూడ నిట్టిస్వల్పలోపములు గలవు, సవరించుకొనఁగోరెదము, ద, డ, న, స, వ, వ, ా, ఆ, ఁ, ం లోనగు స్వల్పవ్యత్యాసములు మీరే సవరించుకొనఁగోరెదము, మఱియు 52-101, పుటలలోని, స్వాగతపద్యములు చదివిన వారెవరో బాలకులుగాని, రచయితమాత్రము, అనావరి సుబ్రహ్మణ్యశాస్త్రి యని చదువరు లెఱుఁగుదురుగాక.

నుత్తరములలో నొకటి రెండిట నుదాహరించెదము.

“యీ... రావుయిదివరకుతమనోటీసులోనికివచ్చినవాడె. యీతడు మావల్లెటూళ్లలో మిగుల గప్పాలుకొట్టుచూ వారసగనెంత వీరసగ నెంతయనుచుండును. ఇట్టివీనికి నేటికితగిన ప్రాయశ్చిత్తము జరిగినది. యీసంగతి పత్రికాముఖమున నెల్లరకు నెఱిగించుట సర్వోత్తమమని నాయభిప్రాయము. ... పట్టాభి రామశాస్త్రిగారు యిట్టివిషయములలో శ్రద్ధపుచ్చుకొనరు. అనేక పిచ్చిపత్రికలీకాలమందు ఓంకారం గురవరాజు మొదలగువారి పిచ్చివ్యాసములచే నిండుచున్నను ... అభినవసరస్వతి సాహసింపకున్నందులకు చింతిల్లుచున్నవారము. యీగాధను. . తను గుంటూరు సీమయందుగాని ప్రచురింపబ్రార్థించుచు చున్నాను. చేపూరి లక్ష్మణకవి 6-2-14

“చింతామణిరాజగోపాలం వ్రాసుకున్న విజ్ఞాపన ......ప్రస్తుత కాలమున గాకపులెందరో తమయశస్సునకు లోటుగలిగింపనున్నందు నోటికివచ్చినయట్లు పత్రికలలో గీకుచున్నారు అట్టిపిచ్చివ్రాతలనేని బరుగనిచ్చుటంత మంచిదిగాదనుట జగద్విదితమేకదా. కానవట్టువంటి తొప్పదువ్రాతలకు మీరు జవాబు నొసంగుట సమంజసము కాదు గనుక నన్నుబోట్లందులకు తగియుందురుగదా? యీసంగతినరిగియూయెఱుగకయో పట్టాభిరామశాస్త్రిగారేదేని వ్యాసమునుగాని, పద్యములనుగాని, సహేతుకముగ వ్రాసి పంపినను బ్రచురింపకమిన్నకొనుచున్నారు. అందుచే ‘హితకారిణి’, మొదలగుపిచ్చిపత్రికలకు జవాబులు రాక నిలవయున్నవి. యింతయేల యీమధ్య.....గారికి ... వలన కలిగి నపరాభవమును క్లుప్తముగా వ్రాసిపంపుకొనియున్నాను. అదియేమగునో తెలియదు...,, చింతామణిరాజగోపాలం 14-1-14

ఉ॥ వానిది నోరు గాద యలవానిది నాల్కయుఁ గాద, తోఁచిన
ట్లేనరుఁడే ననత్యములనే నెగడించును, యట్టివాఁడు శ్రీ
జానిస్వనామ మూనినను జందన మూనిన రాసభంబె దూ
రానఁ బరిత్యజింతు రలప్రాయసకానినుడుల్ బుధాగ్రిణుల్. ౫

ఉ॥ ఉన్నది యున్నయట్టులుగ నోపిక మీఱ లిఖింతు మంబరో ని
కన్నపుదొంగ వ్రాఁతలప్రకారము నోటికి వచ్చినట్లు గాఁ
బన్నము, బన్న మాగిలుకు వ్రాయనకాండ్ర దశిరాన నుంచి వి
ద్వన్నుత మైనమార్గమునఁ బంపెడిభారము నీది యీదెసన్. ౬

(త్రిశంకుస్వర్గము)

చ॥ అతనిని యోగి యందు రెవఁ డల్లవసిష్ఠగవీస్రవంతికై
మతి చెడి పోరి యోడి మతిమత్తముఁడై తప మాచరించి బ్ర
హ్మత యొక కొంత గాంచె నలయాతఁడె గాధిజుఁ డాతఁ డిచ్చె స్వ
ర్గతి నొకరాజసూతికి సురప్రభుఁ డొప్పమి కాగ్రహించుచున్ ౧

ఉ॥ గడ్డము మీసముల్ పెరిఁగి గాధిజుఁ జేయవు వేని నేని యా
చెడ్డమునీశ్వరుం డొకని శ్రీవతియన్నను జేర్పఁ బోయి తాఁ
బడ్డ పరిశ్రమంబు భగవంతుఁ డెఱుంగుఁ గృతార్థుఁ డయ్యెనే?
అడ్డఁడె యింద్రుఁ? డాపయి కథాంశ మెఱుంగనివారు లేరుగా ౨

(పౌండ్రికవాసుదేవీయము)

ఉ॥ ఉండుప్రి జగమ్మునందు మును పుండినయట్టులె యుండు వారు పె
క్కండ్రు, వృథాభిమానమునఁ గర్జ మెఱుంగక కొంచ పెట్లో చే
కొండ్రవమానముల్ దమకుఁ గూడనిబల్బిరుదుల్ ధరించి; యీ
*పౌండ్రకవాసుదేవుల నెవండు గణించు వచింపు మంబరోని ౧

(*హరివంశోత్తరభాగమునుండి.)

క॥...అనిమిషముని యిట్లులనియె నాతనితోడన్,, ఉ॥...నీదువాక్యముల్, మానవనాథ! యన్నియును మానుము కానివి నాకుఁ జూడఁగన్,, క॥ హరి నెం కఁడని నీవె కఁడని, హరికిని నీకును విశేష మరయఁగ భూభృ, త్ప్రమాణువుల